ఆదివారం సంచిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 246, పేజీలు : 10+6 వెల : 6.50

అమెరికా చరిత్రలో తొలిసారి స్పీకర్‌కు ఉద్వాసన 5లో
సిక్కింలో మెరుపు వరదలు: 23 మంది సైనికులు గల్లంతు

# పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం


## ఆహారశుద్ధి, ఇథనాల్ తయారీ పరిశ్రమల పనులను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం జగన్

### 6,705 మందికి ప్రత్యక్షంగా ఉపాధి, 9 0,700 మంది రైతులకు లబ్ధి

### ఆహారశుద్ధి, పరిశ్రమల రంగంలో మొత్తం 13 ప్రాజెక్ట్‌ల ద్వారా దాదాపు రూ.2,851 కోట్ల పెట్టుబడి



**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని ప్రాధాన్యతారంగాలతో పాటుగా పరిశ్రమల ఏర్పాటుకు అండగా నిలబడతామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పరిశ్రమల్లో ఉపాధి అవకాశాల్లో 75శాతం స్దానికులకే ఇవ్వాలనే లక్ష్యానికి కట్టుబడి ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికరంగాభివృద్ధిలో బుధవారం మరో కీలక అడుగు పడింది.ఏపీలో ఆహారశుద్ధి, ఇథనాల్ తయారీ పరిశ్రమలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు.ఆహారశుద్ధి,పరిశ్రమల రంగంలో మొత్తం 13ప్రాజెక్ట్‌ల ద్వారా దాదాపు రూ.2,851 కోట్లు పెట్టుబడులు రానున్నాయి. పరిశ్రమల ఏర్పాటుతో 6,705 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కలుగనుంది.90,700మంది రైతులు లబ్ధి పొందనున్నారు. మొత్తం 13 ప్రాజెక్టులను వర్చువల్‌గా సీఎం జగన్ ప్రారంభోత్సవం,శంకు స్దాపన చేసారు.ఇందులో 3 కంపెనీలు ప్రారం భించారు.9 ప్రాజెక్టులకు శంకుస్దాపన చేసారు.ఒక ప్రాజెక్టు ఎంవోయు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ ప్రాజెక్టుల ద్వారా 4,300మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది.అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ రూ.544 కోట్లతో ఎకో స్టీల్ ఇం డియా, తిరుపతి నాయుడుపేటలో రూ.8000 కోట్లతో గ్రీన్లామ్ సౌత్ ప్రాజెక్ట్. బాపట్ల జిల్లా కొరిశపాడు వద్ద రూ..225 కోట్లుతో శ్రావణి బయో ప్యూయల్, శ్రీకాకుళం జిల్లా రణస్దలంలో రూ.200 కోట్లతో నాగార్జునా ఆగ్రో కెమికల్స్,తూర్పుగోదావరి జిల్లా ఖండవల్లి వద్ద రూ.150కోట్లుతో రవళిస్పి న్నర్స్, శ్రీసత్యసాయి జిల్లా గూడుపల్లి వద్ద రూ.125కోట్లుతో యునైటెడ్ ఇండస్ట్రీస్ ఆటో ప్లాస్టిక్, శ్రీసత్యసాయి జిల్లా మడకశిర వద్ద రూ. 250కోట్లుతో ఎవరెస్ట్ స్టీల్ బిల్డింగ్ యూనిట్‌ల ఏర్పాటుకు సీఎం జగన్ కంప్యూటర్ బటన్ నొక్కడం ద్వారా పనులు ప్రారంభించారు.అనంతరం ఆయన కార్యాలయంలో రాష్ట్రంలో పారిశ్రామీ కరణ,పెట్టుబడులు,ఈ రోజు ప్రారంభించిన తాజా యూనిట్లుపై సమీక్షిస్తునే, ఆయా అంశాలపై వర్చువల్ వివిధ జిల్లాల మంత్రులు,ఇతర ప్రజాప్రతి నిధులు,జిల్లా కలెక్టర్లుకు దిశానిర్దేశం చేసారు.నూతన యూనిట్లు ఏర్పాటు చేసిన సంస్దల ప్రతినిధులు, స్దానికులు, ఆయా రంగాల నిపుణుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు విద్యుత్తు, స్దలసేకరణ తదితరాల విషయంలో పూర్తి సహకారం అందిస్తాం దన్నారు.ఆయా పరిశ్రమలకు నిర్దేశిత నిబంధనలను అనుసరించి రాయితీలు భారీగా ఇస్తున్నట్లు తెలిపారు.మన రాష్ట్రం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలకు జాతీయ,అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సంస్దలు ప్రభావితమవుతున్నారు. ఆయా పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఒప్పందాలు చేసుకుంటున్నాయన్నారు. జీడీఎస్‌డీపీలో రాష్ట్ర పారిశ్రామిక రంగం దాదాపు రూ.13లక్షల కోట్లు వాటా కలిగి వుందన్నారు.పారి శ్రామికరంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి పెరిగింది. 2022 జనవరి-డిసెంబరు మధ్యకాలంలో రూ. 45,217కోట్లు పెట్టుబడులు వచ్చాయని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.2022-23లో రూ.1.6క్షల కోట్లు విలువైన ఉత్పత్తులు రాష్ట్రంనుంచి ఎగుమతి అయ్యాయని అధికారులు వివరించారు. 2021-22 లో ఎగుమతుల విలువ 1.43లక్షలు కోట్లుగాను, ముగిసిన ఆర్థిక సంవత్సరంలో అది రూ.1.6లక్షలు కోట్లు పెరిగిందన్నారు.ఇది మంచి ప్రగతిని సూచిస్తోందన్నారు. ఏ.ఎంవోయులు అమలు ≫2



# రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

## క్వాంటమ్ డాట్‌లపై వినూత్న పరిశోధనలకు అత్యున్నత పురస్కారం

**స్టాక్‌హోం, అక్టోబరు 4:** వివిధ రంగాల్లో ఈ యేడాది నోబెల్ పురస్కారాలను ప్రకటిస్తున్న స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బుధవారం రసాయన శాస్త్రంలో నోబెల్ అవార్డును ప్రకటించింది. అయితే అధికారిక ప్రకటనకు ముందే వారు పేర్లు స్వీడన్ మీడియాలో రావడం కలకలం రేపింది. ఈ సంవత్సరం ముగ్గురు సైంటిస్టులను ఈ అవార్డు ≫2

# చంద్రబాబు అరెస్టుపై కేంద్రాన్ని కలుస్తాం

## జూ.ఎన్టీఆర్ స్పందించకపోయినా..ఐ డోంట్ కేర్

## తెలంగాణలో టిడిపి లేదన్న వారికి మేమేంటో చూపిస్తాం

### తెలంగాణ టిడిపి నేతలతో నందమూరి బాలకృష్ణ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్4:** తెలంగాణలో ఎన్నికలు వస్తున్నాయని కొందరు ఇప్పుడు తన తండ్రి ఎన్టీఆర్ జపం మొదలు పెట్టారని హిందూపురం టిడిపి ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యానించారు. బుధవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలంగాణ టిడిపి కార్యకర్తలతో బాలకృష్ణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దగ్గరలో తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయని, తెలంగాణ వాదంతో గతంలో ఒక ఎన్నిక జరిగింది. తెలంగాణ అభివృద్ధి చంద్రబాబు హయాంలో జరిగింది. బీసీలకు,ఎస్సీలకు తెలంగాణలో అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఎన్నికలు వస్తున్నాయనే బిఆర్‌ఎస్ నేతలు ఎన్టీఆర్ జపం మొదలు పెట్టారని, పటేల్,పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బానిస సంకెళ్ల నుంచి ఎన్టీఆర్ విముక్తిని కల్పించారన్నారు. ఏపీ లాంటి పరిస్థితి తెలంగాణలోనూ ఉందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుపై సినిమావాళ్లు స్పందించకపోవడాన్ని పట్టించుకోబోనని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ స్పందించకపోతే ఐ డోంట్ కేర్. రోజా లాంటి వారి స్పందనపై మౌనంగా ఉండటమే



మేలు అని, బురద మీద రాయి వేస్తే మన మీదే పడుతుందని బాలకృష్ణ వ్యాఖ్యానించారు. కేసులకు అరెస్టులకు భయపడమని, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని, ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని పేర్కొన్నారు. ఐటీ ≫2

# చంద్రబాబు బెయిలు, కస్టడీ పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంటు స్కామ్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్..సీఐడీ కస్టడీ పిటిషన్లపై ఏసీబీ కోర్టులో బుధవారం విచారణ వాయిదా పడింది.ఈ కేసులో తనకు కొన్ని సందేహాలు ఉన్నందున విచారణను రేపటికి(ఈనెల5వ తేదికి) వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబె వాదనలు వినిపించారు.సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.ఈ కేసులో నేరారోపణను ఎదుర్కొంటున్న చంద్రబాబు తరపు సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబె వాదనలను వినిపించారు.చంద్రబాబుకు ఈ కేసుతో సంబంధం లేనందున ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని దూబె వాదిం చారు.సీఐడీ సరైన ఆధారాలు లేకుండా. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా చంద్రబాబును అరెస్ట్ చేసిందని,ఈ కేసులో ఎటువంటి తప్పిదాలు లేవన్నారు.చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలని వాధించారు.చంద్రబాబుకె బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు వాదించారు.,ఈ కేసులో వాంగ్మూలం ఇచ్చిన పీవీ రమేష్ మాట మారా ్చరన్నారు.ఆచనను కస్టడీకి అనుమతించాలని కోరారు.ఈ కేసులో చంద్రబాబుకు కీలకంగా సహకరించిన పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ వాసుదేవ్ విదేశాలకు పరారయ్యారని ఏసీబీ కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.వీరిద్దరు ఐటి దర్యా ప్తులో ఉన్నవాళ్ళేనా? అని ఏఏజీని న్యాయమూర్తి ప్రశ్నించారు.స్కిల్ కేసులో వాళ్ళు చంద్రబాబుతో



ఆర్థిక లావాదేవిలు జరపటంతోనే వాళ్ళిద్దరు విదేశాలకు వెళ్ళారని పొన్నవోలు తెలిపారు.ఈ దశలో చంద్రబాబు న్యాయవాది దూబె కలి ్పంచుకుని వాళ్ళు విదేశాలకు వెళ్ళడానికి, బాబుకు బెయిల్‌కు అభ్యంతరం చెప్పడమేమిటని,ఇది ఉద్దేశ పూరిత కుట్ర అన్పిస్తోందని ఏసీబీ కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ కేసులో చంద్రబాబు ప్రమేయం లేదన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అప్పటి ఆర్థికశాఖ ఉన్నతాధికారి సునీత గుజరాత్ వెళ్ళి అధ్యయనం చేసారు.ఆమె స్టడీ చేసిన తరువాత సీమెన్స్ ప్రాజెక్టుకు ఎలాంటి అభ్యంతరం తెలపలేదన్నారు.ఎటువంటి అభ్యంతరం లేకుండా ప్రాజెక్ట్ ఆమోదం పొందిందనడానికి ఆధారాలున్నాయని దూబె కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.కేబినెట్ ఆమోదంతోనే స్కిల్ ప్రాజెక్ట్ అమలులోకి వచ్చింది.ఈ కేసులో చంద్రబాబు ఎందుకు బాధ్యుడవుతాడని దూబె వాదించారు. సీఐడీ తరపున పొన్నవోలు సుధా కర్‌రెడ్డి వాదిస్తూ ఈ కేసు మొత్తం చంద్రబాబు చుట్టూ తిరిగింది.ఈ కేసులో కీలక నిందితు లంతా నేరానికి పాల్పడిన వారే. 2018లో అప్పటి ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు నామమాత్రపు విచారణ జరిపిందన్నారు. కీలక నిందితునికి బెయిల్ ఇవ్వడం వలన చాలా అం శాలు వెల్లడి కావన్నారు.చంద్రబాబు రెండు రోజుల కస్టడీ సీఐడీకి సహకరించలేదన్నారు. ఉభయ పక్షాల వాదనల నేపథ్యంలో చంద్రబాబు న్యాయవాది దూబె తమ క్లయింట్‌కు బెయిల్ వెంటనే ఇవ్వాలని వాదించారు. దాంతో న్యాయమూర్తి స్పందిస్తూ ఈ కేసులో తనకు సందేహాలున్నాయన్నారు.ఈ విషయంలో కొంత అధ్యయనం అవసరమన్నారు. విచార ≫2



# లోకేష్‌ను 12దాకా అరెస్ట్ చేయొద్దు

## సిఐడికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంటు కేసులో ఏపీ మాజీ ఐటి శాఖా మంత్రి నారా లోకేష్‌ను ఈ నెల 12వరకు అరెస్ట్ చేయవద్దని సీఐడీని ఏపీ హైకోర్టు ఆదేశించింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో రూ. 340కోట్లుకుపైగా నిధులు డొల్ల కంపెనీలు దారి మళ్ళించారనే అభియోగాలున్నాయి.ఈ కేసుల్లో 2017లో అప్పటి ప్రభుత్వం భారీ అక్రమాలకు పాల్పడిందని సీఐడీ కేసు నమోదు చేసింది.ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.ఈ కేసులో అప్పటి ప్రభుత్వ హయంలో ఐటి మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రమేయం ఉందనే విషయాన్ని సీఐడీ వెల్లడించింది.ఈ క్రమంలో ఢిల్లీలో మకాం చేసిన లోకేష్ అక్కడ నుంచే తన న్యాయవాదుల ద్వారా హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్ వేసారు.ఈ కేసులో లోకేష్‌కు బెయిల్ ఇవ్వాలని లేకుండా రాజకీయ కారణాలతో ఆయనను అరెస్ట్ చేసి,వేధింపులకు గురిచేసే అవకాశం ఉందని ఆయన ≫2

# నేడు,రేపు ఢిల్లీలో సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 5,6 తేదిల్లో ఢిల్లీలో పర్యటించనున్నారు.ఈ విషయాన్ని సీఎంవో,ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖ బుధవారం సాయంత్రం అధికారికంగా ప్రకటించాయి.సీఎం జగన్ ఈ నెల 5వ తేది ఉదయం 10గంటలకు తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి బయలు దేరి విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి చేరుకుంటారు.అక్కడ ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.రాత్రికి 1 జనపథ్‌లోని తన నివాసగృహానికి చేరుకుంటారు.6వ తేది ఉదయం 9.45 గంటలకు ఢిల్లీలోని తన నివాసగృహం నుంచి బయలు దేరి విజ్ఞాన్ భవన్‌కు చేరుకుంటారు.అక్కడ వామపక్ష తీవ్రవాదంపై కేంద్రం నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారు.ఈ సమావేశంలోగాని,5వ తేదిగాని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీ,హోంమంత్రి అమిత్‌షాను కలుసుకునే అవకాశం ఉంది. రాష్ట్రానికి సంబంధించి తాజా రాజకీయ పరిస్దితులు,రాష్ట్రానికి రావాల్సిన నిధులు,పోలవం ప్రాజెక్టుకు నిధుపై వారితో సీఎం జగన్‌చర్చించే అవకాశం ఉంది.సీఎం జగన్ తన పరిపాలనా వ్యవహారాలను విశాఖ నుంచి నిర్వహించే అంశాన్ని వారితో ప్రస్తావించడానికి వీలుంది.

# జనసేన, బిజెపి మధ్య పెరుగుతున్న దూరం?

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన,బీజేపీ నడుమ దూరం పెరుగుతుందా? అనే సందేహానికి వారాహి విజయ యాత్ర కార్యక్రమంలో పవన్ చేస్తున్న వ్యాఖ్యలు తెరతీసాయి.జనసేన,టీడీపీ ప్రభుత్వం ఏర్పడుతుందని నాలుగు ≫2

# ఎపికి జగన్ ఒక విపత్తు

## మేం అధికారంలోకి వస్తాం

## వైఎస్సార్సీది రూపాయిపావలా ప్రభుత్వం

### పెడన వారాహియాత్రలో పవన్

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగన్ ఒక విపత్తు అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. జగనన్న ఏపీకి బంగారు భవిష్యత్తు కాలేరన్నారు.జగన్‌ది రుపాయి పావలా ప్రభుత్వం అన్నారు.బుధవారం పెడన తోటమూలలో వారాహియాత్రలో భాగంగా జరిగిన బహిరంగ సభలో ఆయన ఉద్వేగంగా మాట్లాడుతూ అరాచకాలకు,బెదిరింపులతో జనసేన పోరాటాన్ని ఆపలేరన్నారు.అన్నింటికి తెగించే ఉన్నాను, ఎవ్వరికి భయపడనని ఆయన స్పష్టం చేసారు. హత్యలు చేసేవారికి,చేయించే ఎందుకు జేజేలు కొడుతున్నారో ఆలోచించుకోవాలన్నారు.ఏపీలో కులభావన ఎక్కువ,జాతి భావన తక్కువన్నారు. ఎందుకు దాడులు చేస్తున్నారు,భయపెట్టడానికా ?,నియంతల్లా పాలించడానికా? అంటూ విరుచుకుని పడ్డారు.సీనియర్ రాజకీయ నేత కొనకళ్ళ నారాయణపై దాడి సంఘటన తనకు బాధ కలిగించిందన్నారు.మనో విభేదాలు పాలసీల వరకే పరిమితం కావాలన్నారు.రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మనమంతా ఒక్కటి కావాలన్నారు. వచ్చే ఎన్నికల తరువాత జనసేన-తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాబోతుందని దీమా వ్యక్తం చేసారు.వచ్చే ఎన్నికల్లో అద్భుతాలు జరుగుతాయని జగన్ భావిస్తున్నాడన్నారు.ఆ అద్భుతం టీడీపీ- జనసేన అధికారంలోకి రావడం కాదన్నారు.ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకునేందుకు వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.అమలులోకి వచ్చేసరికి వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాల్లో అంతా డొల్లతనం ఉందన్నారు.నిధుల మళ్ళింపుల్లో



పెడనలో పవన్ కల్యాణ్

రాష్ట్రానిదే అగ్రస్దానమని స్వయంగా కేంద్రం చెప్పిందన్నారు.వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టకొట్టిందన్నారు.సగానికి సగం ఉపాధి హామీ నిధులు దారి మళ్ళించారు. ప్రశ్నించే వారిపై పలు రకాల కేసులు పెడుతున్నారన్నారు.అతి ఎక్కువ రాజద్రోహం కేసులు ఏపీలోనే నమోదయ్యాయన్నారు. కేసులకు భయపడితే నాలాంటి వారు రాజకీయాల్లోకి ఎందుకు వస్తారన్నారు.ఈ ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తే యువత ఎందుకు రోడ్డుపైకి వస్తారన్నారు. ఏడాదిగా రాష్ట్రంలో మనం ఇబ్బందులు పడుతున్నామన్నారు.మనం ఏపీకి రావాలంటే పాస్‌పోర్టు,వీసా తీసుకుని రావాల్సిన పరిస్దితి ఉందన్నారు.దేనికిభయపడేది లేదన్నారు. ≫2

# దసరాకు ప్రత్యేక బస్సులు

**విజయవాడ,అక్టోబరు4, ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సందర్భంగా ఏపీఎస్‌ఆర్టీసీ బస్సు ప్రయాణీకులకు శుభవార్త తెలిపింది. ఈ నెల13నుంచి 26 వరకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు ప్రకటించింది.ఏకంగా 5500ల ప్రత్యేక సర్వీసులు నడుపుతున్న ఆర్టీసీ అధికారులు తెలిపరు.ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, కొన్ని తమిళనాడు నగరాలు, ప్రాంతాల్లో దసరా ఉత్సవాలు జరుగుతాయి. ముఖ్యంగా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది.పండుగ నేపథ్యంలో 12రోజులు విద్యార్థులకు శెలవులుంటాయి.ఉద్యోగులకు అయిదురోజుల వరకు శెలవులున్నాయి.తెలంగాణ ప్రత్యేకించి హైదరాబాద్‌తో పాటు బెంగుళూరు,చెన్నయి వంటి అంతర్రా ≫2

# నేడు ఢిల్లీ నుండి విజయవాడకు లోకేష్

## రేపు చంద్రబాబుతో ములాఖత్

**అమరావతి, అక్టోబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం ఢిల్లీ నుంచి విజయవాడకు రానున్నారు. చంద్రబాబు అరెస్టు తదితర పరిణామాల తర్వాత లోకేష్ చాలా రోజులపాటు ఢిల్లీలో బిజీగా ఉన్నారు. కేసులకు సంబంధించి న్యాయ ప్రముఖులు,పార్టీముఖ్యనేతలతో ఆయన ≫2

# నీటి వాటాలకు రెండో ట్రిబ్యునల్

## ఎపి, తెలంగాణ మధ్య జలవివాద పరిష్కారానికి కేంద్రం నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్4:** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి విధి విధానాలు రూపొందించాలని రెండో కృష్ణా ట్రిబ్యునల్‌కు మంత్రివర్గం విజ్ఞప్తి చేసిందన్నారు. ఈ నిర్ణయం వల్ల 50లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కొత్త నిబంధనలు రూపొందించి తమ వాటాను తేల్చాలని తెలంగాణ కోరుతోందన్నారు. ప్రస్తుత,భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జలాల పంపిణీ చేయాలన్నారు. కేంద్రం నిర్ణయంతో తెలంగాణ ఆకాంక్ష నెరవేరుతుందని కిషన్‌రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల్లో వాటా తేల్చాలని తెలంగాణ కోరుతోందని ఆయన పేర్కొన్నారు. కృష్ణా జలాల పంపిణీపై కేంద్రం,తెలంగాణ మధ్య చర్చలు జరిగాయని అన్నారు. నీళ్లు,నిధులు నియామకాల నినాదంతోనే తెలంగాణ ఉద్యమం వచ్చిందని గుర్తు చేశారు. జలవివాదాలు పరిష్కరించిన



న్యూఢిల్లీలో కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడిస్తున్న కిషన్ రెడ్డి, అనురాగ్‌ఠాకూర్

కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత ట్రిబ్యునల్‌కు ప్రత్యామ్నాయం ఏర్పాటుపై కేబినెట్ సమావేశంలో చర్చ జరిగిందని వివరించారు. ఏపీ,తెలంగాణ వాటా తేల్చాలని ట్రిబ్యునల్‌కు కేంద్రం విజ్ఞప్తి చేసిందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు. కొత్త నిబంధనలు రూపొందించాలని ట్రిబ్యునల్‌ను కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని వెల్లడించారు. ఈ క్రమంలో 2021లో రిట్ పిటీషన్‌ను తెలంగాణ ఉపసంహరించుకుందని కిషన్‌రెడ్డి తెలిపారు. సమస్య పరిష్కరించాలని రెండు రాష్ట్రాలు కేంద్రాన్ని కోరామని చెప్పారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం అనేకసార్లు మాట్లాడిందని గుర్తు చేశారు. సొలిసిటర్ జనరల్ అభిప్రాయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకుందని అన్నారు. సొలిసిటర్ జనరల్ 2023 జూలైలో న్యాయశాఖకు నివేదిక ఇచ్చారని పేర్కొన్నారు. ట్రిబ్యునల్‌లో అదనపు నిబంధ నలు చేర్చాలని నిర్ణయించారని కిషన్‌రెడ్డి వెల్లడిం చారు. సెక్షన్ 12కు అదనపు నిబంధనలు చేర్చి సమస్య పరిష్కరించుకోవచ్చని సూచించారని వివరించారు. ఈ సెక్షన్‌కు అదనపు నిబందనలు చేర్చి సమస్య పరిష్కరించాలని కేంద్రం నిర్ణయించిందని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో సమస్య పరిష్కారమవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రధానికి తెలుగు రాష్ట్రాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

05-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:17 AM Page 1





సిక్కింలో భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న నదులు

# పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం

≫ దిశగా ఇప్పటికే మనం చర్యలు ప్రారంభించామన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసామన్నారు.ఈ కమిటీ పూర్తి లక్ష్య నిర్దేశనంతో పనిచేయాలన్నారు. ఒప్పందాలన్ని అమలులోకి వచ్చే విధంగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు.ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై సదస్సులో కుదిరిన ఎంవోయులు అమలు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.మరింతగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలన్నారు. రాష్ట్రం నుంచి బహుళ ఉత్పత్తులు, బహుళ దేశాలకు ఎగుమతులు లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పెట్టుబడులకు సంబంధించి అధికారులు సీఎం జగన్‌కు ఒక నివేదికలోని అంశాలను వివరిస్తూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళలో 10సార్లు ఎస్ఐపీబీ సమావేశం నిర్వహించి, 59 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామన్నారు. వీటి ద్వారా 3.39,959 కోట్లు పెట్టుబడులు, 2,34,378 మంది ఉద్యోగాలు లభిస్తున్నాయని వెల్లడించారు.గ్లోబల్ ఇన్వెస్టర్ సమి ్మట్ ద్వారా 387 ఒప్పందాలు కుదురు ్చకున్నారు.ఇందులో వాణిజ్యశాఖ తరుపున 100 ఒప్పందాలు కుదిరాయి.ఇందులో 13 ఒప్పందాలు ఇప్పటికే వాస్తవ రూపం దాల్చాయి.రూ.2.739 కోట్లు పెట్టుబడులు వచా ్చయన్నారు. తద్వారా 6,858 మందికి ఉద్యోగాలు లభించాయి. రానున్న నెలల్లో మరిన్ని కంపెనీలు పనులు మొదలు పెట్టనున్నాయి.జనవరి 2024లోపు 38 కంపెనీలకు పనులు ప్రారంభమవుతాయి. మార్చి2024 లోపు మరో 30 కంపెనీలు పనులు పూర్తయి ఉత్పత్తిని ప్రారంభిస్తాయి.ఈ వివరాలను అనుసరించి సీఎం జగన్ మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ ద్వారా ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీలన్ని కుడా ఫిబ్రవరి 2024 నాటికి పనులు ప్రారంభించేలా చూడాలని సీఎం జగన్ ఆదేశించారు.విశాఖ జీఐసీ ద్వారా 25విద్యుత్తు ప్రాజెక్టులకు ఒప్పం దాలు కుదుర్చుకున్నారు.ఇందులో 8 ప్రాజెక్టులు ఎస్ఐపీబీ ఆమోదం కోసం పంపించారు. మరో నాలుగు ప్రాజెక్టుల్లో పనులు ప్రారంభం కానున్నాయి.మరో 8 ప్రాజెక్టులు డీపీఆర్‌లు సిద్ధం అయ్యాయి.జీఐసీకి ముందే ప్రభుత్వం 20 విద్యుత్తు ప్రాజెక్ట్‌ల కోసం ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చకోగా అందులో 6 ప్రాజెక్టుల పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.11 డీపీఆర్ పూర్తి చేసుకున్నాయి. మొత్తం వీటి ద్వారా విద్యుత్తురంగంలో 8.85లక్షల కోట్లు పెట్టుబడులు వస్తుండగా, 1,29,650 మందికి ఉద్యోగాలు వస్తాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో ఐటీ,ఐటీ ఆధారిత సర్వీసులు- ఎలక్ట్రానిక్స్ రంగంలో 88 ఒప్పందాలుచేసుకోగా, వీటి విలువ రూ.44,963 కోట్లని అధికారులు తెలిపారు. ఇందులో 85శాతం కంపెనీలు నిర్మాణ పనులు ప్రారంభించడమో,ఉత్పత్తికి సిద్ధం కావడమో జరిగింది. దాదాపుగా రూ.38.53కోట్లు పెట్టు బడులు వాస్తవ రూపం దాల్చాయని అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఫుడ్ ప్రాసెసింగ్, పశుసంవర్ధక శాఖ,పర్యాటక రంగాల్లో ఒప్పందాలపైన ఈ సమావేశంలో సీఎం జగన్ అధికారులతో సమీక్షించారు. టమోటా,ఉల్లి వంటి డిమాండ్‌లో తీవ్ర వ్యత్యాసం తరచుగా వచ్చే పంటల విషయంలో ఈ ప్రాసెసింగ్ యూ నిట్లనే నెలకొల్పే పనులను వేగవంతం చేయాల న్నారు రాష్ట్రమం త్రులు కాకాణి గోవర్ధ న్‌రెడ్డి,గుడివాడ అమ ర్నాథ్,కెవి ఉషశ్రీచరణ్, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, మార్కెటింగ్ సహకార, ఆహారశుద్ధి శాఖ ము ఖ్యకార్యదర్శి చిరంజీవి చౌదరి, పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి ఎస్.యువరాజ్, ప్రవీణ్‌కుమార్, పరిశ్రమల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

≫ వరించింది. అమెరాకాకు చెందిన మౌంగి బవెండి, లాయిస్ బ్రూస్, అలెక్సీ ఎకిమోవ్‌లను విజేతలుగా అకాడమీ ప్రకటించింది. క్వాంటమ్ డాట్స్‌ను కనుగొనడం, అభివృద్ధి చేయడానికి సం బంధించి చేసిన పరిశోధనలకు గాను ఈ అవార్డును అందజేయనున్నట్లు అకాడమీ ప్రకటించింది.

**ప్రకటనకు ముందే లీకైన పేర్లు:** ఇదిలా ఉండగా ఈ ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాల ప్రకటనలో నేడు అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రసాయనశాస్త్రంలో గ్రహీతల పేర్లు అవార్డు ప్రకటనకు ముందే లీకవ్వడం కలకలంగా మారింది. రసాయన శాస్త్రంలో ఈ యేడాది నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటించడానికి కొద్ది గంటల ముందు..వారి పేర్లను స్వీడిష్ మీడియా సంస్థలు తమ కథనాల్లో ప్రచురించాయి. స్వీడన్‌కు చెందిన డాగెన్స్ నిహెటర్, అధికారిక ప్రసార సంస్థలు స్వీడిష్ టెలివిజన్, స్వీడిష్ రేడియోలో ఈ కథనాలు రావడం గమనార్హం. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ నుంచి తమకు ప్రెస్‌నోట్ అందిందని ఆ కథనాల్లో పేర్కొన్నారు. కాగా, ఈ కథనాలపై అకాడమీకి చెందిన నోబెల్ కెమిస్ట్రీ నిపుణులు హీనెర్ లింకె స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఇదెలా జరిగిందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రెస్ నోట్ ముందు మీడియాకు వెళ్తే మాత్రం అది తీవ్రమైన తప్పిదమే" అని అన్నారు. కాగా, నోబెల్ అవార్డుల ప్రకటన ప్రక్రియ అంతా రహస్యంగా సాగుతుంది. పురస్కార గ్రహీతల పేర్లను ప్రకటించడానికి కొద్ది నిమిషాల ముందే సమావేశం నిర్వహిస్తారు. అందులో ఓటింగ్ నిర్వహించి విజేతలను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత అకాడమీ అధికారికంగా పేర్లను ప్రకటిస్తుంది. అంతేగాక, ప్రతి విభాగంలో నామినేషన్ల జాబితాను కూడా 50 యేళ్ల వరకు రహస్యంగా ఉంచుతారు. శాస్త్రజ్ఞుల పరిశోధనల గురించి వివరిస్తూ, క్వాంటమ్స్ డాట్స్ చాలా సూక్ష్మమైన పార్టికల్స్ అని తెలిపింది. వీటి ఆవిష్కరణ, అభివద్ధిలో ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు చేశారని, క్వాంటమ్స్ డాట్స్ టీవీల నుంచి ఎల్‌టి లైట్ల వరకు అనేక పరికరాల్లో ఉపయోగిస్తున్నామని వివరించింది. ట్యూమర్ కణాలను తొలగించేందుకు వైద్యులు కూడా ఈ సాంకేతికను ఉపయోగిస్తున్నటున తెలిపింది. కాగా, గత సోమవారం వైద్య రంగంలో సేవలకు నోబెల్ బహుమతిని అకాడమీ ప్రకటించగా, మంగళవారం నాడు భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ ప్రకటించింది. రసాయనిక శాస్త్రంలోనూ బుధవారం ముగ్గురికి అవార్డు ప్రకటించింది. నోబెల్ శాంతి పురస్కారాన్ని గురువారం ప్రకటించనున్నది. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న అవార్డుల ప్రదానం ఉంటుంది. ఈ అవార్డు కింద విజేతలకు పురస్కారంతోపాటు రూ. 10 లక్షల అమెరికా డాలర్ల నగదు అందజేస్తారు.

# చంద్రబాబు అరెస్టుపై కేంద్రాన్ని కలుస్తాం

≫ఉద్యోగులు హైద రాబాద్‌లో ఉద్రిక్తత సృష్టిస్తున్నారని అనడం సరి కాదని పేర్కొన్నారు. తెలంగాణ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పోరాడాలని నిర్ణయించుకున్నామ న్నారు. ఇప్పుడు టైం వచ్చిందని, తప్పకుండా టిడిపి జెండా తెలంగాణలో రెపరెపలాడుతుం దన్నారు. తెలంగాణలో అంతా మసిపూసి మారే దుకాయ చేస్తున్నారని తెలిపారు. పార్టీ పునర్వై భవానికి ప్రతి క్షణం పోరాడతామన్నారు. పొత్తుల గురించి చంద్రబాబు నిర్ణయిస్తారని ఒక ప్రశ్న కు సమాధానంగా చెప్పారు. తెలంగాణలో టిడిపి లేదన్న వారికి మేమేంటో చూపిస్తా మన్నారు.

**కేంద్రం హస్తం ఉందో లేదో అవగాహన లేదు:** ఏపీలో ఒక సైకో పరిపాలన నడుస్తోందని, ప్రజా సంక్షేమం గాలికి వదిలి ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టే రాజకీయం అక్కడ జరుగుతోందన్నారు. 17వ సెక్షన్ పాటించకుండా చంద్రబాబును ఎలా అరెస్ట్ చేశారు అనేదే మా ప్రశ్న అని తెలిపారు. చంద్రబాబు అరెస్ట్ విషయంలో కేంద్రం హస్తం ఉందో లేదో తనకు అవగాహన లేదని తెలిపిన ఆయన... అనవసరంగా ఎవరిపైనా మేము నిందలు వేయమన్నారు. కేంద్రం కల్పించుకోవాల్సిన అవసరం ఉన్న సమయంలో వారు మాట్లాడకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. బిజెపి అధ్యక్షురాలిగా ఉన్న మా అక్క పురందేశ్వరితో టచ్‌లో ఉన్నామని బాలకృష్ణ వెల్లడించారు. చంద్రబాబు అరెస్ట్ అంశంపై తప్పకుండా కేంద్రాన్ని కలుస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సైకో పరిపాలన నడుస్తోందని, అక్కడ ప్రజాసంక్షేమం గాలికి వదిలిప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టే రాజకీయం కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విచారణ నేటికి వాయిదా

≫ ఐను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటిం చారు. బాబు బెయిల్,కస్టడీ పిటిషన్లపై కోర్టు చంద్రబాబు న్యాయవాది. సీఐడీ న్యాయవాదుల నడమ చాలావేడివాడి వాదనలు జరిగాయి.కేసును భోజన విరామం సందర్భంగా వాయిదా వేసారు. ఈ సమయంలో తప్పిస్తే దాదాపు 5గం టల పాటు న్యాయవాదులు ఏసీబీ కోర్టు వాద నలు జరిగాయి. ఈ దశలో విచారణ గురు వారానికి వాయిదా పడింది.



కులప్రాతిపదికన జనాభా వివరాలు బీహార్ ప్రభుత్వం ప్రకటించడంతో సంబరాలు చేసుకొంటున్న జెడియు కార్యకర్తలు

# ఎపికి జగన్ ఒక విపత్తు

≫పెడనలో వైకాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి జనసైనికులను కట్టేసి కొట్టారన్నారు.ఈ విషయాన్ని ఎప్పటికి మరచిపోయేది లేదన్నారు. వాళ్ళు ఉన్న ఏరియాలో జనసైనికులు వెళ్ళకూడదంటా,రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడుదామన్నారు. నవ రత్నాలు పథకాల గురించి గొప్పలు తప్ప పేద ప్రజలకు ఒరిగిదేమి లేదన్నారు.తెలంగాణవిషయంచెబుతున్నా, వాళ్ళకు కులాలు ఉన్నాయి, కానీ తెలంగాణ భావన ఎక్కువన్నారు.మనకు అందుకు భిన్నమైన పరిస్థితి ఉందన్నారు.కేసులు మాఫీ కోసం అమిత్‌షా కాళ్ళు పట్టుకోవడాని జగన్‌ను ఢిల్లీ వెళ్ళుతున్నాడు. చంద్రబాబును అన్యాయంగా జైలులో పెట్టారు.మనకు దేహీ అనే తత్వం లేదన్నారు. ఏపీకి సరైన రాజధాని కూడా లేని పరిస్థితి అన్నారు.అడ్డగోలుగా రాష్ట్ర విభజన జరిగినప్పుడు మనం కలిసికట్టుగా పోరాటం చేయలేకపోయాం అన్నారు.కులాలు మతాలు నేను చేయలేను,నన్ను తిట్టించడానికి వేరు వాళ్ళతో తిట్టిస్తున్నారన్నారు.వారాహి విజయయాత్రకు సహకరించిన పెద్దలందరికి ధన్యవాదాలు చెబుతున్నానన్నారు.నాకు భయంలేదు,భయపెట్టే కొద్ది బలపడతాను,మరింత శక్తివంతంగా ఉద్యమిస్తానన్నారు.తనకు పదవులు ముఖ్యం కాదన్నారు.పదవుల కోసం రాజకీయాలు చేయనన్నారు. వైకాంగ్రెస్‌నేతలు రాష్ట్రంపై పడి తెగదోచుకుని తింటున్నారు.ఎవ్వరికి రక్షణలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు.జగన్ పాలన పోతేనే అందరు ప్రశాంతంగా ఉంటారన్నారు.అధికార పార్టీ వ్యవహార సరళిపై,స్దానిక నాయకులపై పవన్ నిప్పులు చెరిగారు.సభలో అల్లరు సృష్టించాలని చూసారు.మేము ఆత్మస్ధయిర్యంతో పోరాడుతున్నాం,గెలుపు మాదనే నమ్మకం ఉందన్నారు.పవన్ మచిలీపట్టణం నుంచి భారీ ర్యాలీగా పెడన చేరుకున్నారు.జనం ఆయనకు నగరంలో భారీగా నీరాజనాలు పలికారు.వివిధ నియోజకవర్గాలనుంచి భారీ టీడీపీ.జనసేనన కార్యకర్తలుఈ ర్యాలీకి తరలివచ్చారు.సేన నియోజకవర్గ ఇన్‌చార్జీ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో పెడన తోట మూల దగ్గర భారీ మాలను పవన్‌కు వేసారు.తోట మూల దగ్గర చారిత్రక ప్రాశ్యక్తమున్న శ్రీఆంజనేయస్వామి ఆలయంలో పవన్ కళ్యాణ్ పూజలు చేసారు.

## లోకేష్‌ను 12దాకా అరెస్ట్ చేయొద్దు

≫తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు. కేసు ఆయన బెయిల్ పిటిషన్‌ను ఈ నెల 12కువాయిదా వేసింది.అప్పటి వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని సిఐడీని ఆదేశించింది.

## నేడు ఢిల్లీ నుండి విజయవాడకు లోకేష్

≫అక్కడ భేటీ అయ్యారు. అక్టోబర్ 2న తెదేపా పిలుపునిచ్చిన' సత్యమేవ జయతే' దీక్షను కూడ లోకేష్ ఢిల్లీలో ఉండే ఘనంగా చేపట్టారు. ఇదిలా ఉంటే, గురువారం లోకేష్ విజయవాడకు రానున్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం జైలులో ఉన్న తన తండ్రి చంద్రబాబుతో ఆయన ములాఖత్ అవుతారు.కాగా, ఈనెల 9వ తేదీన సుప్రీం కోర్టులో చంద్రబాబు పిటిషన్‌పై విచారణ జరగనుంది. సుప్రీం కోర్టులో చంద్రబాబు స్పెషల్‌లీవ్ పిటిషన్‌పై విచారణ జరిగే సమయానికల్లా మళ్లీ తిరిగి ఢిల్లీకి వెళ్లాలని లోకేష్ నిర్ణయించారు.

## దసరాకు ప్రత్యేక బస్సులు

≫ష్ట్ర నగరాల నుండి వచ్చే ప్రయాణికుఉలకు కుడా ఎటువంటి ఆటంకం కలుగకుండా ఏపీ ఎస్ఆర్టీ ్టసీ ఏర్పాటు చేస్తోంది. విజయవాడ నుంచి అన్ని ప్రాంతాలకు బస్సుల్ని నడిపించనున్నట్లు తెలిపింది,ఈ సర్వీసులన్ని రెగ్యూలర్‌చార్ ్జలే వసూలు చేస్తారు.ప్రయాణికులు ఫోన్‌ఫే,గూగుల్ పేకోడ్ స్కాన్ చేయడం.,క్రెడిట్, డెబిట్ కార్డులు స్వైపింగ్ ద్వారా కుడా టిక్కెట్లు తీసుకుని సాగించే వీలు కల్పిస్తోందన్నారు. అడ్వాన్ రిజర్వేషన్‌తో చార్జీలో 10శాతం రాయితీ సౌకర్యం ఉంటుందని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 05-10-2023, గురువారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
షష్ఠి ఉ.9.53, మృగశిర రా.7.39,
వ.తె.4.42-6.26, దు.ఉ
.9.56-10.44,
2) మ.2.42-3.30,
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - మ.1.30-3.00 వరకు

# జనసేన, బిజెపి మధ్య పెరుగుతున్న దూరం?

≫ రోజులుగా పవన్ ఢంకా బజాయించి చెబుతున్నారు.ఈ సందర్భంలో ఆయన బిజెపి ప్రస్తావన తీసుకుని రావడంలేదు.పైగా ఆయన అవనిగడ్డ సభలో తాను జగన్‌పై మోడీపై ఏమీ చెప్పలేదంటూ. దేహీ అనే ప్రాదేయపడే పరిస్థితి తమకు లేదని ఆయన కేంద్రం పెద్దలపై పరోక్ష విమర్శలు చేసారు.అంతకు ముందు ఎన్‌డిఏలో భాగస్వామినని చెప్పిన ఆయన ఇప్పుడు మచ్చుకకు ఆ విషయం ప్రస్తావించడం లేదు.పైగా బిజెపితో కలిసి వెళ్ళే పడతాయి.జనసేన ఏలా అధికారం వస్తుందంటూ వ్యాఖ్యానించారు. బందరు,పెడనల్లోను ఆయన ఇదే మాటన్నారు. పవన్ కేసులు కొట్టించుకోవడానికి జగన్ రేపు ఢిల్లీ వెళ్తున్నారంటూ ఓ విమర్శ చేసూ ్త,చంద్రబాబు అన్యాయంగా జైలు పెట్టారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలోను ఆయన ఎవ్వరిని దేహీ అనమంటున్నారు. పవన్ కార్యక్రమాలకు దివిసీమ.బందరు వారాహి యాత్రకు టీడీపీ కార్యకర్తలు తరలివచ్చినా,ఆయనంటే పడిచచ్చేంత అభిమానం చూపించే కార్యకర్తలు దూరంగానే ఉన్నారు.ఈ పరిణామాల నడుమ బీజెపీ కోర్ కమిటీ పవన్ ఆరోపణలపై మౌనంగా ఉండాలనే దిశలో ఉంది.ఆ మేరకు పార్టీ రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి సైతం జనసేన పవన్ అబిప్రాయాలు ఆయనవని పొత్తులపై రాష్ట్ర నాయకత్వం నిర్ణయయం తీసుకోదని జాతీయ పార్టీ నిర్ణయమని ప్రకటించారు.వీటన్నింటి మధ్య పవన్‌తో కలిసి వెళ్తానంటమే కాకుండా దివిసీమలో ఆయన వారాహి పాదయాత్రలో పాల్గొన్న సీపీఐ నేతలు చంద్రబాబు అరెస్ట్‌లో బిజెపి పాత్ర ఉందని వ్యాఖ్యానించారు. టీడీపీలో కొందరు నాయకులు ఈ అభిప్రాయంతోనే ఉన్నారు.వీటిని పవన్ ఖండించడం లేదు.ఈ పరిణామాలను బట్టి ఆయన బిజెపికి దూరం అవుతున్నారా ? అనే సందిగ్దత రాజకీయ వర్గాల్లో ఉంది. తెలుగుదేశం సీనియర్ నేతలు కొందరు పవన్ బిజెపితో కలిస్తే మైనార్టీ ఓటర్లు దూరం అవుతారనే అభిప్రాయాన్ని వద్ద వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు.

# రాష్ట్రంలో 8వేల ప్రైవేటు ఆసుపత్రులు

## స్టేట్ హెల్త్ ఆఫ క్లినికల్ ఎస్టాబిష్‌మెంట్ ఆఫీసరు డా.వంశీ

**రాజవొమ్మంగి, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కలిపి 8 వేల ప్రవేటు ఆసుపత్రులు కొనసాగుతున్నాయని డైరక్టర్ ఆఫ్ క్లినికల్ ఎస్టాబిస్‌మెంట్ హెల్త్ ఆఫీసరు డా.వంశీ అన్నారు. బుధవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కింద్ర యంపిపి పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి చింతూరు, రంపచోడవరం డివిజన్ల రాష్ట్ర పరిశీలకులుగా ఆయన వచ్చారు. ఈసందర్భంగా ప్రభాతవార్త ఆయన మాట్లాడుతూ 8 వేల ప్రవేటు ఆసుపత్రులు ప్రతీ ఐదుసంవత్సరాలకు ఒకసారి రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్‌ను తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రాష్ట్ర డైరక్టర్ వారికి రెన్యూవల్, పిర్యాదులు వస్తే వాటిని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఉండే క్లినికల్ ఎస్టాబిష్‌మెంట్ డెమో ఆఫీసరుకి పంపడం జరుగుతుందన్నారు. డెమో పరిశీలన చేసి నివేదిక డైరక్టర్ వారికి ఇవ్వాలన్నారు. ప్రవేటు హాస్పటల్స్‌లో బేసిక్ ల్యాబ్‌రేటరీలు నియమాలను పాటించాలన్నారు. ల్యాబ్ ఏర్పాటును యంబిబియస్ వైద్యులు పరిశీలన చేసి ఇచ్చే నివేదికపై ల్యాబ్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. చింతూరు, రంపచోడవరం డివిజన్లలో జగనన్న ఆరోగ్య సురక్షలో 113 వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నట్లు డా.వంశీ అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ బూసరి సత్యనారాయణ, డా.రవీంద్ర, డా.యామిని ప్రియ, డా.ఉషశ్రీ పాల్గొన్నారు.

# ఎపి ఫైబర్ గ్రిడ్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫైబర్‌గ్రిడ్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది.ఈ కేసులో చంద్రబాబును అన్యాయం,.రాజకీయ కక్షతో చేరా ్చరని ఆయన తరపు న్యాయవాది సిద్ధార్థ అగర్వాల్ తన వాదనలను విన్పించారు.ప్రక్రియలో లోపాలను, ఎవరో చేసిన తప్పులకు అప్పటి సీఎం చంద్రబాబును ఎలా బాధ్యులను చేస్తారని వాదించారు.రెండు సంవత్సరాలు కితం ఈ కేసు నమోదు చేసి,ఇప్పుడు చంద్రబాబును నిందితుడి చేర్చడం ఏమిటని ప్రశ్నించారు.ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు.అయితే ఈ కేసులో సీఐడీ వాదనలను వినాల్సి ఉందని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.కేసును ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది.

## వార్తాఫలం

**మేషం:** అన్నింటికీ ధనమే మూలమని నిరూపించే విధంగా సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**వృషభం :** పట్టువిడుపు ధోరణిని కనబరుస్తారు. క్రయవిక్రయాలలో జాగ్రత్తగా మెలుగుతారు.

**మిథునం :** గతంలో దూరమైన వర్గం తిరిగి చేరువవుతారు. దైవదర్శనం చేసుకుంటారు.

**కర్కాటకం :** సహోదర,సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ, సహకారాలను అందిస్తారు.

**సింహం :** దీర్ఘాలోచనలు చేస్తారు. లిఖిత పూర్వక ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

**కన్య :** స్నేహితుల సహకారం లభిస్తుంది. చతురోక్తులతో కూడిన సంభాషణలు సాగిస్తారు.

**తుల :** వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూల పడతాయి. కోర్టువ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి.

**వృశ్చికం :** సందర్భోచితంగా వ్యవహరిస్తారు.అయినప్పటికీ పనులు నిదానంగా సాగుతాయి.

**ధనుస్సు :** న్యాయంగా మీకు రావలసిన ధనం చేతికందుతుంది. విదేశీయానయత్నాలు కలిసి వస్తాయి.

**మకరం :** మీ వైఖరిలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. ఉద్యోగావకాశాలు కలిసి వస్తాయి.

**కుంభం :** సంభాషణలు, చర్చలు, సంప్రదింపులతో క్షణం తీరిక లేకుండా కాలం గడుపుతారు.

**మీనం :** విధానపరమైన ముఖ్య విషయాలు సానుకూల పడతాయి. ఆర్థికలావాదేవీలు బాగుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:04/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 657869
2nd Prize Rs.7000/- 37428
3rd Prize Rs.3500/-
04209 10464 15127 38717 54698
57349 58332 77854 86660 96662
4th Prize Rs.200/-
1511 2128 2659 2874 4497 6538 7167
7932 8920 9634
5th Prize Rs.100/-
1005 1516 2549 4163 4402 6431 6941
7137 7190 7209
6th Prize Rs.50/-
0057 1998 3970 5765 6740 7767 8884
0454 2064 3997 6015 6780 7918 8993
0472 2310 4183 6058 7001 7963 9436
0501 2501 4383 6120 7140 8006 9510
0580 2615 4454 6211 7216 8041 9700
0823 2642 4871 6219 7251 8179 9762
0965 2759 4950 6222 7258 8290 9763
0970 2887 5186 6290 7293 8302 9782
1138 3039 5217 6425 7364 8347 9811
1181 3168 5235 6523 7372 8369 9979
1333 3300 5303 6542 7390 8488
1481 3381 5502 6580 7433 8642
1684 3490 5654 6714 7452 8699
1691 3796 5674 6715 7542 8757
1709 3814 5682 6730 7758 8875

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 271463
2nd Prize Rs.7000/- 98877
3rd Prize Rs.3500/-
00783 12419 20649 27703 34277
46849 79280 93505 93506 98146
4th Prize Rs.200/-
1056 1210 3146 4192 4270 5441 5914
6178 6198 9400
5th Prize Rs.100/-
1221 2150 2430 2955 4256 4987 7385
7998 8235 9716
6th Prize Rs.50/-
0092 1479 2721 4002 5568 7007 8651
0097 1492 2854 4038 5592 7042 8751
0157 1539 2882 4099 5769 7239 8774
0176 1597 3048 4127 5938 7279 9221
0393 1645 3159 4588 5957 7395 9401
0415 1686 3179 4774 6107 7472 9659
0442 1730 3194 5012 6150 7503 9693
0873 1795 3350 5086 6296 7916 9820
0891 1888 3357 5139 6360 7992 9857
1083 2131 3558 5245 6371 8000 9865
1281 2163 3578 5263 6422 8010
1416 2255 3639 5292 6480 8177
1419 2389 3895 5293 6621 8217
1439 2402 3919 5311 6729 8363
1446 2408 3942 5542 6976 8465

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:04/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 171936
2nd Prize Rs.7000/- 09755
3rd Prize Rs.3500/-
03048 14407 22121 24000 26138
29241 34764 60264 64109 72864
4th Prize Rs.200/-
0785 1244 2456 3533 3935 4872 6156
8335 8684 8837
5th Prize Rs.100/-
0657 4141 4567 4991 5544 8004 8090
8456 8784 9633
6th Prize Rs.50/-
0057 1895 3078 4358 5516 7310 9093
0128 1985 3247 4475 5636 7342 9156
0226 2116 3356 4580 5777 7485 9347
0338 2294 3501 4593 5905 7535 9429
0365 2330 3604 4642 6087 7551 9588
0522 2515 3726 4756 6195 7716 9592
0912 2563 3746 4905 6232 8232 9662
1119 2618 3786 4921 6502 8271 9729
1130 2619 3836 5026 6519 8328 9857
1223 2687 3840 5042 6946 8435 9967
1289 2703 3891 5175 6949 8491
1367 2801 3927 5348 7113 8647
1616 2960 3997 5379 7146 8794
1703 2979 4223 5394 7249 8806
1853 3009 4331 5414 7295 8913

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 763148
2nd Prize Rs.7000/- 41045
3rd Prize Rs.3500/-
12121 17191 23739 34897 49091
56331 66316 69657 75841 97414
4th Prize Rs.200/-
0261 1116 2362 2611 5807 6917 8188
8607 9181 9586
5th Prize Rs.100/-
0329 0520 3098 3963 4114 6083 6196
6557 7490 9928
6th Prize Rs.50/-
0044 1017 2679 4302 5685 7664 9164
0051 1197 2821 4360 6057 7978 9347
0067 1385 2861 4462 6143 8059 9396
0344 1528 2868 4548 6192 8197 9423
0484 1703 3041 4638 6580 8264 9540
0528 1756 3093 4664 6591 8305 9577
0566 1785 3100 4755 6610 8345 9647
0596 1843 3104 4901 6683 8386 9801
0690 1879 3162 4949 6742 8478 9828
0746 2058 3429 5037 7069 8559 9934
0757 2084 3542 5178 7087 8645
0825 2225 3906 5239 7295 8688
0900 2289 4088 5303 7356 9003
0931 2538 4117 5417 7398 9059
0982 2547 4301 5607 7650 9104

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:04/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 638904
2nd Prize Rs.7000/- 38596
3rd Prize Rs.3500/-
05249 35831 37396 42834 48345
51597 58468 75398 79597 86369
4th Prize Rs.200/-
0093 0146 1908 1923 3933 4639 4739
5547 7366 7760
5th Prize Rs.100/-
0077 0982 1241 1296 2361 2637 2679
4117 6149 6777
6th Prize Rs.50/-
0032 1299 3119 4619 5814 7015 9253
0109 1334 3173 4652 5821 7051 9283
0217 1593 3229 4727 5970 7106 9346
0287 1649 3351 4817 6352 7287 9423
0317 1752 3379 4886 6353 8134 9431
0365 1965 3405 4897 6434 8352 9599
0417 1971 3555 5071 6440 8358 9627
0443 2122 3608 5157 6511 8458 9853
0551 2215 3747 5190 6538 8481 9870
0678 2259 3824 5257 6584 8487 9979
0731 2442 3953 5320 6597 8801
0962 2478 4363 5396 6650 8914
1104 2511 4400 5448 6666 8951
1144 2535 4488 5543 6759 8991
1190 2766 4530 5605 6980 9040

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 513161
2nd Prize Rs.7000/- 91733
3rd Prize Rs.3500/-
09965 23644 43554 72015 74619
75406 81591 85668 92405 97373
4th Prize Rs.200/-
1259 1891 2312 3634 4161 6813 8326
8741 9206 9437
5th Prize Rs.100/-
0301 1243 5100 5356 6982 7598 8144
8194 8858 9005
6th Prize Rs.50/-
0022 1391 3186 4914 6651 8072 9124
0085 1411 3194 4919 6739 8322 9189
0122 1471 3420 4968 6960 8408 9263
0145 1517 3496 5140 7076 8462 9548
0260 1528 3552 5200 7088 8625 9552
0263 1588 3585 5211 7127 8644 9553
0462 1753 3655 5241 7152 8701 9691
0473 1821 3783 5411 7281 8872 9795
0655 2131 3955 5412 7417 8982 9833
0659 2276 4051 6146 7424 9013 9872
0697 2425 4339 6239 7513 9022
0885 2993 4342 6276 7577 9044
0925 3020 4654 6374 7707 9053
1134 3139 4860 6421 7714 9057
1309 3169 4896 6631 7960 9113

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:04/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 862256
2nd Prize Rs.7000/- 11249
3rd Prize Rs.3500/-
06232 13392 19076 21829 45793
55466 62108 75439 77523 89118
4th Prize Rs.200/-
1087 1536 4664 6905 7029 7571 7707
9073 9333 9847
5th Prize Rs.100/-
2005 2777 3738 4711 7389 7677 7950
7989 8779 9581
6th Prize Rs.50/-
0041 0984 2411 4532 5702 7504 9272
0129 1039 2606 4568 5794 7639 9290
0201 1046 2759 4582 6123 7684 9317
0227 1217 2882 4680 6210 7696 9325
0309 1307 2929 4682 6295 7801 9345
0362 1338 3096 4786 6309 7811 9462
0364 1442 3356 4849 6731 7907 9591
0374 1581 3549 5103 6844 8011 9615
0554 1598 3631 5110 6978 8212 9676
0644 1624 3781 5135 7040 8273 9984
0680 1805 3978 5156 7092 8295
0843 1842 4155 5178 7283 8398
0845 2345 4361 5211 7341 8713
0949 2381 4493 5351 7354 8735
0953 2406 4505 5370 7384 9123

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 454647
2nd Prize Rs.7000/- 52399
3rd Prize Rs.3500/-
08043 13600 14341 38603 44244
57162 74644 83391 97051 98410
4th Prize Rs.200/-
0165 1686 4208 6382 6408 6927 7342
7717 9679 9731
5th Prize Rs.100/-
0350 2440 3812 4241 8021 8028 8452
8518 8703 9016
6th Prize Rs.50/-
0045 1818 3303 4795 6916 7898 9183
0122 1870 3326 4919 7071 7964 9312
0290 1892 3359 4935 7186 8020 9358
0385 2143 3392 4999 7229 8186 9369
0455 2153 3438 5002 7256 8205 9375
0756 2214 3458 5035 7265 8220 9541
0792 2272 3613 5200 7341 8365 9612
0802 2334 3810 5259 7406 8568 9823
0975 2395 3929 5370 7528 8666 9887
1090 2487 4198 6364 7571 8682 9988
1257 2906 4263 6545 7682 8834
1407 2921 4332 6546 7738 8925
1678 3040 4343 6567 7822 8957
1685 3074 4363 6570 7832 9021
1788 3263 4588 6758 7896 9046

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:04/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 243622
2nd Prize Rs.7000/- 38104
3rd Prize Rs.3500/-
05158 13167 14268 20269 21407
26686 39514 52670 75727 76996
4th Prize Rs.200/-
1518 2843 2870 2944 5417 6859 7535
8710 9666 9785
5th Prize Rs.100/-
1154 2150 4346 4835 5214 5602 5793
6839 8171 8431
6th Prize Rs.50/-
0068 0983 3058 4843 6280 7506 9156
0105 1169 3227 4876 6359 7507 9178
0113 1186 3353 4908 6370 7597 9295
0134 1188 3436 4954 6379 7699 9425
0235 1258 3508 5038 6548 7724 9537
0376 1307 3844 5043 6757 7860 9610
0405 1330 3925 5307 6771 7895 9669
0449 1575 3930 5488 6789 8464 9794
0461 1788 4011 5502 6826 8507 9856
0467 1896 4032 5631 6886 8516 9879
0469 2043 4095 5777 6902 8846
0617 2421 4436 5786 6966 8909
0743 2618 4499 5996 7159 9027
0828 2800 4692 6138 7431 9035
0837 2911 4728 6195 7475 9131

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 934820
2nd Prize Rs.7000/- 72823
3rd Prize Rs.3500/-
04395 13123 20983 22655 47799
50204 66345 68763 80347 92709
4th Prize Rs.200/-
1701 2331 2731 3313 4267 4293 5070
9225 9485 9529
5th Prize Rs.100/-
1567 2488 3353 4432 6624 6878 7068
8195 8332 8356
6th Prize Rs.50/-
0046 1015 2724 4532 5934 7077 8869
0068 1031 2799 4625 5962 7265 8922
0077 1036 2879 4704 6119 7333 9105
0081 1228 2904 4712 6140 7344 9115
0302 1262 3129 4740 6146 7483 9403
0432 1274 3354 4852 6169 7825 9631
0564 1346 3491 5010 6261 8059 9919
0628 1448 3817 5252 6329 8153 9948
0633 1459 3847 5610 6526 8235 9969
0643 1547 3880 5622 6540 8340 9971
0684 2055 4187 5681 6545 8370
0794 2094 4198 5700 6610 8772
0961 2255 4498 5740 6704 8805
0970 2282 4509 5880 6788 8855
0991 2413 4528 5912 6818 8858

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:04/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 169300
2nd Prize Rs.7000/- 82338
3rd Prize Rs.3500/-
14617 25830 36726 47503 58312
58891 69146 71123 82628 93304
4th Prize Rs.200/-
0582 0963 2355 3799 4522 7408 7916
7955 8687 9711
5th Prize Rs.100/-
0867 0990 1800 1895 2371 4553 4673
5550 7957 9555
6th Prize Rs.50/-
0092 1129 2566 4096 5219 7158 8946
0174 1220 2655 4280 5286 7603 9043
0181 1509 2936 4302 5450 7626 9121
0195 1585 2957 4351 5713 7803 9332
0219 1730 2985 4516 5730 7919 9434
0239 1778 3034 4583 5892 8063 9607
0291 1926 3177 4638 5954 8188 9660
0461 2006 3231 4796 5991 8208 9753
0469 2013 3385 4853 6285 8221 9815
0561 2246 3531 4872 6508 8234 9884
0607 2312 3565 4882 6765 8389
0687 2346 3702 4911 6775 8422
0711 2375 3924 4930 6950 8498
0718 2424 4006 5071 6998 8540
0964 2511 4043 5192 7023 8663

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 768149
2nd Prize Rs.7000/- 46943
3rd Prize Rs.3500/-
13579 24526 35169 35970 46534
57726 68775 79722 81179 92284
4th Prize Rs.200/-
1068 2371 3584 4058 4105 5496 7919
8571 9130 9815
5th Prize Rs.100/-
2855 3039 3287 3295 3325 6369 6705
6796 7982 8023
6th Prize Rs.50/-
0076 1060 3086 4292 5280 6841 8680
0223 1197 3102 4336 5407 6993 8735
0275 1356 3164 4346 5440 7007 8953
0561 1525 3237 4525 5601 7028 9183
0568 1534 3298 4565 5707 7141 9351
0592 1550 3439 4609 5746 7263 9445
0667 1667 3443 4754 5763 7272 9530
0671 1700 3604 4772 5949 7667 9540
0728 1865 3605 4865 5962 7698 9887
0730 2197 3634 4887 6016 7948 9996
0737 2269 3676 4924 6130 7995
0817 2534 3910 5001 6284 8201
0915 2547 4044 5003 6379 8292
0969 2775 4205 5148 6417 8398
1052 2970 4266 5149 6674 8607

05-10Pg3exHMNWJQER:Layout 1 1/1/02 6:09 AM Page 1





## రూ.14లక్షలు విలువైన 16కిలోల వెండి ఆభరణాలు బహూకరణ

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి 14లక్షల రూపాయలు విలువైన 16 కిలోల వెండితో తయారుచేసిన ఆభరణాలను దాత విరాళంగా అందించారు. బుధవారం ఉదయం తిరుపతికి చెందిన సూర నరహరి, కుసుమ దంపతులు కపిలేశ్వరునికి వెండి నాగపడక, వెండి కిరీటం ఆభరణాలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

# అలిపిరిలో శిథిలావస్థ మండపం తొలగింపునకు చర్యలు

### రూ.1.36కోట్లతో త్వరలో పునర్నిర్మాణ పనులు

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలకు పూర్వం కాలినడకన వచ్చే భక్తులు తిరుపతి అలిపిరి వద్ద కొద్దిసేపు విశ్రాంతి తీసుకునేందుకు 16వ శతాబ్ధంలో అప్పటి రాజులు నిర్మించిన రాతిమండపం శిధిలావస్థకు చేరుకుంది. నడకదారి భక్తులు అలిపిరి పాదాలమండపం వద్దకు చేరుకోవడానికి ముందు ఈ మండపంలో కూర్చుని విశ్రాంతి తీసుకుంటారు. ఈ మండపం ప్రస్తుతం శిధిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉంది. దీన్ని గమనించి టిటిడి ఇంజనీరింగ్ విభాగం, విజిలెన్స్ అధికారులు మండపం ప్రమాద పరస్థితులపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. ఈమండపానికి మరమ్మతులు చేసే వీలుకూడా లేదు. ఈ నేపధ్యంలో రాతిమండపాన్ని తొలగించి కొత్తగా పునర్నిర్మాణ పనులు చేపట్టడమే మంచిదని ఇఒకు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. దీంతో బుధవారం ఉదయం అలిపిరి వద్ద శిధిలావస్థకు చేరిన మండపాన్ని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పరిశీలించారు. టిటిడి జెఇఒ వీరబ్ర హ్మాం, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఇఇ ప్రసాద్, డిప్యూటీ ఇఇ ప్రకాశ్‌బాబు, ఎఇ బాలకృష్ణ, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఇఒ వెంట ఉండి శిధిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉన్న రాతిమండపాన్ని పరిశీలిం చారు. ఈ మండపం వద్ద భక్తులు ఎవరూ కూర్చునేవీలు లేకుండా ముందు జాగ్రత్తగా ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. ఈ మండపాన్ని క్షుణ్ణంగా పరిశీ లించిన ఇఒ ధర్మారెడ్డి అనంతరం మీడియాప్రతినిధులతో మాట్లాడారు. అలిపిరి వద్ద అతిపురాతన రాతిమండపం ప్రస్తుతం శిధిలావస్థకు చేరిందని, దీన్ని మరమ్మతులు చేపట్టే వీలుకూడా లేదన్నారు. నడకమార్గంలో కుడివైపు ఉన్న ఈ రాతిమండపాన్ని గతంలో ఒకసారి మరమ్మతుచేశారనాన్నరు. ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకోవడంతో పూర్తిగా తొలగించి పునర్నిర్మాంచాలని టిటిడి నిర్ణయించిందన్నారు. ఇందులోని రాతి స్తంభాలు, పై కప్పు రాతిబండలు పునర్నిర్మాణంలో ఉపయోగిస్తా మన్నారు. మండపం వెనుక వైపు గోడ కూడా పూర్తిగా కూలిపోయిందన్నారు. భక్తులు వెళ్ళకుండా ఫెన్సింగ్ వేశారు. 1.36కోట్ల రూపాయలతో ఈ రాతిమండపాన్ని పునర్నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఇఒ చెప్పారు.



## పవన్ కళ్యాణ్ వ్యవహార సరళిపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తాం: దగ్గుపాటి పురందేశ్వరి



**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కళ్యాణ్ వ్యవహార సరళిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని భారతీయ జనతా పార్టీ దగ్గుపాటి పురందేశ్వరి స్పష్టం చేసారు. ఆయన అక్కడక్కడ సభలో చేసే వ్యాఖ్యలు, ఇతరంశాలపై బీజేపీ నేతలెవ్వరు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పొత్తుల విషయంలో ఏ నిర్ణమైన తమ కేంద్రనాయకత్వమే తీసుకుం టుందన్నారు. తమది జాతీయ పార్టీ అన్నారు. అప్పటికప్పుడు విధాన నిర్ణయాలు తీసుకోలేమన్నారు. అధిష్టాన నిర్ణయాలను అనుసరించి ముందుకు సాగుతామన్నారు. పవన్ ఇప్పటికి ఎన్డిఏలో ఉన్నారన్నారు. ఆయన మాత్రం విధాన నిర్ణయాలు తీసుకుంటూ వాటిని బిజెపి అనుసరించాలనడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలన్నారు.. బీజేపితో కలిసి వెళితే ఓట్లు వస్తాయోమోగాని, జనసేన నుంచి ఎంత మంది అసెంబ్లీకి వెళతామో గ్యారెంటీ ఇవ్వలేమంటూ పవన్ తమ పార్టీ నేతల సమావేశంలో మాట్లాడిన మాటలపై స్పందిస్తూ నిన్నటి మా కోర్ కమిటీ సమావేశం విజయవాడలో జరిగిందన్నారు. ఈ సమావేశంలో పవన్ మాటలపై స్పందిచాల్సిన అవసరం లేదని నిర్ణయించామన్నారు. బిజెపి ఒక నిర్దిష్ట ఆలోచనా విధానంతో ఉందన్నారు. రాష్ట్రంలో మా బలం మాకుందన్నారు. పవన్ ప్రతి కామెంట్‌పై ప్రతి కామెంట్ మీద తాను స్పందించనన్నారు. టీడీపీతో పవన్ పార్టీ పొత్తు కచ్చితం కావొచ్చు. మా పార్టీ స్టాండ్ ఏంటనేది అధినాయకత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కోర్ కమిటీ సమావేశంలో పార్టీ కీలకనేతలు సోము వీర్రాజు, ఎంపీ జీవీఎల్ నరసింహారావు, మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ సుజనాచౌదరి, జాతీయ కార్యదర్శి సత్యకుమార్, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, కమిటీ సభ్యులు చంద్రమౌళి, రేలంగి శ్రీదేవి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దయాకర్‌రెడి, సీతారామాంజనేయచౌదరి, శివన్నారాయణ, కాశీ విశ్వనాధ రాజులు పాల్గొన్నారన్నారన్నారు. కోర్ కమిటీ సమావేశంలో దసరా పండుగకు ముందేపార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, జాతీయ నాయకుడు సంతోష్ పాల్గొంటారని తెలిపారు.

# విశాఖ సీమెన్స్ స్కిల్ సెంటర్‌కు ప్రధాని ఫొటో, పేరుతో బోర్డు ప్రత్యక్షం

### లేదన్న స్కిల్‌సెంటర్‌కు బోర్డు ఎలా పెట్టారో సిఎం నోరు విప్పాలి

### తనను తాను కాపాడుకునే యత్నంలో జగన్‌రెడ్డి

### మీడియాతో టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



**అమరావతి, అక్టోబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబుపై పెట్టిన అక్రమ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కోర్టుల్లో వైకాపా ప్రభుత్వానికి మొట్టికాయలు తప్పవని భావించి జగన్‌రెడ్డి కొత్తకొత్త తుగ్గక్ ఐడియాలకు తెరలేపారని తెదేపా ఎమ్మెల్సీ పంచుమరినత అనురాధ మండిపడ్డారు. వైజాగ్‌లోని ఆంధ్రాయూనివర్సిటీలోని సీమెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బోర్డును తీసేసి ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన (పిఎంకేవీవై) అనే బోర్డును తలిగించారని ఆమెపేర్కొన్నారు. బుధవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో పలు విషయాలను ప్రస్తావించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు తప్పని చెప్పిన వైకాపా ప్రభుత్వం పిఎంకేవీవై పేరు ఎలా పెట్టిందన్నారు.. ప్రధానమంత్రి పేరు పెట్టటానికి మేం వ్యతిరేకం కాదని, నిన్నటివరకు రాష్ట్రంలో ఎక్కడా స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ లేదని చెప్పిన జగన్‌రెడ్డి ప్రభుత్వం నేడుఅదే సెంటర్‌కు ప్రధాని పేరుఎలా పెట్టారని ప్రశ్నించారు.. స్కిల్‌ను స్కామ్ అని, రాష్ట్రం మొత్తం మీద ఒక్క స్కిల్ సెంటర్ కూడ ఏర్పాటు చేయలదేని, ఇపుడు అదేసెంటర్లకు ప్రధాని పేరు, ఫొటోపెట్టడం విడ్డూరం కాదా? అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్కిల్ సెంటర్లలోఒక్క పరికరరం పెట్టలేదని అన్నారని, ప్రధాని పేరు, ఫొటోపెట్టారు, కేబినేట్ ఆమోదం లేదన్నారు. ప్రధాని పేరు, ఫొటో పెట్టారన్నారు. మనీ లాండరింఫ్ జరిగిందన్నారు. ప్రధాని ఫొటో, పేఉ పెట్టారరి, ఒప్పందాలకు, జీవోలకు పొంతన లేదన్నారు. ప్రధాని ఫొటో, పేరు పెట్టారని చెప్పారు.. జగన్‌రెడ్డి మతలబులు ప్రజలకు తెలిసిపోయిందన్నారు. అవినీతి కేసుల్లో కూరుకుపోయిన జగన్‌రెడ్డికి కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించే దమ్ము లేదన్నారు. చంద్రబాబు నాయుడు మచ్చలేని చంద్రుడుగా, కడిగిన ముత్యంలా తిరిగి వస్తున్నారని జగన్‌రెడ్డి వణికిపోతున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులోఎటువంటి అవినీతి జరగలేదని నిజాన్ని తలంచిన జగన్‌రెడ్డి, ప్రధానమంత్రి ఫొటో పెట్టుకుని తనను తాను కాపాడుకునే ప్రయత్నంలో భాగమే విశాఖలో సీమెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు పిఎంకేవివై బోర్డు తగిలించారని చెప్పారు. 31 కేసుల్లో జగన్‌రెడ్డి ఇరుక్కుని, ఆ కేసుల్లో పదేళ్లుగా బెయిల్‌పై తిరుగుతూ, కేంద్ర ప్రభుత్వఆశీస్సులు లేకపోతే, నిలవనీడలేని జగన్‌రెడ్డి కేంద్రాన్ని ప్రసన్నం చేసుకునే పనిలోపడ్డారన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పై కనీస అవగాహన లేనిమంత్రులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని అనురాధ ధ్వజమెత్తారు. పోలవరానికి ఎన్ని గేట్లు ఉంటాయో తెలియని మంత్రి కాపులను ఇష్టమొచ్చినట్టు దుర్భాషలాడుతున్నారని దుయ్యబట్టారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న మంత్రులు నేడు విశాఖ ఆంధ్రా యూనివర్సిటీలోని సీమెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు బోర్డు ఎందుకు మార్చారో ప్రజలకు చెప్పాలని అన్నారు.



బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో టిడిపి నూతన ఆడియో సాంగ్ సిడిని విడుదల చేసిన అచ్చెన్నాయుడు, దేవినేని ఉమా, వర్ల రామయ్య, తదితరులు

# చంద్రబాబుకు మద్దతుగా పెరుగుతున్న ప్రజాఉద్యమం

### నూతన ఆడియో సిడి ఆవిష్కరణలో అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి అన్యాయంగా జైలులోపెట్టిందని, ఎలాంది ఆధారాలు లేకుండా ఈ చర్యకు పాల్పడిందనే విషయాన్ని ప్రజల్లోని మరింత బలంగా తీసుకెళ్లాలని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. ప్రభుత్వ అరాచాలపై పోరాడాలని పార్టీశ్రేణులకు ఆయన విజ్ఞప్తిచేశారు. బుధవారం ఇక్కడి పార్టీకార్యాలయంలో ప్రఖ్యాత రంగస్థల కళాకారుడు, తెదేపా నేత గుమ్మడి గోపాల కృష్ణ రచించి, స్వరపరిచిన గీతం ఆడియో ఆవిష్కరణ సిడిని అచ్చెన్నాయుడు విడుదలచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తమ అధినేత జైలులో ఉన్నారని తెలిసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు రోడ్లపైకి వచ్చిన నిరసర దీక్షలు చేపడుతున్నారు. రాష్ట్రంలోజరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమాన్ని మరింత ఊపునిచ్చేలా ఈ పాట ఉందని, అందుకు గుమ్మడి గోపాల కృష్ణను పార్టీ తరపున అభినందిస్తున్నామని అన్నారు. తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు పట్టాభి, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, గుమ్మడిగోపాల కృష్ణ, పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మంచం పట్టిన 'ఉప్పివలస'

### డయేరియా విజృంభణతో వణికిపోతున్న బాధితులు

### రోజురోజుకు ప్రబలుతున్న వ్యాధి

### పట్టించుకోని ఆరోగ్య సిబ్బంది



ఉప్పివలస గ్రామం

**శ్రీకాకుళం జిల్లా (రణస్థలం), అక్టోబరు 4 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలో రణస్థలం మండలంలోని ఉప్పివలస గ్రామంలో గత



వ్యాధి బారిన పడిన వృద్ధులు లోడగల సోములు, కోండ్రు సూరప్పడు

15రోజులుగా డయేరియా విజృంబిచండంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వ్యాధి బారినపడ్డ వారికి వాంతులు, విరోచనాలు ఎక్కువ కావడంతో వారంతా ప్రైవేటు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. సుమారు 250కుటుంబాలున్న ఈ గ్రామానికి అమడదూరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆరోగ్య శిభిరాల జాడ కనిపించడం లేదున్న ఆరోపణలు ఉన్నాయి. గ్రామంలో అధిక సంఖ్యలో రోగులు డయేరియాతో బాధపడుతున్నా ఆరోగ్య సిబ్బంది మాత్రం నిర్లక్ష్యాన్ని వీడడం లేదని బాధితులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో లోడగల సోములు, కోంద్రు సూరప్పడు, నక్కిట్ల ఆదిలక్ష్మీ, పిట్ట ఆదిలక్ష్మీ, బూర తవుడు, యడ్ల ఈశ్వరమ్మ, బొంతు విజయ్‌తో పాటు అనేక మంది వృద్ధులు, చిన్నారులు ఈ వ్యాధి బారిన పడి బాధపడుతున్నారు. రోజురోజుకు ఈ వ్యాధి ప్రబలడంతో బాధితులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా డయేరియా గ్రామాన్నిచుట్టుముట్టడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా వైద్యశాఖ సిబ్బంది కేసుల గురించి ఆరా తీయడంలేదు. **రూ.వేలల్లో ఖర్చు:** డయేరియా బాధితులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించడంతో వ్యాధి చికిత్స కొరకు రూ.వేలల్లో ఖర్చు అవుతోందని బాధితులు వాపోతున్నారు. వ్యాధి తీవ్రతను బట్టి ఆసుపత్రుల్లో ఫీజు మరింత అధికంగా ఉంటున్నాయని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. **పట్టించుకోని ఆరోగ్య సిబ్బంది:** ఉప్పివలస గ్రామంలో డయేరియాతో గ్రామస్తులు బాధపడుతుంటే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏమీ పట్టనట్లుగా ఉంటున్నారని బాధితులు వాపోతున్నారు. గ్రామంలో ఉన్న ఆశా, ఎఎన్ఎంలు డయేరియాతో బాధపడుతున్న వారి నుంచి ఆరోగ్య పరీక్షలు చేయించడం సమస్య తీవ్రంగా ఉంటే మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడం లాంటివి చేయాలి. కాని ఇవేమి పట్టనట్లుగా వ్యవహిస్తున్నారు. ప్రజల ఆరోగ్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వంటి మహోన్నత కార్యక్ర మాలను అమలు చేస్తున్నా అవి అధికారులు అచరణకు నోచుకోవడం లేదు.

**గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి:** గ్రామంలో రోజురోజుకు డయేరియా ప్రబలుతోందని గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధి బారిన పడ్డ వారికి మెరుగైన వైద్య సేవలందించాలని ఉప్పివలస గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# తీరప్రాంతంలో విద్యారంగానికి మరింత వెలుగు

**నరసాపురం అక్టోబర్ 4 ప్రభాతవార్త:** నరసాపురం తీరప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురంలో ఆక్వా యూనివర్శిటీ రూ.400 కోట్లతో ఏర్పాటుచేయడం జరుగుతోందని తరగతులు ప్రారంభమయ్యాయని దగ్గులూరులో మెడికల్ కళాశాల నిర్మాణంలోవుందని ఈ ప్రాంతంలో నాలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాల వచ్చాయని తెలిపారు. గతంలో ఒక్క వైఎన్ కళాశాల మాత్రమే వుండేదని ఇప్పుడు అనేక విద్యాసంస్థలు రావడంతోపాటు అంతర్జాతీయంగా స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల గొప్ప గుర్తింపును పొందిందన్నారు. స్వర్ణాంధ్ర కళాశాల గ్రాడ్యేషన్‌డే సందర్భంగా బుధవారం సాయంత్రం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్యను అభివృద్ధి చేయడం ఎల్.కెజి నుండి పి.జి విద్యార్ధి వరకు విదేశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు అనేక అవకాశాలనిస్తోందని యువత వీటిని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి వెన్నంటి ముఖ్యమంత్రి వున్నారనే భరోసా కల్పించారన్నారు. జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ జి.వి.ఆర్ ప్రసాదరాజు, నాస్కాం వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ శ్రీనివాసన్, కళాశాల ప్రెసిడెంట్ కొండేటి సత్యనారాయణ, గవర్నింగ్ బాడీ సభ్యులు అడ్డాల శ్రీహరి, కొండవీటి త్రినాధస్వామి, ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్‌లను ప్రదానం చేసారు.



జ్యోతి వెలిగించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

# ఫైబర్‌నెట్ ప్రాజెక్టు నాశనానికి కుట్రలో అసలు దోషి జగన్

### 524 కిలోమీటర్ల ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌ను కత్తిరించేశారు

### కుట్రల అమలుకోసమే అనర్హుడైనా.. గౌరీశంకర్‌ను ఇడిగా నియమించారు

### ఆయనను ఎపి సిఐడి ఏనాడైనా విచారించిందా?

### చంద్రబాబు, లోకేష్‌లపై ప్రభుత్వం బురదజల్లే యత్నం

### మీడియా ఎదుట టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు పట్టాభి వీడియో చిత్ర ప్రదర్శన

**అమరావతి, అక్టోబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు అతితక్కువ ఖర్చుతో ఫైబర్‌నెట్ ప్రాజెక్టును పూర్తిచేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని, అలాంటి గొప్ప ప్రాజెక్టులోభాగంగా రాష్ట్రవ్యాప్తంగా వేసిన 24వేల కిలోమీటర్ల ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌లో, 524 కిలోమీటర్ల కేబుల్‌ను కుట్రపూరితంగా కత్తిరింపునకు జగన్‌రెడ్డి 2019 నవంబర్‌లో శ్రీకారం చుట్టారని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడినడ పట్టాభిరామ్ అన్నారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో మీడియా సమావేశంలో విడియో ప్రదర్శన నిర్వహించారు. జగన్‌రెడ్డి చెప్పిన ఈ పనిని చక్కబెట్టటానికి ఎపి ఫైబర్ నెట్‌లోఈడిగా వ్యవహరించిన అంజయ్య, ఈ మెయిల్స్ ద్వారా తన కింది అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సమాచారాన్ని ఇప్పటికే తెలియజేశామని అన్నారు. ఆది నుంచి జగననరెడ్డి ఫైబర్ నెట్ ప్రాజెక్టుపైఎంత విద్వేషంతో ఉన్నారోచెప్పటానికి ఈ పరిణామాలే నిదర్శనమని అన్నారు.. ఫైబర్ నెట్ ప్రాజెక్టుపై బురద జల్లటం కోసం ఏదోరకంగా దానిలో అవినీతి జరిగిందని నిరూపించి దానిలోచంద్రబాబు పాత్ర ఉందని నిరూపించటం కోసం, జగన్‌రెడ్డి వైర్లు కత్తిరించి మరీ పడుతున్న అవస్థలను కొద్దిరోజుల క్రితంమీడియా ముందు ఉంచటం జరిగిందన్నారు. దానిపైజగన్‌రెడ్డి పత్రిక ఫైబర్‌నెట్ కేబుల్ కత్తిరించినమాట వాస్తవమేనని, అయితే కత్తిరించిన కేబుల్‌ను ఒక రహస్య ప్రదే శంలో భద్రపరిచామని హాస్యాస్పదంగా 'ఫ్యాక్ట్ చెక్' పేరుతో రాసుకొచ్చారన్నారు. అదేవిధంగా ఇటీవల హైకోర్టు ప్రభుత్వమే స్వయంగా ఫైబర్‌నెట్ కేసులో లోకేష్ నిందితుడు కాదని తేల్చిందన్నారు. మరి అలాంటపుడు నేటివరకు అకారణంగా తమ నీలి మీడియాలో లోకేష్‌పై దేనికి బురదజల్లారో పాలకులు సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు వేయించిన ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్‌ను జగన్‌రెడ్డి కత్తిరించటం కుట్రలోఒక కోణమైతే, మరోరాజకీయ కుట్ర ఏంటంటే,, జగన్‌రెడ్డి సిఎం హోదాలో ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేయటానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్‌కు బిజినెస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సిగ్నమ్ కంపెనీకి చెందిన గౌరీశంకర్‌ను ఎటువంటి అర్హత లేకపోయినా జగన్‌రెడ్డి ఏకుట్రలో



భాగంగా నియమించారని పట్టాభి ప్రశ్నించారు..ఆయన అనకున్న విధంగా ఫైబర్ నెట్ ప్రాజెక్టుపై, చంద్రబాబు, లోకేష్‌పై బురదజల్లటానికి గౌరీశంకర్ తనకు పనికొస్తాడనే జగన్‌రెడ్డి..ఎలాంటి అర్హతలు లేకపోయినా అతనిని ఫైబర్‌నెట్ ప్రాజక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించారని పట్టాభి ఆరోపించారు. గౌరీశంకర్‌ను ఈడీగా నియమిస్తూ అదేశిచ్చిన ఫైల్‌ను ప్రభుత్వంలోని కొంతమంది ఉన్నతాధికారులు స్వయంగా సిద్ధంచేసిసంతకాలు పెట్టిమరీ జగన్‌రెడ్డి వద్దకు పంపించారని పేర్కొన్నారు. అసలు అర్హతలు లేని గౌరీశంకర్‌ను ఈడీగా ఎందుకు నియమించారనే దానిపై ఎపి సిఐడి ఎపుడూనా ఆలోచన చేసిందా; ఆ గౌరీశంకర్‌ను పిలిచి విచారించిందా? అని సూటిప్రశ్న వేశారు. గౌరీశంకర్‌తన దరఖాసుతలో పొందుపరిచిన డిగ్రీ పట్టా బోగస్ అని బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, ఆగ్ర వారు తేల్చిచెప్పారన్నారు. తపుడు సర్టిఫికెట్లు సమరిపంచిన గౌరీశంకర్‌ను, అనర్హుడైన అతన్ని ఏరికోరి ఫైబర్‌నెట్ ప్రాజెక్టు ఈడీగా నియమించిన సిఎంను సిఐడి ఎందుకు విచారించదని అన్నారు. ఎపిలో ఏర్పాటైన ఫైబర్‌నెట్ ప్రాజెక్టుకు ప్రముఖుల ప్రశంసలు దక్కాయని అలాంటి ప్రాజెక్టును కుట్రపన్ని ఈ ప్రభుత్వం నాశనం చేసిందని పట్టాభి దుయ్యబట్టారు. ఫైబర్ నెట్‌పై చేస్తున్న తప్పుడు ప్రచారం, కుట్రలను ఆంధ్రా ప్రజలు గ్రహించాలని ఆయన సూచించారు.




# ప్రజాకోర్టులో వైఎస్సార్సీకి గుణపాఠం తప్పదు

### తిరుపతిలో టిడిపి నేతల వినూత్న నిరసన

**తిరుపతి,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ కక్షతో వైసిపి ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులు తెలుగుదేశంపార్టీని ఏమీ చేయలేవని, ప్రజా కోర్టులో వైసిపికి గుణపాఠం తప్పదని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. నియంత జగన్ ప్రభుత్వం తమను భయపెట్టాలని చూస్తే తాము అంతకంతకూ రెచ్చిపోవలసి వస్తుందని అన్నారు. బుధవారం తిరుపతిలోని పాతమున్సిపల్ కార్యాలయం వద్ద బాబుతో నేనే కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు సుగుణమ్మ, నరసింహయాదవ్, ఆర్‌సి మునికృష్ణ, సూరాసుధాకర్‌రెడ్డి, కంకణాల రజినీకాంత్‌నాయుడు, పనబాక లక్ష్మి, మబ్బు దేవనారాయణరెడ్డి, వట్టికుంట చినబాబు, ఊట్ల సురేంద్రనాయుడు, శింగంశెట్టి సుబ్బరామయ్య, పులిగోరు మురళి, రామ్మూర్తి రాయల్, బుల్లెట్‌రమణ, బ్యాంకు శాంతమ్మ, మనోహరాచారి, ఆనంద్‌గౌడ్, హేమంత్‌రాయల్ తదితరులు తబల, సన్నాయి. వాయిద్యం, నాదస్వరం తదితర వాటితో వినూత్నంగా వైసిపి ప్రభుత్వంపై నిరసన తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు జగన్ కుట్రకక్షపూరిత పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారన్నారు. సిఎం జగన్ మాత్రంతాననుకున్నది నెరవేర్చే దిశగా ముందుకు సాగడం శోచనీయమన్నారు.

# వందేళ్ల చరిత్ర ఉన్న బ్రిడ్జి కూలడానికి సిద్ధం

**బొబ్బిలి:అక్టోబర్4ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పారిధి గ్రామం వద్ద వేగావతి నదిపై బ్రిడ్జి 1934లో బ్రిటీష్ వారితో నిర్మింపబడ్డాది.ఆ బ్రిడ్జి ప్రస్తుతం కూలడానికి సిద్ధంగా ఉంది .వందేళ్ళ చరిత్ర ఉన్న బ్రిడ్జి ఇలా శిదిలావస్థకు చేరుకొన్న రివర్స్ లెండరింగ్ పేరుతో అధికార్లు , ప్రజాప్రతినిధులు తాత్సర్యం చేస్తున్నారు. ప్రయాణికుల గుండెళ్ళు గుబులు పుట్టిస్తూన్నరే తప్ప నూతన బ్రిడ్జి నిర్మించే యందకు సాహసించకపోవడంతో లక్ష్యల సంఖ్యలో వాహానాలు అంతర్ రాష్ట్రాలనుంచి వచ్చే పోయే వాహానాలు ఏక్షణం ఏమి జరుగుతుందనే వారు వాపోతున్నారు. ఒరిస్సా- ఆంధ్ర రాష్ట్రాలకు ఈ బ్రిడ్జిగత సంవత్సరం రిపేర్లుకోసం 40లక్షల వెచ్చించి తాత్కాలిక మరమ్మత్తులు చేసారు. ఇటీవల కురిసిన వర్షాలకు , బారీ వాహానం వాల్ డీకొట్టడంతో బ్రిడ్జి క్రిందున్న ఇనుప దూలాలుకు వంకర ఏర్పడింది. ఈవిషయం స్థానిక పోలీసులు తెలుసు కొని డిస్పీశ్రీదర్, స్థానిక ఎమ్మెల్యే వెంకట చినప్పలనాయుడు, జిల్లా రహదారులు అండ్ బంగ్లా ఇంజనీరు ఎన్ వి రమణ , మండలపార్టీనాయకులు, శంబంగి వేణుగోపాలనాయుడు వచ్చి బ్రిడ్జిని పరిశీలించి తక్షణ చర్యలు చేపడుతున్నారు. ఈబ్రిడ్జి నిర్మాణకు 2017లో అప్పటి గణుశాఖ మంత్రి సుజయ కృష్ణారంగారావు నిధులు 10కోట్లు మంజూరి చేసి శిశా ఫలకంవేసారు. వైఎస్ఆర్ ప్రభుత్వం రివర్స్ టెంటరింగ్ పేరుతో2022లో 11మంజూరి చేసి శిలాఫలకంవేసి రీడిజన్ పేరుతో పనులు ప్రారంభించలేదు. ప్రస్తు వాహాలు దారి మళ్ళించి రిపేర్లు చేపడతామని అధికార్లు తెలియజేసారు. ఇకనైనా నూతన బ్రి డ్జి నిర్మించాలని ప్రజలు కోరుచున్నారు.



# ఎసిబి అధికారులకు చిక్కిన మరో అవినీతి అధికారి

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏసీబీ అధకారుల పన్నిన ఊచ్చులో మరో అవినీతి అధికారి చిక్కాడు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి ఐడిఏలో డిప్యూటీ చీఫ్ ఇన్స్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న నాగభూషణం ఆయన సహాయకుడు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టు బడ్డారు. వారు సెన్సటార్సస్ ఫార్మసూటికల్స్ కంపెనీ నుంచి ఒక అనుమతి నిమిత్తం రూ.1,10,000లు డిమాండ్ చేసారు. దాంతో వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు, వారిచ్చిన సూచనలను అనుసరించి నాగభూషణం ,ఆయన సహాయకుని లంచంగా రసాయనం పూసిన డబ్బు అందించారు.,వాటిని నిందితులు తీసుకోగానే వారిని పట్టుకున్న ఏసీబీ వారి చేతులను నీటిలో ఉంచగా, ఆ నీరు పింక్‌రంగులోకి మారింది. దాంతో డిప్యూటీ చీఫ్ ఇన్స్‌స్పెక్టర్ నాగభూషణాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై కేసు నమోదు చేసారు.



5-10Pg4 :Layout 1 1/1/02 6:03 AM Page 1



వార్త

బలహీనమైన మనసు సంపద కిందనేగాక, పేదరికం కింద కూడా కృశించిపోతుంది.

- హేర్

# నేర రాజకీయాలను నిరోధించలేరా?

రాజకీయ నాయకులు వచ్చే ఎన్నికల గురించి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల గురించి మధనపడుతుంటారు. కాలానుగుణంగా చోటు చేసుకున్న మార్పులు, ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారం వైపు ఎలా అడుగులు వేయాలో రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే పరిష్కారంవైపు చూస్తూనే రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలి? ఎలా ఉపయోగించుకోవాలి? అని రాజకీయనాయకులు తపనపడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటి నుంచో ఉంది. అప్పట్లో రాజకీయ నాయకుల ఆలోచనలు ఎలావున్నా తమ వ్యూహాలను, అభిప్రాయాలను అంతరంగాల్లో దాచుకొని విశాల హృదయంతో సమాజ సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నట్లు కన్పించేవారు. ఏనాటి నుంచో నేరస్తులను రాజకీయాల దూరంగా ఉంచాలని అన్ని పార్టీల నేతలు ఎలుగెత్తి చాటుతూనే ఉన్నారు. మనసులో ఎలావున్నా అందరు నేతలు నేరచరితుల పట్ల వ్యతిరేక వైఖరిలో ఉన్నట్లు కన్పిస్తుంటారు. కానీ ఆచరణకు వచ్చేసరికి నేరచరితులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయకపోగా రెడ్‌కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నారు. అందుకే నేరచరితులు అవకాశాలను బట్టి ఆయా పరిస్థితులకు అనుగుణంగా ఆయాపార్టీల్లో చేరి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై మంత్రులుగా ఎదిగినవారు కూడా ఉన్నారు. ఈ విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా నాలుగేళ్ల క్రితమే తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. కొన్ని మార్గదర్శకాలను కూడా సూచించింది. తీవ్రమైన క్రిమినల్ కేసుల అభియోగాలను ఎదుర్కొంటున్నవారిని ఎన్నికల్లో పోటీకి అనర్హులను చేసే విషయంలో పార్లమెంటులో చట్టం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. దేశ అత్యున్నత న్యాయస్థానం 2019 సెప్టెంబరులో వ్యాఖ్యానించింది. భారతదేశంలో నేరమయరాజకీయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటు చట్టం తెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీం వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హతవేటు వేయాలని పబ్లిక్ ఇన్‌ట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ బిజెపి నాయకుడు అశ్వనీకుమార్ ఉపాధ్యాయ తదితరులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ విచారిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పలువ్యాఖ్యలు చేశారు. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్త చట్టం కోసం భారత ప్రజలు ఎదురుచూస్తున్నారన్నది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధమైన పాలనలో జీవించాలని ఆకాంక్షతో సమాజం ఎంతో ఆశలు పెట్టుకున్నదని ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. అంతే కాదు రాజకీయాలు నేరమయం కావడంతో ప్రజాస్వామ్యవెన్నులో వణుకు పుట్టిస్తుందని రాజ్యాంగపరమైన ఆదర్శాలను దెబ్బతీస్తున్నదని చివరకు ప్రభుత్వ మూలాలపై కూడా దాడి చేసే అవకాశాలున్నాయని రాజకీయాల్లోకి నేరచరితులను నిషేధించడం ద్వారానే దీనికి అడ్డుకట్టవేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం అన్నింటికంటే గొప్పశక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందని ఈ విషయంలో చట్టం చేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఆ సందర్భంగా కొన్ని మార్గదర్శకాలు సుప్రీం జారీ చేసింది. కానీ నేర చరితులను రాజకీయాల్లోకి అడుగుపెట్టకుండా నిరోధించలేకపోతున్నారు. ఇప్పుడు ఎలక్షన్ కమిషన్ మరొక అడుగు ముందుకు వేసి నేరచరిత్ర ఉన్నవారిని అభ్యర్థులుగా ఎంపిక చేసిన పార్టీలు ఎందుకు వారిని తమ పార్టీ తరపున పోటీకి నిలబెడుతున్నారో వివరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఇలా ఎన్నో సూచనలు, నిబంధనలు పెడుతున్నా నేరచరితుల ప్రవేశాన్ని అడ్డుకోలేకపోతున్నారు. వాస్తవంగా చూస్తే 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టడానికి కూడా భయపడుతూ ప్రజలు ఏమనుకుంటున్నారోనని జంకు ఆనాటి నేతల్లో ఉండేది. కాలంతోపాటు పరిస్థితులు మారిపోయాయి. నేరచరితులు నేరుగా ప్రత్యక్ష రాజకీయాల్లో దిగే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఎన్నికల సమయంలో నేరచరితులను దూరంగా పెట్టాలనే విషయం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఒకదశలో ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఆనాడు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కొందరి పేర్లుకూడా ప్రకటించారు. కానీ పార్టీలు వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. ఎప్పటికప్పుడు ఎన్నిమాటలు చెప్తున్నా రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. మొన్న రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసిన ఎంపిలు, ఎమ్మెల్యేల్లో 43శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్‌రిఫామ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ పేర్కొన్నాయి. 28 శాతం మందికిపైగా తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదయ్యాయని తెలిపాయి. మొత్తం నాలుగువేల ఏడువందల యాభై తొమ్మిది మంది ఎంపిలు, ఎమ్మెల్యేల ఆస్తుల వివరాలు సంయుక్తంగా పరిశీలించి నివేదిక రూపొందించాయి. ఆంధ్రప్రదేశ్‌లో 175 మంది ఎమ్మెల్యేలు కానీ, 174 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్‌లు పరిశీలించినా95మందిపై క్రిమినల్ కేసులున్నాయని, 54మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులున్నాయి. తెలంగాణలో 119 ఎమ్మెల్యేలకుగాను 72 మందిపై క్రిమినల్ కేసులుండగా 47మందిపై తీవ్రమైన నేరారోపణలతో కేసులు నమోదయ్యాయి. ఇప్పటికైనా అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. నేరచరితులను నిరోధించకపోతే విజృంభించి రాజకీయాలను శాసించేస్థాయికి చేరుకుంటే ప్రజాస్వామ్యమే అపహాస్యం పాలవుతుంది.

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

గురువులేని బడి, దేవుడు లేని గుడి, మనసులేని మనిషి సమానం.



సత్యసాయి బాబా

# ప్రజావాక్కు



## డబ్బులు ఊరికే రావు!

కష్టపడి సంపాదించేవారికి మాత్రమే డబ్బు విలువ తెలుస్తుంది. అక్రమంగా అడ్డదారిలో సంపాదించేవారికి దాని విలువ తెలియదు. డబ్బులు ఊరికే రావనేది అక్షర సత్యం. అది అర్థం అయితే మనం డబ్బుకు విలువ ఇస్తాం. డబ్బులు ఊరికే రావు అనే కనీస అవగాహన జీవితంలో ఉండాలి. డబ్బుది సున్నితమనస్తత్వం. ఆర్థికవ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించాలి. మనం కష్టపడి సంపాదించిన డబ్బును కాజేయడానికి కిలాడీలు, మోసగాళ్లు రకరకాల ఎత్తులువేస్తుంటారు. అందుకే డబ్బును సంపాదించడం కన్నా దాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. దీన్ని గ్రహించి చేతికి వచ్చిన డబ్బును జాగ్రత్తగా చూసుకోవాలి. మన చేతికొచ్చిన డబ్బుకు తగిన గౌరవం ఇవ్వాలి. ఏమాత్రంనిర్లక్ష్యం వహించినా మనవద్ద నిలవదని గ్రహించాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## నిబంధనలు పాటించాలి

తెలంగాణ రాష్ట్రంలో ఒకటి లేదా రెండు నెలల్లో ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. ఈ తరుణంలో కేంద్ర ఎన్నికల సంఘం నేటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించే దిశగా తమకసరత్తును ముమ్మరం చేయనుంది. అయితే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు అందరూ కూడా తమ మీద ఉన్నటువంటి నేరాలకు సంబంధించిన వివరాలను పత్రికప్రకటనల ద్వారా ప్రజలందరికి తెలియచేయాలని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ తీసుకున్న నిర్ణయం హర్షణీయం. దీనివల్ల ఓటు వేసే ప్రజలందరికీ రాజకీయ నాయకుల పూర్తి వివరాలు బహిర్గతం అవుతాయి. అప్పుడు పౌరులందరూ తమకి నచ్చిన అభ్యర్థికి ఓటువేసే అవకాశం ఉంటుంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## మహిళా బిల్లు

చట్టసభల్లో మహిళల ప్రాధాన్యత పెంచడం కోసం మొట్టమొదటిసారిగా మొదలుపెట్టింది. రాజీవ్‌గాంధీ ఆ తరువాత పి.వి మన్మోహన్ సింగ్‌లు. అంతేకాని బిజెపి చేసిందేమీ లేదు. పైగా లోక్‌సభలో మహిళా బిల్లు పాస్ కాకుండా ఆ పార్టీ అడ్డుపడింది. ఇంతకాలానికి ఆ పార్టీకి మహిళలపై హఠాత్తుగా ప్రేమపుట్టుకురావడానికికారణమేంటి? త్వరలో జరగబోతున్న ఐదు రాష్ట్రాలఎన్నికలు. తాము ఏం చేసినా ఓటు కోసమేనని బిజెపి మరోసారి రుజువు చేసుకుంది.

-శ్రీదివ్య, హైదరాబాద్

## మత్తు జీవితాలు చిత్తు!

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంమద్యం అమ్మకాలకు పెట్టింది పేరుగా మారింది. దీనికి ముఖ్యకారణం మద్యం సేవించడం గౌరవప్రదంగాభావించడమే. సంతోషంలోనూ, బాధలోనూ నిత్య నైవేదంగా భావిస్తుంది నేటి యువత. మత్తుపానీయాల వల్ల కుటుంబ కలహాలకుదారితీస్తోంది. మర్యాదలకు భంగం వాటిల్లుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితిమరి దారుణంగా తయారైంది. స్నేహితులతో సరదాగా మొదలై మత్తుకు బానిసలై పలువురిని ప్రోత్సహించి వారిని అదే దారిలో నడిపిస్తోంది నేటి యువత. పాఠశాలస్థాయి నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరి దారుణంగా తయారైంది. స్నేహితులతో సరదాగా మొదలై మత్తుకు బానిసలై పలువురిని ప్రోత్సహించి వారిని అదే దారిలో నడిపిస్తోంది నేటి యువత. ఆధునిక సంస్కృతిలో భాగంగా అందరు మొబైల్ ఫోన్‌కు అలవాటుపడి పిల్లల విషయంలో స్వల్ప అజాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.

-వుప్పాల నవీన్ పటేల్, మహబూబాబాద్‌జిల్లా

## కులగణనం

బీహార్ రాష్ట్రం స్వాతంత్ర్య భారతంలో కులాల లెక్కలు తీసిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. 1931 తర్వాత జనాభా లెక్కల్లో కులం నమోదు కాలేదు. బీహార్ అందుకు పూనుకొని పూర్తి చేసిన జనాభా లెక్కల్ని బహిర్గతపర్చింది. వాటి ప్రకారం ఆ రాష్ట్రంలో 63 శాతం మంది బిసిలు. అందులో 36 శాతం మంది అత్యంత వెనుకబడిన వర్గాలు. సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఎనభైఐదు శాతం మందిని బలహీనులుగా గుర్తించాయి. ఈ తరహా గణన ద్వారా రాజకీయ పార్టీల ప్రాధాన్యతలు మారడం ఖాయం. ఇంతవరకూదేశంలో వెనుకబడినకులాలు 52 శాతంగా ఉజ్జాయింపు లెక్కలున్నాయి. దేశవ్యాప్తంగా కులగణన జరిగితే ఆ శాతం పెరిగే అవకాశం ఎక్కువ. అప్పుడు వాటిననుసరించి విధానాలుఅమలుచేయాలని డిమాండ్స్ పెరుగుతాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## సనాతన ధర్మంపై చర్చెందుకు

తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు సనాతన ధర్మం గురించి చేసిన వ్యాఖ్యలు రాజకీయం కోసం, ఓటు బ్యాంకు కోసంచేసినప్పటికీ కొంచెం అతిగా అనిపించినప్పటికీ కొంత నిజం లేకపోలేదు. అవన్నీ గాల్లోకి వదిలేయలేదా వదిలేయకపోతే అక్కడ ఉండగలరా? సనాతన ధర్మం నిజంగా గొప్పదే. సూర్యుడిని, చంద్రుడిని గ్రహాలు అనుకునేవాళ్ల చంద్రయానం చేయలేదా? అద్భుతాలు సాధించడం లేదా?

-వి. భాస్కర్‌రావు, బొబ్బిలి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అదుపుతప్పుతున్న పొదుపు-ఆర్థిక వ్యవస్థ కుదుపు

ప్రపంచీకరణ ప్రభావంతో వినిమయ సంస్కృతిని ప్రోత్సహించి,ప్రభుత్వాలు ప్రజలలో స్వతహాగా ఉన్న పొదుపు గుణాన్ని నిరుత్సాహపరిచి ఆ పొదుపును ఆర్థికవ్యవస్థలో చెలామణిలోకి తేవడం ద్వారా వృద్ధిరేటును సాధించాలనే లక్ష్యం కుటుంబాల పొదుపు రేటుపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. కుటుంబాల అప్పులు పెరిగి పొదుపురేటు క్షీణించడం సమాజంలో పెరుగుతున్న అసమానతలకు సంకేతం. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఉపాధి అవకాశాలను పెంచడం, వడ్డీ రేట్ల భారాన్ని సామాన్యులపై పడకుండా చూడడం, ప్రజల కనుగోలు శక్తి పెంచేందుకు ప్రత్యామ్నాయ ఆర్థికవిధానాలను అమలుపర్చడం, ద్రవ్యలోటును కట్టడిచేయడం వంటి చర్యలుచేపట్టడం ఆవశ్యకం.

జి.కిషోర్ కుమార్

దేశస్థూల జాతీయ ఆదాయంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి నికర కుటుంబ పొదుపు 5.1శాతంగా నమోదై 5 దశాబ్దాల కనిష్ఠస్థాయికి పడిపోవడం ఆందోళనకర పరిణామం. మరొక పక్క కుటుంబాల వార్షిక ఆర్థిక అప్పు గత ఆర్థిక సంవత్సరంలో ఉన్న 3.8శాతం కంటే మించి 2022-23 నాటికి 5.8శాతానికి చేరడం కుటుంబాలలో పెరుగుతున్న రుణభారానికి నిదర్శనం. ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక వృద్ధిరేటును లేదా పురోగతిని కుటుంబ ఆదాయరంగం, ప్రభుత్వరంగం, కార్పొరేట్ రంగం అనే ప్రమాణాల ప్రాతిపదికగా నిర్ధారించవచ్చు. కుటుంబాలలో వినియోగిత ఆదాయ ప్రాతిపదికగా పొదుపు సమీకరించబడుతుంది. నగదు, బ్యాంకు డిపాజిట్లు, డెట్ సెక్యూరిటీలు, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, చిన్నమొత్తాల పొదుపు పథకాలు వంటి వాటన్నింటిని కలిపి మొత్తంగా చేసే పొదుపును స్థూల కుటుంబ పొదుపుగా పరిగణిస్తారు. దీని నుంచి వివిధ బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు ఇచ్చిన రుణాలను తీసివేయగా వచ్చేది నికర హౌస్ హోల్డ్ సేవింగ్స్‌గా పరిగణిస్తారు. 2012 నుంచి 2017కు ఆర్థిక వ్యవస్థలో పొదుపుతీరును విశ్లేషిస్తే మొత్తం ఆర్థిక వ్యవస్థ పొదుపులో హౌస్‌హోల్డ్ సెక్టార్ నుంచి 60.93శాతం, ప్రైవేటు కార్పొరేషన్ల నుండి 35శాతం, పబ్లిక్ సెక్టార్ నుంచి 4.7శాతంగా ఉంది. నికర ఆర్థిక పొదుపురేటు 2023 మార్చినాటికి దాదాపు 55శాతం క్షీణించి దేశస్థూల జాతీయోత్పత్తి (జీడీపి)లో 5.15 శాతానికి పడిపోవడం ప్రస్తుతం చర్చనీయాంశమయింది. గడిచిన 50 సంవత్సరాలలో ఇంత తక్కువస్థాయిలో పొదుపురేటు నమోదుకావడం ఇదే ప్రథమం. ఆదాయస్థాయిలో స్తబ్ధత ఏర్పడి ద్రవ్యోల్బణం పెరగటం వలన కూడా ఇటువంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆదాయస్థాయి, పంపిణీ, వినియోగదారుని అంచనాలు, వడ్డీరేటు వంటి అంశాలు వినియోగదారుని అభిరుచులు, ప్రాధాన్యతలు, సంపద నిలువ ఉన్న పరిమాణం, వినియోగిత వస్తువుల పరిమాణం, పన్నుల విధానం, వివిధ వ్యాపార సంస్థలు అమ్మకాలు పెంచుకునేందుకు చేసే ప్రయత్నాలు, వినియోగదారునికి రుణం లభించే విధివిధానాలు వంటి వివిధ అంశాలు కుటుంబ ఆదాయ వినియోగాన్ని, పొదుపును ప్రభావితం చేస్తాయి. కుటుంబాల వినియోగిత అనేది సమకూరే ఆదాయం మీద ఆధారపడే అంశం. వ్యక్తి ఆదాయస్థాయి ఎక్కువగా ఉంటే వినియోగిత పరిమాణం కూడా ఎక్కువగానే ఉంటుంది. వినియోగదారుని ఖర్చులను రూపాయి విలువ, అధిక ధరలు, నిరుద్యోగిత, అందుబాటులో ఉండే ఆదాయం వంటి వివిధ భవిష్యత్ అంచనాలు కూడా ప్రభావితం చేస్తాయి. పొదుపుకు ప్రతిఫలంగా ఇచ్చే వడ్డీరేట్ల ప్రభావం పొదుపుపై ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ వడ్డీరేట్లు కొనసాగుతున్న సమయంలో పొదుపు వృద్ధిరేటు కూడా పెరుగుతుంది. ప్రజల అభిరుచులు, వారి సంకల్పం, ప్రాధాన్యతల తీరుతెన్నులు పొదుపురేటును నిర్ధారిస్తాయి. సంపదను పొదుపు చేసి భవిష్యత్ తరానికి అందించాలనే దృక్పథం ఉన్న పాతతరానికి, అందుబాటులో ఉన్న సౌకర్యాలకు, విలాసాలకు ఖర్చుచేయాలన్న కొత్త తరానికి మధ్య పొదుపుగుణంలో చోటు చేసుకున్న వైరుధ్యాల ప్రభావం కుటుంబాల పొదుపు వృద్ధిరేటుపై పడుతోంది. ఆర్థిక వృద్ధి లక్ష్యానికి పొదుపుసూత్రం అనివార్యమని



భావించినపుడు, వృద్ధిరేటు పెరుగుదలలో కుటుంబ పొదుపు ముఖ్యభూమిక పోషిస్తుందనేది వాస్తవం. ప్రభుత్వం ద్రవ్యలోటును పూడ్చుకోవడానికి, ఇతర రంగాల అభివృద్ధికి రేశీయ పొదుపు కీలకం. నోట్ల రద్దు, చిన్నమొత్తాల పొదుపు పథకాలమీద ఉద్దేశపూర్వకంగా వడ్డీరేట్లను తగ్గించడం, కరోనా విపత్తుకాలంలో ప్రజలు నిజ ఆదాయాన్ని కోల్పోవటం, ఇన్సూరెన్స్ వంటి సామాజిక భద్రతా పొదుపు పథకాలపై కూడా జీఎస్‌టి భారాన్ని మోపడం, బ్యాంకు డిపాజిట్ల మెచ్యూరిటీ మొత్తాల మీద ఇన్‌కమ్ ట్యాక్స్ విధించడం వంటి అనేక కారణాల వలన కుటుంబాల పొదుపు రేటు తగ్గుదలకు ఆస్కారం ఏర్పడింది. కుటుంబ ఆదాయం అంటే ఒక కుటుంబంలోని అందరి వ్యక్తుల ఆదాయంగా పరిగణించాలి. రిజర్వ్‌బ్యాంకు గణాంకాల ప్రకారం, జీడీపిలో అప్పును శాతంగా చూసినట్లయితే 2023-5.8శాతం, 2022-3.8శాతం, 2021-3.9శాతం, 2020-3.9శాతం, 2019-4.1శాతంగా ఉన్నది. గతమూడు సంవత్సరాలలో కుటుంబాలు బ్యాంకులలో తీసుకున్న రుణాలను జీడీపిలో శాతంగా చూసినపుడు 2023లో 4.4శాతం, 2022లో 3.3శాతం, 2021లో 3.2శాతంగా ఉంది. కుటుంబాలు తమ వినియోగితా అవసరాలకు అప్పుపై ఆధారపడే పరిస్థితిని ఇది ప్రతిబింబిస్తోంది. కానీ ఒక దేశంలో ఎక్కువ పొదుపు మొత్తాలు ఉంటే ఆ దేశ అభివృద్ధికి ఎక్కువగా ఉంటుందనేది ప్రాథమిక నిర్ధారణ. తూర్పు ఆసియా దేశాలు అభివృద్ధి చెందటానికి ఆయా దేశాలలో పొదుపురేటు ఎక్కువగా ఉండడమే కారణం. చైనాలో ఒకదశలో పొదుపు 50 శాతానికి కూడా చేరింది. కుటుంబ ఆదాయంలో చోటు చేసుకుంటున్న ఈ పరిణామాలు ఆర్థిక వ్యవస్థ యొక్క స్వల్పకాలిక వృద్ధి అంచనాలపై ప్రభావాన్ని చూపే పరిస్థితి నెలకొని ఉంది. అయినప్పటికీ ప్రభుత్వం వినియోగదారులు ఆర్థిక వ్యవస్థమీద పెరిగిన విశ్వాసంతో గృహ, వాహన రుణాలను తీసుకోవడం ప్రారంభించారని, మొత్తం బ్యాంకులు ఇచ్చిన వ్యక్తిగత రుణాలలో రియల్ ఎస్టేట్, వాహన రుణాలు 62శాతంగా ఉన్నాయని, ఇది కేవలం వినియోగదారుని ప్రాథ్యాతలలో వచ్చిన మార్పు తప్ప రుణభారం పెరుగుదల కాదని వాదన చేయడం హాస్యాస్పదం. 2014 సంవత్సరం నుండి 2022 మధ్యకాలంలో హౌస్‌హోల్డ్ సేవింగ్స్ 9.2 శాతం కాంపౌండెడ్ యాన్యువల్ గ్రోత్‌రేటును సాధించాయని, ఇదే సమయంలో జీడీపి 9.55శాతంగా ఉందని కాబట్టి దేశస్థూల జాతీయోత్పత్తిలో భాగంగా హౌస్‌హోల్డ్ సేవింగ్స్‌గా పోలిస్తే దాదాపు స్థిరంగా ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంటోంది. కానీ కుటుంబ పొదుపు వృద్ధిరేటు కుంగుబాటుకు గురైతే, వివిధ రకాల ప్రభుత్వ పెట్టుబడులకు, పథకాల అమలుకు విదేశీ పెట్టుబడులపై ఆధారపడే పరిస్థితులు ఏర్పడుతాయన్న వాస్తవాన్ని విస్మరిస్తోంది. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభ ప్రభావం నుండి గతంలో దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడినది కూడా దేశ ప్రజలలో ఇమిడి ఉన్న ఈ పొదుపు గుణమే అన్నది గమనార్హం. విదేశ పెట్టుబడులు, స్వదేశీ పొదుపుకు ప్రత్యామ్నాయం కాజాలవు. ప్రపంచీకరణ ప్రభావంతో వినిమయ సంస్కృతిని ప్రోత్సహించి,ప్రభుత్వాలు ప్రజలలో స్వతహాగా ఉన్న పొదుపు గుణాన్ని నిరుత్సాహపరిచి ఆ పొదుపును ఆర్థికవ్యవస్థలో చెలామణిలోకి తేవడం ద్వారా వృద్ధిరేటును సాధించాలనే లక్ష్యం కుటుంబాల పొదుపు రేటుపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. కుటుంబాల అప్పులు పెరిగి పొదుపురేటు క్షీణించడం సమాజంలో పెరుగుతున్న అసమానతలకు సంకేతం. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఉపాధి అవకాశలను పెంచడం, వడ్డీ రేట్ల భారాన్ని సామాన్యులపై పడకుండా చూడడం, ప్రజల కను గోలు శక్తి పెంచేందుకు ప్రత్యామ్నాయఆర్థికవిధానాలను అమలుపర్చడం, ద్రవ్యలోటును కట్టడిచేయడం వంటి చర్యలుచేపట్టడం ఆవశ్యకం. ●

# అవకాశాల లేమితోనే అనర్థాలు!

రావుశ్రీ

ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా వివిధ సమస్యలకు ప్రధాన కారణం అవకాశాలు లేకపోవడమే. మనిషికి మూడుపూటలా తిండి లేకపోవడమే. దీంతో వలసలు మొదలవుతాయి. తన అవసరతలు తీర్చుకునే క్రమంలో ప్రజలు వివిధ మార్గాలు అన్వేషిస్తూ ముందుకు సాగుతారు. ఈ మార్గాలు మంచివైనా కావచ్చు లేదా అసాంఘిక కార్యకలాపాలు అయినా కావచ్చు. కావునప్రతీ ప్రభుత్వం తన ప్రజల అవసరతలు తీర్చే విధంగా నిర్ణయాలు తీసుకుని సాగాలి. ముఖ్యంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రస్తుతం మనదేశానికి మూడు దశాబ్దాల క్రితం కనుమరుగైన ఖలీస్థాన్ సమస్య నేడు తెర మీదకు రావడంతో మనతోపాటు అనేక దేశాలు దృష్టి సారించే పరిస్థితి. ముఖ్యంగా భారత్, కెనడా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్య సంబంధాలు కూడా బెడిసి కొడుతున్నాయి. అసలు భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచే పంజాబ్ ప్రత్యేక దేశంగా ఉండాలనే కోరిక కలిగింది. అయితే ఆ లక్ష్యం ఆదిలోనే ఆనాటి మన మేధావులు అణచివేసారు. తదుపరి పంజాబ్‌ను హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌గా మూడు రాష్ట్రాలుగా ఏర్పాటు చేశారు. దీంతో ఖలీస్థాన్ ఉద్యమం బలహీన పడింది. దీనికితోడు ఆనాటి ప్రభుత్వాలు కృషితో పంజాబ్ రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, ఆ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతో ఖలీస్థాన్ ఉద్యమం మరింత బలహీనపడింది. అ తే 1970-80 మధ్యకాలంలో బింద్రన్ వాలే కార్యక్రమాలు, నాయకత్వంలో ఖలీస్థాన్ ఉద్యమం, ప్రత్యేక దేశంగా వేర్పాటువాదంబలం పుంజుకుంది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ బ్లూస్టార్ ఆపరేషన్ ద్వారా సైన్యాన్ని పంపి అనేక మందివేర్పాటు వాదులతోపాటు బింద్రన్ వాలే మరణంతో దాదాపు ఖలీస్థాన్ ఉద్యమం తెర మరుగుఅయింది. అయితే ఈ పరిణామాలు చివరికి ఇందిరా గాంధీ మరణానికి కారణం అయ్యాయి. ఆ తరువాత పంజాబ్



రాష్ట్రం అనేక రంగాల్లో వెనుకబడి ఉండడంవలన, గత నాలుగు దశాబ్దాలుగా అనేక లక్షలమంది పంజాబ్ నుంచి వివిధ దేశాలకు వలస వెళ్లారు. ముఖ్యంగా కెనడా,అమెరికా, బ్రిటన్ వంటి దేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. ఆయా ఆర్థిక, రాజకీయ రంగాల్లో కీలకంగా మారి, ఖలీస్థాన్ ఉద్యమానికి మద్దతుగా నిలిచారు. ముఖ్యంగా కెనడా దేశంలో సుమారు 8లక్షల మంది పంజాబీలు ఉన్నారు. నేటి కెనడియన్ చట్టసభలో 18 మంది యమ్‌పిలు పంజాబీ వారే. దీంతో కెనడాలో ఏ పార్టీ అయినా అధికారం చేపట్టినా పంజాబీ ఎంపిల సహకారం అవసరం ఉంది. దీంతో పంజాబీలకు మద్దతుగా ఆదేశ ప్రభుత్వాలు నడవవలసిన పరిస్థితి గత నాలుగు దశాబ్దాలుగా ఉంది. భారత్‌కు వ్యతిరేకంగా కెనడాలో పంజాబీలుచేపట్టే ఖలీస్థాన్ ఉద్యమం వంటి కార్యక్రమాలను నియంత్రణ చేయలేనిస్థితిలో కెనడా ప్రభుత్వం ఉండదంతో ఇటీవల కాలంలో ఖలీస్థాన్ ఉద్యమం వంటి కార్యక్రమాలను నియంత్రణ చేయలేనిస్థితిలో కెనడా ప్రభుత్వం ఉండటంతో ఇటీవల కాలంలో ఖలీస్థాన్ ఉద్యమం ఊపందుకుంది. అదే సందర్భంలో వివిధ దేశాలకు వలస వెళ్లిన పంజాబీలు నేడు మనదేశానికి వ్యతిరేకంగా, ఖలీస్థాన్ ఉద్యమానికి మద్దతుగా చేతులు కలుపుతున్నారు. దీంతో మూడు దశాబ్దాల క్రితం కనుమరుగైన ఖలీస్థాన ఉద్యమం నేటి మనదేశానికి పాలకులకు సవాల్‌గా మారనుంది. అయితే ఏదిఏమైనా, మనదేశానికి చేటు తెచ్చే ఏ అంశాన్నైనా దేశంలోనైనా, దేశం వెలుపలైనా కూకటి వేళ్లతో పెకలించే పనిచేయడమే ప్రస్తుతం మన పాలకులపైఉన్న ప్రాధాన్యతా అంశం. దీనికిఅందరూ సహకరించాలి కూడా. దేశంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆయా రాష్ట్రప్రజలకువిద్య, వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. లేకపోతే వివిధ రాష్ట్రాల్లో కూడా ఇటువంటి సమస్యలు ఉద్భవించవచ్చు. కావున రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా తమ ఆదాయంలో అనగా బడ్జెట్లో నిధులు ఎక్కువగా ఉత్పత్తి రంగాల బలోపేతానికి కృషి చేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అంతేకాని ఉచితాలకు, ఎక్కువగా సంక్షేమ పథకాలకు ఖర్చు చేయరాదు. ఓట్లు దండుకునే క్రమంలో పాలకులు అవసరతలకు మించి సంక్షేమ పథకాలు ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. విపరీతంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ●

# జి20 నూతన పరిణామాలకు నాంది అవుతుందా?

బి.లలితానంద ప్రసాద్

అంతర్జాతీయ రాజకీయ కూటముల సమావేశాలు సహజంగా ఊహించనలవిగాని ఫలితాలకు, పరిణామాలకు దారి తీయవు. దీనికి మరో తాజా ఉదాహరణ ఇటీవల మన దేశంలో ముగిసిన జి20 సమావేశం. ఇది గతంలో వాటికి ఏ మాత్రం మినహాయింపు కాదు. ఎంతో ప్రయాస పడిన సంప్రదింపుల అనంతరం అతి జాగ్రత్తగా రూపొందించిన సంయుక్త ప్రకటన కూడా గతంలోని ఇలాంటి అనేకములైన ప్రకటనల లాగానే కాలం తన గర్భంలో కలుపుకుంటుంది. ఎంతో మెలకువతో సునిశితమైన పదజాలం ప్రయోగించి తయారు చేసినా ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా పాత్ర ఎవరు కాదనలేనిది. పూర్తిగా సమర్థించలేనిది. అలాగే జి20లోని ఆహ్వానించిన 'ఆఫ్రికన్ యూనియన్' రాబోయే సమావేశాల్లో పాల్గొనవచ్చు. అంతకుమించి ప్రపంచ పరిణామాల్లో దీని ప్రభావం అంతగా ఉండకపోవచ్చు అని నిపుణులు భావిస్తున్నారు. ఈ జి20 సమావేశం మన దేశంలో ఎంత హడావుడి, అట్టహాసం, ఆడంబరంగా, సమర్థవంతంగా చేసినప్పటికీ ప్రపంచ చరిత్రలో ఇది ఏమి మైలురాయి కాబోయేది లేదు అనేది వాస్తవం. అయితే ఈ సమావేశం అనంతరం ప్రపంచ వ్యాప్తంగా మూడు ముఖ్య మార్పులు ఉండవచ్చు. వాటిలో ఒకటి అమెరికాకు ఎంతో కొంత ప్రయోజనకారి కాగలదు. అయితే మిగతా రెండు మాత్రం వారికి మరింత సవాళ్ల విసిరేటి వంటివి. అమెరికా దృష్టిలో వారికి అత్యంత ప్రయోజనకర మార్పు మన దేశం అంతకంతకు శక్తివంతం కావడమే గాక వారికి సన్నిహితం కావటం సర్వదా వారికి మోదం కలిగిస్తుంది. పైగా చైనా, రష్యా అధినేత గైర్హాజరు మన ప్రధానికి అదనపు దౌత్యప్రతిష్ట పెంచింది. మొత్తం సమావేశాల్లో తనంత తానుగా తానే అయి కేంద్ర స్థానం ఆక్రమించారు. అందుకు సందర్భం కూడా అందివచ్చి కలిసివచ్చింది. మన చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో మన దేశం అంతరిక్ష ప్రయోగాల్లో విజయవంతమైన అతి తక్కువ ప్రపంచ ఎలైట్ గ్రూప్‌లో చేరటం గమనార్హం, విశేషం. ఈ విజయంతో ఇలాంటి ప్రయోగాలు కేవలం వారికే పరిమితం కాదని నిరూపింతమైంది. మన శాస్త్రజ్ఞుల సత్తా ప్రపంచానికి ఎలుగెత్తి చాటినట్లు అయింది. బహు రూపాలలో మన ప్రత్యేకత, ఎదుగుదల అన్ని విధాల అమెరికాకు సానుకూలం. అయితే ఇక్కడ మరో చిక్కుఉంది. ఇదే సమయంలో రెండో ప్రపంచ యుద్ధానంతరం అమెరికాకి గల ఆధిపత్య ధోరణి పట్ల చైనా, రష్యా మద్దతుదారుల వ్యతిరేకత నానాటికి పెరుగుతుంది. కరదు కదుతుంది. వారిఏకైక లక్ష్యం అహంకార పూరిత, ఆధిపత్య, ద్వంద్వ ప్రమాణాల అమెరికా వ్యతిరేక దక్షిణ ప్రపంచ కూటమి ఏర్పరచడం. వీటిలో అనేక బడుగు దేశాలు ఉండటం గమనించదగిన అంశం. రష్యా, చైనాలు దీనిలో భాగంగానే బ్రిక్స్ ప్లస్ ద్వారా జి20, జి7ల ప్రత్యామ్నాయాలుగా ప్రపంచ రాజకీయాలలో తెరపైకి తెస్తున్నారు. ఈ నేపథ్యంలో మన దేశపు ధోరణి, విదేశీ విధాన ప్రక్రియ కీలకమవుతుంది. ఈ పరిస్థితుల్లో మన దౌత్య విధానం యథాస్థితిని కోరుతున్నప్పటికి కొంత చైనా, రష్యాలతో కొన్నిట్ల ఏకీభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో మన దేశపు ధోరణి, విదేశీ విధాన ప్రక్రియ కీలకమవుతుంది. ఈ పరిస్థితుల్లో మన దౌత్య విధానం యథాస్థితిని కోరుతున్నప్పటికీ కొంత చైనా, రష్యాలతో కొన్నిట్లో ఏకీభావం చూపుతుంది. అదే సమయంలో అంతిమంగా యథాస్థితిలో కొన్ని సంస్కరణలు ఆశించినా ప్రస్తుతం ఉన్న నిర్మాణాన్ని ధ్వంసం గావించదలచలేదు. అయితే రష్యా, చైనా సాన్నిహిత్యం పెరిగేకొద్దీ చైనా ప్రాబల్యం పెరుగుతుందని, వారి ఎజెండాలో చైనా వాణిజ్య పొత్తుదారులు, ఇండియా మద్దతుదారుల మధ్యదక్షిణ ప్రపంచంలో సాంద్రీకరణ జరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఇది అంతిమంగా ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోఅనేది అంచనాలకు అందని విషయం. వీటికి మించి అంతర్జాతీయంగా ఐరోపా ప్రతిష్ట 'నానాటికీ తీసికట్టు..' అన్నట్లు ఉండటం అమెరికాకి మరింత పెద్ద సవాలుగా మారింది. ప్రపంచ పరిణామ పరిశీలకుల ప్రకారం అక్కడ మందగించిన ఆర్థిక వృద్ధి, జనాభా తగ్గుదల, సైనిక బలహీనతతో పాటు ప్రపంచ రాజకీయాల పట్ల, ఆయా సమూహాల ధోరణిలో తన పాత్రతగ్గిపోవడం, ఢిల్లీ సమావేశం అంతిమ నిర్ణయాలలో గణనీయ పాత్ర లేకపోవడం ఎంతోకాలంగా పట్టించుకోని ఇక పట్టించుకోకతప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ సంవత్సరం ఐరోపాకి ప్రపంచంలో అత్యంత విషాదకరంగా పరిణమించింది. దక్షిణాఫ్రికాలో అనేక ప్రాంతాల్లో సాధికారం, ప్రభావంగల ఫ్రాన్స్ గెంటివేయబడింది. ఉక్రెయిన్, రష్యా యుద్ధ కాలంలో ఐరోపా శక్తి సామర్థ్యాలు ఎంతటివో పుతిన్ ప్రపంచానికి తెలిపాడు. టర్కీ విదేశీ విధానం ప్రాథమిక లక్ష్యం యూరోపియన్ యూనియన్లో చేరటం. అలాంటి టర్కీ ఇప్పుడు ఎరికి వెన్ను చూపింది. మధ్య ప్రాచ్యంలో ఐరోపా ప్రాబల్యం అట్టడుగు దిశగా పాతాళానికి చేరింది. ఆటో రంగంలో రారాజు అయిన జర్మనీకి చైనా పోటీదారునిగా ఎదిగింది. ఐరోపాలో పెరుగుతున్న ఇంధన ధరలు అక్కడి పారిశ్రామిక రంగానికి తీరని ఉపద్రవంగా పరిణమించి విపారిశ్రామికంగా(డిఇండస్ట్రియలైజేషన్) పయనింపచేస్తుంది. విశ్వవ్యాప్త ప్రపంచీకరణకు వ్యతిరేక దిశలో 'బ్రెక్సిట్' పేరుతో యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలిగిన బ్రిటన్ దాని ఫలితాలను చవిచూస్తూ ఉంది. ఇలాంటి కారణాలు ఎన్ని అయితేనేమి ఐరోపా ఈ సమావేశాలలో పక్కకు వైదొలగి సమావేశాలకు రానటువంటి, పాల్గొనని జింపింగ్, పుతిన్ల గురించే విచ్చేసిన ఐరోపా దేశాల నేతల కన్నా ఎక్కువ పరోక్ష ప్రాతినిధ్యం కలిగి వుండటం జి7 దేశాలతో పాటు ఇతర సునిశిత పరిశీలకులు గమనించారు. అనేక అంతర్జాతీయ సంస్థలలో ఐరోపావారు ఎంతో కాలంగా దామాషామించి ప్రపంచ చట్రంలో అత్యధికంగా ఉండటం అనేక దేశాలవారు అనుచితంగా భావిస్తుంటారు. దీనిపై పునఃవివేచన పునఃపంపిణీ జరగాలి అంటున్నారు. అయితే ఇలాంటి విషయాలలో చారిత్రకపరిణామాలను తప్పక పరిగణలోకి తీసుకోవాలి. ఎవరైనా వాటాలు అడిగేముందు, కోరే ముందు, ఆశించటంతో పాటుఅర్హతలు పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది ఎవరికైనా. అంతిమంగా వారి కృషి ఫలితాలు ప్రపంచ మానవాళి అందరికీ అందాలి. దీనికి ప్రతిగా ఐరోపా కోల్పోతున్న ప్రభావాన్ని, ప్రాచుర్యాన్ని ఆసియాలో, ఇతరప్రాంతాల్లో ఎదుగుతున్న ఇతర దేశాలతోసఖ్యతతో అమెరికా తన ఆధిక్యతను, ప్రభావాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగానే ఈ సమావేశంలో ప్రతిపాదించిన రూపొందుతున్న ఐఎంఈసి (ఇండియా, మిడిల్ ఈస్ట్ యూరోప్ ఎకనామిక్ కారిడార్). దీనికి సంబంధించిన కార్యాచరణ, పర్యవసానాలు భవిష్యత్తు కాలం తెలుపుతుంది. ఇది బైడెన్‌కు విషమ పరీక్ష. ఒక పక్క ఇండియాతో కలిసి ఇండో-పసిఫిక్, ఇతర ప్రాంతాల్లో పలు సున్నిత అంశాల్లో మద్దతు ఇవ్వాలి. అవి నూతన సంస్కరణలో భాగం అవ్వాలి. వేగ వంతంగా మారుతున్న ప్రపంచ బహుముఖ పరిణామాలలో ఇది మరింత కష్టం. సంస్కరణలు, మార్పులు ఫలితం ఎలా వున్నపటికీ అమెరికాకి ఐరోపా విశ్వసనీయ చిరకాల పొత్తుదారు. వారితో మరెవరు ఈ విషయంలో పోటీ పడలేరు. ●

5-10Pg5 exHMNWJQE:Layout 1 1/1/02 6:47 AM Page 1



# 1000 సోదాలు చేసినా ఒక్క పైసా దొరకలేదు



అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** మద్యం కుంభకోణం కేసుఏకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు బుధవారం సోదాలు చేపట్టారు. ఈ తనిఖీలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ, బిజెపి, కేంద్ర ప్రభుత్వంపై పరోక్షంగా ఘాటు విమర్శలు గుప్పించారు. 2024 ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఇలాంటి తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటివరకు 1000సార్లు సోదాలు జరిపినా, ఒక్క పైసా కూడా అక్రమమని తేల్చలేకపోయారని ఎద్దేవా చేశారు. 'గత యేడాది కాలంగా మద్యం కుంభకోణం జరిగిందంటూ దర్యాప్తు చేస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకు వెయ్యికిపైగా సోదాలు జరిగాయి. కానీ ఎందులోనూ వారికి ఏదీ లభించలేదు. అక్రమంగా ఒక్క పైసాను కూడా గుర్తించి స్వాధీనం చేసుకోలేదు. ఇప్పుడు సంజయ్ సింగ్ నివాసంలోనూ వారికి ఏమీ దొరకదు. ఓటమి ఎదురవుతున్నప్పుడే ఇలాంటి తీవ్ర చర్యలకు పాల్పడుతారు. ఇప్పుడు జరుగుతున్నది అదే' అంటూ బిజెపిపై కేజ్రీవాల్ పరోక్షంగా విమర్శలు చేశారు. 'ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ సిబిఐ, ఇడి, ఐటి, పోలీసులు ఇలా అన్ని విభాఇగాలు మరింత యాక్టివ్‌గా పనిచేస్తాయి.

మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో ఇప్పటికే ఢిల్లీ మాజీ ఉపముఖ్య మంత్రి మనీశ్ సిసోడియాను అరెస్టు చేసిన విషయం విదితమే. అటు కేజ్రీవాల్‌ను కూడా ఈ కేసులో తొమ్మిది గంటల పాటు విచారించారు., తాజాగా ఆఫ్ ఎంపీ సంజయ్ సింగ్ నివాసంలో ఈడీ అధికారులు బుధవారం తెల్లవారు జాము నుంచి సోదాలు జరుపుతున్నారు.

# ఇడి ప్రతీకార చర్యలకు పాల్పడకూడదు

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై సుప్రీంకోరన్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేసుల దర్యాప్తుల సమయంలో ఈడీ ప్రతీకార చర్యలకు పాల్పడకూడదని, చట్టప్రకారం వ్యవహరించాలని సూచించింది. గురుగావ్‌కు చెందిన ఎం3ఎం కంపెనీపై మనీలాండరింగ్ కేసులో ఆ కంపెనీ డైరెక్టర్లు బసంత్ బన్సల్, పంకజ్ బన్సల్ అరెస్టును కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ అవినీతికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎం3ఎం డైరెక్టర్లు బసంత్ బన్సల్, పంకజ్ బన్సల్‌పై ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే జూన్ 1వ తేదీన ఈడీ అధికారులు ఎం3ఎం గ్రూప్, బన్సల్ సోదరుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు జరిపారు. దీంతో వీరు జూన్ 9న పంజాబ్-హర్యానా హైకోర్టును ఆశ్రయించగా, జులై 5 వరకు వారికి అరెసుటన నుంచి మధ్యంతర రక్షణ కల్పించింది. అయితే జూన్ 14న వారిని ఈడీ అరెస్టు చేసింది. ఆ తర్వాత కోర్టు ఆదేశాలతో కస్టడీలోకి తీసుకుంది. ఈ అరెస్టును సవాలు చేస్తూ బన్సల్ సోదరులు పంజాబ్, హర్యానా హైకోర్టును ఆశ్రయించగా, వారి పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కోట్టివేసింది. దీంతో వారు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం మంగళవారం విచారణ జరిపి వీరికి బెయిల్ మంజూరు చేసింది. ఆ ఉత్తర్వులు కాపీ తాజాగా బయటికొచ్చింది. కాగా విచారణ సమయంలో ఈడీ అధికారుల చర్యలపై సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.' ఈడీ ప్రతి చర్య పాదర్శకంగా, ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. కానీ ఈ కేసులో దర్యాప్తు సంస్థ తన అధికారులను, విధులను అనుసరించడంలో విఫలమైనట్లు తేలింది. ఈడీ ప్రతీకారపూరిత చర్యలకు పాల్పడకూడదు. అత్యంత పాదర్శకంగా, న్యాయంగా వ్యవహా రించాలి. ఈడీ అడిగిన ప్రశ్నలకు నిందితులు సమాధానాలు చెప్పలేదన్న కారణంతో వారిని అరెస్ట్ చేయడం సరికాదు. మనీలాండరింగ్ చట్టం కింద వారు నేరానికి పాల్పడ్డారని చెప్పేందుకు కచ్చితమైన ఆధారాలను సేకరించి అరెస్టు చేయాలి. అంతేకానీ, సమన్లకు సరిగా స్పందించలేదని ఎవరినీ అరెస్టు చేయకూడదు. అంతేకాకుండా అరెస్టు సమయంలో అందుకు గల కారణాలను కూడా నిందితులకు లిఃతపూర్వకంగా అందించాలి' అని ధర్మాసనం ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.



## అంతరిక్షంలో చెత్త వదిలినందుకు

# రూ.1.24 కోట్ల పెనాల్టీ

**వాషింగ్టన్, అక్టోబరు 4:** అంతరిక్షంలో చెత్తను వదిలేసినందుకు డిష్ నెట్‌వర్క్ కంపెనీకి అమెరికా ప్రభుత్వానికి చెందిన ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ (ఎఫ్‌సిసి) 1,50,000 డాలర్ల అంటే రూ.1.24 కోట్లు పెనాల్టీ విధించింది. అంతరిక్షంలో ప్రమాదకరమైన చెత్త వదిలినందుకు ఇలా జరిమానా విధించడం అమెరికాలో ఇదే మొదటిసారి కావడం విశేషం. డిష్ నెట్‌వర్క్ కంపెనీ 2002లో ఎకోస్టార్-7 అనే ఉపగ్రహాన్ని ప్రయోగించింది. భూమి నుంచి 36వేల కిలోమీటర్ల ఎత్తులో కక్ష్యలోకి చేరుకున్న ఈ ఉపగ్రహం కాలపరిమితి 2022లో ముగిసింది. నిరుపయోగంగా మారిన ఉపగ్రహాన్ని కక్ష్య నుంచి 299 కిలో మీటర్ల దూరం పంపించాల్సి ఉంది. 122 కిలోమీటర్లు వెళ్లాక ఇంధనం నిండుకోవడంతో అక్కడే ఆగిపోయింది. ప్రస్తుతం భూమిచుట్టూ పరిభ్రమిస్తోంది. ఇతర ఉపగ్రహాలకు ప్రమాదకరంగా మారింది. అంతరిక్షంలో కాలం చెల్లిన ఉపగ్రహాలను చెత్తగానే పరిగణిస్తారు. 1957 నుంచి ఇప్పటి వరకూ 10వేలకుపైగా శాటిలైట్లను అంతరిఒంలోకి ప్రయోగించారు. వీటిలో సగం శాటిలైట్లు పనిచేయడం లేదు.

# సిక్కింలో వరదలు - 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతు



**గ్యాంగ్‌టక్, అక్టోబరు 4:** ఈశాన్యరాష్ట్రం సిక్కింలో ఆకస్మిక వరదలు సంభవించాయి. మంగళవారం అర్ధరాత్రి కురిసిన కుండపోత వర్షానికి లాచెన్ లోయలో గల తీస్తా నది ఉప్పొంగడంతో ఈ వరదలు చోటు చేసుకున్నాయి. ఇందులో 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు ప్రాంతంలో మంగళవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. దీంతో తీస్తా నది నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది. అదే సమయంలో చుంగ్‌థాంగ్ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఫలితంగా దిగువ ప్రాంతంలో నీటిమట్టం 15-20 అడుగుల మేర పెరిగింది. దీంతో అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో ఈ మెరుపు వరదలు సంభవించాయి. వరదల తీవ్రతకు లాచెన్ లోయలోని ఆర్మీ పోస్టులు నీట మునిగాయి. సింగ్తమ్ ప్రాంతంలో ఆర్మీ వాహనాలు కొట్టుకుపోయాయి. అందులోని 23 మంది సిబ్బంది గల్లంతైనట్లు ఈస్ట్రన్ కమాండ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. 41 వాహనాలు నీటమునిగినట్లు తెలిపింది. గల్లంతైన సిబ్బంది కోసం గాలింపు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. వరదలు సంభవించిన ప్రాంతంలో ఇంటర్నెట్ సదుపాయం సరిగా లేదు. దీంతో అక్కడి ఆర్మీ సిబ్బందిని కమాండ్ స్థాయి అధికారులు సంప్రదించడం కష్టంగా మారిందని సైనిక వర్గాలు వెల్లడించాయి. ఇక తీస్తా నది ఉగ్రరూపం దాల్చడంతో సింగ్తమ్ ఫుట్ బ్రిడ్జ్ కుప్పకూలింది. అటు పశ్చిమ బెంగాల్, సిక్కింను కలిపే 10వ నంబరు జాతీయ రహదారి చాలా చోట్ల కొట్టుకుపోయింది. మెరుపు వరదలతో అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల రహదారులు నీటమునిగాయి. వరదలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ స్పందించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన సహాయక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అటు తీస్తా నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది.

## దేశంలో కరోనా తాజా కేసులు - 42

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,916కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,458మంది కోలుకోగా 426మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,632కి చేరగా,80,22,933మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,311కి చేరింది.అందులో 68,35,249మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.



# వాయుసేన చేతికి తొలి తేజస్ ట్విన్ సీటర్ విమానం

**బెంగళూరు, అక్టోబర్ 4:** పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్ ట్విన్ సీటర్ తొలి విమానాన్ని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ భారత వాయుసేనకు అందచేసింది. బెంగళూరులోని హాల్ ప్రధాన కార్యాలయంలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్‌భట్, ఎయిర్ చీఫ్ మార్షల్ వీర్ చౌధరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వాయుసేన శిక్షణ అవసరాల అనుగుణంగా ఇద్దరు కూర్చునేలా దీన్ని అభివృద్ధి చేశారు. అత్యవసర సమయంలో పూర్తిస్థాయి యుద్ధ విమానంగా పనిచేసే సామర్థ్యం తేజస్ ట్విన్ సీటర్‌కు ఉందని హాల్ తెలిపింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ విమానాలు భారత ఏరోస్పేస్ సామర్థ్యానికి ప్రతీకని హాల్ పేర్కొంది. వీటిలో స్టాటిక్ స్టెబిలిటీ, క్వాడ్రాప్లెక్స్ ఫ్లైబైవైర్ ఫ్లైట్ కంట్రోల్, కేర్‌ఫ్రీ మేనొవరింగ్, ఆధునిక గ్లాస్ కాక్‌పిట్, ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఏవియోనిక్స్ సిస్టమ్స్, అత్యాధునిక ఎయిర్‌ఫ్రేమ్ వంటి ఫీచర్లు ఉన్నాయని తెలిపింది. ఇలాంటి ఫీచర్లు కలిగిన యుద్ధ విమానాలు ప్రపంచంలో కొన్ని దేశాలు వద్ద మాత్రమే ఉన్నాయని, తేజస్ రాకతో వాటి సరసన భారత్ కూడా నిలిచిందని వెల్లడించింది. వర్ధమాన పైలట్లను ట్విన్ సీటర్ పైలట్ల నుంచి పూర్తిస్థాయి ఫైటర్ పైలట్లుగా మార్చాలనే వ్యూహాత్మక లక్ష్యంతో వీటిని డిజైన్ చేసినట్లు తెలిపింది. మొత్తం 18 ట్విన్ సీటర్ తేజస్ యుద్ధ విమానాలను వాయుసేన కోసం కంపెనీ తయారుచేయనుంది. తొలి విడతలో భాగంగా 2023,24 మధ్య కాలంలో ఎనిమిది విమానాలను వాయుసేనకు అందివ్వనుంది. 2026,27 మధ్య మిగిలిన రెండు విమానాలను సిద్ధం చేయనుంది.

## భూ కుంభకోణం కేసులో లాలూకు ఊరట

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** భూ కుంభకోణం కేసులో రాష్ట్రీయ జనతా దళ్ పార్టీ అధినేత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో ఆయన సతీమణి రబ్రీదేవి, ఆయన కుమారుడు, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, కుమార్తె, ఆర్జేడీ ఎంపి మీసా భారతీలకు కూడా బెయిల్ ఇస్తూ ఉత్తర్వులు జారీచేసింది. లాలూ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిం చేందుకు కొందరు అభ్యర్థుల నుంచి భూములు తీసుకున్నారన్న అభి యోగాలపై ఆయనతోపాటు మరో 15 మందిపై గతేడాది మే 18న సిబిఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. అదే యేడాది అక్టోబరులో తొలి ఛార్జిషీట్‌ను దాఖలు చేయగా, ఈ యేడాది జులై 3న మరో ఛార్జ్‌షీట్‌ను సమర్పించింది. ఈ యేడాది సెప్టెంబరు 22న ఈ కేసులో విచారణకు హాజరుకావాలని నిందితులకు సమన్లు జారీచేసింది. ఈ నేపథ్యంలో లాలూ ప్రసాద్ ఢిల్లీలో రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్ర యించారు. బుధవారం లాలూ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యా యమూర్తి జస్టిస్ గీతాంజలి గోయల్ బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలో యుపిఎ హయాంలో లాలూ రైల్వే మంత్రిగా ఉన్నారు.



## సముద్రం ఉచ్చులో చైనా అణు జలాంతర్గామి

# 55 మంది సబ్‌మెరైనర్ల మృతి!

**బీజింగ్, అక్టోబరు 4:** చైనాకు సమీంపలోని ఎల్లో సముద్ర జలాల్లో భారీగా అణుప్రమాదం జరిగింది. చైనాకు చెందిన ఓ అణు సబ్‌మెరైన్ ఇక్కడ ఏర్పాటు చేసిన ఓ ఉచ్చులో చిక్కుకుపోయింది. ఫలితంగా డజన్ల సంఖ్యలో సబ్‌మెరైనర్ల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఈ విషయాన్ని బ్రిటిష్ మీడియా సవివరంగా కథనాలు ప్రచురించింది. చైనా నోరు మెదపకపోవడంతో అణులీకులు ఏమైనా జరిగాయా? అనే విషయం వెల్లడి కావడం లేదు. చైనాకు చెందిన అణుశక్తి సబ్‌మెరైన్‌ '093-417' ఆగస్టు 21న ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాద ఘటనలో అణుసబ్‌మెరైన్‌లో ఉన్న 55 మంది సబ్‌మెరైనర్ల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. ఆగస్టులో ఈ ప్రమాదం జరిగినా.. చైనా ఇప్పటి వరకు నోరు మెదపలేదు. తాజాగా బ్రిటన్ ఇంటెలిజెన్స్ వర్గాల నివేదికల ఆధారంగా 'డైలీ మెయిల్' బాంబులాంటి కథనాన్ని ప్రచురించింది. దీంతోపాటు ఆగస్టులోనే అమెరికా నౌకాదళ నిపుణులు ఈ సబ్‌మెరైన్ ప్రమాదం గురించి చెప్పగా.. అప్పట్లో తైవాన్, చైనా రెండూ ఈ ప్రచారాన్ని తోసిపుచ్చాయి. కానీ, తాజాగా బ్రిటన్ సబ్‌మెరైనర్లు కూడా ఈ ప్రమాదం విషయాన్ని ధ్రువీకరించారు.

**ఆరు గంటలపాటు ప్రాణవాయువు అందక:** చైనాలోని షాండాంగ్ ప్రావిన్స్‌లోని ఎల్లో సముద్రంలో ఆగస్టు 21వ తేదీ ఉదయం 8.21 గంటలకు పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీకి చెందిన అణుశక్తి సబ్‌మెరైన్ '093-417' యాంకర్ చైన్ సముద్రంలో చిక్కుకుపోయింది. ఈ అత్యాధునిక సబ్‌మెరైన్ దాదాపు 350 అడుగులకుపైగా పొడవు ఉంటుంది. దీంతో ఆ జలాంతర్గామిలో బ్యాటరీల శక్తి అయిపోయింది. ఫలితంగా అందులో ఉన్న ఎయిర్ ప్యూరిఫైయర్, ఎయిర్ ట్రీట్‌మెంట్ వ్యవస్థలు పనిచేయడం ఆగిపోయి ఉండొచ్చని బ్రిటన్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. దీంతో ప్రత్యామ్నాయ వ్యవస్థకు మార్చారు. కానీ, అది కూడా విఫలం కావడంతో గాలి కలుషితమై హైపాక్సియా అనే పరిస్థితి ఏర్పడింది. దీనికి మరమ్మతులు చేయడానికి దాదాపు ఆరు గంటల సమయం పట్టినట్లు బ్రిటన్ నివేదికలు చెబుతున్నాయి. ఈ సమయంలో 55 మంది ప్రాణాలు వదిలినట్లు తెలుస్తోంది. మృతుల్లో 22 మంది ఆఫీసర్లు, ఏడుగురు ఆఫీసర్ క్యాడెట్లు, తొమ్మిది మంది పెట్టీ ఆఫీసర్లు, 17 మంది నావికులు ఉన్నారు. మృతుల్లో సబ్‌మెరైన్ కెప్టెన్ కర్నల్ షూ యోంగ్ పెంగ్ ఉన్నారు.

**పశ్చిమదేశాల నౌకల కోసం వేసిన ఉచ్చులో చిక్కుకొని:** ఈ సబ్‌మెరైన్ ప్రమాదం జరిగిన ప్రదేశానికి సమీపంలో క్వింగ్ డావ్ నౌకాదళ స్థావరం ఉంది. ఇక్కడికి అమెరికా, బ్రిటన్ జలాంతర్గాములు కూడా రాకుండా ఎల్లో సముద్రంలో డ్రాగన్ ఏర్పాటు చేసిన 'చైన్, యాంకర్ ఉచ్చు'లో దాని సబ్‌మెరైనే చిక్కినట్లు డైలీ మెయిల్ కథనంలో పేర్కొంది. బీజింగ్ నౌకాదళం ఇలాంటి ఉచ్చులను వినియో గిస్తూ ఉంటుంది. ఈ ప్రమాదంపై స్పందించేందుకు బ్రిటన్‌కు చెందిన రాయల్ నేవీ తిరస్కరించింది.



మరోవైపు ఈ ఘటన జరిగిందని నమ్మేందుకు బలమైన కారణాలున్నాయని ఓ బ్రిటన్ సబ్‌మెరైనర్ వివరించారు. చైనా సబ్‌మెరైన్లలో విపత్కర పరిస్థితుల్లో కార్బన్‌డై ఆక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే కిట్లు లేకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఆగస్టులో తోసిపుచ్చిన చైనా:** ఈ ఘటన జరిగిన వెంటనే పశ్చిమ దేశాలకు చెందిన పలు పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. అప్పట్లో చైనా, తైవాన్ అధికారులు ఇలాంటి ఘటన ఏదీ జరగలేదని తోసిపుచ్చారు. అమెరికాకు చెందిన నౌకాదళ నిపుణుడు హెచ్‌ఐ సట్టన్ ఆగస్టు 22న చైనా నౌకాదళంలో శిక్షణ సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

ఆ సమయంలో ప్రమాదం జరిగిన సబ్‌మెరైన్ నుంచి ఎన్‌క్రిప్టెడ్ ఆటోమేటిక్ సిగ్నల్స్ కూడా పొరుగు దేశాలకు అందినట్లు తెలుస్తోంది. అదే సమయంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆయన ప్రసంగం నుంచి హఠాత్తుగా వైదొలిగారు. ఈ క్రమంలో చైనా వాణిజ్య మంత్రి వాంగ్ వాక్వింగ్ అధ్యక్షుడి ప్రసంగ పాఠాన్ని సదస్సుకు చదివి వినిపించడం చర్చనీయాంశంగా మారింది. ఈ సబ్‌మెరైన్ ప్రమాద వివరాలు తెలియడంతోనే జిన్‌పింగ్ ప్రసంగం నుంచి వైదొలిగినట్లు భావిస్తున్నారు.

# అమెరికా చరిత్రలో తొలిసారి స్పీకర్‌కు ఉద్వాసన

**వాషింగ్టన్, అక్టోబరు:4:** అగ్రరాజ్యం అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థీని పదవి నుంచి దించేశారు. ఆయనకు వ్యతిరేకంగా రిపబ్లికన్ పార్టీ నేత మ్యాట్‌గేజ్ అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చారు. దీనిపై ఓటింగ్ చేపట్టి మెకార్థీని తొలగించారు. ఇలా ఓ స్పీకర్‌ను బలవంతంగా పదవీచుతిడిని చేయడం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి. కాగా సుదీర్ఘ ఓటింగ్ తర్వాత ఈ యేడాది జనవరిలోనే మెకార్థీ స్పీకర్ పదవి చేపట్టగా 10 నెలలు తిరగకుండానే ఆయన ఉద్వాసనకు గురవడం గమనార్హం. గతేడాది జరిగిన మధ్యంతర ఎన్నికల్లో అమెరికా కాంగ్రెస్ ఎగువసభ సెనెట్‌ను అధికార డెమోక్రటిక్ పార్టీ కైవసం చేసుకుంది. కానీ ప్రజాప్రతినిధుల సభలో మెజారిటీ సాధించలేకపోయింది. దిగువసభలోని మొత్తం435 సీట్లకు డెమోక్రాట్లు 213 సీట్లు గెలిస్తే, ప్రతిపక్ష రిపబ్లికన్లు అంతకు తొమ్మిది సీట్లు ఎక్కువగా 222 సీట్లతో మెజారిటీ పక్షంగా నిలిచారు. అయినప్పటికీ సభాపతిని ఎన్నుకోవడానికి రిపబ్లికన్లు అపసోపాలు పడ్డారు. పార్టీలో అంతర్గత విభేదాల కారణంగా రిపబ్లికన్ల మధ్య అంత సులువుగా ఏకాభిప్రాయం కుదరలేదు. నాలుగు రోజులపాటు ఏకంగా 15 దఫాలు ఓటింగ్ నిర్వహించగా చివరకు కెవిన్ మెకార్థీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అయితే ఆ సమయంలో మెకార్థీ పదవిని చేజిక్కించుకోవడం కోసం పార్టీ నేతలతో ఓ ఒప్పందం చేసుకున్నారు. తన ఉద్వాసనకు ఒక్క రిపబ్లికన్ సభ్యుడు డిమండ్ చేసిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు సమ్మతిస్తానని అన్నారు. ఇప్పుడదే ఒప్పందంతో మెకార్థీపై రిపబ్లికన్ నేత మ్యాట్ గేజ్ అవిశ్వాసం తీసుకొచ్చారు. స్పీకర్ పదవి చేపట్టిన నాటి నుంచి మెకార్థికి పలుమార్లు వ్యతిరేకత ఎదురైంది. హామీలను నిలబెట్టుకోలేదన్న ఫిర్యాదులూ వచ్చాయి. ఈ క్రమంలోనే గత వారాంతంలో అమెరికా ఫెడరల్ ప్రభుత్వాన్ని షట్‌డౌన్ ముప్పు నుంచి తొలగించేందుకు ఆయన తీసుకున్న చర్యలు మెకార్థీని ఇబ్బందుల్లోకి నెట్టేశాయి. 45 రోజులపాటు నిధుల మంజైరుకు ఇబ్బందిలేకుండా చేసే స్వల్పకాల బిల్లులకు గతవారం ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టారు. అయితే ఈ బిల్లులను తొలుత రిపబ్లికన్లు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో బిల్లులు ఆమోదం పొందడం అసాధ్యమైన పరిస్థితుల్లో దిగువ సభ స్పీకర్ మెకార్థీ ప్రత్యేక చొరవ చూపారు. దేశ ప్రజలకు కలిగే ఇబ్బందులు నివారించేందుకు బిల్లులను ఆమోదించాలని సభ్యులను కోరారు. దీంతో స్పీకర్ మాటకు తలొగ్గి రిపబ్లికన్లు బిల్లుకు ఆమోదం తెలిపారు. అయితే ఈ పరిణామంతో మెకార్థీపై వ్యతిరేకత మరింత పెరిగింది. పదవిని కాపాడుకునేందుకు ఆయన డెమొక్రాట్లతో చేతులుకలిపారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే ఆయనపై రిపబ్లికన్లు అవిశ్వాసానికి సిద్ధమయ్యారు. స్పీకర్ పదవి కోసం ఈ ఏడాది జనవరిలో మెకార్థీతో తీవ్రంగాపోటీ పడిన రిపబ్లికన్ నేత మ్యాట్ గేజ్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తొలుత దీనిపై ప్రిసైడింగ్ అధికారి చర్చ చేపట్టారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా 216,220 ఓట్లతో అవిశ్వాసం నెగ్గింది. ఫలితంగా మెకార్థీని పదవి నుంచి తొలగించి స్పీకర్ పదవి ఖాళీ అయినట్లు ప్రకటించారు. ప్రస్తుతానికి మరో రిపబ్లికన్ నేత పాట్రిక్‌హెన్రీకి తాత్కాలిక స్పీకర్ బాధ్యతలు అప్పగించారు. కొత్త స్పీకర్‌ను ఎన్నుకునేవరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. అయితే మెకార్థీ ఉద్వాసనతో ప్రతినిధుల సభలో రిపబ్లికన్ పార్టీలో మరోసారి గందరగోళం నెలకొంది. ఇప్పుడు కొత్త స్పీకర్‌ను ఎన్నుకోవడం రిపబ్లికన్లకు మరోసారి సవాల్‌గానే మారింది.





# 'న్యూస్‌క్లిక్' సోదాలు మీడియా స్వేచ్ఛపై అమెరికా కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్, అక్టోబరు 4:** భారత్‌కు చెందిన ఆన్‌లైన్ వార్తల పోర్టల్‌ న్యూస్‌క్లిక్' ఆఫీసులు, ఆ సంస్థ పాత్రికేయుల నివాసాల్లో ఢిల్లీ పోలీసులు పెద్దఎత్తున సోదాలు చేపట్టిన విషయం విదితమే. ఈ తనిఖీలపై తాజాగా అమెరికా స్పందించింది. ఆ మీడియా సంస్థకు చైనాతో సంబంధాలున్నాయంటూ వచ్చిన కథనాలను తాము చూశామని అమెరికా సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయితే ఈ ఆరోపణల వాస్తవికతపై తాము ఇప్పుడే స్పందించలేమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా స్వేచ్ఛపై కీలక వ్యాఖ్యలు చేశారు.' పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాతో ఆ మీడియా అవుట్‌లెట్‌కు సంబంధాలున్నాయంటూ వచ్చిన వార్తలను మేమూ చూశాం. కానీ ఆ ఆరోపణలు వాస్తవమా? కాదా? అన్నదానిపై స్పందించలేం' అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ విలేకరులతో అన్నారు. అయితే శక్తిమంతమైన, స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్యంలో మీడియా చేపడుతున్న బలమైన పాత్రకు తాము మద్దతిస్తున్నట్లు పేర్కొన్నారు. 'భారత్‌తో పాటు పలు దేశాల ప్రభుత్వాల వద్ద అమెరికా ఇలాంటి అంశాలను లేవనెత్తింది. దౌత్యపరమైన చర్యల్లో వీటిని ప్రస్తావించింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛతో పాటు జర్నలిస్టుల హక్కులను గౌరవించడం ఎంత అవసరమో గుర్తుంచుకోవాలని భారత్ సహా ఇతర దేశాలను కోరాం' అని వేదాంత్ పటేల్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, సోదాలు అనంతరం వెబ్‌సైట్ వ్యవస్థాపకుడైన ఎడిటర్-ఇన్-చీఫ్ ప్రబీర్ పురకాయస్థ, హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిని ఢిల్లీ పోలీసులు మంగళవారం అర్ధరాత్రి తర్వాత అరెస్టు చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపర్చగా, వీరిద్దరిని న్యాయస్థానం ఏడు రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి రూ.కోట్ల నిధులు అందుతున్నాయంటూ ఈ యేడాది ఆగస్టులో న్యూయార్క్ టైమ్స్ సహా పలు అమెరికా పత్రికలు కథనాలు ప్రచురించాయి. అమెరికా కోటీశ్వరుడు నెవిల్లే రాయ్ సింగం, ఆయనకు చెందిన న్యూస్ క్లిక్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనాకు చెందిన ప్రమాదకరమైన సాధనాలని పేర్కొన్నాయి. ఇటీవల దీనిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసి సోదాలు నిర్వహించింది. కొన్ని ఆస్తులను కూడా జప్తు చేసింది. ఈడీ సమాచారంతో ఉపా చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే మంగళవారం ఢిల్లీ సహా పలు ప్రాంతాల్లో న్యూస్‌క్లిక్ ఆఫీసులు, ఆ సంస్థ జర్నలిస్టుల ఇళ్లల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. వారి మొబైళ్లు, లాప్ టాప్‌లు, కంప్యూటర్ల హార్డ్‌డిస్కులు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



# 16న వరంగల్‌లో బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్4:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న వేళ అధికార బిఆర్ఎస్ పార్టీ స్పీడ్ పెంచింది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో దిగే అభ్యర్థి జాబితాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల మేనిఫెస్టోపై బిఆర్ఎస్ పార్టీ తాజాగా కీలక ప్రకటన చేసింది. అక్టోబర్ 16వ తేదీన వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను ప్లాన్ చేసింది. ఈ బహిరంగ సభలోనే సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేయనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. వరంగల్ సభలో మేనిఫెస్టోను ప్రకటిస్తున్నాం, శుభవార్త వినడానికి ప్రజలంతా సిద్ధంగా ఉండండీ, ఈసారి ప్రతిపక్షాలు మైండ్ బ్లాక్ అయ్యేలా బిఆర్ఎస్ మేనిఫెస్టో ఉంటుందని తెలిపారు.

# మేం ఫైటర్స్.. చీటర్స్ కాదు

## ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 4 ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పడిన తరువాత తమ బాస్ ఎవరితోనూ పొత్తు పెట్టుకోలేదని ఆ అవసరం కూడా తమకు లేదని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా బిజెపిపై మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత మాతో పొత్తు కోసం ఎన్నో విజ్ఞప్తులు వచ్చాయన్నారు. కెసిఆర్‌ను ఓడిచేందుకు గతంలో ప్రతిపక్షాలు అన్ని కలిసి పనిచేసశారన్నారు. బిజెపి అంటే బిగ్గెస్ జూటా పార్టీ అన్నారు. 2018లో ఆ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ వచ్చి బిఆర్ఎస్‌కు మద్దతు ఇస్తామన్నారు.

# రవళి స్పిన్నింగ్ మిల్లు ప్రాసెస్ యూనిట్స్‌కు సిఎం జగన్ వర్చువల్ శంకుస్థాపన

## - పాల్గొన్న మంత్రులు సిహెచ్ శ్రీనివాస్, వేణుగోపాల్ కృష్ణ, తానేటి వనిత, కారుమూరి నాగేశ్వరరావు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 4, ప్రభాతవార్త :** జిల్లాలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో తోడ్పాటు ఇవ్వడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వర్చువల్



విధానంలో రవళి స్పిన్నింగ్ మిల్లు విస్తరణ, కోరుకొండ మండలంలో హైటెక్ ఫార్మా మిల్లెట్ ప్రాసెస్ యూనిట్స్ శంకుస్థాపన చేశారు. బుధవారం పెరవలి మండలం ఖండవల్లిలోని రవళి స్పిన్నర్స్ ఆవరణలో జరిగిన జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సిహెచ్ శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ,హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత, పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు చెందిన మూడు పరిశ్రమలకి శ్రీకారం చుట్టారని వాటిలో రూ. 150 కోట్లతో ఖండవల్లిలో రవళి స్పిన్నింగ్ మిల్లు విస్తరణ శంకుస్థాపన, కోరుకొండ మండలం కనుపూరులో రూ.4.5 కోట్లతో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు శంకుస్థాపన చెయ్యగా, 3 ఎఫ్ ఆయిల్ ఫామ్‌తో రూ.250 కోట్లతో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరుపున అన్ని సహాయ సహకారాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నూతన జిల్లా ఏర్పాటు చేసిన నాటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్ని విధాలుగా అండగా నిలిచినట్లు పేర్కొన్నారు. జిల్లాలో పరిశ్రమలు అభివృద్ధి చేసే దిశలో గ్రాసం ఇండస్ట్రీస్ విస్తరణ,అసాగో పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్వయంగా హాజరవ్వడం జరిగిందని తెలిపారు. రూ.150 కోట్లతో విస్తరిస్తున్న రవళి ఇండస్ట్రీస్ ద్వారా 1000 మందికి ఉపాధి, రూ.4.5 కోట్లతో నిర్మిస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా 20 మందికి , 3 ఎఫ్ ఆయ్ ఫామ్ ద్వారా 1000 మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు జిల్లా యంత్రాంగం తరుపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని కలెక్టర్ మాధవీలత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, రవళి పరిశ్రమ జాయింట్ ఎండి వంక రాజకుమారి, డైరెక్టర్ వంక రఘువీర్, ఆర్డీఓ ఎస్.మల్లిబాబు, జిల్లా పరిశ్రమల అధికారి బి.వెంకటేశ్వరరావు, జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ అధికారి ఏ.స్వాతి, మండల తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, మండల పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారామ ప్రసాద్, ఖండవల్లి సర్పంచ్ నాగరాజు, ముక్కామల సర్పంచ్ త్రిమూర్తులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**సీఎం క్యాంపు కార్యాలయంలో..**

గుంటూరు జిల్లా తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రవళి స్పిన్నింగ్ మిల్లు డైరెక్టర్ సింహాద్రి రఘువీర్ రవళి మాట్లాడుతూ రవళి స్పిన్నింగ్ మిల్లు ద్వారా 70శాతం మంది స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. మహిళలు ఆధారితంగా రవళి పరిశ్రమ పనిచేసున్నట్లు, ఇక్కడ ఎక్కువ శాతం మహిళే పనిచేసున్నట్లు తెలిపారు. సిఎం ఆశయాలకు అనుగుణంగా ఈ పరిశ్రమలో 70శాతం మంది స్థానికులకే ఉపాధి ఉద్యోగావకాశాలు ఇచ్చినట్లు తెలిపారు. స్పిన్నింగ్ మిల్లు విస్తరణ పూర్తి అయితే ప్రత్యక్షంగా 500 మందికి, పరోక్షంగా 500 మందికి ఉపాధి అవకాశాలు కల్లుతాయని రవళి తెలిపారు.

# ఇస్రో అభివృద్ధిలో ఎన్నో పరిశ్రమల భాగస్వామ్యం



షార్‌లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభిస్తున్న మిథాని సిఎండి డాక్టర్ సంజీవ్‌కుమార్ ఝా

**- మిథాని సిఎండి సంజీవ్‌కుమార్ ఝా**
**- షార్‌లో ఘనంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు -2023 ప్రారంభం**

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 4 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధనలో ఎన్నో పరిశ్రమల సహకారం ఉందని హైదరాబాద్‌కు చెందిన మిథాని గ్రూప్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంజీవ్‌కుమార్ ఝా పేర్కొన్నారు. ఇస్రో రూపొందిస్తున్న రాకెట్ల నిర్మాణంలో ప్రతి పరికరం మన దేశంలోనే తయారవుతుందని ఆయన చెప్పారు. బుధవారం శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2023ను సంజీవ్‌కుమార్ ఝా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించి భారతీయ శాస్త్రవేత్తలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిందని చెప్పారు. ఆ ప్రయోగ సమయాన తాను షార్‌లోనే ఉన్నానని, మళ్లీ రెండోసారి ఈ రోజు ప్రతిష్టాత్మకమైన అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభిస్తున్నానని చెప్పారు. అయితే దేశం మొత్తం చంద్రయాన్-3 ప్రయోగ విజయం చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ వంటి అంశాల గురించి మాత్రమే చెబుతున్నారని, ఇక్కడ ఈ రాకెట్ ఉపగ్రహాల నిర్మాణంలో పాలుపంచుకున్న పరిశ్రమలను విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. రాకెట్ పరిజ్ఞానంలో ప్రతి మెటీరియల్ మన దేశంలోని పరిశ్రమల్లోనే రూపొందిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలోని అనేక పరిశ్రమలకు ఇస్రో ఒక హాల్‌మార్కుగా మారిందన్నారు. ఇస్రో వల్ల ఇండస్ట్రీలకు గుర్తింపు వస్తోందని, అదే విధంగా పరిశ్రమల కారణంగా ఇస్రో అభివృద్ధి చెందుతోందని ఆయన స్పష్టం చేశారు. అంతరిక్ష పరిశోధన సంస్థ దేశంలోని పరిశ్రమలకు అందిస్తున్న సహకారం మరచిపోలేనిదన్నారు. ఎపిజె అబ్దుల్‌కలామ్ వంటి మహోన్నత వ్యక్తుల స్ఫూర్తితో రక్షణరంగ మెటీరియల్ తయారు చేసేందుకు తమ మిథాని సంస్థ 1973లో ప్రారంభించినట్లు సంజీవ్‌కుమార్ ఝా పేర్కొన్నారు. అనంతరం తాము జలాంతర్గాముల నిర్మాణంలోనూ పాలుపంచుకున్నామని, ఆ తర్వాత అంతరిక్ష విభాగంలో కాలుమోపి ఎన్నో ప్రత్యేకమైన, విలువైన పరికరాలు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మాట్లాడుతూ చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1 ప్రయోగాలతో ప్రపంచం దృష్టి షార్‌పై కేంద్రీకృతమైందన్నారు. అంతరిక్ష పరిశోధనలో మిథాని వంటి పరిశ్రమల సహకారం ఎంతో ఉందని కొనియాడారు. శాటిలైట్ల ప్రయోగాల వల్లే దేశంలో ఇంటర్నెట్ సేవల్లో వేగం పుంజుకుందని గుర్తు చేశారు. అసోసియేట్ డైరెక్టర్ ఎ.సయ్యద్ హామీద్, షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ఈ సారి వారోత్సవాల కమిటీ ఛైర్మన్, ఎంఎస్ఎ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.సెంథిల్‌కుమార్, శ్రీహరికోట, సూళ్లూరుపేట ప్రాంతాల కార్యక్రమాల సబ్ కమిటీ కన్వీనర్ ఎస్.శంభుప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అంతరిక్ష విజ్ఞానాన్ని ప్రచారం చేయడం, యువతలో ఇస్రోపై అవగాహన కల్పించడం కోసం అంతరిక్ష వారోత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. 1957 అక్టోబర్ 4న స్పుత్నిక్ అనే రాకెట్‌ను తొలిసారి ప్రయోగించడం, అనంతరం ఐక్యరాజ్యసమితి అంతరిక్ష ప్రయోగాలు మానవాళికి మాత్రమే ఉపయోగపడాలని అక్టోబర్ 10న తీర్మానించడం, ఈ రెండు తేదీల మధ్య వారంరోజుల పాటు ప్రపంచంలోని రాకెట్ విజ్ఞానం ఉన్న దేశాలన్ని అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నాయి. షార్‌తో పాటు బుధవారం ఒరిస్సాలోని పూరిజగన్నాథ్ సంస్కృత విశ్వవిద్యాలయంలో కూడా ఈ వారోత్సవాలు మొదలయ్యాయి.

# పవన్ కల్యాణ్ కామెంట్స్‌కు ఆధారాలు చూపాలని నోటీసులు జారీ

## - కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:**పవన్ కల్యాణ్‌కు ఆయన చేసిన కామెంట్స్‌కు ఆధారాలు చూపాలని కోరుతూ నోటీసులు జారీ చేసినట్లు కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా తెలిపారు.తన సభలో దాడులు జరుగుతాయని పవన్ కల్యాణ్ ఆరోపించారు. అక్కడ పూర్తి విచారణ,పరిశీలన చేసామన్నారు.పవన్ కేడర్‌కు ఇచ్చిన సందేశంపైన పూర్తి పరిశీలన చేసామన్నారు.పవన్ కల్యాణ్ ఆరోపణలకు ఏవైనా సాక్ష్యాలున్నాయా అని ఆయనకు నోటీసు ఇచ్చామని ఎస్పీ జోసేప్ అన్నారు.అసాంఘిక శక్తులు ఉంటే చర్యలు కచ్చితంగా తీసుకుంటామన్నారు.ఎటువంటి సమాచారంతో అలాంటి వ్యాఖ్యలు చేసారు.మా నోటీసుకుఉ పవన్ కల్యాణ్ నుంచి రిప్లై రాలేదన్నారు.వారి వ్యాఖ్యలలో పస ఉంటే మాకు చెప్పండి.మేము యాక్షన్ అనుకోవాలా? పవన్ కల్యాణ్ సభకు పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు.వ్యాఖ్యలు,ఆరోపణలు సరైన ఆధారాలు లేకుండా చేయకూడన్నారు.బాధ్యతారాహిత్యంగా ఆరోపణలు చేస్తే పర్యవసానాలు ఉంటాయన్నారు. మా సమాచార వ్యవస్థ తమకుందన్నారు.మాకు ఎటువంటి సమాచారం లేదన్నారు.మేము నాలుగు రోజులుగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులతో జల్లెడ పడుతున్నామన్నారు. రెచ్చగొట్టే భాష,సైగలు,లా అండ్ ఆర్డర్‌కు భంగం కలిగించే అంశాలు వాడడం మానుకుని మాట్లాడాలని కృష్ణాజిల్లా ఎస్పీ జాషువా హెచ్చరించారు.ప్రముఖ వ్యక్తుకు,పోలీసు శాఖ,ఉన్నతాధికారుల మీద వ్యాఖ్యలు చేస్తే మేం రికార్డు చేసి పరిశీలిస్తామన్నారు.ఇలాంటి ఆరోపణలు రాజకీయ పార్టీలు చేయెద్దని ఆయన కోరారు.జనసేన సభకు ఎలాంటి ఆటంకాలు రాకుండా తగిన భద్రతా ఏర్పాటు చేసామని ఎస్పీ

# మళ్లీ అధికారం మనదే

## - ఎందుకు ఆంధ్రకు జగనే కావాలి కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** పేదల పక్షాన నిలబడ్డారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారు. కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమా చేశారు. వారి అప్పులు తీర్చుతున్నారు. మరోవైపు వారికి ఆస్తులు కూడబెడుతున్నారు. పేద వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు పూర్తిస్థాయి ఫీజు రీయెంబర్స్ మెంట్ చెల్లిస్తున్నారు. వసతిదీవెన అందిస్తున్నారు. అందుకోసమే మళ్లీ జగన్ కావాలని కోరుకుంటున్నారు అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ కళ్యాణమండపంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమాన్ని చేపట్టారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అధికారులే నేరుగా ఇంటింటికీ వెళ్తూ ప్రజల అవసరాలు తీర్చుతున్నారు. చంద్రబాబు తన హయాంలో ధనికుల పక్షాన నిలబడ్డారు. ప్రజాధనాన్ని వారి ఖాతాల్లో జమా చేసి అడ్డంగా దొరికి పోయారు. తన అనయాయుడు, బినామీల ఖాతాల్లో ప్రజాధనాన్ని జమా చేశారు. తప్పు చేసింది చంద్రబాబు నష్టపోయింది ప్రజలు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని చంద్ర బాబుకు ఇచ్చినా విస్మరించి దోచుకున్నారు తప్ప ప్రజలను పట్టించుకోలేదు. కట్టుకథలు,



కాకమ్మ కథలు చెప్పి అమరావతి పేరుతో లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారు. తన హెరిటేజ్ కంపెనీతో పాడి రైతుల కష్టాన్ని దోచుకున్నారు. డ్వాక్రా మహిళలు, రైతుల రుణాలు మాఫీ చేస్తానంటూ నిలువునా మోసగించారు. యువతను నట్టేట ముంచారు.

**నిద్రలేవాలి కార్యకర్తల్లారా..!**

నిద్రపోతున్న కార్యకర్తల్లారా మేల్కొవాల్సిన సమయం వచ్చింది. అన్ని కేడర్ల నాయకులు, గృహ సారథులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్లాలి. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలి.జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలి, 2024 ఎన్నికలు సమీపిస్తున్నాయి. సైనికుల్లా పని చేయాలి, మరో 20 ఏళ్లు మనం అధికారంలో ఉండబోతున్నాం.

**చిన్నపిల్లల్లోనూ విషం నింపు తున్నారు..**

అధికారం కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న పిల్లల్లోనూ విషం నిపుతున్నారు. చిన్నపిల్లలకు పచ్చ చొక్కాలు వేయించి మైకులు చేతికి ఇచ్చి ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి గురించి నోటికి వచ్చినట్లు మాట్లాడిస్తున్నారు. చివరకు నీచాతినీచంగా మహిళ జడ్జిలను దూషిస్తూ బరి తెగిస్తున్నారు. కనీసం గౌరవం లేకుండా ఇంత దుర్మార్గంగా మాట్లాడటం న్యాయమా..? ప్రజలే వారికి బుద్ధి చెప్పాలి. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారథులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, వాలీఎంటీర్లు, అధికారులు

# శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి రోగుల అటెండర్లకు దేవస్థానం ప్రసాదం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 4 ప్రభాతవార్త** రోజు రోజుకు పెరుగుతున్న శ్రీకాళహస్తీశ్వరుని ఆదరణతో పాటు ప్రస్తుత చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవతో సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయానికి వెళ్ళి పరిశీలించిన చైర్మెన్ అంజూరు శ్రీనివాసులుకు అక్కడ రోగులు పలు సమస్యలను వివరించారు. అక్కడ బాలింతలకు వేడి నీళ్ళ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారని,ఇక్కడి పెషెంట్ల వద్ద ఉంటున్న అటెండర్లకు భోజన వసతి లేకుండా ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ అంశాన్ని చైర్మెన్ శ్రీనివాసులు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించారు.



ఉచిత అన్న ప్రసాదాన్ని ప్రారంభిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**దేవస్థానం నుంచి రోజూ వంద మందికి:** శ్రీకాళహస్తీశ్వరాలయం దేవస్థానంలో ప్రతి రోజూ సుమారు పదివేల మందికి నిత్యాన్న ప్రసాదను అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం నుంచి ఏరియా ఆసుపత్రిలో రోగుల అటెండర్లకు ప్రతి రోజూ వంద మందికి భోజన వసతి కల్పించారు.ఈ పథకానికి ఉచిత అన్న ప్రసాదం' అని పేరు పెట్టారు.ఈ పథకాన్ని బుధవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి అంటే ఎవరికైనా గుర్తుకొచ్చేది శివయ్య క్షేత్రం అన్నారు.ఇక్కడకు ప్రతి రోజూ కనీసం 20వేల మంది భక్తులు దర్శనానికి వస్తున్నారన్నారు.వారు స్వామి అమ్మవార్లకు భూరి విరాళాలను అందిస్తున్నారన్నారు. ఆ నిధులతో ప్రతి రోజూ దేవస్థానం పదివేల మందికి భోజన వసతి కల్పిస్తుందన్నారు. అన్ని సేవల కన్నా అన్నదానం మిన్న అని భావించి భక్తుల మనోభావాలకు కనుగుణంగా దేవస్థానం నిర్వహిస్తుందన్నారు.ఆసుపత్రిలో పరిస్తితి పరిశీలించిన మీదట ఇక్కడి రోగుల అటెండర్లకు భోజన వసతి కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో ప్రతి రోజూ దేవస్థానం నుంచి వంద మందికి భోజనం పంపే ఏర్పాట్లు చేసామని చైర్మెన్ వివరించారు. దీనికి శివయ్య ఉచిత అన్న ప్రసాదం అని నామకరణం చేసామన్నారు.ఏరియా ఆసుపత్రి పట్టణానికి కొంత దూరంలో ఉంది.ఎండలు మండుతున్నాయని కాబట్టి మధ్యాహ్నం ఎండలో వెళ్ళాలంటేఇబ్బంది పడటం గమనించామన్నారు.ఈ కార్యక్రమాల్లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మీ,ఆసుపత్రి సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ జయశ్యాం, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు పాల్గొన్నారు.



గుంతకల్లు రైల్వే డివిజన్ ప్రధాన కార్యాలయం

# గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధికి రూ.160.76 కోట్లు మంజూరు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 04 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమతోపాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల వరకు విస్తరించి మొత్తం 1,448.91 కిలోమీటర్లు కలిగియున్న దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ప్రయాణికుల, సిబ్బంది సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పన పనులను చేపట్టేందుకై రైల్వే బోర్డు రూ.160.76 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. అనుబంధం-ఎలో చేపట్టనున్న పనులకై.. డివిజన్ పరిధిలోని గుంతకల్లు, రేణిగుంట, రాయచూరు, డోన్, ధర్మవరం రన్నింగ్ రూములలో మౌలిక వసతుల కల్పన పనులను చేపట్టేందుకై రూ.24.53 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. అలాగే గుంతకల్లు, డోన్, కడప, రేణిగుట, చిత్తూరు, ధర్మవరంలలోని టిటిఇల రెస్ట్ రూమ్‌లో అభివృద్ధి పనులకై రూ.18.04 కోట్లు, గుంతకల్లు, ధర్మవరంలలో రైల్వే ఆసుపత్రిలలో వైద్య సదుపాయాలకు సంబంధించిన సర్వీసు భవనాలకై అభివృద్ధికి రూ.5.84 కోట్లు, గుంతకల్లు రైల్వే కమ్యునిటీ హాల్ పునర్నిర్మాణం పనులకై తొమ్మిది కోట్ల రూపాయలు, డివిజనల్ రైల్వే గతి శక్తి యూనిట్ నూతన భవన నిర్మాణానికి సంబంధించి రూ.2.21 కోట్లు, గుంతకల్లు, కృష్ణా, రాయచూరు, ఆధోని, మంత్రాలయం, గుత్తి, డోన్, ధర్మవరం, పాకాల, పెండెకల్లు రైల్వే స్టేషన్లలో చేపట్టనున్న వివిధ విభాగాలకు సంబంధించిన అభివృద్ధి పనులకై రూ.27.57 కోట్లు అనుబంధం-ఎలో చేపట్టబోయే పనులకై మొత్తం రూ.92.74 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. అనుబంధం-బిలో.. డివిజన్ పరిధిలో ఉమ్మడిగా చేపట్టనున్న గుంతకల్లు రైల్వే జంక్షన్ కేంద్రంలో సమస్యాత్మక ప్రాంతాల్లో చతుర్భుజాకారంలో సరిహద్దు గోడలను నిర్మించేందుకు గాను రూ.5.70 కోట్లు, డివిజన్ పరిధిలోనిమంత్రాలయం, గుంతకల్లు, యాద్గిర్, రాయచూర్, ఆధోని, డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం, కదిరి, కడప, నందలూరు, రేణిగుంట, చిత్తూరు, పాకాల రైల్వే స్టేషన్లలోని ఆర్‌పిఎఫ్ పోస్ట్‌లలో సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్‌పిఎఫ్ బారక్‌లతోపాటు కార్యాలయాల భవనాల అభివృద్ధి పనులకై రూ.24.21 కోట్లు అనుబంధం-బిలో మొత్తం రూ.68.02 కోట్లు, వెరసి మొత్తంగా అనుబంధం-ఎ,బిలలో పేర్కొన్న అభివృద్ధి పనులకై రైల్వే శాఖ రూ.160.75 కోట్ల రూపాయలను మంజూరు చేసింది.

# విన్నూత్న పథకాలు లబ్ధిదారుల ఇళ్లకు సహాయాలు

## మళ్లీ మళ్లీ జగనన్న ఎందుకు రావాలంటే బియ్యపు పవిత్రారెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 4 ప్రభాతవార్త** రాష్ట్రంలో రోజు రోజుకు విన్నూత్న పథకాలతో లబ్ధిదారుల ఇళ్ళ వద్దకే,లబ్ధిదారుల ఖాతాల్లోనే ప్రతి ఇంటికి లబ్ది చేకూర్చే పథకాలను రూపకల్పన చేసి అందజేస్తున్న ప్రపంచ చరిత్రలో ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని శ్రీకాళహస్తి నియోజకవర్గ వైకాపా నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తి మండలంలోని బివిపురం గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుద్దేశించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవిత్రారెడ్డి మాట్లాడుతూ 2019లో ఎన్నికల సమయం లోనూ, అంత కుముందు పాదయాత్ర చేసినపుడు జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో ఇచ్చిన హామీలనే కాకుండా ఎన్నో హామీలను అమలు చేస్తున్నారన్నారు.



జగనన్న సురక్షలో వైద్యపరీక్షలు చేయించుకుంటున్న పవిత్రమ్మ

**కోరిన వరాలిచ్చే వాడు దేవుడు:కోరకనే వరాలిచ్చే వారు జగనన్న:**

సృష్టిలో మొక్కుకుంటే వరాలిచ్చే వాడు దేవుడు. అయితే రాష్ట్రంలో ఏ ప్రజలు కోరని వరాలిచ్చే ప్రత్యక్ష మనుషుల్లో దేవుడు జగనన్నగా జనం ఆరాధిస్తున్నారని పవిత్రారెడ్డి వివరించారు.ప్రతి కుటుంబానికి కనీసం రూ.5 నుంచి 10లక్షల ఆదాయాలను అందించిన నిరుపేదల దేవుడు జగనన్న అని పవిత్రమ్మ వివరించారు. నిరుపేదలను మహారాజులను చేయాలని చూస్తున్న దేవుడు జగనన్న పాలన మళ్ళీ మళ్ళీ రావాలని అందుకే ఆయన రాజ్యానికి మనం మద్దతుగా ఉండాలని పవిత్రారెడ్డి పిలుపు నిచ్చారు. అందరికి ఆరోగ్యం కల్పించాలనే లక్ష్యంతోనే 'జగనన్న సురక్ష' పథకాన్నిరూపొందించి 45 రోజుల పాటు వైద్యసేవలందించాలని నిర్ణయించారన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి రికార్డులు నమోదు చేస్తారని వివరించారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలోని ప్రజలు విజ్ఞులని ఎవరు సేవకులో ఎవరు స్వాహాకులో తెలుసునన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల క్షేమాన్ని కాంక్షిస్తున్న మధుసూధనరెడ్డిని గెలిపించుకోవాలని పవిత్రమ్మ పిలుపు నిచ్చారు.గృహసారధులు,ఎఎన్ఎంలు,వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పవిత్రారెడ్డి వివరించారు.ఈ కార్యక్రమాల్లో జడ్‌సిటిసి వెంకటసుబ్బారెడ్డి, ఎంపిపి భానుమూర్తి యాదవ్,మండల అధికారులు పాల్గొన్నారు.

# పివికెకె ఇంజినీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఎన్‌బిఎ గుర్తింపు

**అనంతపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** స్థానిక రుద్రంపేట, అనంతపురం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ప్రతిష్టాత్మక నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ సంస్థ (ఎన్‌బిఎ) గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ సాంకేతిక విద్యా బోధనలో అత్యంత అధునాతన ప్రమాణాలు, నియమ నిబంధనలు పాటిస్తున్న కళాశాలగా పేరు పొందిన పివికెకె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ప్రతిష్టాత్మక నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బిఎ) సంస్థ వారు విచ్చేసి, కళాశాల యొక్క బోధనా సిబ్బంది, వారి బోధనా పద్ధతులు, కళాశాల యొక్క భవన నిర్మాణాలు, ల్యాబులు, డిజిటల్ లైబ్రేరీ, ప్రాంగణ నియామకాలు ఇలా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి విధానం జాతీయ-అంతర్జాతీయ ప్రమాణాలకు తీసిపోకుండా నిర్వహిస్తున్నారని తెలిపి, కంప్యూటర్ సైన్స్, మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాలకు ఎన్‌బిఎ గుర్తింపు నిచ్చారని, దీనిని బట్టి పివికెకె ఐటి యొక్క సామర్థ్యం, విద్యార్థులు పట్ల అంకితభావం తెలుస్తోందని, ఈ గుర్తింపు రావడం కళాశాలకు ఒక గొప్ప మైలురాయి అని, దీని తరువాత మాపై మరింత బాధ్యత పెరిగిందని, అతి త్వరలో న్యాక్ గుర్తింపు కూడా లభించబోతోందని, తరువాత అటానమస్ హోదా కూడా లభించబోతోందని, దీని కోసం అహర్నిశలు కష్టపడిన బోధనా-బోధనేతర సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ డా.పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా చేసుకొని శ్రీ బాలాజీ విద్యా సంస్థలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేశానని, వేలాది మందిని విద్యా వంతులుగా మార్చి ఉపాధి అవకాశాలు కల్పించి మరి వారి బంగారు భవితకు తోడ్పడుతున్నామని, దీన్ని గుర్తించి ఎన్‌బిఎ సంస్థ వారు గుర్తించి ప్రతిష్టాత్మక ఎన్‌బిఎ గుర్తింపు ద్వారా సత్కరించడం చాలా ఆనందాన్ని కలిగిందని తెలిపారు. పివికెకె ఐటిలకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపునకు జెఎన్‌టియు అనంతపురం వైస్ ఛాన్సలర్ ఆచార్య రంగ జనార్ధన్, రిజిస్ట్రార్ ఆచార్య శశిధర్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి సింధూర, కేరళ మాజీ డిజిపి శంకర్‌రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, డీన్ డా.సంతోష్‌రెడ్డి, డిప్లమో కళాశాల ప్రిన్సిపాల్ వైభవ్, బాలాజీ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ సంస్థ (ఎన్‌బిఎ) గుర్తింపు అందజేస్తున్న దృశ్యం

# ఈ తుగ్లక్ పాలన మాకొద్దు బాబోయ్.. చంద్రబాబు అరెస్టుపై వినూత్న నిరసన: మాజీ ఎమ్మెల్యే బండారు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 4, ప్రభాతవార్త :** ఈ తుగ్లక్ పాలన మాకొద్దు బాబోయ్ అంటూ చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా రావులపాలెంలో తుగ్లక్ వేషధారణలో ఉన్న వ్యక్తితో కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు నిరసన తెలియజేశారు. రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద 22వ రోజు క్లస్టర్ -10 (ఆలమూరు, కలవచర్ల, పెనికేరు, చింతలూరు, సూర్యారావుపేట, సంధిపూడి, పెదపళ్ల, పినపళ్ళ జొన్నాడ) గ్రామాల క్రిస్టియన్ విభాగం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రాష్ట్రాన్ని నాశనం చేస్తూ రాజధానిని ముక్కలు చేసి, అక్రమ అరెస్టులతో తుగ్లక్ పాలన నడుసుందన్నారు. ఈ పిచ్చి తుగ్లక్‌ను రాష్ట్రం నుండి ప్రజలు తన్ని తరిమేయాలని అలాంటి రోజులు వస్తాయని సత్యానందరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండారు అరెస్టు కరెక్టే - సిపిఐ నారాయణ

**నగరి, అక్టోబరు 4 ప్రభాతవార్త:** మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండారు సత్యనారాయణను అరెస్టు చేయడం తప్పేమీ కాదని సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. విమర్శలు, ప్రతి విమర్శలు చేసేటప్పుడు విమర్శ చేసేవారిని రాజకీయ ప్రత్యర్థులుగానే చూడాలి తప్ప వ్యక్తిగత ప్రత్యర్థులుగా చూడకూడదని సూచించారు. రాజకీయంగా ఎదుర్కొవాలే తప్ప క్యారెక్టర్ అసానియేషన్ చేయడం తగదన్నారు. మహిళా నాయకురాలిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నాయకులు నారాయణను అరెస్టు చేయడాన్ని అందుకే ఖండించలేదన్నారు.

# నారా భువనేశ్వరికి పలువురు సంఘీభావం



**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 4, ప్రభాతవార్త :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని పలువురు నేతలు వివిధ వర్గాల వారు కలిసి సంఘీభావం తెలిపారు. రాజమహేంద్రవరంలో భువనేశ్వరి ఉంటున్న విడిది కేంద్రానికి పలు ప్రాంతాలకు చెందిన మహిళలు, నేతలు వచ్చి బుధవారం సంఘీభావం తెలిపారు. భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి హర్షకుమార్, ఆయన కుమారుడు శ్రీరాజ్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, గద్దె అనురాధ, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, బుద్దా నాగ జగదీశ్వర రావు, తెలంగాణాకు చెందిన పలువురు నేతలు కలిసి సంఘీభావం తెలిపారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 5 అక్టోబర్, 2023


# స్కామ్‌లో సుప్రీంలో చంద్రబాబుకు దక్కని ఉపశమనం



**విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి**

స్కిల్ కుంభ కోణంలో అరెస్టు అయిన చంద్రబాబుకు సుప్రీంకోర్టులో ఉపశమనం దక్కలేదని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ట్విట్టర్ ప్రకటన విడుదల చేశారు. ఈ కుంభకోణంలో చంద్రబాబు నేరం చేశారా? లేదా? అనే వాదనలకు లాయర్లు జోలికెళ్లలేదన్నారు. కేవలం గవర్నరు అనుమతి లేకుండా అరెస్టు చేయకూడదని వాదన వినిపించారన్నారు. అయితే , స్కిల్ కుంభకోణంపై విచారణ 2018కి ముందే ప్రారంభమైందని సీఐడీ వివరించిందన్నారు.క్వాష్ పిటిషన్‌పై విచారణ సోమవారానికి వాయిదా పడిందని ఆయన తెలిపారు.అన్నెం పున్నెం తెలియని పసివాడి చేతికి మైక్ ఇచ్చి పెద్ద మాటలు మాట్లాడించి టీడీపీ నేతలు శునకానందం పొందుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ లోకంలో లేని వైఎస్ఆర్‌ని తిట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. పసి మొదళ్లలోనూ - మిగతా 11లో

## జగదాంబ కూడలి అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన


11లో

## విశాఖలో ఏఐ ఆధారిత హౌసింగ్ తయారీ పరిశ్రమల స్థాపన

-సీఎం జగన్‌తో కంపెనీ ప్రతినిధులు చర్చలు -సీఎంను కలిసిన సబ్‌స్టేట్ మాన్యుఫాక్చరింగ్ సీ-ఈవో,ఫౌండర్ మన్‌ప్రీత్ ఖైరా
-కంపెనీల ఏర్పాటు కోసం ముందుకొచ్చిన ప్రతినిధులను స్వాగతించిన సీఎం జగన్



11లో

## కింతలి వల్లపురం గోలిగడ్డ చెక్‌డ్యాం పరిశీలించిన డిప్యూటీ సీఎం, కలెక్టర్


11లో


## కృష్ణాపురంలో 4.46 కోట్లతో సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్

52కోట్లతో మద్దిలో ఓరిల్‌ఫుడ్స్ పరిశ్రమ- కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున - వర్చువల్‌గా భూమిపూజ చేసిన సీఎం జగన్


11లో

## పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

-జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ


11లో

## భువనేశ్వరిని కలిసిన మాజీమంత్రి గంటా



11లో

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే ప్రభుత్వ లక్ష్యం

-ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు


11లో


## ఎంపి అధ్యక్షతన ఎయిర్‌పోర్ట్ అథారిటీ సమావేశం

-పలు అంశాల పరిష్కారానికి ఎంపి సత్యనారాయణ హామీ



11లో

## మీగడ సత్యనారాయణమూర్తికి గంటా పరామర్శ


10లో

## ఏయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ఆచార్య ఎం. జేమ్స్‌స్టీఫెన్

**విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చైర్ నేషనల్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్ ఏయూ రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలను చేపట్టారు. గురువారం ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను స్వీకరించారు కార్యక్రమంలో పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్ పాల్గొన్నారు. అనంతరం ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్ రిజిస్ట్రార్‌గా అదనపు బాద్యతలను స్వీకరించారు ఈసందర్భంగా ఆచార్య స్టీఫెన్ ను ఏయూ పాలకమండలి సభ్యులు ప్రిన్సిపాల్స్ విభాగాధిపతులు ఆచార్యులు అభినందించారు ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్ ప్రస్తుతం ఏయూలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చైర్ నేషనల్ చైర్ ప్రొఫెసర్‌గా ఏయూ ట్రాన్స్ డిసిప్లీనరీ హబ్ డీన్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఆయన 21సంవత్సరాల సుదీర్ఘ బోధన అనుభవాన్ని కలిగి ఉన్నారు. పది సంవత్సరాలుగా పరిపాలనా సంబంధమైన పదవులను నిర్వహించారు. ఏయూ పాలక మండలి సభ్యునిగా గతంలో పనిచేశారు. నగరంలోని ఒక ఇంజనీరింగ్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా 9సంవత్సరాలకు పైగ సేవలు అందించారు. ఏయూలో గత 10 నెలల కాలంగా డీన్‌గా సేవలు అందిస్తుందన్నారు.ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్‌హార్వర్డ్ ఎంఐటీ, న్యూయార్క్ యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా యూనివర్సిటీ ఆఫ్ కనిక్టిక్ట్ స్టాన్‌ఫర్ మూనిల్ యూనివర్సిటీ లండన్ మెట్రో పాలిటన్ యూనివర్సిటీలను సందర్శించి పలు అంశాలపై ప్రసంగించారు. ఇప్పటి వరకు 12జాతీయ అంతరా జతీయ పురష్కరాలను స్టీఫెన్ అందుకున్నారు. ఆచార్యునిగా పరిశోధనకునిగా పరిపాలనా దక్షునిగా సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.



## విజేతలకు బహుమతులు ప్రధానం



నక్కపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం జానకయ్యపేట గ్రామంలో వినాయకచవితి ఉత్సవాలలో భాగంగా గతవారం రోజులుగా నిర్వహించిన పలుపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానకార్యక్రమం ప్రముఖుల చేతులమీదుగా మంగళవారం రాత్రి ఘనంగా ముగిసిందని స్థానిక నూకాలమ్మ యూత్‌సభ్యు లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక గ్రామపెద్దలు కురందాసు నూకరాజు, కెఅప్పలరాజు తదితరులు హాజరయ్యారు.పోటీలలో గెలుపుసాధించిన విజేతలతోపాటు పాల్గొన్న ప్రతిఒక్కరికీ సుమారు 80మందికి విలువైన బహుమతులు అందించి వారిని ప్రోత్సహించిన నూకాలమ్మయూత్ సభ్యులను ఆయన అభినందించారు. సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించి నేటియువతరానికి ఆధ్యాత్మిక భావనలను కలిగించడం శుభపరిణామం అన్నారు. అనంతరం ముగ్గులు పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్‌ఆచార్యులు, గ్రామపెద్దలు కురందాసు నూకరాజు, కోనఅప్పలరాజు తదితరులను నూకాలమ్మయూత్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన పలుసాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## మత్స్యసంపద ఖతం-గగ్గోలుపెడుతున్న మత్స్యకారులు

### రొయ్యల చెరువులు,, హేచరీల నిర్లక్ష్యం
### వెంకటనగరం ఉప్పుటేరులో కాలుష్యంతో
### చనిపోయిన చేపలు -పట్టించుకోని అధికారులు

పాయకరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త



రొయ్యలచెరువులు, హేచరీస్ యాజమాన్యంల స్వార్థం మత్స్యకారులకు శాపంగా మారింది. మండలంలోని వెంకటనగరం గ్రామంలో సముద్రంనకు ఆనుకుని ఉప్పుటేరు ఇక్కడే ఉంది. సముద్రంతో పాటు హేచరీలకు సంభందించిన వ్యర్థపదార్థాలు ఉప్పుటేరులో వదిలివేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టానుసారం నిభందనలకు విరుద్దంగా సాగు చేస్తున్న రొయ్యలచెరువుల వల్ల ఉప్పుటేరు కాలుష్యం అవుతుంది. ఈఉప్పుటేరు మీద వచ్చే మత్స్యసంపద ద్వారా అనేకమంది గ్రామాల ప్రజలు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే అనేకసార్లు ఉప్పుటేరులో మత్స్యసంపద కలుషిత నీటివల్ల లోలోపలే నాశనం అవుతోంది. అయితే ఇటీవల ఉప్పుటేరులో నీరు తగ్గడం వల్ల కలుషిత నీరు వల్ల చనిపోయిన మత్స్యసంపద బైటకు కనిపిస్తోందని మత్స్యకారులు తెలిపారు. ఎన్నిసార్లు రొయ్యల చెరువులు హ్యేచరీస్ వల్ల మత్స్యసంపద నాశనం అవుతుందని అధికారులకు అనేకమార్లు పిర్యాదులు చేసినప్పటికీ వీరిపై చర్యలు తీసుకోవడం లేదని వెంకటనగరం గ్రామసర్పంచ్ వంకా వెంకటరమణ ఆవేదన వ్యక్తంచేసారు. అధికారులు నామమమాత్రపు చర్యలు తీసుకున్నప్పటికీ ఈహేచరీల యాజమాన్యం తమవ్యాపారాలు యధావిదిగా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. చెరువుల యాజమాన్యాలకు వ్యతిరేకంగా ఇటు అధికారులు అటు ప్రభుత్వం పోరాటం చేయకపోవడం మాదురదృష్టకరమని మత్సకారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమంగా సాగుచేస్తున్న రొయ్యలచెరువులను నిలిపివేయడంతోపాటు అక్రమంగా ఏర్పాటుచేసిన రొయ్యలహేచరీలను కూడా నిలిపివేయాలని సర్పంచ్ వెంకటరమణ, మత్స్యకారులు కోరుచున్నారు.

## భారీ ఊరేగింపుతో వినాయకుని నిమజ్జనం



పాడేరు,అక్టోబర్4,ప్రభాతవార్త:

వినాయక నిమజ్జనం కార్యక్రమాలతో పాడేరు పట్టణం రోజా డప్పువాయిద్యాలతో నేల నృత్యాలతో,థింసా నృత్యాలతో, మందుగుండు సామాగ్రి కాల్చుతూ సందడిగా మారింది.పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన గణేష్ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.బుధవారం వినాయకుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేయడానికి ప్రత్యేక వాహనంలో భారీ వినాయకుని విగ్రహాన్ని ఉంచి డప్పు వాయిద్యాలతో నేల నృత్యాలతో థింసా నృత్యాలతో .మందుగుండు కాల్చూతూ యువత కేరింతలు కొడుతూ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు.అమ్మవారి ఆలయం నుంచి ప్రారంభమైన గణేష్ విగ్రహం ఊరేగింపు అంబేద్కర్ జంక్షన్,మెయిన్ రోడ్డు,సినిమాహాలు సెంటర్,కాంప్లెక్సు మీదుగా ఊరేగింపుగా వెళ్లి గెడ్డలో విగ్రహాన్ని జై జై గణేషా అంటూ..జై జై గణేషా అంటూ యువత భక్తుల నినాదాలతో ఘనంగా ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం జరిగింది. అలాగే పాడేరు సినిమా హాలు సెంటర్ వద్ద నిర్వహిస్తున్న వినాయక మహోత్సవాల్లో భాగంగా నిర్వాహకులు భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్న ప్రసాదం స్వీకరించడానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## చింతపల్లి ఏఎంసిచైర్మన్ రాజులమ్మపై చర్యలేవి?

### రేషన్‌డీలర్‌గా ఎలా వ్యవహరిస్తారు-డ్వాక్రామహిళల ప్రశ్న

కొయ్యూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త



ఒకవైపు రాజకీయపరంగా చింతపల్లి ఏఎంసిచైర్మన్‌గా పదవిలో కొనసాగుతూనే మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పరమైన నల్లగొండ రేషన్‌డీలర్‌గా వ్యవహరిస్తున్న రాజులమ్మపై ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలుతీసుకోకపోవడంపై అంతర్య మేమిటని టూ కొండపల్లి స్థానిక డ్వాక్రాసంఘాలమహిళలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై తాము స్పందనలో ఫిర్యాదుచిన్నప్పటికీ ఇప్పటికీ ఎటువంటి చర్యలుతీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే పరిస్థితి గతంలో డౌనూరులో జరిగితే వెంటనే చర్యలుతీసుకున్న అధికారులు, ఇప్పుడు తీసుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందన్నారు. అధికారపార్టీకి చెందినవారికి ఒకన్యాయం, ప్రతిపక్షాలకుచెందిన వారికి మరోకన్యాయమా?అని ప్రశ్నించారు. న్యాయం అందరికి ఒకేలా ఉండాలని అన్నారు. ఈ విషయంలో రాజులమ్మకు అధికారపార్టీ ప్రజాప్రతినిధులు,నేతలు వెనకుండి కొమ్ముకాస్తున్నారా? అన్న అనుమానం కలుగుతోందన్నారు. ఇప్పటికైనా ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించాలని డ్వాక్రామహిళలు కోరుతున్నారు.

## 6న మండలకేంద్రంలోని క్రైస్తవచర్చి ప్రారంభం



కొయ్యూరు, అక్టోబర్4, ప్రభాతవార్త

ఎంతోప్రతిష్టాత్మకంగా, ఆకర్షణీయంగా నిర్మించిన మండలకేంద్రమైన కొయ్యూరులోని క్రైస్తవచర్చి ఈనెల6న ప్రారం భించబడిన దైవసేవకులు, సంఘసభ్యులు సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు ఇప్పటికే పాస్టర్ డి.మోజెస్, సంఘ సభ్యులు పలువురికి ఆహ్వానాలు అందిస్తున్నారు. కాగా గ్రామంలో ఆధ్యాత్మికత పెంపొందించబడుటవలన యాచ్చరించగానే వివాదాలు, అల్లర్లు తదితర అవాంఛనీయ సంఘటనలు తగ్గుముఖం పడతాయని, కావున ప్రతీఒక్కరూ తమకు ఇష్టమైన మతమార్గాన్ని ఎంచుకుని ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి పరిణామం గ్రామాలకు శుభసూచకంగా మారుతుందన్నారు. తద్వారా గ్రామాల్లో శాంతి,సమానత్వం, జనులమధ్య ప్రేమ,అభిమానం,ఆదరణ పెరుగుతాయని అభిప్రాయపడుతున్నారు.

## ఉగ్గినపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం

కశింకోట,అక్టోబరు 4, ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజ ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైసిపి అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్,జిల్లా వైద్యాధికారి పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్య నాయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు మలసాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కశింకోట శ్రీదుర్గాదేవి అమ్మవారి పండగ మహోత్సవం



కశింకోట,అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలో గల పెదగుమ్మం వద్ద వెలసిన శ్రీశ్రీదుర్గాదేవి అమ్మవారి ఆలయ నిర్వాహ వ్యవస్థాపకులు మళ్ల బుల్లిబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బుల్లిబాబు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## భూమి సపోర్టు లేకుండా
## ఇజ్రాయల్ టెక్నాలజీతో ఏజెన్సీలో వంకాయ సాగు

### గిరి రైతులకు ఆధాయం పుష్కలం -ఒక మొక్కకు వందకాయలు దిగుబడి
### - రెండున్నర యేళ్లపాటు సాగు కొబ్బరి పీసు పొట్టుతో వ్యవసాయం

పాడేరు,అక్టోబర్4,ప్రభాతవార్త:





ప్రతీ పంట సాగు చేయడానికి సారవంతమైన భూమి రైతులకు అవసరం అయితే ఇజ్రాయల్ టెక్నాలజీతో వంకాయ తోట సాగు చేస్తూ అల్లూరి జిల్లా ఏజెన్సీలో పరిచయం చేస్తూ అందరూ ఆశ్చర్యపోయేలా నెల 10 రోజుల్లో వంకాయ సాగు దిగుబడి రావడమే కాకుండా ఒక మొక్కకు నాలుగు వంకాయలు పైనే దిగుబడి రావడంతో గిరిజన మహిళా రైతు శ్రమ తగ్గఫలితంగా చెప్ప వచ్చు.ఒకవంకాయ మొక్క రెండున్నర సంవత్సరాలు పాటు వంకాయి దిగుబడి చేస్తూ సుమారు రైతు అభిప్రాయం ప్రకారం 100 కాయలు వరకూ ఒకే మొక్క దిగుబడి వస్తుందంటే ఇజ్రాయల్ టెక్నాలజీని ఈ ప్రాంత గిరిజన రైతులు ఉపమోగిస్తే రాష్ట్రంలోనే మంచి దిగుబడి వచ్చే విధంగా వంకాయ సాగు విస్తరించనుంది.వివరాల్లోకి వెళితే..అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు మండలం వంతాడపల్లి చెక్‌పోస్టు సమీపంలో లక్ష్మి అనే గిరిజన మహిళ ఇజ్రాయల్ టెక్నాలజీతో వంకాయ సాగను చేపట్టింది.అయితే ఈ వంకాయ సాగుకు 25 సెంట్లు విస్తరణ భూమిని కేటాయించారు.ఐదు వందల వంకాయ అంటు మొక్కలను వేసారు.ఈ వంకాయ సాగును అందరూ ఆశ్చర్యపోయేలా భూమిలో వేయకుండా ఒక ప్లాస్టిక్ కవర్‌లో కొబ్బరి పీసుకు సంబందించిన కొబ్బరి పొట్టును కవర్‌లో నింపి ఆ కొబ్బరి పొట్టులో హైబ్రీడ్ వంకాయ అంటును వేసి ఆ మొక్కకు ఉదయం,సాయంత్రం అరలీటర్ చొప్పున 11 రకాల న్యూట్రీన్స్ ఎరువులు కలిపిన నీటినీ చిన్న పైపులు ద్వారా షవర్ ట్రైప్‌లో మొక్కకు నీటిసరఫరా చేస్తున్నారు.వంకాయ మొక్కలు వేసిన నెల 10 రోజుల్లో వంకాయ కాపు కాసి దిగుబడి రావడం విశేష ం.ఒక్కొక్క వంకాయ 630 గ్రామాలు పైనే బరువు తూకుతుంది.నాలుగు వంకాయలు కేజీకి పైగా తూసాయంటే రైతుకు ఈ పంట ఎంత లాభదాయకంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇజ్రాయల్ టెక్నాలజీతో చేపట్టిన వంకాయ సాగు రైతుకు ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది.ఒక మొక్కకు రెండున్నర ఏళ్లలో సుమారు వంద వంకాయలు దిగుబడి రానుంది.ఈ సాగుకు కావలసిన కొబ్బరి పొట్టు అనకాపల్లి,రాంబిల్లి ఇతర మైదాన ప్రాంతాల నుంచి తెప్పించి ఈ సాగను చేపట్టారు.భూమి లేకుండానే ఇజ్రాయల్ టెక్నాలజీ తో ఈ వంకాయ సాగు విస్తారంగా కాస్తుఉంది.ఈ మొక్కలకు ప్రతీ రోజూ సాగు నీరు అవసరం కావడంతో సమీపంలో ఉన్న గెడ్డలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నారాయణ అనే వ్యక్తి తయారు చేసిన బ్యాటరీతో నీటిని పైన ఏర్పాటు చేసిన ట్యాంక్ వరకూ నీటిని రప్పించి అక్కడ నుంచి ప్రతీ మొక్కకు చిన్నచిన్న పైపులు ద్వారా ఎరువులు కలిపిర నీటిని సరఫరా చేస్తూ ఆ నీటిని షవర్ ద్వారా ప్రతీ మొక్కకు అందిస్తూ ఉన్నారు.నీటి సరఫరా కు ఇబ్బందులు కలగకుండా ఒక బ్యాటరీ ని కొనుగోలు చేసి దాని ద్వారా మొక్కలకు నీటిని సరఫరా చేస్తూ సాగు చేస్తున్నారు.రోజూ ఎరువులతో కలిపిన నీటిని క్రమం తప్పకుండా విద్యుత్ తో పనిలేకుండా బ్యాటరీతో వంకాయ సాగును గిరిజన మహిళా రైతు లక్ష్మి చేపడుతూ గిరిజనరైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.వర్షాలపై ఆధారపడకుండా వంగసాగు ఇజ్రాయల్ టెక్నాలజీతో ఈ సాగు చేపడుతున్నారు.నెలా పది రోజులకే వంకాయలు పెద్దగా ఉంటూ బరువు ఎక్కువగా ఉంటూ దిగుబడి వస్తున్నాయి.మొక్కకు కావలసిన పదార్థాలు నీరులోనే కలిపి ఇవ్వడంతో ఎటువంటి భూమి నుంచి వచ్చిన తెగుళ్లను నివారిస్తుంది.దిగుబడికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ వంగ సాగు చేస్తున్నారు.ఇజ్రాయల్ టెర్నాలజీతో చేస్తున్న వంకాయల సాగను పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అబిషేక్ సందర్శించి ఏజెన్సీ వ్యాప్తంగా ఈ టెక్నాలజీతో వంగసాగు విస్తరింపజేస్తే గిరిజనరైతులకు ఆధాయం సమకూరనుంది.అయితే ఈ సాగు ఏజెన్సీలో ఎక్కడ చేపట్టినా సాగు నీరు మాత్రం అందు బాటులో ఉండాలి.వంకాయ మొక్క సుమారు ఆరున్నర అడుగుల వరకూ ఎదుగుతూ ఎండున్నర యేళ్లపాటటు రైతులకు ఆధాయాన్ని ఇస్తూ ఉంటుంది.మొక్కకు దిగుబడి అయిన వంకాయలను ఎప్పటి కప్పుడు కోసి వాటిని మార్కెట్ చేసుకోవచ్చని ఈ సాగుపై ఐటిడిఎ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే గిరిజనులకు మంచి మేలు జరగనుంది.అలాగే మిరప సాగును కూడా ఇదే పద్దతిలో చేపట్టవచ్చు.

## కింద్ర జగన్నన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని రాష్ట్రషస్థాయి పరిశీలకులు తనిఖీలు



రాజవొమ్మంగి, అక్టోబరు 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కింద్ర యంపిపి పాఠశాల ఆవరణలో బుధవారం జగన్నన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని యంపిపి గోము వెంకటలక్ష్మి ప్రారంబించారు. జగనన్న ఆరోగ్య సురక్ష చింతూరు, రంపచోడవరం డివిజన్ల రాష్ట్రస్థాయి పరిశీలకులకు డా.వంశీ ఆకస్మిక తనిఖీ చేసారు. రోగులకు చేస్తున్న వైద్యపరీక్షలు, వసతులు, మందులు అన్నీ డా.వంశీ చూసారు. ఐసిడియస్ సిడిపిఓ యల్.దేవమణి ఆద్వర్యంలో సూపర్‌వైజర్ సింగిరెడ్డి అమ్మాజీ పర్యవేక్షణలో ఏర్పాటు చేసి పోషకాహార వస్తువులు స్టాల్‌ను యంపిపి వెంకటలక్ష్మి, సర్పంచ్ బూసరి సత్యనారాయణ, డా.వంశీ పరిశీలించారు. 220 మంది రోగులకు వైజాగ్ కె.జి.హెచ్ డా.ధర్మకిషోర్, డా.అఫ్రీద్, పిహెచ్‌సిల వైద్యులు డా.యామినిప్రియ, డా.ఉషశ్రీలు వైద్యపరీక్షలను చేసారు. 87 మందికి సుగర్, 77 మంది హెచ్‌బి రక్తపరీక్షలు, ఒక డెంగ్యూ పరీక్ష, 58 మందికి కంటి పరీక్షలను చేసారు. రక్తసమస్యతో ఉన్న ఒక బాలుడు, ఒక వృద్ధుడిని రంపచోడవరం రిఫర్ చేసారు. తొమ్మిది మంది కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించారు. రోగులకు త్రాగునీరు, అల్పాహారాన్ని యంపిపి, సర్పంచ్ అందించారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ బూసరి సత్యనారాయణ, కిర్రాబు సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ, కింద్ర ఉపసర్పంచ్ కొక్కుల సూర్యారావు, రాష్ట్రపరిశీలకులు డా. వంశీ, తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, సిడిపిఓ యల్.దేవమణి, సూపర్‌వైజర్ సింగిరెడ్డి అమ్మా జీ, డా.ధర్మకిషోర్, డా.అఫ్రీద్, డా.రవీంద్ర, డా.యామిని ప్రియ, డా.ఉషశ్రీ, పంచాయతీ కార్య దర్శి హేమశ్రీ, ఇఓపిఆర్డీ శ్రీనివాస సుబ్రమణ్యం, మలేరియా సబ్‌యూనిట్ ఆపీసరు చీడిపల్లి ప్రసాద్, సోమరాజురెడ్డి, సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, విశ్వారెడ్డి, అర్జున్‌కుమార్, యం.యల్.హెచ్ పిలు బాగ్యలక్ష్మి, సుష్మ, సచివాలయ ఏఎన్‌ఎమ్‌లు, వైసిపి నేతలు సూరిబాబు మాష్టారు, అనిమిరెడ్డి రాము,కొనకం వరలక్ష్మి, లోసుల కృష్ణ, ఆదిరెడ్డి సతీష్, తమరపు అనంతలక్ష్మి, దుశ్చరి చిన్నబ్బాయి, 104 డిఇఓ శ్రీనివాస్, డిఇఓ కాకర సింహాద్రి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రావణి, యంఇఓ.2 సూర య్య రెడ్డి, సిఆర్పీ మంగరాజు, 20 మంది అంగన్‌వాడీ వర్కర్లు, 20 మంది ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## 30మందికి ఉద్యోగనియామకపత్రాలు జారీ

### మరింతమంది యువతకు ఉపాధికల్పించాలి-సిఐ స్వామినాయుడు

కొయ్యూరు, అక్టోబర్4, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో ఉజ్వల మల్టీరీఛార్జికంపెనీ అధినేత చందక గౌరినాయుడు నేతృత్వంలో ఆ కంపెనీలో 30మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం ఎంతో శుభపరిణామమని కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు అన్నారు. బుధవారం అర్హులైన 30మం దికి ఉద్యోగనియామకపత్రాలను సిఐ స్వామినాయుడు చేతులమీదుగా అందించారు. కంపెనీ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించి,ఎంపికైనవారిని అల్లూరిసీతారామరాజు జిల్లాల్లోని ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున మండలకోఆర్డినేటర్లుగా నియమించి, జిల్లా కోఆర్డినేటర్‌గా అర్జున్‌రెడ్డిని నియమించడం జరిగింది. ఈ సంధర్భంగా సిఐ స్వామినాయుడు మాట్లాడుతూ-ఈ ఉజ్వల రీఛార్జ్ యాప్ వినియో గ్చిడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. అలాగే జిల్లాలో ఇంకా మిగిలిఉన్న మండలాల్లో కూడా మండలకోఆర్డినేటర్లను నియమించాలని సిఐ స్వామినాయుడు సూచించారు. దీనితో స్పందించిన కంపెనీ అధినేత గౌరినాయుడు మాట్టాడుతూ-సిఐ స్వామినాయుడు సూచన లమేరకు జిల్లాలో మిగిలిఉన్న అన్ని మండలాల్లోకూడా కోఆర్డినేటర్లను నియమిస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో కంపెనీసిబ్బంది రీమెలచంద్రరావు, అరిమెలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమఅరెస్టుపై భగ్గుమన్న తమ్ముళ్లు

### జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ నేతృత్వంలో కాగడాలప్రదర్శన



కొయ్యూరు, అక్టోబర్4, ప్రభాతవార్త

టిడిపిఅధినేత చంద్రబాబు అక్రమఅరెస్టుపై టిడిపికార్యకర్తలు, నేతలు మండలంలో రోజు రోజుకొకరీతిలో నిరశన ప్రదర్శనలు చేస్తున్నారు. జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ నేతృత్వంలో ఇప్పటికే పలురూపాల్లో నిరశన కార్యక్రమాలు నిర్వహించిన మండల తెలుగుతమ్ముళ్లు తాజాగా మంగళవారం రాత్రి మండలంలోని రేవళ్లలో కాగడాలప్రదర్శన నిర్వహించి చంద్రబాబు అక్రమఅరెస్టుపై తమ నిరశనను మరొక్కసారి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రేవళ్లసర్పంచ్ జలుమూరి వెంకటలక్ష్మి, టిడిపినేత మట్టపర్తి అప్పలరాజు, కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు, టిడిపినేతలు అనిశెట్టిచిరంజీవి, బి.శివరామరాజు, స్వామి, అప్పన్న, లోతారమణ, అనిల్, మేడిబోయినచిన్నా, ఎ.నాగేశ్వర్రావు, గాలిరాజు, జనసేననుండి ఎ.నాని, వార్డుమెంబర్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని అధికారపార్టీ కక్షపూరితపాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### మారుమూల గిరిజన గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షపై విస్తృత ప్రచారం

అరకులోయ, అక్టోబర్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అరకులోయ మండలం లో వైసిపి నాయకులు ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం అరకులోయ మండలం, సిరగం పంచాయితీ, తెంగడవలస గ్రామంలో స్థానిక వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై విస్తృత అవగాహన జరిగింది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మారుమూల గిరిజన గ్రామమైన తెంగడవలస గ్రామంలో అవగాహన కల్పిస్తూ, ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పాంగి చిన్నారావు, సమర్ది భాస్కరరావులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి నయం అయ్యే వరకు తోడుండే కార్యక్రమమని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 45 రోజుల పాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రతి పీహెచ్‌సీ పరిధిలో అంబులెన్స్ అందుబాటులో ఉంటుదని, ఒక డాక్టర్ పీహెచ్‌సీలో ఉంటే ఇంకో డాక్టర్ అంబులెన్స్‌లో గ్రామాల్లోకి వెళ్తారు అని వివరించారు. రానున్న 2024 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపిస్తే ఇటువంటి సంక్షేమ పథకాలు మరెన్నో అమలు అవుతాయని అలాగే, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు గిరిజన ప్రాంతంలో జరుగుతా యని, అదే విధంగా గిరిజన ప్రజానీకానికి మేలు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు గొల్లోరి ప్రసాద్, గుడివాడ ప్రకాశరావు, జర్ర రఘునాథ్, పొట్టంగి రాంప్రసాద్, కొర్రా సీతారాం, పండొాయి అశోక్ కుమార్‌లి (సొవ్వ సర్పంచ్), బుర్జా సుందరరావు (మాజీ ఎంపిటిసి), వంతాల అప్పన్నలి (వైస్ సర్పంచ్), పల్టాసింగి విజయ్ కుమార్ (మాజీ వైస్ సర్పంచ్), జన్ని సోములు, జన్ని రమేష్, గెమ్మెలి రాజు, కిల్లో ముక్త (వార్డు సభ్యులు), కొర్రా రాము, కొర్రా ఆనందరావు (వార్డు సభ్యులు), జన్ని మధు, కొర్రా ధర్మ, వంతాల సుబ్బరావు, గెమ్మెలి బాలరాజు, నందేల సుబ్రయ్య (మాజీ సొసైటీ డైరెక్టర్ అండ్ డిసి.ఎమ్.ఎస్ మెంబర్), వైఎస్సార్సీపీ యువ నాయకులు పాంగి పరశురాం, వంతాల గురు నాయుడు, హెచ్.బి రాము నాయుడు, తామర్ల అప్పలరాజు, పడనాయిక్ రంజిత్ కుమార్, కులంనాయిక్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ కార్యకర్త గుండె పోటుతో మృతి

### పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

అరకులోయ, అక్టోబర్ 4, ప్రభాతవార్త



అరకులోయ నియోజక వర్గం అరకులోయ మండలం మాదల పంచాయతీ ముసిరిగూడ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త బస్సు బుధవారం గుండె పోటు బారిన పడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ బస్సు స్వగ్రామం కు చేరుకొని ముసిరిగుడ చేరుకుని, బసు పార్థివ దేహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కార కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసి కుటుంబ సభ్యులుతో మాట్లాడుతూ మీకు ఏ సమస్య వచ్చినా తన వద్దకు రావాలని, పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మాజీ ఎస్టీ ఎస్సీ సెల్ కమీషన్ సభ్యులు అబ్రహం, మండల అధ్యక్షుడు బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, స్టేట్ తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి సాయిరాం, అనంతగిరి క్లస్టర్ ఇంచార్జీ జొగులు, యూనిట్ ఇంచార్జీ అప్పలరాజు రాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల కొనసాగుతున్న దేశం దీక్షలు



మాడుగుల, అక్టోబర్ 4, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా 22వ రోజు బుధవారం మాడుగుల నియోజకవర్గ ఇన్చార్జి పివిజి కుమార్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అనుచిత వైఖరిని ఖండించారు. చంద్రబాబును విడుదల చేసే వరకు తాము విశ్రమించేది లేదని హెచ్చరించారు ఆయన వెంట మేముంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోడవరంలో ప్రభుత్వాసుపత్రులను పరిశీలించిన జనసేన రాజు

చోడవరం, అక్టోబర్ 4, ప్రభాతవార్త



చోడవరం పట్టణంలో గల 30 పడకల ఆసుపత్రిని బుధవారం సందర్శించి అక్కడ ఉన్న వైద్యాధికారుల తో, రోగులతో మాట్లాడారు నియోజకవర్గ కేంద్రంగా ఉన్న ఈ ఆసుపత్రిలో సౌకర్యాలు లేమి అధికంగా ఉందని, ముఖ్యంగా మార్చరీ రూము పూర్తిగా శిథిలం అయిపోవడం వల్ల ఇక్కడ ఇక్కడ మార్చురీ ప్రక్రియ ఆగిపోవడం వలన అను నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే ఆసుపత్రిలో జనరేటర్ లేకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులుకు గురవడం జరుగుతుందన్నారు. కరెంట్ లేకపోవడం వల్ల ఆపరేషన్ థియేటర్లో ఆపరేషన్ సౌకర్యాలు అందించడంలో తీవ్ర జాప్యం కలుగుతుంది. ఎక్స్ రే యూనిట్ ఉన్నప్పటికీ దాని సంబంధించిన ఇతర పరికరాలు రాకపోవడం, అలాగే డెంటల్ ఎక్స్ రే ఉన్న ట్రైనింగ్ ఇంకా ఇవ్వకపోవడం వలన ఈ రెండు నిరుపయోగంగా ఉన్నాయన్నారు.అతి ముఖ్యమైన ఆసుపత్రికి రోగులు తాకిడి కూడా ఎక్కువగా ఉండటం వలన దీనిని సత్వరమే 50 పడకల ఆసుపత్రిగా మార్చవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం గవరవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నరు. అలాగే ఈ ఆసుపత్రి పరిధిలో ఉన్న గ్రామాలు సుదూర దూరం ఉండడం వలన రోగులకు వైద్యసౌకర్యాలు అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది కాబట్టి వెంకన్నపాలెం గ్రామంలో పిహెచ్సి ఏర్పాటు చేస్తే పలు గ్రామాలు ప్రజలకు వైద్య సౌకర్యాలు వెంటనే లభించడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజక వర్గం స్థాయి నాయకులు మండలం స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాల నగదు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం



మాడుగుల, అక్టోబర్ 4, ప్రభాతవార్త

గతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మాడుగుల మండలంలో కామకుంటం, కొండవీధి గ్రామాలకు చెందిన శ్రీ పోతురాజు బాబు, శ్రీ పోతురాజు, స్వయం సహాయక సంఘాలు సభ్యులు ఉపముఖ్యమంత్రి దృష్టికి వారి సమస్యను తీసుకురాగా మంత్రి వెంటనే స్పందించి సంబంధిత సమస్య వివరాలు నమోదు చేసుకుని ఎస్ఇఆర్‌పి అధికారులు ద్వారా సమస్యను పరిష్కరించి శ్రీ పోతురాజు బాబు సంఘానికి 3,42,000 లక్షల రూపాయలను, శ్రీ పోతురాజు సంఘానికి రూ.1,89,693 లక్షలను మంజూరు చేశారు. ఆ చెక్‌ను బుధవారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో సహాయక సంఘాల సభ్యులకు అందజేశారు. అయన వెంట జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి మండల గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## మాడుగుల బస్ డిపో గురించి కలెక్టర్‌తో చర్చిస్తున్న సర్పంచ్, న్యాయవాది

మాడుగుల, అక్టోబర్ 4, ప్రభాతవార్త



మాడుగుల ప్రాంత ప్రజల చిరకాల వాంఛ ఆర్టీసీ డిపో ఏర్పాటు కు తగు చర్యలు చేపట్టాలని డిపోకి కేటాయించిన సుమారు ఏడున్నర ఎకరాల స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వ కుండా చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ ఎట్ల కళావతి, న్యాయవాది ఎస్ ప్రసాద రావు, మన్యం జ్యోతి సేవా సంఘం ప్రతినిధి ఎం.సతీష్, భారత నిర్మాణ ట్రస్ట్ ప్రతినిధి జి మహేష్ యువకులు బుధవారం జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టిని కలిసి విన్నవించారు. మాడుగుల పార్థసారథి ఆలయ ప్రాంగణంలో దేవదాయ శాఖకు చెందిన సుమారు ఏడున్నర ఎకరాల భూమిని ఆర్టీసీ వారు సేకరించి కాంప్లెక్స్ కూడా నిర్మాణం చేపట్టా రని అయితే ఆ కాంప్లెక్స్‌కు బస్సులు రాకపోక సాగించడం లేదని ఫలితంగా ఆఆ ప్రాంతం నిర్మాను ష్యంగా మారి తుప్పలు డొంకలతో నిండు ఉందని ఇప్పుడు ఆ స్థలాన్ని 15సం.ల పాటు లీజుకు ఇచ్చేం దుకు అనకాపల్లి డిపోవారు బహిరంగ ప్రకటన చేశారని వివరించారు. నిజంగా ఆ స్థలం ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్తే తిరిగి రావడం కష్టమని కాబట్టి వెంటనే తగుచర్యలు చేపట్టి ఆర్టీసీ కాంప్లెక్స్ ఉపయోగం లోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అక్కడికి బస్సులు రాకపోకలు సాగించే విధంగా అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీంతో స్పందించిన కలెక్టర్ వెంటనే ఆర్టిసి ఎండితో చర్చించి ఆ స్థలాన్ని లీజుకి ఇచ్చే ఆలోచన తాత్కాలికంగా విరమించుకోవాలని కాంప్లెక్స్ నిర్వాహనపై దృష్టి సారించాలని కోరినట్టు చెప్పారు. ఆయా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపారు.

## జగనన్నకు చెబుదాంకి ర్యాలీగా వచ్చిన ఉర్లలోవా గిరిజనులు

మాడుగుల, అక్టోబర్ 4, ప్రభాతవార్త

మాడుగులలో బుధవారం జరిగిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ఉర్లలోవ రెవెన్యూ పరిధిలో ఉన్న గిరిజనులకు పేదలకు వెబ్ లాండ్‌లో నమోదు చేయాలని ఊరలోవ కొండలు గ్రానైట్ క్వారీలు వలన వ్యర్థాలు గిరిజన భూములను కప్పేసాయి వాటిని వెంటనే తొలగించాలని కోరుతూ ర్యాలీగా వచ్చి ధర్నా చేసి అనంతరం జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. జాయింట్ కలెక్టర్ నర్సీపట్నం ఆర్డిఓని మైన్స్ ఏడిని జాయింట్ ఇన్స్పెక్షన్ ఉరలోవ కొండలు సందర్శించి రిపోర్ట్ ఇవ్వవలసిందిగా ఆదేశించారు. ఆదివాసీ గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు కే గోవిందరావు గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మాట్లాడుతూ సర్వే నెంబర్ 20 నుండి 56 వరకు ఎఫ్.ఎం.బి తయారుచేసి 6 ఏడో విడతల్లో 444 మందికి 373-32సిటి భూములో పట్టాలు ఇచ్చారు. గత 50 సంవత్సరాల నుండి జీడిమామిడి తోటలు వేసుకొని జీవనం సాగిస్తున్నారనీ, అనేకసార్లు ప్రభుత్వంపై ఆందోళన చేయడంతో పట్టాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# ద్రోణం సేవలు మరువలేనివి ...

## ఘనంగా ద్రోణంరాజు శ్రీనివాస్ వర్ధంతి ...

## ద్రోణం ఇంటికి క్యూ కట్టిన వైఎస్సార్ నాయకులు ...

జ్ఞానపురం,అక్టోబర్ 4, ప్రభాతవార్త

దివంగత ద్రోణంరాజు శ్రీనివాసరావు 3వ వర్ధంతి సందర్భంగా వైసిపి శ్రేణులు భారీ స్థాయిలో తరలివచ్చారు. బుధవారం మాజీ శాసనసభ్యులు, వి.ఎం.ఆర్.డి.ఎ మాజీ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు వర్ధంతి సభలో ప్రముఖులు పాల్గొని శ్రీనివాసరావు చిత్రపటానికి పూలు జల్లి ఘన నివాళులు అందజేశారు. ఉన్నత విలువలు, సౌమ్యుడు, నిరాడంబరుడు, భౌతికంగా దూరం అయినప్పటికీ ఆయన ప్రతి కార్యకర్త మనసులో జీవించే ఉన్నట్లు ప్రముఖులు పేర్కొన్నారు. ఉదయం నుంచి ద్రోణంరాజు పెదవాల్తేర్ , డాక్టర్స్ కాలనీ ఆయన స్వగృహానికి భారీస్థాయిలో ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొని ద్రోణంరాజు శ్రీనివాసరావు తనయుడు ద్రోణంరాజు శ్రీవత్సవకు ధైర్యం చెప్పారు. రాజకీయాలలో చురుకైన పాత్రను పోషిస్తూ తండ్రికి తగ్గ తనయునిగా పేరుతెచ్చుకోవాలని ప్రముఖులు శ్రీవత్సవకు సూచించారు. వర్ధంతి కార్యక్రమానికి ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వచ్చి ద్రోణం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆదర్శ రాజకీయాలు , ఉన్నత విలువలతో సమాజ సేవ చేసిన ప్రముఖులలో ద్రోణంరాజు శ్రీనివాస్ ప్రముఖునిగా ఎంపీ తెలిపారు. ప్రజల హృదయాలతో ఆయన సుస్థిర స్థానాన్ని సంపాదించారని తెలిపారు. జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు కోలా గురువులు ద్రోణంరాజు శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అందజేశారు. గురువారం ఉదయం మూడు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి ద్రోణంరాజు శ్రీవత్స గృహానికి రానున్నట్టు తెలుస్తోంది. సుబ్బారెడ్డి బుధవారం విశాఖలో లేకపోవడంతో ఆయన ద్రోణం వర్ధంతి సభకు రాలేకపోయినట్లు కార్యకర్తలు పేర్కొన్నారు. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్, నెడ్ క్యాప్ ఛైర్మన్ కేకే రాజు, కార్పోరేటర్లు బానాల శ్రీనివాసరావు, జానకిరామ్, ఉరుకుటి నారాయణరావు, కోడూరి అప్పల రత్నం, బిపిన్ జైన్, తోట పద్మావతి, పూర్ణిమ, ముమ్మన దేవుడు తదితరులు ద్రోణం శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అందజేశారు. దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు జాన్‌వెస్లీ, సీతంరాజు సుధాకర్, ఎం.ఎల్.ఏ వాసుపల్లి గణేష్‌కుమార్ , గాజువాక ఎంఎల్‌ఏ తిప్పల నాగిరెడ్డి తదితరులు శ్రీనివాస్‌కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు జాన్ వెస్లీ, మహిళా నాయకులు పేడాడ రమణకుమారి, మాజీ కార్పోరేటర్ ఉమామహేశ్వరరావు, జీసి సెల్ అధ్యక్షులు మన్నారు శ్రీనివాస్, మాజీ కార్పోరేటర్ కోటిపల్లి సురేష్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గవర రమణ, ఇతర డైరక్టర్లు, చైర్మన్లు, మాజీ కార్పోరేటర్లు, ప్రముఖులు ద్రోణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అందజేశారు.

# వైఎస్సార్ బీమా నగదు పంపిణీ

ఆరిలోవ, అక్టోబర్ 4, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు పరిధిలోగల సచివాలయం -5 ఏ.ఎస్.ఆర్ నగర్‌లో నివాసముండే షబ్బీర్ ఖాతున్ అనే మహిళ బ్రెయిన్ స్ట్రోక్‌తో సోమవారం మృతిచెందింది. వైఎస్సార్ బీమా పథకం ద్వారా మృతురాలు కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయంలో భాగంగా తక్షణ సహాయం క్రింద 10వేల నగదును వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. తదుపరి నగదును నామిని అకౌంటుకు వేయబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కష్ట కాలంలో ఈ నగదు కొంతమేరకు ఉపయోగపడుతుందని, కుటుంబానికి అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ రాధిక , పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఉత్పత్తులను మరింత ఆదరించాలి

జగదాంబ, అక్టోబర్ 4, ప్రభాతవార్త



భారతీయ సంస్కృతిలో సిల్క్,హ్యాండ్ లూమ్ వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని టాలీవుడ్ నటి, దామినిపల్లి, లవ్ ఇన్ వైజాగ్ ఫేంరేఖా భోజ్ అన్నారు. బీచ్‌రోడ్‌లో గల ద గేట్వే హోటల్‌లో ప్రారంభం అయిన వీవ్స్ అండ్ క్రాఫ్ట్స్ ప్రదర్శన నటి రేఖ భోజ్ బుధవారం ప్రారంభించారు. ప్రదర్శనలో కొలువుదీరిన చేనేతకారుల వస్త్రోత్పత్తులను తిలకిస్తూ, వాటి తయారీ గురించి ఆమె తెల్సు కున్నారు.ఈ సందర్భంగా రేఖ మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులపై నేటికి ఆదరణ తగ్గలేదన్నారు.నేటి తరం యువతలో కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు.డిజైనర్లు సైతం దేశంలో చేనేతకారులు నేస్తున్న ఈ హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను సృజనాత్మకంగాడి జైన్‌చేస్తున్నారన్నారు.ప్రతి ఒక్కరు చేనేతను మరింత ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నిర్వాహకురాలు శ్రీలత ఎలమంచిలి మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 16 నగరాల నుండి చేనేతకారులు, చేతిపని బృందాలుతమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్‌మెటీరియల్స్, పట్టువస్త్రాలు,బెనారస్,పోచంపల్లి, చందేరి, కాశ్మీరీ ప్రింటెడ్ సిల్క్ వంటి మరో 30 నుండి 40 రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# విద్యార్థులకు లయన్స్ ఇంటర్నేషనల్ గ్లోబల్‌క్లాజ్ యూత్‌ప్రోగ్రామ్

జగదాంబ,అక్టోబర్ 4,ప్రభాతవార్త



విశాఖపట్నం స్మార్ట్‌సిటి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ, లాల్‌బహదూర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామీణప్రాంతమైన చెల్లూరు ఎంపిపిస్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణప్రాంతంలో మాస్ మొక్కలు నాటేకార్యక్రమం, హంగర్‌ఫీడింగ్ 40 మందికి అందచేసారు.లయన్స్ ఇంటర్నేషనల్ గ్లోబల్ క్లాజ్ 'యూత్ ప్రోగ్రామ్' స్కూల్, కాలేజీ విద్యార్థులు 60 మందిచే ఎస్సే రైటింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి 1,2,3 తరగతుల వారికి సర్టిఫికేట్లు అందచేసారు.క్లబ్ అధ్యక్షులు లయన్ ఎం.త్రినాధరావు;కార్యదర్శి లయన్ వల్లీకుమారి,ట్రెజరర్ ఐఎస్ఎన్ రాజువిద్యార్థినీ, విద్యార్థులకు (యువత)కు ఔత్సాహిక ఉపన్యాసం ఇచ్చారు.కార్యక్రమాన్ని లయన్ ఎఎస్‌శర్మ, డైరెక్టర్, లయన్ అన్నపూర్ణ, అనిత,సర్వీస్ వైస్‌చైర్‌పర్సన్‌లయన్ వి.ఉమాదేవి చైర్‌పర్సన్ (మెంబర్‌షిప్) లయన్స్ దిలీప్,లయన్ శంకర్ పాల్గొని ఎంతో ఘనంగా నిర్వహించారు.

# ఒంటి కాలిపై వినూత్న నిరసన

ఆరిలోవ, అక్టోబర్ 4, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు స్థానిక 12వ వార్డు తోటగరువులో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఒంటి కాలిపై నిలబడి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, నిత్యం పేద ప్రజలు కోసం ఆలోచించే చంద్రబాబును అన్యాయంగా అక్రమ అరెస్టు చేశారని అవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం కోసం రాష్ట్ర ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. సైకో పోవాలి రాష్ట్రానికి మంచి భవిష్యత్తు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, గాడి సత్యం, మగడ రాజారావు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ఫెయిర్ బ్రాండ్ ప్రచారకర్తగా రణవీర్ సింగ్

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

భారతదేశంలో పెన్నుల విభాగంలో అతిపెద్ద ప్లేయిర్ అయిన ప్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తన తాజా బ్రాండ్ ప్రచారమైన బాస్ ప్లెయిర్ ఔర్ కుచ్ నహీ ని ప్రముఖ బాలీవుడ్ సూపర్‌స్టార రణ్‌వార్ సింగ్‌తో ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. వేగవంతమైన డిజిటల్ యుగంలో సాంకేతికత తరచుగా ప్రధాన దశకు చేరుకుంటుందని ప్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పెన్నును కాగితంపై ఉంచడానికి ఒక కలకాలం ఉండదని నమ్ముతుందన్నారు. బ్రాండ్ ప్లెయిర్ రైటోమీటర్ ప్రత్యేక లక్షణాన్ని హైలైట్ చేసే మరో టీవీసీ లిఖ్ కే డు క్యా ని కూడా వదిలివేసిందన్నారు. రణ్‌వీర్‌సింగ్‌ను అతని సంతకం హై స్పిరిటెడ్ స్టైల్‌లో చూపించి బ్రాండ్ ఫెయిర్ రైటోమీటర్ వరకు వ్రాయగలదని 10వేల మీటర్లు ప్రకనటల ద్వారా చేతితో వ్రాసిన పదాల భావోద్వేగ శక్తిని ప్రజలకు గుర్తు చేసే లక్ష్యంతో ఉందని చెప్పారు.

# సియోమి ఇండియా దీపావళిని ఎంఐ సంబరాలతో ప్రారంభిస్తోంది

## -టెక్‌సేస్మార్ట్‌దిల్‌సేస్మార్ట్ ప్రచారం లైవ్ అవుతుంది

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

దేశంలో అత్యంత నమ్మకమైన స్మార్ట ఫోన్ ఎక్స్‌ఏలోటీ బ్రాండ్ సియోమి ఇండియా టెక్‌సేస్మార్ట దిల్‌సేస్మార్ట ధీమ్‌తో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎంఐతో దీపావళి పండుగ ప్రచారం తాజా ఎడిషన్ ప్రకటించింది. ఈసంవత్సరం ప్రచారం వినియోగదారులకు ఆశ్చర్యం సృజనాత్మకత మనస్సుతో తెలివైన ఎంపికలు చేయడంలో సహాయపడటానికి అచంచలమైన నిబద్ధతతో నిండిన మరపురాని వేడుకని హామీ ఇస్తుంది. సియోమి ఈ దీపావళి కి దిల్ సే స్మార్ట ఎంపిక చేయడానికి వినియోగదారులకు సహయపడెందుకు కట్టుబడి ఉంది ఇక్కడ సృజనాత్మక సాంకేతిక పరిజ్ఞానం చౌకగా ఉంటుంది. ఈ ఉత్తేజకరమైన ప్రయాణంలో సియోమి బ్రాండ్ అంబాసిడర్లుగా దిశ పటానీ పంకజ్ త్రిపాఠిలు వినియోగదారులకు మార్గనిర్ధేశం చేయడానికి సియోమీ స్మార్ట ఏజెంట్స్ గా సిద్ధమయ్యారు.చీఫ్ మారె కటింగ్ ఆఫీసర్ అనూజ్‌శర్మ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలు తమ ఇళ్లు చూసుకోడానికి కొత్తగా అనుభూతి చెందడానికి పండుగలను

# బాలల హక్కుల ఉల్లంఘనలకు పాల్పడితే ఉపేక్షించం



జగదాంబ,అక్టోబర్ 4,ప్రభాతవార్త

రాష్ట్రంలో బాలల హక్కుల ఉల్లంఘనలకు పాల్పడే అన్ని యాజమాన్యాల పర్యవేక్షణలో ఉండే ఇంటర్మీడియట్ కళాశాలను ఉపేక్షించబోమని ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డా.గొండుసీతారామ్ పేర్కొన్నారు. విశాఖ నగరపర్యటనలో ఆయన బుధవారం ఎపిఎసిపిసిఆర్,విశాఖ ఉమ్మడి జిల్లాల ఇంటర్మీడియేట్ బోర్డుల సంయుక్త ఆధ్వ్యంలో బాలల హక్కుల పరిరక్షణలో విశాఖ, అనకాపల్లి,ఎఎసార్ జిల్లాల ఫ్రభుత్వ ప్రైవేటు,కార్పొరేట్ ఇంటర్మీడియేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాత్రపై స్థానిక ఎవిఎన్ కళశాల సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్ఐఒ రాయల సత్యనారాయణ అధ్యక్షతవహించగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండుసీతారాం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలోనిఅన్ని జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ప్రతి నెలా రెండో శనివారం, ప్రతీ ఆదివారంతో పాటు ఫండుగలు,ప్రభుత్వం ప్రకటించిన అన్ని సెలవులు యధావిధిగా పాటించాల్సిందేనని ఎపి ఎస్సీపిసిఆర్ కమిషన్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆర్ఐఒలకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసామన్నారు.ఈ ఆదేశాలు అధిక శాతం కాలేజీలు పాటించడం లేదన్న ఆరోపణలు, ఆధారాలతో కూడిన ఫిర్యాదులు నిత్యం తమ కమిషన్‌కు అందుతున్నాయని అన్నారు. ఈ ఫిర్యాదులను దేగకళ్లతో ఫర వ్వేటిన ఝురిఫి ఆయా కళాశాలల గుర్తింపు అనుమతులు రద్దు చేయడంతోపాటు క్రిమినల్ చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సిఫారసులు చేసేందుకు సిద్దంగాఉన్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో ఎవిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సింహాద్రి నాయుడు,జిల్లా బాలల సంరక్షణ అధికారి రమేష్, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రోజెక్ట్ అధికారి శ్రీలత, వివిధయాజమాన్యాలకు చెందిన 200 మంది కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు

## -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి




విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం విధివిధానాలపై శీలా నగర్‌లోని విశాఖ డైరీ ట్రస్ట్ ఆడిటోరియంలో బుధవారం సాయంత్రం వైఎస్ఆర్సిపీ నాయకులతో నిర్వహించిన కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడీసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి మరల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని ఆయన ఈసందర్భంగా అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవలంబిస్తున్న సంక్షేమ పదకాలను ప్రజలకు వివరించి మరల ఆంధ్ర రాష్ట్రానికి జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అని తెలియజేయాలని ఆయన సందర్భంగా నాయకులకు సూచించారు. నియోజకవర్గంలో నాయకులు ప్రతి ఒక్క కార్యకర్తతో మమేకమై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరల ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలపై రూపొందించిన డాక్యుమెంటరీని స్క్రీన్ పై వేసి చూపించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహర భాస్కరరావు నియోజకవర్గంలోని వివిధ వార్డుల కార్పొరేటర్ వార్డు అధ్యక్షులు ఇన్చార్జిలు సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష:

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై షాలా నగర్‌లోని విశాఖ డైరీ ట్రస్ట ఆడిటోరియంలో బుధవారం సాయంత్రం జోన్ 5, జోన్ 8 జోనల్ కమిషనర్లు ఆధ్వర్యంలో పీహెచ్ సి డాక్టర్స్ సచివాలయం అడి మ్నల్లు హెల్త సెక్రటరీస్ ఆవ వర్కర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అత్యుత్తమ వైద్యం అందించడానికి పౌరులందరరికీ వారి ఇంటి వద్ద ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష అని అయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనందరి పైన ఉందని ఆయన ఈసందర్భంగా అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేశారు. అంతే ప్రస్తుతం అంతకు మించిన పనిచేయావలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మన పని అయిపోయింది అనుకోకుండా మరల వారి ఇంటికి వెళ్లి మరల ఆసుపత్రి విరాలు తెలియచేసి ఎక్కడ చికిత్స చేయించుకోవాలో తెలియజేసిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వైద్య ఆరోగ్య సిబ్బంది విధులు నిర్వహించడం జరిగింది. అయితే ఇప్పుడు అంతకుమించి పని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం విజయవంతం అవుతుందని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించే ప్రాంతాల్లో ఎటువంటి సౌకర్యాలు కావాలన్నా తన వంతుగా కల్పింస్తాని ఆయన సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్‌రావు జోన్ 5, 8, జోనల్ కమిషనర్ కృష్ణ మల్లయ్యనాయుడు ఏఎన్ఎంలు వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# లిథియం ఆయాన్ సెల్ తయారీలో ఉపయోగించే

## -అల్యూమినియం ఫాయిల్ తయారీలోకి అడుగుపెట్టిన ఎస్-ఈ-ఎల్ టైగర్

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

విశిష్టమై ఎస్ఈఎల్ టైగర్ టైగర్ టీఎంటీ రీబార్స్ ఉత్పత్తిదారు. విక్రేత శ్యామ్ మెటాలిక్స్ అండ్ ఎనర్జీ లిమిటెడ్ లిథియం ఆయాన్ సెల్స్ లో కీలక భాగంగా నిలిచే బ్యాటరీ గ్రేడ్ అల్యూమినియం ఫాయిల్ తయారీతో ఇంధన స్టోరేజీ రంగంలోకి ప్రవేశించినట్టు ప్రకటించింది. కోల్‌కత్తా కేంద్రంగా పనిచేస్తూ ఇంటిగ్రేటెడ్ మెటల్ ప్రొడక్షనలో అగ్రభాగాన నిలుస్తున్న శ్యామ్ మెటాలిక్స్ బ్యాటరీ ఇంధన స్టోరేజీ రంగలో భారత్ ఆలోచనల్లో దేశీయంగా కీలక భాగస్వామిగా నిలవబోతోంది పరిశ్రమలో సం చలనంగా నిలుస్తు తన అధ్యాధినిక ఎస్ ఈ ఎల్ టైగర్ టీఎంటీ రీ బార్‌తో నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన శ్యామ్ మెటాలిక్స్ విసృత్తశ్రేణి విద్యుత్ వాహనాలు ఇంధన స్టోరేజ్ వ్యవస్థలకు శక్తిని అందించే ఎల్ఎఫ్‌పి ఎల్ఎఫ్పీ తయారీకి 350టన్నులు అత్యంత శుద్ధమైన ఏకరీతి మందంతో కూడిన అల్యూనిమినియం ఫాయిల్ అవసరం ఇది పాజిటివ్ కరెంట్ కలెక్టర్గా పనిచేస్తుంది.. బ్యాటరీలకు అవసరమైన 12మైక్రాన్ నుంచి 20మైక్రాన్ మందంతో కూడిన ఆల్యూనియం ఫాయిల్ ను శ్యామ్ మెటాలిక్స్ అందిస్తోంది ఈ ఉత్పత్తులు థర్డ పార్టీ ల్యాబటరీలు నిర్వహించిన కఠినమైన పరీక్షలు ఎదుర్కొని ధృవీకరణ పొందాయి.

# బిగ్‌వింగ్ షోరూమ్‌ను ప్రారంభించిన హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ప్రీమియం మోటర్‌సైకిల్ వినియోగదారులకు వైవిధ్యమైన రీతిలో లీనమయ్యే అనుభవాలను అందిస్తున్న హోండా మోటరసైకిల్ అండ స్కూటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నేడు తమ ప్రీమియం బిగ్ బైక్ అమ్మకాలు సేవలు ఔట్‌లెట్ హోండా బిగ్‌వింగ్‌ను విశాఖ లో ప్రారంభించింది గాజువాకలోని 61వ వార్డు చిన్న గంట్యాడ వద్ద వున్న ఈ ఫెసిలిటీ సంభావ్య వినియోగదారుల వద్ద తమ గో రైడింగ్ స్ఫూర్తి ని మెరుగుపరచడం లక్ష్యంగా చేసుకుందని ప్రతినిధి చెప్పారు. ఔత్సాహిక వినియోగదారుల అవసరాలను తీర్చడంలో భాగంగా దేశవ్యాప్తంగా తమ చేరికను మరింత విస్తృతం చేస్తూ ఇప్పుడు దేశవ్యాప్తంగా 130నిర్వహణలోని బిగ్‌వింగ్ టచ్‌పాయింట్స్ ద్వారా వైవిధమైన బిగ్ వింగ అనుభవాలను వినియోగదారులకు అందిస్తున్నారు.ఈ కంపెనీ ప్రస్తుతం ఏడు ఔట్‌లెట్ల ను హెచ ఎంఎస్ఐ ప్రీమియం ఆఫరింగ్స్‌తో అందిసుతందని తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక విశాఖనగరం

జగదాంబ,అక్టోబర్ 4,ప్రభాతవార్త



మతసామరస్యానికి, అహింస,సత్యం, సిద్ధాంతాలను ప్రపంచానికి ఆచరణ ద్వారా చూపిన గాంధీ జయంతి ని 'ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా సభ్య దేశాలు రుపుకుంటూరు. ఈ సందర్భాన్ని పుస్కరించుకుని బుధవారంబివి ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్తలునగరంలో గల వివిధ మతాలకు చెందిన దేవాలయాల సందర్శన కార క్రమాన్ని నిర్వహించారు. మత సమైక్యత అవరం గురించి అవగాహన కలిగించే ఉద్దేశ్యం తో ఏర్పాటుచేసారు.ఈ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం ఆచార్య వి.బాలమోహన్‌దాస్ ప్రారంభించారు. ఇందులో భాగంగా అన్ని మతాలకు చెందిన వారు సుమారు 16 మందివన్‌టౌన్ ఏరియాలో ల పోర్టు వెంకటేశ్వరస్వామి దేవాలయం అక్కడే గల దర్గా,చర్చి,నగరంలో ని జైన్‌దేవాలయం,గురుద్వారా సందర్శించి వారి వారి దేవాలయాలు; వారి షంప్రదాయాలు గురించి తెలుషు కున్నారు.

# పదవీ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక సహాయం అందజేత

## -జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ



అనకాపల్లి అక్టోబర్ 4, ప్రభాతవార్త

సబ్బవరం పిఎస్‌లో ట్రాఫిక్ హోంగార్డు గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన కె కోటేశ్వరరావు హెచ్ జి నెం 148 కు ఉమ్మడి విశాఖ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఒక రోజు వేతనం రూ. 3,86,950/- చెక్‌ను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి , సబ్బవరం పిఎస్‌లలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ కష్టపడి పనిచేసి ప్రజల ప్రశంసలు పొంది పోలీసు శాఖకు మెరుగైన సేవలు అందించాడని ఈ సందర్భంఆ హోంగార్డు కోటేశ్వరరావు ను అభినందించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారికి ఆర్థికంగా ఆదుకునేందకు అనకాపల్లి అల్లూరి సీతారామారాజు జిల్లలలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందదండగా వారికి వచ్చే ఒక రోజు వేతనం ను ఆర్థిక సహాయంగా అందజేస్తారు ఈకార్యక్రమంలో అదనపు ఎప్పీ (పరిపాలన) బి విజయభాస్కర్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి బి శారద, సీనియర్ అసిస్టెంట్ డి భవానీ పాల్గొన్నారు.

# నేటి నుంచి విశాఖలో వరల్డ్ స్పేస్ వీక్ కార్యక్రమాలు ప్రారంభం

## -రఘు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా 8వ తేదీ వరకు నిర్వహణ

## -ఉత్తరాంధ్ర విద్యార్థులకు ఎంతో ఉపయోగం




విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఇస్రో ఐఎస్ఆర్ఓ) ల ఆధ్వర్యంలో విశాఖలోని రఘు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2023ని పురస్కరించుకొని నాలుగు రోజులు పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు బుధవారం విలేకరుల సమావేశం లో రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు షార్ శాస్త్రవేత్త విశాఖ రీజియన్ కార్యక్రమ నిర్వహణ సబ్‌కమిటీ చైర్మన్ జి అప్పన్నలు కార్యక్రమ వివరాలు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 4నుంచి 10వ తేదీ వరకు అంతరిక్ష వారోత్సవాలను నిర్వహించడం జరిగుతుందని చెప్పారు. స్పేస్ పోర్టు ఆఫ్ ఇండియా గా పిలిచే షార్ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఎంతో దార్శినికంగా పనిచేస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన చైతన్యం పెంపొందించే దిశగా నాలుగు రోజులు కార్యక్రమాలను విశాఖ వేదికగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల సంయుక్త భాగస్వా మ్యంతో ఎక్సిబిషన్ వివిధ పోటీలు ఇస్రో శాస్త్రవేత్తలతో ప్రత్యేక ప్రసంగాలు సీనియర్ ఇస్రో శాస్త్రవేత్తల తో ప్రత్యేక వీడియో ప్రసంగాలు ఇంటరాక్షన్ కార్యక్రమాలు దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం 7గంటలకు ప్రజల్లో అంతరిక్షంపై అవగాహన కలిగిస్తూ ఆర్‌కె బీచ్ స్పేస్ వాక్ నిర్వహిస్తారు. 5వ తేదీ ఉదయం 10గంటలకి స్పేస్ వీక్ 2023 వేడుకలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఐటీ శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ ఎస్‌డిఎస్‌సి సాహార్ ఐఎస్ఆర్ఓ డిప్యూటీ డైరెక్టర్ జి రమేష్‌బాబు, ప్రారంభిస్తారు అని తెలిపారు. ఈకార్యక్రమంలో రఘు విద్యా సంస్థల సిబ్బంది షార్ ఇస్రో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో తెదేపాను భయపెట్టలేరు

## విశాఖ పార్లమెంట్ తెదేపా అభ్యర్థి భరత్

గాజువాక,అక్టోబర్ 4,ప్రభాతవార్త



వైకాపా ప్రభుత్వం అరెస్టులతో తెదేపాను భయపెట్టలేదని విశాఖ పార్లమెంట్ తెదేపా అభ్యర్థి భరత్ తెలిపారు. స్కిల్ డవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్ల మెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అధ్వర్యంలో బుధవారం గాజువాక కూడలివద్ద తలపెట్టిన దీక్షా శిభిరం వద్ద తేదేపా శ్రేణులు కోవ్వత్తులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరత్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైకాపా ఓడిపోతుందనే భయంతో అక్రమంగా నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసారని అన్నారు. పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు. కష్ట కాలంలో తెదేపాకు మద్దతుగా నిలిచిన జనసేనా పార్టీకి కృతజ్ఞతలను తెలిపారు. జనసేనా, తెదేపా పోత్తు తప్పక విజయం సాధిస్తుందని, మరో ఆరు నెలలో జనసేనా, తెదేపా ప్రభుత్వం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, కార్పోరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, బొండాజగన్, నాయకులు ప్రసాదుల శ్రీను, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాశానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, అనకాపల్లి (782600) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ అర్జున లక్ష్మి శారీ మందిర్ (ప్రొప్రయిటర్ : శ్రీమతి బి. అర్జున లక్ష్మి) (ఖాతా నెం.7826009300000106). మెస్సర్స్ అర్జున లక్ష్మి శారీ మందిర్, ప్రొప్రయిటర్ : శ్రీమతి బి. అర్జున లక్ష్మి, డి.నెం.8-48, శివాలయం దగ్గర, బంగారయ్యపేట గ్రామం, దేవంగుల వీధి, తాళ్ళపాలెం గ్రామం & పంచాయితీ, కాశింకోట మండలం, అనకాపల్లి జిల్లా - 531031. హామీదారులు: శ్రీమతి బి. అర్జున లక్ష్మి & శ్రీ బి. శ్రీనివాసరావు, డి.నెం.8-48, శివాలయం దగ్గర, బంగారయ్యపేట గ్రామం, దేవంగుల వీధి, తాళ్ళపాలెం గ్రామం & పంచాయితీ, కాశింకోట మండలం, అనకాపల్లి జిల్లా - 531031.
డిమాండ్ నోటీసు తేది.01-11-2021, బకాయి మొత్తం: తేది.31-03-2021 నాటికి రూ.9,23,657.54 పై. మరియు తేది.01.04.2021 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 24-03-2022

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 25-10-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 26-10-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| అనకాపల్లి సబ్ రిజిస్ట్రీ, కాశింకోట మండలం, తాళ్ళపాలెం గ్రామ పంచాయితీ, తాళ్ళపాలెం, బంగారయ్యపేట, దేవంగుల వీధి (పెద్ద వీధి) ఉత్తరం వైపు, ఎస్.నెం.50/2 లోని 472.239 చ॥గ॥లు లేదా 394.853 చ॥మీ॥ల విస్తీర్ణంలో అసెస్మెంట్ నెం.910, డోర్ నెం.8-48తో కూడిన ఆర్‌సిసి రూఫ్ నివాస భవనంతో గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి బోరా అర్జున లక్ష్మి, భర్త : శ్రీ బోరా శ్రీనివాసరావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : చింతల ఉమాదేవి గారికి చెందిన స్థలం, పడమర : నక్కిన ప్రసాద్ గారికి చెందిన స్థలం, దక్షిణం : రోడ్డు, ఉత్తరం : రోడ్డు. (సేల్ డీడ్ నెం.3000/2015, తేది.16.05.2015) | రూ. 28.98 లక్షలు | రూ. 2.90 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.26.10.2023న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 19-09-2023
ప్రదేశం : విశాఖపట్నం

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

SIZE : 16X13_VAARTHA_VSP EDITION_MATERIAL

## తిప్పలను కలిసిన వైకాపా రాష్ట్ర నేత వీసం



నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్సార్సీపీ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డిని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ బుధవారం మర్యాదపూర్వకంగా గాజువాకలోని తన నివాసంలో కలిశారు. పేట నియోజక వర్గానికి సంబంధించిన పార్టీ పరిస్థితులను ఆయనతో మాట్లాడారు. అనంతరం గురుమూర్తి రెడ్డిని రామకృష్ణ సత్కరించారు.

## టిడిపి యువ నాయకుడిని పరామర్శించిన రాష్ట్ర టిడిపి మహిళ నేత అనిత



నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణానికి చెందిన టిడిపి యువ నాయకుడు పచ్చిపులుసు నాగేశ్వరరావు ప్రమాదానికి గురి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తనను టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగల పూడి అనిత పరామర్శించారు. నాగేశ్వరరావు విశాఖపట్నంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. నాగేశ్వరావు (పాము ) కాళ్లకు దెబ్బ తగిలింది. బుధవారం ఆపరేషన్ చేసిన విషయం తెలియడంతో మండల పార్టీ అధ్యక్షులు కొప్పి శెట్టి వెంకటేష్‌తో కలిసి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## మీగడ సత్యనారాయణమూర్తిని పరామర్శించిన మాజీ మంత్రి గంటా



నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

టిడిపి యువ నాయకుడు మెగా యూత్ ఉత్తరాంధ్ర అభిమాని మీగడ సత్యనారాయణ మూర్తిని ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సత్యనారాయణమూర్తి విషయం తెలిసినదే! ఈ మేరకు విషయం తెలుసుకున్న గంటా శ్రీనివాసరావు నక్కపల్లిలో ఉన్న తన ఇంటికి వచ్చి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు పరామర్శించిన వారిలో ఎమ్మెల్సీ దువ్వాడ రామారావు, విశాఖపట్నం జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ శివ లక్ష్మి కుమారి, పలు రాజకీయ పార్టీలు చెందిన నాయకులు తోట నగేష్, గెడ్డం బుజ్జి, కురందాసు నూకరాజు, కల్లేపల్లి చిన్న అప్పలరాజు(బాబ్జి రాజు) కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, గింజల లక్ష్మణరావు, నల్లల వెంకటరాజు, కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, మెరుగు నాగేశ్వరరావు, కోసూరు, శ్రీను, కర్రి వెంకట సత్యనారాయణ, అల్లు నరసింహమూర్తి, నల్లల దొరబాబు, మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), దేవరపు లోవరాజు, టీడీపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గొర్ల రాజుబాబు, తాపీమేస్త్రీ సంఘం రాష్ట్ర నాయకులు మద్దూరి నారాయణరావు తదితరులు ఉన్నారు.

## ద్రోణం రాజు శ్రీనివాస్‌కు ఘన నివాళులు



నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

విశాఖపట్నం మాజీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత ద్రోణం రాజు శ్రీనివాస్ చిత్రపటానికి రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విశాఖలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని నివాళులర్పించారు.

## దుర్గా భవానీ అర్ధమండల దీక్షలను స్వీకరించిన భక్తులు



నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

దుర్గా భవానీ అర్ధమండల దీక్షలను అనేక మంది భక్తులు స్వీకరించారు. నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో అనేక గ్రామాలకు చెందిన భక్తులు ఉపమాక శివాలయంలో గురుభవానీలు, అర్చకుల సమక్షంలో భవానీ దీక్షలు చేపట్టారు. ముందుగా ముక్కంటికి ఆలయంలో అర్చకులు మహేశ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హాజరయిన భక్తులకు మాలధారణ చేశారు. భవానీ భక్తుల శరణుఘోషతో ఆలయం మార్మోగింది. ఇందులో పలు గ్రామాలకు చెందిన గురుభవానీలు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి పర్యావరణ రాయబారులు : ఫారెస్ట్ రేంజ్ అధికారి కరుణాకర్



రంపచోడవరం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

నేటి విద్యార్థులు భావితరాల కోసం పర్యావరణ చట్టాల పట్ల అవగాహన పెంచుకుంటే రేపటి పర్యావరణ రాయబారులుగా మారవచ్చునని ఫాక్స్ పేట రేంజ్ అధికారి ఎం.కరుణాకర్ అన్నారు. వన్యప్రాణి వారోత్సవాలు పురస్కరించుకొని కే.ఎర్రంపాలెం నల్లగొండ గిరిజన సంక్షేమ బాలిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వన్యప్రాణి అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని రేంజర్ కరుణాకర్ మాట్లాడుతూ అంతరించిపోతున్న వన్యప్రాణుల జాతులు సంరక్షించడంలో విద్యార్థుల పాత్ర ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వన్యప్రాణి నేరాల సమాచారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 18004255509కి ఫోన్ చేయాలని కోరారు. రేంజ్ పరిధిలో తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. విద్యార్థులు జంతువులు పట్ల దయతో వ్యవహరించి పర్యావరణ సంరక్షణ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎఫ్.నూకరాజు, మాణిక్యం, వెంకటేశ్వర్లు, మనోహర్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం....



రంపచోడవరం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

రంపచోడవరం మండలం నరసాపురం సమీపంలోని సుద్దగొమ్మి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. రంపచోడవరం నుండి గోకవరం వైపు వెళుతున్న ఒక మినీ వ్యాను చెట్టును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ పక్కనే కూర్చున్న వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు. అయితే చనిపోయిన వ్యక్తి వివరాలు పూర్తిగా తెలియలేదన్నారు. రంపచోడవరం మండలం గన్నేపల్లి తాటివాడ గ్రామానికి చెందిన వ్యక్తి ఈ ప్రమాదంలో మరణించినట్లు తెలిసింది. కాగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్‌ని రంపచోడవరం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటన స్థలాన్ని రంపచోడవరం ఎఎస్పీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఎస్ఐ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం రంపచోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## స్పందన దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టండి.. అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



మాడుగుల, అక్టోబర్ 4, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలను తక్షణ పరిష్కారానికి అధికారులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశించారు. బుధవారం మాడుగుల టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. తిరస్కరించబడిన దరఖాస్తులలో పూర్తి సమాచారం వివరాలు తెలియజేయాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు కూడా వారి శాఖల సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి తగుచర్యలు చేపట్టాలని సూచించారు. లబ్దిదారులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ వారు సంతృప్తి చెందే విధంగా చొరవ చూపించాలని. ఈ స్పందన కార్యక్రమంలో మొత్తం 223 దరఖాస్తులను స్వీకరించారు. వీటిలో అత్యధికంగా 115 దరఖాస్తులు రెవెన్యూ సమస్యలపై అందజేశారు, భూ సమస్యలు, డి-పట్టాలు మంజూరు చేయమని, రేషన్ కార్డుల మంజూరుకు తదితర వాటిపై దరఖాస్తులు వచ్చాయి. అలాగే పంచాయితీరాజ్ ఇంజనీరింగ్‌పై 18 దరఖాస్తులు, పంచాయితీలపై 12 దరఖాస్తులు, గృహ నిర్మాణ సాగిపోయే 11 దరఖాస్తులు, పౌర సరఫరాల శాఖపై అధికారులు స్వీకరించారు. మొత్తం 27 శాఖలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ దరఖాస్తులను ఆయా శాఖ అధికారులకు అందజేసి చేపట్టాలని ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, అడిషనల్ ఎస్పీ బి.విజయ భాస్కర్ డిఆర్ఓ పిడి లక్ష్మీపతి దరఖాస్తులు స్వీకరించారు. డిపిఓ శిరీష రాణి, పలువురు జిల్లా స్థాయి అధికారులు, తహశీల్దార్ ఎంవి రత్నం, అన్ని శాఖల జిల్లా, మండల సాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో జరిగిన గడపగడప కార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావుకు చేతి కాలనీలో మగ్గమును పరిశీలించారు. ఇదిలా ఉండగా గడపగడపకు వచ్చిన ఆయనకు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, మాడెం రాజు, మహేష్‌లు ఘనంగా స్వాగతం పలికిన దృశ్యాలు. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## అందరికీ ఇల్లు కట్టిస్తాం ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం కూడా అదే

### గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని అందుకోసమే అర్హత కలిగిన వారు ఎవరైనా ఉంటే వారికి తక్షణమే ఇళ్ల స్థలం ఇల్లు మంజూరు చేస్తామని ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ స్థానిక శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడప కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి పట్టణానికి వచ్చిన ఆయనకు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు, సురేష్, అల్లాడ కొండబాబు, లోవరాజు కాంద్రకోటి కుమారి, సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నంలతోపాటు పలువురు నాయకులు, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ సచివాల సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలిసి ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన వారు ఉన్నాం ఇల్లు లేవు ఇండ్ల స్థలాలు లేవు అర్హత కలిగిన వారు ఉన్నాం పింఛన్లు లేవు అంటూ మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే బాబురావు అధికారులకు ఆదేశించారు. జగనన్న సురక్ష పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. డిగ్రీ కళాశాలకు అధ్యాపకులు నియమించాలని, బల్క్ డ్రగ్ సెంటర్ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని, నక్కపల్లి బాలురు హైస్కూల్‌కు ప్రహరీ గోడ నిర్మించాలని, కోరుతూ పట్టణానికి చెందిన మేడేటి శంకర్ వినతి పత్రం అందజేశారు. పట్నంలోని మొదటిరోజు బుధవారం వీవర్స్ కాలనీ, దళితపేట, పలివెల వీధి, అద్దాల వీధి, బండారుపేట తదితర కాలనీలో ఆయన పర్యటించారు. పట్నంలో ఉన్న పలు సమస్యలను నానాజీ ఆయన దృష్టి తీసుకెళ్లారు. ఆయనతోపాటు మండల స్థాయి అధికారులు దెందుకూరు సీతారామరాజు, అంబేద్కర్, నాగభూషణం, నరేష్ కృష్ణలతోపాటు వైఎస్సార్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సీరం నరసింహమూర్తి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, ఎంపీపీ బొల్లం బాబ్జి గొర్ల బాబురావు, కొల్లాటి నానాజీ, గిడుతూరి నాగబాబు, మాడెం రాజు, సిద్ధ బత్తుల నూకతాత, అమరపల్లి శ్రీహరి, అల్లాడ రమణబాబు తోపాటు సచివాలయ సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి సిబ్బంది ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోండి.. మనకే మంచిది : ఎండిఓ శ్రీనివాసరావు



నక్కపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వారికి ప్రాధాన్యత తెలియజేస్తూ వైద్య పరీక్షలు చేయించుకునేందుకు సిద్ధమయ్యేటట్లు అవగాహన కల్పించాలని, ఆ విధంగా వారి ఉపయోగించుకుంటారని ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్లు తెలియజేశారు. ముందుగా జగనన్న సురక్ష ద్వారా ఇంటింటికి గుర్తించిన వారికి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైలుపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది ఉపమాక శ్రీనివాసరావులతోపాటు వైద్యులు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గుడి చర్ల వైద్యాధికారి మురళీకృష్ణ రెడ్డిల పరివేక్షణలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని పలు ఉపయోగించుకున్నారు.

## గ్రామాల్లో కొనసాగుతున్న జగనన్న సురక్ష వైద్య పరీక్షలు



నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి పట్టణంతోపాటు అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి వివరాలు తెలియజేస్తున్నారు.

## చాపగడ్డ రహదారిపై ఘోర ప్రమాదం

### మేతకు వెళ్తున్న పశువులు మేకలపై దూసుకెళ్లిన టిప్పర్ లారీ -ఏడు పశువులు ఏడు మేకలు మృతి తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతున్న మరో మూడు పశువులు -లారీ డ్రైవర్‌ని అదుపులోకి తీసుకున్న జీకేవిధి పోలీసులు -జీవనాధారమైన వాటిని కోల్పోయామంటూ బోరున విలపిస్తున్న బాధితులు- తమకు న్యాయం చేయాలంటూ వేడుకోలు



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండలంలో చాపగడ్డ ప్రధాన రహదారిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మేతకు వెళుతున్న పశువులు మేకలపై ఆర్వి నగర్ వైపుకు చిప్స్ లోడుతో వెళ్తున్న మైదాన ప్రాంతానికి చెందిన రోలుగుంట మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన టిప్పర్ బ్రేకులు ఫెయిలయ్యి వేగంగా దూసుకు వెళ్లడంతో రహదారి రక్తసిక్తమై పదుల సంఖ్యలో పశువులు మేకలు మృత్యువాత పడ్డాయి. స్థానికులు అందించిన కథనం ప్రకారం అతివేగమే ప్రమాదానికి కారణ మని లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఇంత ఘోర సంఘటనకు సంభవించిందని అన్నారు. ఈ ప్రమాదంలో సమీపాన ఉన్న కుమ్మరివీధి గ్రామానికి చెందిన పాంగి పోద్నోకి చెందిన 5 పశువులు గొల్లోరి హరిబాబు 2 పశువులు, కొర్ర చంద్రావు 4 మేకలు, గొల్లోరి అర్జున్, గొల్లూరి బిస్నథ్, పాంగి భగవాన్‌లకి చెందిన ఒక్కొక మేక మృతి చెందాయని మరో నాలుగు పశువులు రెండు మేకలకు తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న జీకేవీది పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని లారీ డ్రైవర్ మాకిరెడ్డి శ్రీరామ్ మూర్తిని అదుపులోకి తీసుకున్నారు. పశుశాఖ సిబ్బందికి సమా చారం అందించి గాయాలతో ఉన్నటువంటి పశువులు మేకలకు చికిత్స అందించారు. జీవనాధారమైన పశువులు మేకలు ప్రమాదంలో మృత్యువాత పడడంతో బాధితులైన కుటుంబాలు రోడ్డుపైకొచ్చి ఆర్తనాదాలతో లబోదిబోమంటూ కన్నింటి పర్యంతమయ్యారు. ఎంతో ఆప్యాయతగా పెంచుకున్న పశువులు మేకలు విగతా జీవులుగా రోడ్డుపై చెల్లాచెదురుగా పడిఉండటాన్ని తట్టుకోలేకపోయారు. తమకు ప్రభుత్వమే ఆదుకోవాలని వ్యవసాయానికి ఆధారమైన పశువులు మేకలు మృతి చెందడంతో తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇస్తానుసారంగా అతివేగంతో వాహనాలు నడపడంతోనే ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తమకు అన్ని విధాల వాహన యజమానులే ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ ప్రమాద సంఘటనపై పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ వ్యవసాయానికి జీవనాధారమైన పశువులు మేకలను ఆ కుటుంబాల కోల్పోవడం చాలా బాధాకరమని ప్రభుత్వం వాహన యజమానులు బాధితులకు అన్నివిధాల ఆదుకోవాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వాహన యజమానులకు పోలీస్ శాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని కోరారు.

## సాగుదారులకు న్యాయం చేస్తాం : జేసీ జాహ్నవి



మాడుగుల, అక్టోబర్ 4, ప్రభాతవార్త

కొండ భూములలో సాగు చేస్తున్న అనుభవదారులకు న్యాయం చేస్తామని అనకాపల్లి జిల్లా సంయుక్త కలెక్టర్ జహ్నవి స్పష్టం చేశారు. బుధవారం మాడుగుల జరిగిన జగన్ అన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు స్వీకరించిన ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారు 230 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వాటిలో ఎక్కువగా రెవిన్యూ పరమైన సమస్యలపై వచ్చాయని ముఖ్యంగా లోవ ప్రాంతంలో కొండమీద భూమి సాగు చేస్తున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారని వాటిపై సర్వే నిర్వహించి నిజమైన అనుభవదారులకు పట్టాలు అందజేస్తామని చెప్పారు. అలాగే గ్రానైట్ క్వారీపై కూడా ఫిర్యాదు వచ్చిందని తగు చర్య నిమిత్తం మైన్స్ అధికారులకు పంపిం చడం జరిగింది అన్నారు. రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామని అలాగే మిగిలిన శాఖకు సంబంధించిన ఫిర్యాదులపై అయ్యా శాఖల జిల్లా అధికారులు సమీక్షించి పరిష్కారానికి చర్యలు చేపట్టే విధంగా ఆదేశించామని ఆమె చెప్పారు. రహదారులు మరమ్మతుల గురించి కూడా ఫిర్యాదులు అందయని వాటిపై కూడా చర్యలు చేపడతామన్నారు.

## నర్సీపట్నం డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థుల ప్రతిభ





నర్సీపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -19 విభాగంలో యోగా, కరొమ్స్, కబడ్డీ, త్రో బాల్, బేస్ బాల్, రన్స్, ఆర్చారి, ఫుట్ బాల్, స్కిప్పింగ్, కొకొ వంటి గేమ్‌ఎస్ జిల్లా లో ఆడి స్టేటకి సెలెక్ట్ అయ్యిరు. అండర్-17,14 విద్యార్థులు కూడా జిల్లా ఆటలలో ఎంపికయ్యారు. దీనితోపాటుగా ఆగస్టు 15న జరిగిన పెరేడ్‌లో సెలెక్ట్ అయిన ఎం.హాసిని గ్రేస్ విద్యార్థిని కూడా పాఠశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎ.రాజేశ్వరి మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, దేహదారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు స్నేహభావం, పోటీతత్వం వృద్ధి చెందుతాయని ప్రస్తుమున్న రోజుల్లో అరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుకోవడం ఎంతో మంచిది. తీసుకునే ఆహారంలో నియమాలు పాటించడం, మంచి పోషకాలున్న ఆహారం తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని మన చేతుల్లోనే ఉంచు కోవచ్చు. అలాగే మనిషికి పోషకాలున్న ఆహారం ఎంత ముఖ్యమో.. వ్యాయామం చేయడం కూడా అంతే ముఖ్యం. రోజువారీగా వ్యాయామం చేయడం వల్ల అద్భుతమైన ఉపయోగాలుంటాయి. శరీర శ్రమ కండరాల మీద మాత్రమే ఫలితం చూపకుండా ఊపిరితిత్తుల్లకి చేరే గాలి మీద, మెదడుకు అందే ప్రాణవాయువు మీద, ఆలోచన మీద ఇలా అన్నింటిపైనా సానుకూలమైన ప్రభావం చూపిస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారి మానసిక ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉండేందుకు ఇదొక కారణమనే తెలిపారు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయమం లేదా శారీరక శ్రమ చేసేవారి మెదడు పనితీరు చురుగ్గా ఉంటుందని పేర్కొన్నారు.సెలెక్ట్ ఐన పిల్లందరిని పిన్సిపల్ ఎ.రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ సునీత అభినందించారు.వీటి అన్నిటికి కృషి చేసిన పి.డి సావిత్రీ దేవి, పి.ఇ.టి మల్లికని పాఠశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

## ప్రతి పేదవాడికి మెరుగైన ఆరోగ్యం దిశగా సీఎం జగన్ పరిపాలన : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



మాడుగుల, అక్టోబరు 4, ప్రభాతవార్త

ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం తన గడప వద్ద అందించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జన్మోహన్ రెడ్డి ప్రారంభించారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. ఈ శిబిరాల ద్వారా వందలాది మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నామని ఆయన అన్నారు. బుధవారం మాడుగుల నియోజకవర్గ పరిధిలోగల చీడికాడ మండలం కందివరం, మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలోనూ నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. అన్ని రకాల మందులు, బిపి, షుగర్, రక్త పరీక్షల శిబిరాలతో పాటు టోకెన్ జారీ శిబిరాలను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం రోగులకు కేస్ షీట్‌తో పాటు మందులను పంపిణీ ఏ విధంగా చేస్తారో, పల్లెల్లో కార్పొరేట్ వైద్య సేవలపై రోగులకు అర్థవంతంగా వివరించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహారుల స్టాల్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెట్టి కూడా ఎం.కోడూరు శిబిరంలో పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి తలుపు తట్టి పింఛను సంక్షేమ పథకాలు ఏ విధంగా అందిస్తున్నామో అదేవిధంగా వైద్య సేవలు అందిస్తున్న సీఎం జగన్ ఆలోచన గొప్పతనాన్ని అభినందించారు. వందల రకాల మందులు, ఏడు రకాల ల్యాబ్ పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామని వైద్య సేవలు పొందిన వారికి అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు లేదా ఆరోగ్యశ్రీలో కార్పొరేట్ ఆసుపత్రికి తరలించి వైద్యశాల అందిస్తున్నామని వైద్య అధికారులు తెలిపారు. అనంతరం కంటి పరీక్షలు తదుపరి కళ్లజోళ్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.కోడూరు గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, మండల ఉపాధ్యక్షుడు టీవీ రాజారాం, సహకార సంఘం అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేష్, ఎండిఓ మీనా కుమారి, జడ్పిటిసి కే.రమణమ్మ స్థానిక ప్రజా ప్రతినిధులు వైద్యాధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దసరా నవరాత్రులు పూజ ఉడుపు రాట మహోత్సవం



గాజువాక, అక్టోబర్4, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ కనకదుర్గ చిల్లర వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో దసరా నవరాత్రులు పూజ ఉడుపురాట మహోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే దసరా మహోత్సవాలు చిల్లర వర్తక సంఘం వారు ఘనంగా నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈనెల 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు నిర్వహించే దసరా మహోత్సవంలో పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదాలు తీసుకోవాలని అన్నారు. గాజువాక ప్రజానీకం అందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యి అమ్మ వారి ఆశీస్సులు వారిని తీసుకోవాలని ప్రజలందరిని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్,గాజువాక క్లస్టర్ వన్ ఇంచార్జ్ ధర్మాల శ్రీనివాసరావు, 76 వార్డ్ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్, శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దొడ్డి రమణ, చిల్లర వర్తక సంగం సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం మెయిన్ రోడ్డు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



నర్సీపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ బుధవారం నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పెద్ద మదుం వద్ద డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సీపట్నం ప్రధాన రోడ్డు 100 అడుగులకు విస్తరణ చేయాలని కౌన్సిల్లో తీర్మానం చేయడం జరిగిందని, అయితే సుమారు 200 మంది భవన యాజమానులు ఉండగా అందులో 110 మంది తమ వద్దకు వచ్చి 100 అడుగులు చేస్తే నష్టపోతామని, 90 అడుగులు చేస్తే టిడిఆర్ బాండ్లు తీసుకుంటామని చెప్పడంతో 90 అడుగులు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన వారు కోర్టుకు వెళ్లడం జరిగిందని, దీంతో కోర్టు భూసేకరణ, టిడిఆర్ బాండ్లకు ఒప్పించి ఇవ్వాలని చెప్పడంతో ఆ మేరకు 91 మందికి భూసేకరణ చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ రోడ్డు విస్తరణకు సంబంధించి డ్రైన్లకు, రోడ్డుకు రూ. 8.30కోట్లు మంజూరు చేశారని, దీనికి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందన్నారు. అలాగే రోడ్డు మధ్యలో సెంటర్ లైటింగ్, గ్రీనరీకి సంబంధించి రూ. 2.30కోట్లు మంజూరు, టెండర్ కూడా పూర్తవడం జరిగిందన్నారు. అలాగే నర్సీపట్నం వెంకటేశ్వరస్వామి గుడి నుంచి పెదబడ్డేపల్లి వరకు రూ. 6కోట్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. వారం రోజుల్లో దీనికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. నర్సీపట్నం అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి, గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు, మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ లక్ష్మీకాంత్, వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమలాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



నర్సీపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యంను సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి అన్నారు. బుధవారం నర్సీపట్నం మండలం అమలాపురం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యానికి ఉండాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లలేని వారందరూ గ్రామ స్థాయిలోనే వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమాధవి, తహశీల్దార్ అన్నాజీరావు, సర్పంచ్ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం




నర్సీపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలలో బుధవారం నర్సీపట్నం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎ.గోపాలరావు మాట్లాడుతూ రక్త దానం చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందని, రక్తదానం వల్ల ప్రమాదంలో ఉన్న రోగులకు ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ఈ శిబిరంలో సుమారు 90 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిస్టిక్ గవర్నర్ డి.రాఘవేంద్రరావు, ఎస్టిఓ రామారావు, కళాశాల కరస్పాండెంట్ కె.సతీష్ ఎస్టిఓ రామారావు, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రేకల నిర్వహణలో అదానీ గంగవరం పోర్ట్ సరికొత్త రికార్డు



గాజువాక, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

అదానీ గంగవరం ఓడరేవు బుధవారం 160 రేక్‌లను నిర్వహించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ నౌకాశ్రయం ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు విద్యుత్ పరిశ్రమలకు సరుకును పంపింది. గత నెలలో ఓడరేవు నిర్వహించే అత్యధిక సంఖ్యలో బొగ్గు రేక్‌లు ఇవి పోర్ట్ ఐపిఎల్ (ఇండియన్ పొటాష్ లిమిటెడ్) కోసం 3 గంటల 30 నిమిషాల్లో 42 వ్యాగన్ల బీసీఎన్ రేక్‌లను లోడ్ చేసింది. సమర్థవంతమైన కార్గో హ్యాండ్లింగ్ రైల్వే సౌకర్యాల కోసం మేనేజ్‌మెంట్ మౌలిక సదుపాయాలపై వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టడం వల్ల ఓడరేవు దాని మునుపటి రికార్డులను అధిగమించగలిగింది అదాని గంగవరం పోర్ట్ యాజ మాన్యం తెలిపింది. హెచ్2 ఎఫ్‌వై 24లో మరింత కార్యాచరణ రికార్డులను నెలకొల్పాలని, పరి శ్రమలో అత్యుత్తమ సేవలను వినియోగదారులకు అందించాలని పోర్ట్ భావిస్తోందని యాజమాన్యం తెలిపింది.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక అక్టోబర్ 4, ప్రభాతవార్త

నగరాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని నగర మేయర్ హరివెంకట కుమారి అన్నారు. బుధవారం ఆమె 6వ జోన్ 86వ వార్డు పరిధిలోని కూర్మన్నపాలెంలోని సైమన్ నగర ప్రాంతాల్లో సుమారు రూ. 11.39 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. నేడు రహదారుల నిర్మాణాలను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైకాపా ఇన్‌చార్జ్ దామా సుబ్బారావు, వార్డ్ కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు, జోన్ 5 జెడ్‌సి సింహాచలం, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్కామ్‌లో సుప్రీంలో చంద్రబాబుకు దక్కని ఉపశమనం

7వ పేజీ తరువాయి..

విషం నింపుతూ పైశాచిక ఆనందం పొందడం ఏమిటీని ఆయన ప్రశ్నించారు.సీఎం జగన్ , వయో వృద్ధులకు కొండంత అండగా నిలుస్తున్నారని, వారికి అన్ని విధాలుగా బాసటగా ఉంటున్నారని ఆయన చెప్పారు. రా ష్ట్రంలో 41.05 లక్షల మందికి వృద్ధాప్య పింఛన్లు అందిస్తున్నారని, ఆర్టీసీ బస్సుల్లో సీనియర్ సిటిజన్లకు 35శాతం రాయితీ కల్పిస్తున్నారని అన్నారు. వృద్ధులకు ఫిజియోథెరఫీ ,వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేశారన్నారు. మొబైల్ తయారీ రంగంలో ప్రైవేటు కంపెనీలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడంతో ఇండియా ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉన్నామన్నారు. మొదటి స్థానంలో నిలిచేందుకు త్వరిగతిన ముందుకు సాగాలన్నారు. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ అంచనా ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశంలో తయారయ్యే మొబైల్స్ లో 22 శాతం ఎగుమతి కానున్నట్లు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు దేశం నుంచి 5.5 బిలియన్ డాలర్ల విలువగల మొబైల్స్ ఎగుమతి చేసినట్లు ఆయన తెలిపారు.

# జగదాంబ కూడలి అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

నగర సుందరీకరణలో భాగంగా కూడళ్ళ అభివృద్ధి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె నాలుగవ జోన్ పరిధిలోని జగదాంబ కూడలి అభి వృద్ధి పనులకు పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర సుందరీకరణలో భాగంగా కూడళ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. జగదంబ కూడలితోపాటు క్లాక్‌టవర్ నిర్మాణానికి స్మార్ట్ సిటీ నిధులతో 2.3 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగర అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారని తెలిపారు.నగరంలో రద్దీ దృశ్య జంక్షన్ల అభివృద్ధితోపాటు రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా జగదాంబ నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్డు విస్తరణ పనులను చేపట్టామన్నారు. తదుపరి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులతో పాటు కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సుందర విశాఖ నగరాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టి ఆ దిశగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సాధ్యంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందనిత్వరలోనే విశాఖ పరిపాలన రాజధాని అవుతున్న దృశ్య అందుకు తగిన విధంగా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సాధ్యంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని త్వరలోనే విశాఖ పరిపాలన రాజధాని అవుతున్న దృశ్య అందుకు తగిన విధంగా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బస్ బె కూడళ్ళ అభివృద్ధి రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ ఉరుకూటి నారాయణ, జోనల్ కమిషనర్ శివప్రసాద్, స్మార్ట్ సిటీ కార్యనిర్వాహక ఇంజనీరు ఇతర జీవీఎంసీ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపురంలో 4.46 కోట్లతో సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి

పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు , యువతకు ఉపాధి కలుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున అన్నారు. బుధవారం భీమిలి నియోజకవర్గంలో నిర్మించనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు సీఎం జగన్ శంకుస్థాపన కార్యక్రమానికి మాజీ మంత్రి , భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తో కలిసి పాల్గొన్నారు. తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో మొత్తం 2958.69 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏడు పరిశ్రమల యూనిట్లు, ఆరు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 13 సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్స్‌కు వర్చువల్ గా సీఎం జగన్ ప్రారంభోత్సవం, భూమి పూజ చేశారు. ఇందులో భాగంగా విశాఖ జిల్లాకు సంబంధించి పద్మనాభం మండలం కృష్ణాపురం లో 4.46 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌కు, 52 కోట్ల రూపాయలతో మద్ది గ్రామంలో ఒరిల్ ఫుడ్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమకు సీఎం జగన్ వర్చువల్‌గా భూమి పూజ చేశారు. కలెక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ ఈ పరిశ్రమల వల్ల నిరుద్యోగులకు , యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈ పరిశ్రమల స్థాపన వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ వల్ల చుట్టు పక్కల రైతులకు ప్రయోజనం ఉంటుందన్నారు. అలాగే, ఒరిల్ ఫుడ్స్ పరిశ్రమ వల్ల సుమారు 400 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ జిల్లాలో నాలుగు రూరల్ మండలాలలో మూడు భీమిలి నియోజకవర్గంలో ఉన్నాయన్నారు. ఇక్కడ 90శాతం రైతులు ఉన్నారని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఇక్కడకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. గోరంట్లలో 25కోట్ల రూపాయలతో ఎక్సైజ్ పార్కు, కనబాంలో ఎంఎస్ఎంఈ పార్కు కూడా రానున్నాయన్నారు. కార్యక్రమంలో పలువురు అధికార్లు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే ప్రభుత్వ లక్ష్యం

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు ఎన్‌హెచ్-16, బర్మా క్యాంపు వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యుపిహెచ్‌సి) వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈక్యాంపులో ముఖ్య అతిధిగా కె కె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ప్రతి సంక్షేమ పథకం ప్రజల ముంగిటికే అందే విధంగా చేయాలనే ఉద్దేశంతో గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి సత్ఫలితాలు సాధించిన ఈ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శ్రీకారం చుట్టడం జరిగిందనిఅన్నారు. ఈకార్యక్రమం ద్వారా ఒక్క పైసా ఖర్చు లేకుండా వైద్య పరీక్షలు మందులు ఉచిత కళ్ళ జోళ్లు ఇచ్చి వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశం ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఆర్ జి వి క్రిష్ణ 48వ వార్డు ఇంచార్జి నీలి రవి, ఫ్లోర్ లీడర అల్లు శంకరరావు స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మండల అధ్యక్షులు జి వి రమణి, జెసిఎస మండల కన్వీనర్ వసంతల అప్పారావు, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత వార్డు అధ్యక్షులు పీలా వెంకట లక్ష్మీ దుప్పలపూడి శ్రీనివాసరావు, డైరెక్టర్లు ప్రసాద్, దిడ్డి రమేష్, సీనియర్ నాయకులు, కర్రి రామారెడ్డి, రాజన గంగరాజు, పి పద్మా, అప్పారావు శంకరరావు చిరంజీవి ,బోగపల్లి గోవింద్ బి గోవింద్ కె చిన్న, గురువోజీ యంగోపి, ఆదిరెడ్డి శ్రీను, గౌస్ రాము జీవీఎంసీ అధికారులు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కింతలి వల్లపురం గోలిగడ్డ చెక్‌డ్యాం పరిశీలించిన డిప్యూటీ సీఎం, కలెక్టర్

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:

మాడుగల మండలం కింతలి, కింతల వల్లాపురం మీదుగా గోరిగడ్డ వద్ద నిర్మిస్తున్న చెక్ డ్యాం నిర్మాణ పనులను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు జిల్లా కలెక్టర్ రవిపటాన్ శెట్టి పరిశీలించారు. సుమారు 12లక్షల రూపాయలతో కేవలం రెండు నెలల కాలంలోనే పూర్తి నాణ్యత ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**కింతాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కలెక్టర్ కితాబు:**

ఉపముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ పర్యటనలో భాగంగా కింతాలిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటి సీఎం చొరవతో ఆసుపత్రిలో బెడ్లు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ కి స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఉన్న సమావేశ మందిరాన్ని పరిశీలించి ఇచ్చారు. సమావేశ మందిరం ఆకర్షణ అయినా ఉందని ఈ యొక్క నమూనా ఆకర్షణం ఉందని కలెక్టర కితాబులు ఉందని కితాబునిచ్చారు.

# ఎంపి అధ్యక్షతన ఎయిర్‌పోర్ట్ అథారిటీ సమావేశం

జగదాంబ, అక్టోబర్ 4, ప్రభాతవార్త

వైజాగ్ ఎయిర్‌పోర్టులో ఎయిర్‌పోర్ట్ అథారిటి (ఎఎసి) సమావేశమయ్యింది. ఎంపి ఎంవివి సత్యనారాయణ అధ్యక్షతన ఎపిడి రాజారెడ్డి సమన్వయంతో మా విమానాశ్రయం ప్రపంచవ్యాప్తంగా ఎఎస్‌క్యూ క్యూ2 ర్యాంకింగ్‌లో 66వ స్థానంలో ఉందని ఎఎసి తెలియచేసింది. మొదటి దశలో టాప్ 30 గ్లోబల్ ర్యాంకింగ్స్‌గా మా ర్యాంకింగ్‌ను మెరుగుపరచడానికి యాక్షన్ పాయింట్‌లతో వివరణాత్మక ప్రణాళికను రూపొందించాలని ఎఎసి ఎపిడిని అభ్యర్థించింది. ప్రస్తుతం హామద్ అంతర్జాతీయ విమా నాశ్రయం దోహాఖతార్ నంబర్1 విమానాశ్రయంగా ఉంది. రన్‌వే నిర్వహణకోసం నవంబర్-2023 నుండి దుబాయ్, బ్యాంకాక్, కౌలాలంపూర్‌లకు కార్యకలాపాలు ప్రారంభించేందుకు విమాన ఆపరేటర్‌లతో చర్చలు ప్రారంభించాలని ఎపిడిని అభ్యర్థించారు. ఈ సమస్యను ఎయిర్‌లైన్‌సతో చర్చిస్తానని ఎంపి హామీ ఇచ్చారు. సిటి పోలీసుల సలహా మేరకు సిగ్నల్ పాయింట్ నుండి ఎన్‌హెచ్ నుండి విమానాశ్రయం కోసం అదనపు ప్రత్యేక లేన్‌ను అనుమతించడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని ఎన్‌హెచ్‌ఎఐని అభ ర్థించాలని కూడా నిర్ణయించారు. ఎఎసి అనుమతికోసం మంత్రిత్వశాఖ ద్వారా విశాఖపట్నం విమానాశ్రయం నుండి డిజి యాత్ర సౌకర్యాన్ని ప్రారంభించాలని మా ఎంపి, ఎపిడిని అభ్యర్థించారు.

# గిరిజన విద్యార్థులకు ఉచిత సివిల్ సర్వీస్ పరీక్షకు ఉచిత శిక్షణ : ఎంపిడిఒ ఆశాజ్యోతి



చింతపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు ఐటిడిఎ వారి ఆధ్వర్యంలో డిగ్రీ పరీక్షలో ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థులకు సివిల్ సర్వీస్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు స్థానిక ఎంపిడిఓ ఆశా జ్యోతి అన్నారు.బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సివిల్ సర్వీస్ పరీక్షకు అర్హత కల్గి పాడేరు ఏజెన్సీ ప్రాంతమునకు చెందిన 50 మంది గిరిజన విద్యార్థిని,విద్యార్థులకు యుపిఎస్‌సి, ఎపిపిఎస్‌సి సివిల్ సర్వీసు పరీక్షల కొరకు విశాఖపట్నంలోని వేపగుంట యువ శిక్షణ కేంద్రంలో అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా ఉచిత కోచింగ్ సెంటర్‌లో సుమారు 09 నెలల పాటు శిక్షణ ఇవ్వబడునన్నారు. శిక్షణ కోరే అభ్యర్థులు కొన్ని నియమ నిబంధనలు పాటించాలన్నారు. అభ్యర్థి పాడేరు ఏజెన్సీ ప్రాంతములోని గిరిజన తెగకు చెంది డిగ్రీ పరీక్షలో ఉత్తీర్ణులై 21 ఏళ్ళు కలిగి వుండాలన్నారు. అభ్యర్థి క్లీన్ అకాడమిక్ రికార్డు కలిగి వుండాలన్నారు. శిక్షణ సమయములో మంచి నడవడిక,నిబద్ధత,క్రమశిక్షణ కలిగి వుండాలన్నారు. పాడేరు ఐటిడిఎ వారు నిర్ణయించిన నియమావళిని అతిక్రమించరాదన్నారు. ఎంపిక విధానము మూడంచెల పరీక్ష ఉంటుందన్నారు. మొదటి దశ స్క్రీనింగ్ పరీక్ష, రెండవ దశ ముందుగా వ్రాత పరీక్ష, మూడవ దశ మౌఖిక పరీక్ష (ఇంటర్వ్యూ) ద్వారా జరుగునన్నారు. ఔత్సాహిక విద్యార్థి రెండవ దశ పరీక్షకు అర్హత సాధించడానికి మొదటి దశ స్క్రీనింగ్ పరీక్షలో మొత్తం స్కోర్‌లో కనీసం1/3వ వంతు సాధించాలన్నారు. దరఖాస్తుతో పాటు 10వ తరగతి ఉత్తీర్ణత నఖలు, విద్యార్హత ధృవపత్రం నఖలు, కుల ధృవీకరణ నఖలు, ఇటీవల తీసిన మూడు పాస్ పోర్ట్ ఫోటోస్ సమర్పించాలన్నారు. మౌఖిక పరీక్ష(ఇంటర్వ్యూ) నందు ఎంపికైన 50 మంది గిరిజన విద్యార్ధిని, విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంద న్నారు.కావున సదరు శిక్షణ కొరకై పాడేరు ఏజెన్సీ ప్రాంతమునకు చెందిన గిరిజన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించబడుతున్నామన్నారు. దరఖాస్తులు పాడేరు ఐటిడిఎ కార్యాలయం నందు ఈ నెల 7 వరకు కార్యాలయ పని వేళల్లో అందుబాటులో వుంచడం జరిగిందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఐటిడిఎ కార్యాలయం నుండి ధరఖాస్తులు పొంది 7సా. 4గం.లోగా పూర్తి చేసిన దరఖాస్తులు ఐటిడిఎ కార్యాలయం నందు సమర్పించి తమ పేరు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.ఈ శిక్షణను పూర్తిగా నిలుపుదల చేయుటకు, ఏదైనా ధరఖాస్తును తిరస్కరించుటకు లేదా శిక్షణలో మార్పులు చేయుటకు పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి వారికి సర్వాధికారములు కలవని ఆమె తెలిపారు.

# ఆశా కార్యకర్తలకు పారితోషకం



హుకుంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ఐసిఎంఆర్ గీతం టీబి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఉప్ప, హుకుంపేట పీహెచ్‌సీలో గల టీబి పేషెంట్లకు ఫాలోఅప్ చేస్తున్న ఆశా కార్యకర్తలకు పారితోషకం అందజేస్తున్నామని డిసిటివో వైద్యాధికారి విశ్వేశ్వరరావు నాయుడు తెలిపారు. బుధవారం ఉప్పా ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన చేతుల మీదగా గ్రామాలలో టీబీ వ్యాధిగ్రస్తులకు సేవలందించడంలో ప్రముఖ పాత్ర పోషించినటువంటి ఆశా కార్యకర్తలకు పారితోషకం అందించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబి అనేది ప్రాణాంతకం వ్యాధి కాదని వాటిని నివారించడానికి మందులు సక్రమంగా వాడుతూ పౌష్టికాహారం రోజువారి తీసుకుంటే వ్యాధిని నిరోధించవచ్చని ఆయన అన్నారు. టిబి వ్యాధిగ్రస్తుల పట్ల చులకన భావనతో చూడకుండా వారిపట్ల ప్రేమాభిమానం చూపించాలని అప్పుడే వారికి మనోధైర్యం నింపిన వాలవుతామని ఆయన పేర్కొన్నారు. టిబి వ్యాధి పట్ల ప్రతి గ్రామానికి అవ గాహన కార్యక్రమలు నిర్వహిస్తున్నామని, అలాగే టీబీ వ్యాధిపై తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవ లసిన నియమాలు తదితర వాటిపై పలు కార్యక్రమాలను ఇప్పటికే నిర్వహించమన్నారు. గ్రామాలలో సందర్శిస్తున్న వైద్య సిబ్బంది దగ్గరకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించుకుని మందులు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజ్యలక్ష్మి, అనూష వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహిత మృతి



హుకుంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త

పాటి భవాని అనే గిరిజన మహిళను మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకొని వదిలేసిన సరసంగి కృష్ణారావుపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు మృతురాలు అక్కపాటి పుణ్యవతి డిమాండ్ చేశారు. పాటి భవానిని పెళ్లి చేసుకోని చోడవరంలో కాపురం పెట్టాడని అయితే అతనికి ముందే పెళ్లి అయి భార్య బాకురులో ఉందని తన చెల్లిని బాధ పెడుతున్నాడని గతంలో హుకుంపేట పోలీసుకు ఫిర్యాదు చేసిన స్పందించ లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. చోడవరంలో ఉంచిన భావనితో నిత్యం గోడవలు పెట్టుకొని తన మొదటి భార్య వద్ద ఉండిపోవటంతో మనస్థాపం, మాన సిక బాధతో భవాని బుధవారం మృతి చెందిందని వారు పేర్కొన్నారు. హుకుంపేట పోలీసులకు ఫిర్యాదు చేసి 3 నెలలు అయిన కృష్ణారావుపై ఎటువంటి చర్యలు స్థానిక ఎస్ఐ తీసుకోకపోవటంతోనే భవాని మృతి చెందిందని కుటుంబ సభ్యులు కోరారు. దీనిపై ఉన్నత అధికారుల నుంచి ఆదేశాలు రాగానే పాత రిపోర్టు వదిలేసి నూతనంగా ఆడవారిని భయపెట్టి రాయించుకోని కేసు పెట్టి కృష్ణారావుపై కేసు నమోదు చేసారని ఆరోపించారు. భవానికి మోసం చేసిన కృష్ణారావు, నిర్లక్ష్యం వహించిన ఎస్ఐపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# ఏపీలో 13 ప్రాజెక్టుల్లో రూ.3,058 కోట్ల పెట్టుబడులు, 7 వేల మందికి ఉపాధి


## పరిశ్రమల ఏర్పాటుతో 6,705 మందికి ప్రత్యక్షంగా ఉపాధి.. పరోక్షంగా 90,700 మంది రైతులకు లబ్ధి -వర్చువల్ ప్రారంభోత్సవాలను వీక్షిస్తున్న డిప్యూటీ సీఎం



మాడుగుల, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగాభివృద్ధిలో మరో కీలక అడుగు పడిందని ఏపీలో 13 ఆహారశుద్ధి పరిశ్రమలను సీఎం జగన్ బుధవారం వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. బుధవారం అయన మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో సీఎం పర్చోల్ ప్రారంభోత్సవాలను జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టితో కలిసి లైవ్ వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 7 ప్రాజెక్టులకు భూమిపూజతోపాటు మరో 6 ప్రాజెక్టులను తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారనీ మొత్తం 13 ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో రూ. 3058 కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు.13 జిల్లాల్లో ఏర్పాటైన పరిశ్రమలతో 6,705 మం దికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగావకాశాలు దక్కే విధంగా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారని చెప్పారు. పారిశ్రామిక వేత్తలకు ఎప్పుడు ప్రభుత్వం అందుబాటులో ఉంటుందని, అందరూ అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని సీఎం భరోసా ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న పరిశ్రమల్లో స్థానికులకే 75శాతం ఉద్యోగావకాశాలు దక్కుతాయని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.557 కోట్ల పెట్టుబడులకు సంబంధించి సీఎం జగన్ చేతుల మీదుగా భూమి పూజ, ఉత్పత్తి ప్రారంభం, ఒప్పందాలు కార్యక్రమం జరిగాయన్నారు. వీటి ద్వారా 2,405 మందికి ప్రత్యక్షంగా ఉపాధి దొరుకుతుందని పరోక్షం 90,700 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. 12 నియోజకవర్గాల్లో రూ.65 కోట్లతో 13 మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణ పనులను జగన్ ప్రారంభించారు. తిరుపతి జిల్లా కంచరపాలెం దగ్గర రూ.168 కోట్లతో ఏటా 40,000 టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు చేసిన డీపీ చాక్లెట్స్ యూనిట్‌ను వర్చువల్‌గా ప్రారంభించారన్నారు. అనంతపురం జిల్లా డి.హీరేహాళ్‌లో రూ.544 కోట్లతో ఎకో స్టీల్ ఇండియా, బాపట్ల జిల్లా కొరిసిపాడు దగ్గర శ్రావణి బయో ఫ్యూయల్ రూ.225 కోట్లు, తిరుపతిలోని నాయుడుపేటలో రూ.800 కోట్లతో గ్రీన్‌లామ్ సౌత్, శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో రూ.200 కోట్లతో నాగార్జునా ఆగ్రో కెమికల్స్, తూర్పుగోదావరి జిల్లా ఖండవల్లి దగ్గర రూ.150 కోట్లతో రవళి స్పిన్నర్స్, శ్రీసత్యసాయి జిల్లా గూడుపల్లి దగ్గర రూ.125 కోట్లతో యునైటెడ్ ఇండస్ట్రీస్ ఆటో ప్లాస్టిక్, మడకశిర వద్ద రూ.250 కోట్లలతో ఎవరెస్ట్ స్టీల్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణ పనులను సీఎం జగన్ క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారని ఉపముఖ్యమంత్రి తెలిపారు.


# బండారుకు బయలు మంజూరుపై పైలా హర్షం



మాడుగుల, అక్టోబర్ 4, ప్రభాతవార్త

మాజీ మంత్రి, సీనియర్ టీడీపీ నేత బండారు సత్యనారాయణ మూర్తికి బెయిలు మంజూరు కావడం పట్ల మాడుగుల టిడిపి నేత పైలా ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. అరెస్టు చేసి గుంటూరు తరలించిన నేపథ్యంలో బండారు కుటుంబ సభ్యులు, నేతలతో వెంట పైలా వెళ్లారు. వైద్య పరీక్షలు, విచారణ ప్రక్రియలో వెన్నంటే వున్నారు. తిరుగు ప్రయాణంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడుని మర్యాదపూర్వ కంగా కలుసుకుని పలు విషయాలను చర్చించారు. మాజీ మంత్రి దేవినేని ఉమ మాడుగుల టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు, పరవాడ టిడిపి నాయకులు పైలా జగన్నాధరావు, టిడిపి న్యాయ విభాగం నేత పి.ఎస్.నాయుడు పాల్గొన్నారు.

# దీక్షా శిబిరంలో పాల్గొన్న గవిరెడ్డి



మాడుగుల, అక్టోబర్ 4, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కి నిరసనగా 22వ రోజు బుధవారం మాడుగులలో జరిగిన నిరాహార దీక్షలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పాల్గొని ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, వార్డ్ మెంబెర్స్, అనుబంధ సంఘ నాయకులు, రైతు సంఘ నాయకులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటమే లక్ష్యం



రంపచోడవరం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం జడేరు గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారని ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని అన్నారు. ప్రతి కుటుంబాలను వైద్య బృందాలు కలిసి ఏడు రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నారని గ్రామాలలోనే సురక్ష క్యాంపులను నిర్వహించి వారికి కావలసిన వైద్య సహాయాన్ని కూడాను అందిస్తారని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రజలకు కావాల్సిన వైద్యం అందించటం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్ట డం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని ఆరోగ్య సురక్షలో భాగంగా జల్లెడ పట్టి, అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేసి ప్రజలకు కావలసిన వైద్య సదుపాయాలను కల్పిస్తారని ఎమ్మెల్యే ధనలక్ష్మి తెలిపారు. కావున ఇటువంటి బృహత్తరమైనటువంటి ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని గిరిజన ప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. గంగవరం మండల కన్వీనర్, ఎంపీపీ, జడ్పిటిసి వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సొసైటీ ప్రెసిడెంట్, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ కోఆప్షన్ నెంబర్, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు గృహసారధులు, ఎక్స్ సర్పంచ్లు ఎక్స్ ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసి బిడ్డలకు అడవే ఆధారం

## అమ్మేయాలని చూస్తే చూస్తూ ఊరుకోం -పీవీటీజీ సంక్షేమానికి కేటాయించే సీసీడీపీ నిధులు తిరిగి ప్రారంభించాలి -అల్లూరి జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు బోనంగి చిన్నయపడాల్



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

పివిటిజి సంక్షేమ పథకాలకు కేటాయించిన సీసీడీపీ నిధులు తిరిగి ప్రారంభించాలని అల్లూరి జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. బుధవారం జీకేవీధి మండలం దారకొండ పంచాయితీ కేంద్రంలో గాలికొండ సిపిఎం ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు అధ్యక్షతన ఆదివాసి గిరిజనుల పివిటిజి బతుకు పోరు సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గిరిజన చట్టాలు హక్కులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పుడు ఆదివాసులు బ్రతుకుతున్న జీవిస్తున్న అడవులు పైన కేంద్ర ప్రభుత్వం కన్ను పడిందని కార్పొరేట్ కంపెనీలకు అంబానీ ఆదాని లాంటివారికి అడవులను కట్టబెట్టే పనిలో కేంద్ర ప్రభుత్వం ఆలోచనలో ఉందని గిరిజనులు అడవులను రక్షించుకోవడానికి పోరాటానికి సిద్ధంగా కావాలన్నారు. ఆదిమజాతి గిరిజనులకు అడవులే ఆధారమని అడవి జోలికొస్తే తరిమి కొడతామని హెచ్చరించారు. ఆదిమ జాతి పివి టీజీల గిరిజనులకు గ్రామాల సమగ్ర భృతికి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు నిచ్చే సీసీడీపీ నిధులను ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేశాయని మండిపడ్డారు. ఆదిమ జాతి గిరిజనుల నుంచి. వెనుకబడిన గిరిజనుల జాబితాలోకి పివిటిజిలాను కేంద్ర ప్రభుత్వం మార్చిందని ఆదిమ జాతి గిరిజనులందరూ వ్యతిరేకించాలని ఈడిపించారు. గిరిజనులకు ఉన్న చట్టాలు హక్కులు అమలు చేయటం లేదని. ఇప్పుడు ఎక్కడో రాయలసీమ ప్రాంతంలో ఉన్న 46 లక్షల మంది బిసి కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని రాష్ట్ర అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని తప్పు పట్టారు. జీవో నెంబర్ త్రీకి చట్టబద్ధత కల్పించి వన్ ఆఫ్ సెవెంటీని పక్కడ్ బంద్‌గా అమలు చేయాలని అల్లూరి జిల్లాలో 26 శాఖలలో ఖాళీగా ఉన్న 15వేల ఉద్యోగలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2024లో రాజకీయ పార్టీలు గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసి ఆదిమ జాతి గిరిజనుల ఓట్లు అడగాలని సూచించారు. అంతకముందు గంగవరం సెంటర్ నుంచి ర్యాలీగా దారకొండ వరకు దింసా నృత్యంతో నిర్వహించారు. అక్కడ జరిగిన సభ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ముర్ల చంటిబాబు కొర్ర బాలయ్య, పివిటిజిల సంగం మండల నాయకులు పాంగి నాగేశ్వరరావు, కిలో బాబురావు, పాంగి పుల్లారావు, అప్పారావు, గుమ్మిరేవుల మాజీ సర్పంచ్ పూజారి బాబురావు, కాంగ్రెస్ నాయకులు పోతురాజు మల్లు దొర, రాంబాబు పోతురాజు గోవిందు, చుట్టుపక్కల ఆదిమ జాతి గిరిజనులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీలేరు ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# విశాఖలో ఏఐ ఆధారిత హౌసింగ్ తయారీ పరిశ్రమల స్థాపన

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ ఎంతో అనుకూలమని అందుకు ప్రభుత్వం నుంచి కూడా కంపెనీల ప్రతినిధులకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం యూఎస్‌కు చెందిన సబ్‌స్ట్రేట్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఈవో ఫౌండర మన్‌ప్రీత్ ఖైరా , ఇతర ప్రతినిధులు ఇండస్ట్రీయల్ మంత్రి గుడివాడ అమర్నాథ్ , తదితరులు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్‌ను కలిశారు. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం ఏపీఐఐసీ సెజ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరికరాలను ఉత్పత్తి చేసే పరిశ్రమను ఏర్పాటు కు గురించి సబ్‌స్ట్రేట్ ప్రతినిధులు సీఎం జగన్‌తో చర్చలు జరిపారు. పూర్తి సహకారం అందిస్తామన్న సీఎం జగన్ తెలిపారు. సీఎంతో జరిగిన జగన్‌తో జరిగిన సమావేశం అనంతరం సబ్‌స్ట్రేట్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఈవో ఫౌండర్ మిన్‌ప్రీత్ ఖైరా మీడియాతో మాట్లాడారు ముఖ్యమంత్రితో జరిగినసమావేశంలో చాలా స్ఫూర్తిదాయకంగా ఉందని, విశాఖలోని ఏఐ ఆధారిత హౌసింగ్ ఏఐ ఆధారిత తయారీ పరిశ్రమలకు సంబంధించి తమ ప్రతిపాదనలకు ఆలోచనలకు పూర్తి సహకారం ఇవ్వనున్నట్లు సీఎం తెలిపారు. అంతేకాదు ఏపీలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి విశాఖలో ఆర్ అండ డీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి స్థానియ యువతలో ప్రతిభను పెంపొందించేదించుకు అవసరమైన అన్ని చర్యలపై కూడా ఈ సమావేశంలో చర్చించామన్నారు. ఈ సమావేశంలో చర్చించామన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, సబ్‌స్ట్రేట్ కా ్యపిటల్ పార్ ్టనర్ సిడ్నీ న్యూటన్ సబ్‌స్ట్రేట్ మ్యానునఫ్యాక్చరింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక ్టర్ మన్‌దీప్ ఖైరా తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

నగరంలో పారశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్ 37, 38, 39 వార్డుల పరిధిలోని రెల్లి వీధి ఫిషింగ్ హార్బర్ పోర్టు రోడ్డు పూర్ణమార్కెట్ రోడ్డు తదితర ప్రాంతాలలో పర్ యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెల్లి నునంచి దిగువరెల్లి వీధి వరకు కాలువలలో వ్యర్థాలు సరిగా తీయడం లేదని చాలాచోట్ల చెత్త పోగులు కనిపిస్తున్నాయని పలు ప్రాంతాలలో రోడ్లుపై పారిశుధ్యం సరిగా నిర్వహించడం లేదని వెంటనే కాలువలు రోడ్లు శుభ్రం చేసి చెత్త పోగులు ఎత్తించాలని కాలువలు శుభ్రం చేసిన వెంటనే ఆ ఫోటోలు కమిషనర్ కార్యాలయానికి పంపించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని ఏ రోజు వ్యర్థాలు అదే రోజు తొలగించి ఆ వ్యర్థాలనను డంపింగ యార్డ్ కి తరలించాలన్నారు. అనంతరం పూర్ణ మార్కెట్ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి అధికారులకు తగుసూచనలు చేశారు. రోడ్డు విస్తరణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని విద్యుత్ స్థంబాలు ఇంకా పూర్తిస్థాయిలో మార్పు చేయలేదని వాటిని వెంటనే మార్చి రోడ్డు నిర్మాణానికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఇంజనీరింగ అధికారులను ఆదేశించారు.

# భువనేశ్వరిని కలిసిన మాజీమంత్రి గంటా

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు బుధవారం రాజమండ్రి లో నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి వద్దకు వెళ్లి కలిశారు. ఆమెతో కాసేపు చర్చించి సంఘీభావం తెలిపి ధైర్యం చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేటికీ 26రోజులు కావస్తుంది ఈ అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గాల్లోని రాష్ట్రంలోనే కాక దేశ విదేశాల్లో తెలియజేయడం చంద్రబాబునాయుడు యొక్క గొప్పతనం చాటుతుందన్నారు. ఎన్నో ఏళ్ల క్రితం ఫెడల్ క్యాస్ట్రో చెప్పినట్లుగా అవినీతిపరులు అక్రమార్కులు రాజ్యాల నెలితే నీతిపరులు సేవకలు జైలు పాలు అవుతారనే విధంగా నేడు చంద్రబాబునాయుడు రాజమండ్రి జైల్లో ఉన్నారు. చంద్రబాబునాయుడుది 45 సంవత్సరాల లెజెండ్రీ పొలిటికల్ లైఫ్ 14సంవత్సరాల ముఖ్యమంత్రిగా అనుభవం 14సంవత్సరాల ప్రతిపక్ష నేతగా అనుభవం కల విజనరీ గల నాయకుడు అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి జైల్లో ఉంచడం చాలా విచారకరమన్నారు. నేను ఒక్కటే చెబుతున్నా ఈ జగన్ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ళలో జగన్ మార్క్ పరిపాలన చూపించారు. తప్ప రాష్ట్రంలో ఎక్కడ ప్రజా సమస్యల పైన గాని అభివృద్ధి గాని ఎక్కడా పరిశ్రమల తేవడం గాని లేకుండా కేవలం ముఖ్యంగా ప్రతి పక్ష నాయకులను అక్రమ కేసులు పెట్టి వేధించడం తప్ప ఇంకేమీ చేయలేకపోయారన్నారు. చంద్రబాబు ని అరెస్టు చేసిన రోజుప్రజాస్వామ్యంలో ఒక బ్లాక్ డే గా చెప్పుకోవాలి ఒకరకంగా జగన్ చంద్రబాబు నాయుడు అరెస్టు చేయించి తన పతనానికి తానే మరణశాసనం రాసుకున్నట్లయింది. ఈరోజు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వచ్చిన స్పందన చూసి జగన్ కొరివితో తల గోక్కున్నట్లు అయ్యిందని అనవసరంగా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయించాలనే భావనకు వచ్చారు. 40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి పరిపాలన దక్షిత కలిగి 75ఏళ్ల చంద్రబాబు నాయుడుకి బాసటగా భువనేశ్వరమ్మ బ్రాహ్మణీ ఈరోజు వరకు వారి వెంటే ఉంటూ ఎంతోమంది కి మార్గదర్శకులయ్యారు. మేమందరం ఎమ్మెల్యే లుగా మాజీ మంత్రులుగా భువనేశ్వరి ని కలిసి భరోసా ఇచ్చి నిజం నిప్పులాంటిదని ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని సత్యమేవ జయతే అని ఈసందర్భంగా తెలిపారు. భువనేశ్వరి అధేర్య పడకుండా ఆమె కూడా అనేక కార్యక్రమాలు ఇటీవల చేస్తున్న కార్యక్ర మాలు మహిళలతో చేపట్టిన కార్యక్రమాల్లో గాని ఇతరత్రా కార్యక్రమాల్లో పాల్గొని ఎంతో స్ఫూర్తిదా యకంగా కార్యకర్తలకు నాయకులకు ధైర్యం ఇచ్చారు. చంద్రబాబు త్వరలో బయటకు వస్తారని మళ్ళీ మనకి మంచి రోజులు వస్తాయని ఆమె నచ్చ చెప్పారు. ఎంతోమంది మహిళలు ఆమె వద్ద కన్నీటితో బాధపడతుంటే వారికి ధైర్యం చెప్పారు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నారు. లోకేష్ ఢిల్లీలో ఉన్నారు. బ్రాహ్మణీ నేను ఇక్కడ అక్కడ ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు వెళుతున్నామని తెలిపారు. రేపు తెల్లవారితే సూర్యుడు వచ్చినట్లు త్వరలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయి తీరుతారని మళ్ళీ రాష్ట్రం పురోగతికి తీసుకెళ్తారని ఆశిస్తున్నాను అన్నారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాజీ ఎమ్మెల్సీ అనకాపల్లి పార్లమెంటరీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్‌రావు విశాఖ పార్లమెంటరీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి : ఎ.ఎస్.డి.ఎస్ డైరెక్టర్ వి.గాంధీబాబు



వి.ఆర్.పురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త
పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్, మాజీ బాలల హక్కుల కమీషన్ సభ్యులు వి.గాంధీబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించు కొని, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు, పిల్లలకు బ్యాగులు రైతులకు స్ప్రేయర్లను గాంధీబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజ లకు 3.వేల మొక్కలను పంపిణీ చేయటం జరిగిందన్నారు. వీటిలో మామిడి 2,132, వెదురు 257, సీతాఫలం 148, నిమ్మ 139, జామ 147, ఉసిరి 177 మొక్కలు ఉన్నాయన్నారు. ప్రతీ ఒక్కరు చెట్లు పెంచటం ఒక బాధ్యతగా భావించాలన్నారు. చెట్లు పెంచటం ద్వారా కాలుష్య రహిత సమాజం ఏర్పడుతుందని, తద్వార ప్రకృతి సమతూల్యంగా ఉంటుందన్నారు. సకాలంలో కాలానుగుణంగా వర్షాలు కురుస్తాయన్నారు. ఫలితంగా భూమి కోతకు గురికాకుండా ఉండటంతోపాటు, ప్రకృతి విపత్తులు సంభవించవన్నారు. ఎ.ఎస్.డి.ఎస్ సిబ్బంది, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదుర్గా దేవి ఆలయ శరన్నవరాత్రి ఉడుపు రాట మహోత్సవం

### ఈ నెల 15 నుండి 24 వరకు ఉత్సవాలు -ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మి



పీఎం పాలెం, అక్టోబర్ 4, ప్రభాతవార్త
శ్రీ విజయదుర్గా దేవి ఆలయ శరన్నవరాత్రి ఉడుపు రాట మహోత్సవం బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. టైలర్స్ కాలనీ, శ్రీ విజయదుర్గా దేవి ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు శ్రీకాంత్ శర్మ శాస్త్రోక్తంగా ఆలయ ప్రాంగణంలో ధర్మకర్త మండలి సభ్యులు బంగారు అశోక్ కుమార్, ఝాన్సీ దంపతులచే పూజలు జరిపించారు. ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మీ మాట్లాడుతూ మధురవాడ పరిసర ప్రాంతాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు ఈ నెల అనగా అక్టోబర్ 15 తేదీ నుండి అక్టోబర్ 24వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ప్రతీ రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,సహస్ర కుంకుమార్చన, పంచామృత అభిషేకాలు,హోమాలతో పాటుగా కలశయాత్ర, గోపూజ, వసంతోత్సవం, అన్న సమారాధ, అఖండ దీపారాధన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వీటితో పాటుగా అమ్మవారికి పసుపు కొమ్ముల పూజ,గాజుల పూజ, నిమ్మకాయలతో పూజలు నిర్వహించ బడునని తెలిపారు కావున భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని విజయదుర్గా దేవి అనుగ్రహం పొందాలని ఆమె కోరారు ఉడుపు రాట కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్సీపీ 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాస రావు మాట్లాడుతూ అమ్మవారి కరుణా కటాక్షాలతో రాష్ట్రాభివృద్ధి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని జగన్మాతను ప్రార్ధించినట్టు పేర్కొన్నారు. ప్రతీ ఏడాది క్రమం తప్పకుండ అత్యంత వైభవంగా మహోత్సవాలను జరిపిస్తూ హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తున్న ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మిసుబ్బారావు దంపతులతో పాటుగా ప్రజలందరిపైన శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. వైఎస్సార్సీపీ 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాస రావు, నగరాల కార్పొరేషన్ ఛైర్మన్ పిళ్ళా సుజాత సత్యన్నారాయణ దంపతులు మాట్లాడుతూ ఎంతో వైభవంగా విజయదుర్గాదేవి ఆలయంలో జరగనున్న శరన్నవాత్రి మహోత్సవాల్లో భక్తులందరూ పాల్గొని తరించాలని కోరారు. ఆలయ ధర్మకర్త మండలి నిర్వాహకులు బంగారు ప్రకాష్,తెంటు మాధవి, వైసీపీ సీనియర్ నాయకులు పసుపులేటి గోపి, అల్లాడ లింగేశ్వరావు, వట్టికుల నాగమ్మ, బెల్లాన పాపారావు, అప్పన్న, దత్తి వాసు, అడ్వకేట్ లక్ష్మణ్, రమణమూర్తి తదితరులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఉడుపు రాటా మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్ధ, ప్రసాదాలు స్వీకరించారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినిని కలిసిన అరకు ఎంఎల్ఏ చెట్టి పాల్గుణ



పెదబయలు, అక్టోబర్ 4ప్రభాతవార్త
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినిని మర్యాద పూర్వకంగా కలిసిన అరకు ఎంఎల్ఏ చెట్టి పాల్గుణ వెంట పెదబయలు జడ్పీటీసీ కూడ బొంజుబాబు యువజన రాష్ట్ర కార్యదర్శి వినాయ్ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పాంగి సింహాచలం పెదబయలు వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కొర్రా కనకరాజు బీసీ సెల్ అధ్యక్షులు మొగల పురి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 8న మెగా రక్తదాన శిబిరం : బీజేపి కన్వీనర్ కేఎన్ఆర్




గాజువాక, అక్టోబర్ 4, ప్రభాతవార్త
బిజెపి కన్వీనర్ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం గోడ పత్రికను ఆయన చేతులమీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ గాజువాక బిసి రోడ్డు కాకతీయ ఆర్చ్ జంక్షన్లో అక్టోబర్ 8న మెగా రక్తదాన శిబిరం ఢిల్లీ సనపల టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రక్తదాతలు అందరూ బారీగ తరలివచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. యూత్ సభ్యులు విష్ణు, గోపి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మఠం పంచాయితీని అభివృద్ధి చేస్తాం



హుకుంపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త
ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం ద్వారా మఠం పంచాయితీని అన్నీ విధాలా అభివృద్ధి చేస్తామని మఠం పంచాయితీ సర్పంచ్ మఠం శాంత కుమారి హామీ ఇచ్చారు. బుధవారం మఠం పంచాయితీలోని సచివాలయం వద్ద పంచాయితీ కార్యదర్శి శ్రీ లత ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ రూ. 20 లక్షల ప్రభుత్వ నిధులతో మొదటి విడుతలో జాకార వలస, బొండాల మామిడి,ఎం కోత్తురు గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. రెండవ విడతలో మిగతా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. సచివాలయంలో ఉన్న అన్నీ శాఖల సిబ్బందితో వారి కార్యక్ర మాల అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు సచివాలయం సిబ్బంది పరిష్కరించాలని కోరారు. పంచాయితీ ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతిపత్రాలను ఆమె స్వీకరించి వార్డు సభ్యులతో కలిసి పలు అభివృద్ధి పనులకై గ్రామ సభ తీర్మానం చేశారు. పంచాయితీ, వార్డు సభ్యులు పాంగి మత్స్య కొండ బాబు, మఠం సింహచలం నాయుడు, ఏం రాములమ్మ, పీ లక్ష్మి, కె అప్పారావు, వీఆర్ఓ సూర్య ప్రకాష్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలింటర్లు, ఎన్ఆర్ఈజిఎస్, వెలుగు, హెల్త్ సబ్ సెంటర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయితీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల జరిమానాలు చెల్లించండి



మాధవధార, అక్టోబర్ 4, ప్రభాతవార్త
రవాణా శాఖ నిర్వహించిన వివిధ తనిఖీలలో వివిధ నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతూ కేసులు నమోదు చేయబడిన వాహనాలకు సంబంధించిన జరిమానాలు వెంటనే చెల్లించాలని తెలియజేయడమైనదని ఉప రవాణా రాజారత్నం తెలిపారు. పెండింగ్ కేసులు ఉన్న వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తునామని, తనిఖీలలో వాహనం పట్టుబడితే సీజ్ చేస్తామని తెలిపారు. గత 15 రోజులుగా నిర్వహించిన తనిఖీలలో 244 వాహనాల నుండి రూ.20 లక్షల జరిమానా విధించడం జరిగింది.

## బడి బయట ఉన్న పిల్లల వివరాలు సేకరించండి

### పది ఫెయిలైన విద్యార్థులను మళ్లీ బడిలో చేర్పించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు,అక్టోబర్4,ప్రభాతవార్త
బడి బయట ఉన్న పిల్లల పూర్తి వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులతో బుధవారం ఆయన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రంప చోడవరం డివిజన్ పరిధిలోని అధికారులతో వర్చు వల్ విధానంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భవనాలు లేని పాఠశాలలు, బడిబయట ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? విద్యార్థులు ఉండి ఉపాధ్యాయులు లేని పాఠశాలలు ఎన్ని ఉన్నాయి? పూర్తి స్థాయిలో వివ రాలు సేకరించి మండల అభివృద్ధి అధికారులకు ఇచ్చి వాలంటీర్లతో తిరిగి పునః పరిశీలన చేయిం చాలని సూచించారు. మండలాల వారీగా దీర్ఘకాలంగా పాఠశాలకు విద్యార్థులు ఎందుకు రావడం లేదని ఆరా తీసారు. గ్రామ సర్పంచులతో మాట్లాడి భవనాలు లేని పాఠశాలల వివరాలు సేకరించా లన్నారు. గతంలో 10వతరగతి తప్పిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలో ఉండేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. మన బడి నాడు రెండవ విడత నిధులు సక్రమంగా ఖర్చు చేసి సంబంధిత బిల్లులను ఆన్ లైన్లో నమోదు చేయాలని ఆదేశిం చారు. విద్యా వాలంటీర్లు ఎంత మంది అవసరం ఉంటారో నివేదిక సమర్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని చెప్పారు. ఎంఇఓలు ఉపాధ్యాయులకు ఫోన్ చేసి ఉపాధ్యాయుల హాజరుపై అడిగి తెలుసుకోవాలన్నారు.సర్పంచులతో మాట్లాడి భవనాలులేని పాఠశాలలు వివరాలు సేకరించాలని చెప్పారు. ప్రభుత్వం కొత్త పాఠశాలలు మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.గౌరీ శంకరరావు, ఎం.ఇ.ఓలు, ఎటిడబ్ల్యూలు తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో ధ్యానం ద్వారా నీలో దాగి ఉన్న నిజమైన సామర్థ్యాన్ని తెలుసుకో అనే అంశంపై ఒక రోజు సెషన్



మాధవధార, అక్టోబర్ 4,ప్రభాతవార్త
స్థానిక గాజులరేగ పరిధిలో గల సీత ఇంజనీరింగ్ కళాశాలలో ధ్యానం ద్వారా నీలో దాగి ఉన్న నిజమైన సామర్థ్యాన్ని తెలుసుకో అనే అంశంపై ఒక రోజు సెషన్ నిర్వహించారు. బ్రహ్మకుమారీస్ సిస్టర్ మాధురి, సిస్టర్ వైష్ణవి, సిస్టర్ మంజూష అతిథులుగా విచ్చేశారు. సిస్టర్ వైష్ణవి మాట్లాడుతూ జీవితం అనేది మనస్తత్వం మీద ఆధారపడి ఉంటుంది. జీవితానికి సంకల్ప శక్తి చాలా అవసరం అని క్రిస్టోఫర్ రీవ్ జీవితాన్ని ఒక ఉదాహరణగా చెప్పారు. అలాగే ఆమె వివిధ కార్యకలాపాలను నిర్వహించారు. ప్రశాంత మైన, విజయవంతమైన జీవితానికి ధ్యాన చిట్కాలను విద్యార్థులకు వివరించారు. అలాగే సిస్టర్ మాధురి మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితులలో కూడా సానుకూల ధృవీకరణలను అర్థం చేసుకోవడానికి, మనలో దాగి ఉన్న సామర్థ్యాన్ని ఎలా ఉపయోగించాలో ఆమె విద్యార్థులకు వివరించారు. సిస్టర్ మంజుష మాట్లా డుతూ ఎప్పుడూ సానుకూలంగా, ఉద్వేగభరితంగా ఉండాలని, ఆశలు వదులుకోవద్దని, జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, ప్రథమ సంవత్సరం విభాగాధిపతి డా.కె.శ్రీలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులకు ప్రణాళికలు



యలమంచిలి, అక్టోబర్ 4,ప్రభాతవార్త
యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో మెయిన్ రోడ్డు వైఎస్ఆర్ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ వరకు ప్రస్తుతం ఉన్నటువంటి రోడ్డును ఇరుప్రక్కల పునరుద్ధరణ పనుల కలవట్లు పునరుద్ధరణ విశాఖపట్నం మెట్రోపాలిటీ అథారిటీ ప్రధాన రహదారుల విస్తరణలో భాగంగా యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి అభ్యర్ధనల మేరకు వైఎస్సార్ విగ్రహం నుండి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు విస్తరణ పనులు సుమారు నాలుగు కోట్లతో అభివృద్ధి పరుచుటకు కొరకు విశాఖపట్నం మెట్రోపాలిటీ అథారిటీ అధికారులైన కార్యనిర్వాక ఇంజనీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పురపాలక సంఘ కమిషనర్ మున్సిపల్ ఇంజనీర్ పట్టణ ప్రణాళిక అధికారి వైస్ చైర్మన్ బుధవారం రోడ్డు పరిశీలించి త్వరలోనే పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర ప్రజలకు ఒక వరం



యలమంచిలి, అక్టోబర్ 4, ప్రభాతవార్త
జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర ప్రజలకు ఒక వరం లాంటిదని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు తెలిపారు. యలమంచిలి మండలం షేకిళ్ళపాలెం పీహెచ్సీ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నో ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఆరోగ్యశ్రీ అందుబాటులో ఉండే విధముగా చాలా మార్పులు చేర్పులు చేసి ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం చేపట్టారని ప్రతి ఇంటికి వైద్యులు వెళ్లి ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నెరవేస్తారని ఈ కార్యక్రమం 45 రోజులు ఉంటుందని ప్రజలు అందరూ చేసుకో వాలని కోరారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య సదుపాయం అందేది కాదని ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు వైద్య అందించాలని ఉద్దేశంతోటే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఈ ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు ఆరోగ్య సురక్షలో వైద్యుల చేత బీపీ చెక్ చేయించు కున్నారు. డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ, ఎంపీపీ బోదుపు గోవింద్, పట్టణ వైసిపి అధ్యక్షుడు దొర మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు త్రినాథ్, సర్పంచ్, ఎంపీడీవో వైద్యాధికారులు సచివాలయ ఉద్యోగస్తులు, గంధం శివ ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్య సేవలు : ఎంపీపీ మణికుమారి



గొలుగొండ, అక్టోబర్ 4, ప్రభాతవార్త
పాత కృష్ణ దేవి పేటలో జగనన్న సురక్ష కృష్ణ కార్యక్రమాన్ని సర్పంచ్ పందిరి సత్యనారాయణ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గొలుగొండ మండలం ఎంపీపీ గజ్జలపు మణి కుమారి పాల్గొని మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పరిరక్షణ కోసం మెరుగైన ఉచిత వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మారుమూల గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు, అనుభవం కలిగిన వైద్యులు సేవలు అందించే విధంగా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. సర్పంచ్ పందిరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లు పరీక్షించి ఎలాంటి సమస్యలైనా తక్షణమే స్పందించి రోగికి అవసరమైన మందుల్ని అందిస్తున్నామని కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని వైద్యం వైద్యం పొందాలన్నారు. ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, పిఓపిఆర్డి రఘురాం, ఉప సర్పంచ్ దుంపలపుడి సహదేవుడు, పంచాయితీ కార్యదర్శి కిరణ్మయ డాక్టర్లు హరి ప్రవీణ్ గాయత్రీ, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అల్లూరి యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్గా పివి సత్యనారాయణరావు

### కార్యదర్శిగా అంబటి వరహాలరాజు, కార్యనిర్వాహక కార్యదర్శిగా సీతారామయ్య



గొలుగొండ, అక్టోబర్ 4, ప్రభాతవార్త
జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా పీవీ సత్యనారాయణరావు (నర్సీపట్నం), కార్యదర్శిగా అంబటి వరహాలరాజు (కృష్ణదేవి పేట), కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్. సీతారామయ్య (కాకరపాడు), కార్యవర్గ సభ్యులుగా పంచాడ వెంకటరమణ, లగుడు చిన్నబాబులు (కృష్ణదేవిపేట) ఎన్నికైనట్లు జాతీయ అల్లూరి సీతారామరాజు వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్ర రావు తెలియజేశారు. రెండవ తేదీ గాంధీ జయంతి రోజున అల్లూరి సీతారామ రాజు జిల్లా అడ్డతీగలలో సంఘం జాతీయ మహాసభ జరిగిందని, అందులో 60 మందిని నూతన కార్యవర్గంగా ప్రకటించడం, ఆ కార్యవర్గంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పడాల వీరభద్రరావు తెలిపారు.

## మారుమూల గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం: ఎంపీపీ కోరాబు అనూషదేవి, జడ్పిటిసి బాలయ్య



చింతపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త
మండలంలోని మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. గొంది పాకల పంచాయతీ చిక్కుడుబట్టి గ్రామంలో జెడ్పిటిసి బాలయ్యతో కలిసి బీటీ రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామానికి తారు రోడ్డు సౌకర్యం కల్పంపించడం ఆనందంగా ఉందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఈ గ్రామాన్ని సందర్శించడం జరిగిందని, ఆరోజు ఈ రోడ్డుకి ఇచ్చిన హామీ మేరకు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ తాంబేలు మోహన్ రావు, పిఆర్జెఈ, బాలకిషోర్, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు రక్షణకై ఛలో స్టీల్ప్లాంట్ బహిరంగ సభను జయప్రదం చేయండి

### సిపిఎం మండల ప్రధానకార్యదర్శి ధనుంజయ్ -పాల్గొంటున్న సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి



చింతపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త
విశాఖ ఉక్కు రక్షణకై నేడు జరుగుతున్న చలో స్టీల్ప్లాంట్ బహిరంగ సభను ఉత్తరాంధ్ర ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ధనంజయ్ కోరారు. బుధవారం చింత పల్లి సంతలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రా లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేయొద్దని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత నెల 20 తారీకు నుంచి ఈనెల 1వ తారీకు వరకు ఉత్తరాంధ్ర వ్యాప్తంగా బైక్ యాత్ర చేపట్టడం జరిగిందని అందులో భాగంగా నేడు విశాఖ ఉక్కునగరం కూర్మన్నపాలెంలో స్టీల్ దీక్షా శిబిరం వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. సభలో ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతున్నారని తెలిపారు. ప్రైవేటీకరణ వద్దని కార్మికులు, ప్రజా సంఘాలు సుమారు వెయ్యి రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా దిగి రావడం లేదని వేలాది మంది స్టీల్ ఉద్యోగులు లక్షలాదిమంది పరోక్షంగా ఉపాధి పొందుతున్న వారిని అన్యాయం చేసేలా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఇది ప్రజలంతా ఖండించాల్సిన విషయమని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి స్టీల్ప్లాంట్ ప్రైవేట్ కరణంపై కనీసం స్పందించకపోవడం ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేయడమేనని తెలిపారు. ఇది ఒక స్టీల్ ప్లాంట్ కోసమే కాకుండా దేశంలోనే బిజెపి ప్రభుత్వం తెస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించుకోవాలని ఉద్దేశంతో జరుగుతుందని, భవిష్యత్తు తరాలకు ప్రభుత్వ రంగం లోని ఉపాధి అవకాశాలు గ్యారెంటీ ఉండాలంటే ఇప్పుడున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే బాధ్యత దేశ ప్రజలందరికీ ఉన్నదని అన్నారు. స్వచ్ఛందంగా అన్ని వర్గాల ప్రజలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ సభకు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సాగిన చిరంజీవి, జీవన్ కృష్ణ, కార్తీక్ సింహాచలం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## యాస్పిరేషన్ బ్లాక్ఫెలో ఉద్యోగాలకు 7న ఇంటర్వ్యూలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వెల్లడి



పాడేరు,అక్టోబర్4,ప్రభాతవార్త
నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాక్ ఫెలో ఉద్యోగాల రాత పరీక్ష ఫలితాలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం వెల్లడించారు. సెప్టెంబరు 30న రాత పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 7న రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామని తెలియజేసారు. ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్డుల జాబితాను జిల్లా కలెక్టర్ అధికారిక వెబ్సైట్లోను పొందుపర్చామని అన్నారు. సిపిఓ కార్యాలయం నోటీస్ బోర్డులో జాబితాను ప్రదర్శించడం జరిగిందని పేర్కొన్నారు. అర్హత సాధించిన అభ్యర్డులకు వ్యక్తిగతంగా సమాచారం అందిస్తామన్నారు.

## రూ.8.91 కోట్ల వ్యయంతో ఆహార శుద్ధి పరిశ్రమలకు శంకుస్థాపన : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,అక్టోబర్4,ప్రభాతవార్త
జిల్లాలో రూ. 8.91 కోట్ల వ్యయంతో చిరుధాన్యాల ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు శంకుస్థాపన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో 14 జిల్లాలో వర్చువల్గా 9 పరిశ్రమలకు శంకుస్థాపన, 3 పరిశ్రమలకు ప్రారంభోత్సవం ఒక పరిశ్రమకు ఎం.ఓ.యు కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని బుధవారం కలెక్టరేట్ నుండి వీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ చింతపల్లి మండలంలో రూ. 4.46కోట్లతోను, రంపచోడవరం మండలం ఐ.పోలవరంలో రూ. 4.45 కోట్లతో చిరుధాన్యాల ఆహార శుద్ధి పరిశ్రమలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. పరిశ్రమల నిర్మాణం పూర్తయితే వందల మందికి ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్బి.ఎస్ నంద్, పలువురు ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్రూపుల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి విడదల రజినిని కలిసి స్వాగతం పలికిన భాగ్యలక్ష్మి, నర్సింగ రావు దంపతులు



పాడేరు,అక్టోబర్4,ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యశాఖ విడదల రజినిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్భ నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసి అరకుకు స్వాగతం పలికారు. అరకు మండలం జైపూర్ జంక్షన్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభానికి విచ్చేసిన విడదల రజినిని ధన్యవాదాలు తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ జంతు దినోత్సవం



పాడేరు,అక్టోబర్4,ప్రభాతవార్త
పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయి ఆధ్వర్యంలో జంతు శాస్త్రం విభాగం వారు ప్రపంచ జంతు దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జంతుశాస్త్ర విభాగం అధిపతి పి.రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ భూ ప్రపంచంలో మనుషులతో పాటు జంతువులను కూడా పరిరక్షించాలని వాటి హక్కులకు భంగం కలిగించకుండా చూడాలని తెలిపారు. వృక్షశాస్త్రం విభాగం అధిపతి డా.ఎస్.చంద్రకళ మాట్లాడుతూ మనుషులకు, జంతువులకు మధ్య చాలా దగ్గర సంబంధం ఉందని జంతు జాతులను చంపడం ద్వారా ఈ ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని దానివలన మానవుడు ఆపదలో పడతారని తెలియజేశారు. భౌతిక శాస్త్ర అధిపతి సౌజన్య మాట్లాడుతూ ఈ భూమిపైన చాలా జంతువులు అంతరించిపోయాయని జంతువులను నిర్లక్ష్యం చేస్తే మనం కూడా జంతువులలాగే అంతరించిపోతామని తెలిపారు. కామర్స్ అధ్యాపకుడు అచ్యుత రావు మాట్లాడుతూ జంతువులకు మనుషులకు మధ్య ఉండే సంబంధాన్ని తెలియజేస్తూ జంతువులను ఆహ్లాదం కొరకు, దుస్తుల కొరకు చంపరాదని తెలియజేశారు. రసాయన శాస్త్రం అధ్యాపకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ మనకు చాలావరకు జంతువులలో ఉన్నటువంటి పోషకాలు మొక్కలు కూడా ఉంటాయని కావున జంతువుల బదులు శాఖాహారాన్ని ఎక్కువగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ గడుపు పొడిగింపు: ఐటిడిఏ వి.అభిషేక్

పాడేరు,అక్టోబర్4,ప్రభాతవార్త
నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువత నుండి వృత్తి నైపుణ్య రంగాలలో తగిన శిక్షణ అందించడానికి దరఖాస్తులు స్వీకరణ గడువు ఈ నెల 10 వతేది వరకు పొడిగించామని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ బుధవారం తెలియజేసారు. వృత్తి నైపుణ్య శిక్షణ అందించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. పాడేరు ఐటిడి ఏ పరిధిలోని 11 మండలాలకు చెందిన నిరుద్యోగ గిరిజన యువత సంబంధిత మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈనెల 10 తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. టైలరింగ్, నిర్మాణ రంగం, పర్యాటక, ఆతిథ్య రంగం, ప్లంబింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమోటివ్, సెక్యూరిటీ గార్డు, తాపీ పనిలో ఆసక్తి మేరకు శిక్షణ అందిస్తారని చెప్పారు. 11 మండలాలకు చెందిన మారుమూల గ్రామాలకు చెందిన గిరిజన యువత దరఖాస్తు చేయాలని స్పష్టం చేశారు. అభ్యర్థి పూర్తి వివరాలు పేరు, తండ్రిపేరు, ఆధార్ నంబరు, మండలం, గ్రామం తెలియజేస్తూ ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేయాలని కోరారు. గిరిజన నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## జనసేన పార్టీలో చేరిన గాదెగుంట గ్రామం




పాడేరు,అక్టోబర్4,ప్రభాతవార్త
జి.మాడుగుల మండలం నుర్మతిపంచాయతీ గాది గుంటగ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మసాడి భీమన్న, తల్లె త్రిమూర్తులు, న్యాయవాది కిల్లో రాజన్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమై గ్రామ సమస్యల విషయమై చర్చించారు.జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రస్తుత గిరిజన రాజకీయాలు రాష్ట్ర రాజకీయాలు పరిస్థితులపై వారికి వివరిస్తూ జనసేనాని పవన్ కళ్యాణ్ నమ్మిన మార్పు కొరకు రాజకీయ ప్రజాపాలన విషయమై గాదెగుంట గ్రామస్తులకు వివరించారు.అనేక అనిశ్చితి పరిస్థితులపై ప్రస్తుత ఆదివాసీ ప్రజల సమస్యలపై సరైన పరిస్కారం కేవలం జనసేనపార్టీ మాత్రమే పరిష్కరించగలదని ఈ వైసీపీ ప్రభుత్వం ఆదివాసీ ప్రజలను అస్థిరపరిచే కుట్రలు చేస్తుందని దానిని నమ్మే స్థితిలో గిరిజనం లేరని అన్నారు. గ్రామస్తులు, వార్డు మెంబర్ వంతల నాగేశ్వరరావుతో సహా మహిళలు యువత భారీ సంఖ్యలో పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు. వారికి పార్టీలోకి ఇన్చార్జ్ గంగులయ్య సాదరంగా ఆహ్వానించారు. స్థానిక పంచాయితీ నాయకులు తల్లే త్రిమూర్తి, మండల అధ్యక్షులు మసడి భీమన్న కార్యనిర్వహక కమిటీ సభ్యులు తాంగుల రమేష్ బూత్ కన్వీనర్ కొర్ర భాను ప్రసాద్, చింతపల్లి మండల బూత్ కన్వీనర్ ఉల్లి సీతారాం, తల్లె కృష్ణ, ఓలేసు, కే కోటి, రాము, వి.సోమరాజు, అంగధరావు, వీర మహిళ గండేరి పార్వతి పెద్దఎత్తున గాదె గుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాలంటరీకి సలాం చేసిన వృద్ధులు



ఎటపాక, అక్టోబర్ 4, ప్రభాతవార్త
మండల పరిధిలోని నెల్లిపాక గ్రామానికి చెందిన ఇద్దరు వృద్ధులు గత కొంతకాలంగా అనారోగ్యంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో ఉండగా ఈనెల వచ్చిన వృద్ధాప్య పెన్షన్ నెల్లిపాక మూడవ వార్డు వాలంటరీ కట్టం సరోజిని బుధవారం ఉదయం నెల్లిపాక గ్రామం నుంచి బయలుదేరి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మందా పెద్ద వెంకయ్య, భార్య భద్రమ్మలకు వృద్ధాప్య పెన్షన్ అందజేశారు. అందుకున్న పెన్షన్ దారులు వాలంటరీ సలాం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంత దూరంలో ఉన్న చేరుతున్నాయని దానికి కృతజ్ఞతగా వృద్ధులు ఉంటామని అన్నారు, నెల్లిపాక గ్రామానికి సంబంధించిన వృద్ధాప్య పెన్షన్ విషయంలో ఎంపీటీసీ భూరం అంజలి చొరవ తీసుకొని వాలంటరీ ద్వారా వారికి అందజేశారు, నెల్లిపాక ఎంపీటీసీ బోరం అంజలి, మూడో వార్డు మెంబర్ అయినటువంటి కట్టం సరోజినీకి వాళ్ళ కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## గర్భిణులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ...



నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త
మండలంలోని చందనాడ అంగన్వాడి కేంద్రంలో బుధవారం గర్భిణులకు వైఎస్ఆర్ పోషణ బ్యాగులను పంపిణీ చేశారు. అంగన్వాడీ కార్యకర్త వరలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణులకు శ్రీమంతం నిర్వహించి కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని వినతి



నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త
నక్కపల్లి మండలం గుడిచర్ల గ్రామం గ్రామకంఠం సర్వే నెంబర్ 288లోని అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని తక్షణమే నిలుపుదల చేయాలని మండల పరిషత్ ఏవో దెందుకూరు సీతారామరాజు, ఆ గ్రామ కార్యదర్శి సాయిలక్ష్మిలకు వినతిపత్రం అందజేశారు. తక్షణమే ఈ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నల్లల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపీసీసీ సెక్రెటరీ బి ఏసులు బుధవారం కలిసి వివరించారు. తక్షణమే స్పందించకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ చేసి నిలుపుదల చేస్తామని అధికారులు చెప్పారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పందిరిరాట మహోత్సవం

**విజయనగరం అర్బన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ పైడితల్లి అమ్మవారు జాతర మహోత్సవాలు బుధవారం పందిరిరాట మహోత్సవంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక మూడులాంతర్ల వద్ద ఉన్న చదురుగుడిలో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటలకు సుమారు వందమంది భక్తులు పైడితల్లి అమ్మవారి మండల దీక్షలను చేపట్టారు. ఆలయ కార్యనిర్వాహణ అదికారి కె.ఎల్ సుధారాణి మండల దీక్షలు చేపట్టేన భక్తులకు దీక్ష వస్త్రాలను, మాలలను అందజేశారు. అనంతరం 9.30 గంటలకు చంద్రగిరి ఆవరణలో వేద పండితుల వేదమంత్రాల నడుమ అమ్మవారి పందిరాటను వేసి ఉత్సవాలను ప్రారంభించారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక రైల్వేస్టేషన్ వద్ద ఉన్న వనం గుడి పందిరిరాట ఉత్సవాన్ని కన్నుల పండువుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సుధారాణి మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు భక్తులు పెద్దలు అందరి సహాయ సహాకారాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి పందిరిరాట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోగలిగామని తెలిపారు. మరికొద్ది రోజుల్లో సిరిమాను ఎక్కడ వేలిసిందో అన్న దానిపై పూజారి బంటుపల్లి వెంకటరావుకి అమ్మవారు కలలో కొచ్చి చెబుతారనే నముడి పాఠకులకు విదితమే. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు వార్డు కార్పొరేటర్లు, దేవస్థానం సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్య సేవలు

**గజపతినగరం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, జడ్పీటీసీ గార తవుడు అన్నారు. బుధవారం గజపతినగరం సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో ప్రతి వ్యక్తికి ఏడు రకాలైన వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షల ఆధారంగా అనారోగ్య సమస్యలు ఏమైనా ఉంటే వైద్య సహాయానికి వైద్యులు సూచనలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సాయి కృష్ణరెడ్డి, డాక్టర్ సుష్మ, సర్పంచ్ నరవ కొండమ్మ, ఉప సర్పంచ్ కర్రి రామానాయుడు, కార్యదర్శి మంత్రి రమణ, తుమ్మకాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాధ్, బూడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# అరసాడలో బ్యాంకు లోన్ మేళ

**బలిజిపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



మండలంలోని అరసాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు చింతాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో బ్యాంకు లోన్‌మేళాను క్షేత్రస్థాయి అధికారి జె.సుదీర్‌కుమార్ సమక్షంలో నిర్వహించి ప్రజలకు లోన్‌లకు సంబందజంచి అవగాహన కల్పించారు. రైతులకు డైరీ యూనిట్ కోసం వ్యవసాయ పనిముట్లు కోసం పిఎంఈజిపిలోన్ కోసం ఇన్సూరెన్స్ తదితరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఆఫీసర్ బి. సురేష్‌కుమార్, సర్పంచ్ పోల రామకృష్ణ బ్యాంకు మిత్ర పూసర్ల శ్రీనివాసరావు, వివోఏ గుల్ల బారతి తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుట విరుగుట కోసమే జగన్ : ఎమ్మెల్యే కోళ్ళ



**శృంగవరపుకోట, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

పెరుగుట విరుగుట కోసమే అనే సత్యాన్ని గ్రహించాలని అవినీతి అరాచక పాలనకు సమయం అసన్నమైందని ఇది సైకో సీఎం జగన్ గుర్తించకోవాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం ఎందురుగా నిర్వహిస్తున్న నిరసన రిలేనిరాహారదీక్షల కార్యక్రమం బుధవారంతో 22 రోజులకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి నియంతపాలనలో రాష్ట్రంలో అభివృద్ధి లేక పూర్తిగా అంధకారంలోకి వెళ్ళి పోయిందని సంక్షేమ పథకాలు పేరిట ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆమె ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమ కోసం చంద్రబాబు నిరంతరం కృషి చేశారని మళ్ళీ టీడీపీ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఏదోవిధంగా తప్పుడు కేసులతో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఆమె జగన్‌పై విరుచుకుపడ్డారు. మహాత్మగాంధీ చెప్పినట్లు సత్యమేవజయతే సత్యం ఎప్పుడు జయిస్తుందని అలాగే చంద్రబాబు నిప్పులాంటి వ్యక్తికి ఆయన జైల్లో నుంచి నిజాయితీగా బయటకు వస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పల రాంప్రసాద్, మండల టీడీపీ అద్యక్షుడు జీ.ఎస్.నాయుడు, నాయకులు రెడ్డి వెంకనన, మల్లేశ్వరరావు, ఇందుకూరి శ్రీనురాజు, బీశెట్టి అరుణ నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, తెలుగు మహిళ ఐటీడీపి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వైద్యం అందక వ్యక్తి మృతి

**గరుగుబిల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



మండల కేంద్రం పంచాయతీ పరిధిలోని హిక్కంవలస గ్రామానికి చెందిన వ్యక్తికి సకాలంలో వైద్య సేవలు అందికపోవడంతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హిక్కింవలస గ్రామానికి చెందిన జాగాన బలరామనాయుడు మంగళవారం ఉదయం వరి పంటకు యూరియాను వేసేందుకు వెళ్ళారు. అయితే తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో స్పృహ తప్పి పడిపోవడంతో కుటుంబీకులు, గ్రామస్తులు హుటాహుటిన ఆటోతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే ఆ సమయంలో పిహెచ్‌సి చెందిన ఇద్దరు వైద్యులు గొట్టివలస గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో హాజరయ్యారు. ఆ సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎఎన్ఎం వైద్యం చేసేందుకు నిరాకరించి పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్ళాలని తెలియజేశారని గ్రామస్తులు తెలిపారు. అయితే పరిస్థితి విషమించడంతో ప్రథమచికిత్స చేయకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేయడంతో వైద్య సేవలు అందించలేదని తెలిపారు. ఆక్సిజన్ పెట్టాలని కోరినప్పటికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం ఒక వైద్యాధికారైనా లేకపోవడం వల్ల ఒక నిండు ప్రాణం బలైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ లక్ష్యం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ : ఎమ్మెల్సీ

**శృంగవరపుకోట, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



జగనన్న ప్రభుత్వ లక్ష్యం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా ఉండాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. బుధవారం మండలంలోని సంతగైరమ్మపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమును ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గ్రామాలోనే సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు తగిన వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కోటి 60 లక్షల కుటుంబాలను వైద్య బృందాలు కలిసి ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడమన్నారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 45 రోజుల పాటు జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, సర్పంచ్ గొగాడ కళావతి, ఎంపిటిసి కొరిపల్లి శ్రీదేవి, పంచాయతీ విస్తరణాధికారి లక్ష్మి, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పంటలు పండించడమే పొలంబడి లక్ష్యం

**పాచిపెంట, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



ఆరోగ్యవంతమైన పంటలు పండించడమే పొలంబడి కార్యక్రమం ద్వారా వ్యవసాయ సిబ్బంది రైతులకు నూతన సలహాలు అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలోని బుధవారం ఆయన మాట్లాడుతూ అమ్మవలస గ్రామంలో మిత్ర పురుగులను సంరక్షిస్తూ పర్యావరణానికి హాని జరగకుండా తక్కువ ఖర్చుతో నిరంతర పంట పరిసరాల విశ్లేషణ ద్వారా వివక్షణ రీతిలో పురుగుమందులను వాడటం వల్ల శత్రు పురుగులతో పాటు మిత్ర పురుగులు కూడా చనిపోతాయని కాబట్టి మిత్ర శత్రు పురుగులను గుర్తించగలిగి మిత్ర పురుగుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి పురుగు మందులు పిచికారీ చేయనవసరం లేదని మిత్ర శత్రువుల గుర్తింపు కోసమే పొలంబడిలో కీటక ప్రదర్శనశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కందిరీగలు తూనీగలు అక్షింతల పురుగు సాలీడు గొల్లభామలు వంటి పురుగులు అన్ని మిత్ర పురుగులని ఇవి పంటలను పాడు చేసే ఇతర పురుగులను, వాటి గుడ్లను తిని బతుకుతాయని వీటి సంఖ్య ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి పురుగు మందులు పిచికారి చేయరాదని తెలిపారు.

# అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం జగన్ లక్ష్యం : ఎంపిపి

**గుర్ల, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నది సీఎం జగన్ లక్ష్యమని మండల ఎంపిపి పొట్నూరు ప్రమీల వెల్లడించారు. బుధవారం గుజ్జింగివలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ ప్రతినిధి రెడ్డి అప్పల నరసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిపి ప్రమీల, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు మాట్లాడుతూ పేదల ఆరోగ్య రక్షణే ప్రథమ లక్ష్యంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతీ ఒక్కరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాసుపత్రులను ఆధునీకరించి కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా తయారు చేశారన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో నయం చేయలేనివి ఎన్నో వ్యాధులను ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు నయం చేస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపుల్లో 66 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. స్పెషలిస్టు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 105 రకాల మందులను ఉచితంగా అందజేస్తున్నారన్నారు. పేదలకు అందిస్తునన ఈ అద్భుతమైన వైద్య సౌకర్యాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం హయాంలో పేదల ఆరోగ్యం పట్టించుకునే స్థితిలో లేరని తెలుసుకోవాలని సూచించారు. కాని జగనన్న పాలనలో ఆసుపత్రులు కొత్త రూపు సంతరించుకునానయన్నారు. రపతి గ్రామంలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్య సేవలను ఇంటి ముందుకే తెచ్చామన్నారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన ఆరోగ్యం కోసం నాణయమైన వైద్యసేవలు అందిస్తున్న సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి ప్రజాశీర్వాదం ఉంటుందన్నారు. అనంతరం కంటి రోగులకు ప్రభుత్వం అందించే ఉచిత కళ్ల జోల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ సిపి కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, డీఎల్‌పిఎ చైర్మన్ బంగారునాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, గూడెం సొసైటీ చైర్మన్ రెడ్డి మురళీధరరావు, మాజీ ఎంపిపి అట్టాడ రామకృష్ణ, ఎంపిటిసి ప్రతినిధి అట్టాడ అప్పలరాజు, అట్టాడ లక్ష్మనాయుడు, ఎంపిడిఒ కల్యాణి, వైద్యాధికారులు డాక్టర్ షర్మిల, ఇతర మండల అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెన్నై వెళ్ళి పెన్షన్ అందించిన ఏపి వాలంటీర్

**వేపాడ, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



అంగవైకల్యాన్ని సైతం లెక్క చేయకుండా విజయనగరం జిల్లాకు చెందిన వాలంటీరు, చెన్నైలో అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితునికి రాష్ట్రందాటి వెళ్ళి తలసేమియా పెన్షన్ అందజేసి తన మానవత్వానిన సేవా దక్పథాన్ని చాటుకున్నాడు. వేపాడ మండలం నీలకంఠరాజపురం గ్రామానికి చెందిన కరక శివశంకర్‌ప్రసాద్ (15) తలసేమియా వ్యాధితో బాధపడుతూ చెన్నైలో చికితస పొందుతున్నాడు. అయితే నిరుపేదవాడైన ప్రసాద్ కుటుంబీకులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ సద్వినియోగం చేసకుంటారనే ఉద్దేశంతో ఈ నెల పెన్షన్ ఇవ్వడానికి తన సొంత ఖర్చులతో చెన్నైలో గల రిలా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న ఆ వ్యక్తికి బుధవారం పది వేల రూపాయలు అందేజేసినట్లు గ్రామ వాలంటీర్ వంటాకు నాయుడు విలేకర్లకు తెలిపారు. ఈ విషయానిన తెలుసుకున్న గ్రామస్తులు వాలంటీర్ అంగవైకల్యుడైనప్పటికీ మానవతా దృక్పదాన్ని చాటుకున్నాడని నాయుడును అబినందిస్తు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# జెఎఎస్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన డిఐఒ టి.జగన్మోహనరావు

**పార్వతీపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దనే జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ఆరోగ్య పర్యవేక్షణ చేయడం ద్వారా ప్రజలకు మరింత ఆరోగ్య భద్రత కలుగుతుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన నిడగట్లు గ్రామంలో జెఎఎస్ కార్యక్రమాన్ని ఎంపిడిఒ కృష్ణమహేష్ రెడ్డి, జెఎఎస్ నోడల్ అధికారి డాక్టర్ ఎం.వినోద్‌లతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్ కౌంటర్, స్పాట్ సర్వే విభాగం వైద్యులు తనిఖీ విభాగం, ల్యాబ్ పరీక్షలు, ఫార్మసీ కౌంటర్లను పరిశీలించారు. నిర్దేశించిన మార్గదర్శకాలు ద్వారా ఇక్కడ ప్రజలకు వైద్య సేవలు ఒక క్రమ పద్ధతలో ఏ మేరకు అందుతున్నవీ పరిశీలించారు. ఎంత మందికి టోకెన్లు అందజేశారు. నిర్వహించిన పరీక్షలు, నమోదు చేసి రోగుల వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. ఆరోగ్యశ్రీ యాప్‌ను అందరికీ డౌన్‌లోడ్ చేయించి ప్రయోజనాలను వివరించాలన్నారు. మందులు వినియోగించు విధానాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలనానరు. అక్కడ ప్రజలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. కంటి వైద్య శిబిరంలో ఎంతమందికి తనిఖీలు చేశారు. కళ్లజోళ్లు వివరాలపై ఆరా తీశారు. అంగన్వాడీ స్టాల్స్‌ను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన పౌష్టికాహారం గురించి ఎంత మంది గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారని అడిగారు. ఆరోగ్యశ్రీ ద్వారా రిఫర్ చేయబడిన రోగులకు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజలందరూ తమ ఆరోగ్య సమస్యల్ని తెలియజేసి, పూర్తిస్థాయిలో వైద్యం పొందేందుకు జెఎఎస్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాథనిక సర్పంచ్ రాయిపల్లి ఆరుద్ర, వైస్ ఎంపిపి తోడబండి సూర్యనారాయణ, వైద్యాధికారి డాక్టర్ రాధాకాంత్, ఏఒ ఎమ్మెల్సీ ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ తిరుపతి, ఎంఈఒ సూరిదేముడు, వైద్యులు, స్పెషలిస్టు వైద్యులు, వైద్య సిబ్బంది సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఫర్ ద పీపుల్ సేవలు అబినందనీయం





**కొత్తవలస, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో తుమ్మికాపల్లి గ్రామంలో వినాయక్‌నగర్‌లో ఫర్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విశ్వనాథ హరికుమార్ ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసి అడషనల్ కమీషనర్ విశ్వనాథ్ సన్యాసిరావు, ఎం.వి.జి ఎంటర్‌ప్రైజెస్ ప్రొపైటర్ మురళీ వెంకట గణేష్, బారత్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర కడారి రాజు, బెహరా హాస్పటల్స్ మార్కెటింగ్ మేనేజర్ ఎం.మధుబాబు, హెర్బల్ లైఫ్ డాక్టర్ పి.కిరణ్‌కుమార్ విచ్చేశారు. వేడుకల్లో 40 మంది ఒంటరి వృద్దులకు 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ, వస్త్ర దానం 500 మందికి అన్నదానం, 500 మందికి ఉచిత వైద్యశిబిరం, హెర్బల్ లైఫ్ వారితో ఉచిత వైద్యం నిర్వహించారు. ముఖ్యమంత్రి అడిషనల్ కమీషనర్ విశ్వనాథ సన్యాసిరావు మాట్లాడుతూ ఈ రోజుల్లో కన్న తల్లిదండ్రులను చూసుకోవడానికి చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అలాంటిది ఈ ఫర్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్టు 40 మంది వృద్దులకు ప్రతి నెల ఇలా ఇవడం చాలా గొప్ప విషయమన్నారు. అదేవిధంగా ప్రతి యువత ఎలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోవాలని అన్నారు. ఈ ఫర్ ది పీపుల్ అనేది ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని మాటలతో కొనియాడారు. చైర్మన్ హరికుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన అందరికీ కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. వచ్చిన ముఖ్య అతిథులందరికీ కూడా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. చాలా మంది వృద్దులు ట్రస్టులో చేరాల్సి ఉందని కానీ ఈ సేవ చేయాంటే ట్రస్టు సభ్యులు చేరాలని ప్రతి ఒక్కరూ ఇదోకో బాద్యత అనుకోని ట్రస్టులో చేరి సహాయసహకారాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ సంతోష్‌కుమార, సెక్రటరీ రంగుడు ప్రవీణ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ రవి, ట్రెజరర్ శ్రావణ్‌కుమార్, నారా లోకేష్ యోజన అనకాపల్లి అధ్యక్షుడు లక్ష్మణ్, ట్రస్టు సభ్యులు రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ రమణ, నగేష, గణేష్, దర్మ, ఈశ్వరరావు, గోవిందరావు, ప్రసాద్, జగదీష్, రాజు, హరీష్ బారత్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న వైద్య సురక్ష కార్యక్రమం

**రామభద్రపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

రామభద్రపురం సచివాలయం 3 పరిధిలో జగనన్న వైద్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ, ఎమ్మార్వో, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తట్టికోట వీధిలో అన్నదానం

**సాలూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



పట్టణంలో తట్టికోట వీధిలో వినాయక చవితి గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బుధవారం కమిటీ సభ్యులు అన్నదాన ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల్లో ప్రజలు వచ్చి గణపతి అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఎక్కడా ఏ అసౌకర్యం కలగకుండా సుమారు ఎనిమిది వందల మందికి అననదాన ప్రసాదం పంపిణీ చేశామని యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులపా అప్పారావు, ఆర్.చరణ్, బి.మణి, ఎస్.శంకర్, టి. నాని, సాంబశివరావు, బొత్స అశోక్, పులపా సంతోషి, వి.సత్యసూర్యకళ, ఎస్.కీర్తి, ఎ.దేవి ఇంకా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

# అట్టహాసంగా కాష్వి హాస్పిటల్ ప్రారంభోత్సవం

## పలువురు ప్రముఖుల హాజరు

**విజయనగరం, అక్టోబరు 4 ప్రభాతవార్త**



విజయనగరంలో కాష్వి హాస్పిటల్స్ ప్రారంభోత్సవం బుధవారం అట్టహాసంగా జరిగింది. ప్రముఖ ఎముకల వ్యాధి నిపుణుడు డాక్టర్ ప్రవీణ్‌కుమార్ (నాయుడు), డాక్టర్ చంద్రకళ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై వివిధ విభాగాలను లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, ఎంఎల్ఎలు బడ్డుకొండ అప్పలనాయుడు, శంబంగి చినఅప్పలనాయుడు, మాజీ ఎంఎల్ఎ కోళ్ల లలితకుమారి, పతివాడ నారాయణస్వామినాయుడు, మాజీ ఎంఎల్‌సి ద్వారపురెడ్డి జగదీష్, టిడిపి నాయకులు కర్రోతు బంగార్రాజు, కర్రోతు సత్యనారాయణ, కర్రోతు వెంకటనరసింగరావు, కె.త్రిమూర్తుల రాజు, టిడిపి జిల్లా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, డెంకాడ ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి నాయకులు మహంతి చిన్నంనాయుడు, కడగల ఆనంద్‌కుమార్, పతివాడ తమ్మినాయుడు, బిజెపి నాయకుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, డాక్టర్ వై.నాగేశ్వరరావు, జిల్లా ఎస్‌పి దీపికా ఎం.పాటిల్ తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి వేదిక గ్రామ సభ

**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**





గ్రామంలోని సమస్యల పరిష్కారానికి గ్రామ సభ ఒక వేదికని గుమ్మలక్ష్మీపురం గ్రామ సర్పంచ్ బొత్తాడ గౌరి శంకరరావు అన్నారు. బుధవారం స్థానిక గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ గౌరీ శంకర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గ్రామాల్లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ఈ సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం సేవలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకే చేరబోతున్నాయన్నారు. ఈ గొప్ప వ్యవస్థను స్థాపించిన ఘనత జగన్ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇందులో ప్రదానంగా విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాముఖ్యతనిచ్చిందన్నారు. ఇన్ని ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన జగన్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మండ ఉపాధ్యక్షుడు నిమ్మక శేఖర్ హారు కాగా, ఏపి బి.సి కార్పొరేషన్ రజక సంఘం అధ్యక్షుడు జి.గిరిబాబు, గ్రామ ఉప సర్పంచ్ కిశోర్, స్థానిక వర్తక సంఘం అధ్యక్షుడు కె.విష్ణు ప్రసాద్, విఆర్ఒ హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి కిశోర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంగుబూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ఏర్పాటు

**లక్కవరపుకోట, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

మండలంలోని గంగుబూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ క్యాంపును గ్రామ సర్పంచ్ ప్రసాద్ ప్రారంభించగా ఎంపిడిఒ రూపేష్ పర్యవేక్షించారు. ఈ మెడికల్ క్యాంపులో ఎల్.కోట పిహెచ్‌సి నుంచి డాక్టర్ మురళి కృష్ణతో పాటు ముగ్గురు స్పెషలిస్టు డాక్టర్లు పాల్గొని రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కంటి పరీక్షలు అప్తమాలజిస్టు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ యడ్ల కిశోర్, ఏవోపి ఆర్.డి జ్ఞానేశ్వరరావు వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టర్ మౌళికి మీకై మేము సంస్థ పది వేలు వితరణ

**సాలూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



సాలూరు పట్టణానికి చెందిన బర్లి మౌళి అనే యవకుడు ఈ మధ్య జరిగిన అంతర్జాతీయ పవర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రెండవ స్థానంలో విజయం సాధించి ఎన్నో ప్రశంసలు పొంది ఎంతో పేరు తెచ్చుకున్న వారి కుటుంబం ఆర్థికంగా స్థోమత అంతంత మాత్రం ఉండటం వల్ల ఇతర దేశాలకు వెళ్ళి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొలేని పరిస్థితి నెలకొని ఉంది. ఆ విషయం తెలుసుకున్న మీకై మేము వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఇప్పిలి దిలీప్‌కుమార్ ఇంకా సభ్యులు బుదవారం ఉదయం తమ వంతుగా పది వేలు చెక్కు మౌళి కుటుంబ సభ్యులకు అందించారు. అంతేకాకుండా పట్టణ ప్రజలు, ఇతర స్వచ్ఛంద సంస్థ కూడా ముందుకు వచ్చి వారికి ఆర్థిక సహయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహించాలని ఈ సందర్భంగా దిలీప్ కోరారు. జగదీష్, సాయి, లక్ష్మి, బార్గవ్, రవి నాగార్జున, సంతు, శంకర్ పాల్గొన్నారు.

# మహాకవి గురజాడకు జిల్లా పరిషత్ ఘన నివాళి

## జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం

**విజయనగరం అర్బన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



గురజాడ అప్పారావు నివసించిన గృహం సాహితీ దేవాలయం ఇక్కడ అక్షరాలు విప్లవాలు సృష్టించాయి. ఆయన పదాలు దురాచారాలపై కథం తొక్కారు. మనగడ్డకి ఇంతటి ఖ్యాతిని సముపార్జించిన అంతటి మహాకవికి నివాళులర్పిస్తూ గురజాడ స్మారక భవన నిర్వహణకు నెలకు రూ. పది వేలు చొప్పున కేటాయిస్తూ తీర్మానం చేస్తున్నాం అని జిల్లా పరిషత్ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ప్రకటించగా హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. మరో మాటకు తావులేకుండా యావత్ జడ్పీ సభ్యులంతా చప్పట్లతో తీర్మానాన్ని ఆమోదించారు. గురజాడ పేరు చిరస్థాయిగా నిలిచిపోయేందుకు మరిన్ని కార్యక్రమాలను చేపడతామని ఆయన అన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ గురజాడ గొప్పదనాన్ని కొనియాడారు. గురజాడ విరచిత కన్యాశుల్కం, ఎప్పటికీ నిత్యనూతనమని అన్నారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటి మనసులోయ్ అనే సూక్తులు ప్రంచానికి ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్ తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలు పరిధిలోకి తీసుకున్న చర్యలను జడ్పీ సీఈఓ కె.రాజ్‌కుమార్ వివరించారు. గరుగుబిల్లి, బలిజిపేట మండలాలను పార్వతీపురం విద్యుత్ సబ్‌డివిజన్‌లో చేర్చినట్లు తెలిపారు. విజయనగరం మండలంలో మరో పిహెచ్‌సి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. వాలంటీర్ల జీతాల సమస్యతో పాటు పలు ఇతర సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. అనంతరం గృహనిర్మాణం, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ పనులు, డిఆర్‌డిఎ, విద్య, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమం తదితర పనులపై చర్చించారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర అవనాపు భావన, వివిధ కారొపరేషన్ల చైర్మన్లు ఉమ్మడి జిల్లా జడ్పీటీసీలు, ఎంపిపిలు, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

# తప్పుడు దరఖాస్తులపై అప్రమత్తంగా ఉండాలి

**విజయనగరం అర్బన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



ఓటు నమోదు తొలగింపు ప్ర క్రియలో భాగంగా కొంత మంది తప్పుడు దరకాస్తులు సమర్పించే అవకాశం ఉందని, అలాంటి వారిపై అధికారులు, కిందిస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి హెచ్చరించారు. రాజకీయ, వ్యక్తిగత కారణాలతో కొంతమంది ఉద్దేశ పూర్వకంగా వేరే వ్యక్తుల ఓట్లను తొలగించాలని దరఖాస్తులు సమర్పిస్తున్న సంఘటనలు ఇటీవల ఒక జిల్లాలో చోటు చేసుకున్నాయని గురుత చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇలాంటివి విజయనగరం జిల్లాలో చోటు చేసుకోకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫారం 7 దరఖాస్తులను ఒకటికి రెండుసార్లు పరిశీలించి చర్యలు తీసకోవాలన్నారు. ఈ విషయంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లయితే కఠినమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేవంలో ఆమె పలు అంశాలను సమీక్షించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.ఇ అనిత, విజయనగరం ఆర్డీఒ ఎం.సూర్యకళ, ప్రత్యేక ఉప కలెక్టర్లు సుందర్శనదొర, వెంకటేశ్వరరావు, పద్మలత, ఎస్.ఎస్.వో నూకరాజు, ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

5-10Pg 9cheli :Layout 1 1/1/02 6:00 AM Page 1



# ఇళ్లకు పచ్చదనం అద్దుతోంది !



ఆమె అందమైన భవనాలు నిర్మించే ఆర్కిటెక్ట్. కానీ తన పని పర్యావరణ హితంగా ఉండాలని భావించింది. అందుకే ప్రకృతికి హానిచేయని పద్ధతుల్లో భవనాలు నిర్మించడమే కాదు అటువంటి కట్టడాలను ప్రచారం చేస్తోంది. తనే బెంగళూరుకు చెందిన మేధ ప్రియ. ఆ విశేషాలేంటో తెలుసుకుందాం...

'2013లో బంగ్లాదేశ్‌లో 'రానా ప్లాజా' అనే ఎనిమిది అంతస్థుల భవనం కూలి వెయ్యి మందికి పైగా మరణించారు. చాలామంది గాయపడ్డారు. భవన నిర్మాణంలో ఉపయోగించిన సరకు నాణ్యమైనది కాకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగింది. ఆ సంఘటన నన్నెంతో కలచివేసింది. అప్పుడే నా ఇంటర్మీడియట్ అయిపోయింది. నిర్మాణదారుల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యమే కారణమని తెలుసుకున్నా. దాంతో ప్రజలు ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవించడానికి వీలయ్యే మంచి ఆవాసాలను నిర్మించాలని నిర్ణయించుకున్నా' అంటారు మేధ.

**కాప్ ప్రతినిధిగా..** ఆ ఘటన ఆమెను ఆర్కిటెక్ట్ అయ్యేలా చేసింది. ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్‌లో మాస్టర్స్ చేస్తోంది. ప్రకృతికి, మనుషులకు మధ్య సంబంధం మరింత పెరగాలంటుంది మేధ. ఆ ఉద్దేశంతోనే పర్యావరణహిత నిర్మాణాలపై అవగాహన కలిగిస్తోంది. నిర్మాణాలు జరిగేప్పుడు కాలుష్యానికి దారితీస్తాయి. పర్యావరణంపైనా ప్రతికూల ప్రభావం ఎక్కువ ఎంచుకునే గాజు వస్తువుల నుంచి గోడలు, టైల్స్ వరకు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కాలుష్యాన్ని తగ్గించొచ్చు. ఒక ఇంటికి అవసరమయ్యే విద్యుత్తును సోలార్ లేదా ఇతర పర్యావరణ హిత మార్గాల ద్వారా సృష్టించుకోవచ్చు. అందులో వాడుకునే నీళ్లను కూడా రీసైకిల్ చేసి మళ్లీ వినియోగించుకోవచ్చు. కానీ ఇవన్నీ అంత తేలిక కాదు.. అలాగని అసాధ్యమూ కాదు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన భవనాలను కూడా కొన్ని మార్పులు చేసి పర్యావరణహితంగా మార్చవచ్చు అనే మేధ. తను రూపొందించే భవనాలకు కూడా కొన్ని మార్పులు చేసి పర్యావరణహితంగా మార్చవచ్చు అనే మేధ.. తను రూపొందించే భవనాలకు ఈ పద్ధతులను అనుసరించడమే కాదు తోటి ఆర్కిటెక్ట్‌లకూ అవగాహన



కల్పిస్తున్నారు. విమెన్ క్లైమెట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఉన్న ఈమె కాప్-26లో దేశ ప్రతినిధుల్లో ఒకరిగా వ్యవహరించారు. ఎబిసి అనే ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించి.. పాఠశాలలు, కాలేజీలలో సుస్థిర జీవనానికి సంబంధించిన వర్క్‌షాపులను నిర్వహిస్తున్నారు. 'విద్య చాలా శక్తిమంతమైనదని నమ్ముతాన్నేను. విద్యార్థులు, యువత సుస్థిర జీవన విధానాల గురించి కచ్చితంగా తెలుసుకోవాలి. అందుకే ఈ ప్రయత్నం అంటారీమె. ❑

# వర్షాకాలంలో చర్మం ఆరోగ్యం కోసం ..



ఈ కాలం జిడ్డు చర్మం గలవారి సమస్య మరింత పెరుగుతుం టుంది. అలాగే, ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా పెరిగే అవకాశం ఉంది. డీ హైడ్రేట్ అయి చర్మం నిజంగా మారే అవ కాశం ఉంది. ఈ సమస్య లకు విరుగుడుగా..

- జిడ్డు, మలినాలను తొలగించడానికి క్లెన్సర్‌ను ఉపయోగించాలి. దీనివల్ల మృతకణాలు సులువుగా తొలగిపోతాయి.
- సహజసిద్ధమైన క్లెన్సర్ కావాలనుకుంటే ఇందుకు ఓట్ మీల్, చక్కెర లేదా పండ్ల గుజ్జును వాడుకోవచ్చు.
- చర్మం పొడిగా మారితే బాదం నూనె లేదా మాయిశ్చరైజర్‌ని ఉపయోగించాలి. రోజూ పది గ్లాసుల నీళ్లు తాగాలి.
- ఫంగల్ ఇన్ఫెక్షన్లను నివారించడానికి వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలి. తేమ ఉండే చోట ఫంగల్ పౌడర్లు, క్రీములను ఉపయోగించాలి.
- చర్మం తాజాగా ఉండాలంటే మీ ఆహారంలో వివిధ రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రొటీన్లను చేర్చాలి.
- ఒత్తిడిని ఎదుర్కోవడానికి, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇవి దోహదపడతాయి.
- వేప, తులసి, పసుపు, కలబంద వంటి వాటిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి.
- వీటిని చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచు కోవడానికి పై పూతలుగా వాడితే ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడతాయి. ❑

# మగువల్ని మెప్పించే నల్లపూసలు











వైవాహిక బంధానికి సూచికగా, సంప్రదాయానికి ప్రతీకగా వేసుకునే నల్లపూసల్ని స్టైల్ స్టేట్‌మెంట్‌గా భావించే వారి సంఖ్య పెరుగుతుంది. పండుగలు మగువల్ని మెప్పించడానికే వచ్చేశాయి మంగళసూత్రాల్ని పోలిన బ్లాక్‌బీడ్స్ డిజైన్లు. కుందన్లు, డైమండ్స్, పచ్చలు, అమెరికన్ డైమండ్స్ వంటి వాటిని పొదిగిన ఇవి ధరించినవారి ముఖారవిందాన్ని మెరిపించేయడం ఖాయం.













# నిద్ర మధ్యలో ఆకలేస్తుందా..

తిని నిద్రపోయినా అర్ధరాత్రి కొందరికి తిరిగి ఆకలేస్తుంది. ఇది నిద్రకు ఆటంకాన్ని కలిగిస్తుంది. ఆ సమయంలో తినడం వల రక్తంలో చక్కెర స్థాయులా పెరుగుతాయి. ఇది పలురకాల అనారోగ్యాలకు దారి తీయొచ్చంటున్నారు నిపుణులు. కాబట్టి..

- మధ్య రాత్రి ఆకలికి పగటిపూట పోషకాహారం తీసుకోకపోవడం కారణం కావొచ్చు. నిద్రకు ముందు జంక్ ఫుడ్ తీసుకొన్నా పొట్ట నిండదు. దీంతో తిరిగి ఆకలి వేస్తుంది. పోషక విలువలున్న ఆహారాన్ని చేర్చుకుంటే ఈ సమస్యకు దూరంగా ఉండొచ్చు.
- నచ్చని భోజనం తిన్నప్పుడు కూడా ఇలాంటి భావనే వస్తుంది. అందుకే తీసుకున్న ఆహారంలో 80 శాతం వరకు పోషకాలుండి. 20 శాతం ఇష్టమైన వంటకం జత చేస్తే చాలు. పొట్ట నిండిన భావన కలిగి హాయిగా నిద్రపడుతుంది. అలాగని రాత్రిపూట అతిగా తినకుండా మిత భోజనం చేస్తేనే మంచిది.
- నిత్యం



వ్యాయామాలు చేస్తే కండరాలకు పూర్తిగా అలసట కలుగుతుంది. ఇది రాత్రి పూట కంటినిండా నిద్ర పట్టడానికి దోహదపడుతుంది. ❑

# ఆనపకాయ పూరీలు ..



**కావలసినవి :** అనపకాయ-1 (తొక్క తీసేసి.. గింజలు తొలగించి.. ముక్కలను మెత్తగా ఉడికించి, కాస్త చల్లారాక మిక్సీ పట్టుకోవాలి) గోధుమపిండి - 3 కప్పులు, గోరువెచ్చని నీళ్లు-సరిపడా. మైదాపిండి-1 టేబుల్ స్పూన్, జీలకర్ర, వాము-అరటీ స్పూన్ చొప్పున (చ్చాబిచ్చా మిక్సీ చేసుకోవాలి) కొత్తిమీర తురుము-1 టేబుల్ స్పూన్లు, ఎండుమిర్చి పొడి-1 టీస్పూన్ 'ఎండు మిరపకాయలను కచ్చాబిచ్చాగా మిక్సీ పట్టాలి) పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా.

**తయారీ విధానమిలా :** ముందుగా ఒక బౌల్ తీసుకుని.. అందులో అనపకాయ గుజ్జు, గోధుమ పిండి, మైదాపిండి, కొత్తిమీర తురుము, ఎండుమిర్చి పొడి, జీలకర్ర, వాము మిశ్రమం, ఉప్పు, పసుపు, అరటీ స్పూన్ నూనె వేసుకుని, సరిపడా గోరువెచ్చని నీళ్లతో మెత్తగా ముద్దలా చేసుకోవాలి. 20 నిమిషాలు పక్కన పెట్టుకుని.. నూనె అద్దె చేసుకుంటూ చిన్ని చిన్న పూరీల్లా సిద్ధం చేసుకోవాలి. తర్వాత కళాయిలో నూనె కాగనిచ్చి.. పూరీలను వేయించాలి. ❑

# మానసిక చికిత్స చేయించండి !




డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు


**ప్రశ్న:** మా అమ్మాయి అప్పుడప్పుడు చెప్పకుండా ఇల్లు విడిచి వెళ్ళి పోతుంది. ఊరంతా వెదికితే పార్కులోనో గుడివద్దో కనిపిస్తుంది. ఎందుకు ఇలా చేశావని మందలిస్తే సరైన సమాధానం చెప్పదు. ఇలా చేశావని మందలిస్తే సరైన సమాధానం చెప్పదు. తనకే తెలియకుండా ఇలా చేస్తున్నానని అంటుంది. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నది. తాను డాక్టర్ కావాలన్న లక్ష్యంతో బైపిసి గ్రూపు తీసుకున్నది. ఇప్పుడు ఆమె వయస్సు 17 సంవత్సరాలు. ఈ వయస్సులో అలా వెళ్లి పోవడం ఏమిటో అర్థం కావడం లేదు. మొదటి సంవత్సరం రెండు పేపర్లలో ఫెయిలయ్యింది. గత ఆరు నెలల నుంచి అన్నం సరిగా తినడం లేదు. రెండు మూడు కిలోలల బరువు తగ్గింది. మేము ఏమి అడిగినా సరిగా సమాధానం చెప్పదు. బయటివారు ఎవరైనా ఇంటికి వస్తే వారితో రకరకాల వితండ వాదం చేస్తుంది. చదువు వల్ల ఒత్తిడికి గురవుతుండవచ్చని భావించి గ్రూపు మార్చుకోమని చెప్పాము. చదివి ఆపై ఎంబిఎ లేదా మరేదైనా పి.జి చేయవచ్చని వివరించాము. అయినా తనకు ఒత్తిడి ఏమీ లేదని, డాక్టర్ కావడమే లక్ష్యం అంటుంది. ఇలా, చదివితే మెరిట్‌పై మెడిసిన్‌లో సీటురావడం కష్టమని చెపితే డొనేషన్ కట్టి, చదివించమంటుంది మా అత్తగారు కూడా దాదాపు ఇలాగే ప్రవర్తిస్తుంది. ఆమెకు ఇప్పుడు 70 ఏళ్ళు. రోజంతా పూజలు చేస్తూ ఉంటుంది. దేవుడి గది రోజుకు ఏడుసార్లు శుభ్రం చేస్తుంది. చాలా నిదానంగా అన్నం తింటుంది. దుమ్ము, ధూళి కనిపిస్తే చాలా చిరాకు ప్రదర్శిస్తుంది. మా అమ్మాయికి కూడా ఆమె నాన్నమ్మ లక్షణాలు వచ్చాయని అనిపిస్తోంది. ఆమె కూడ తరచు భర్తపై అలిగి పుట్టింటికి వెళిపోయేదని మా మామగారు చెప్పేవారు. ఆయన ఐదేళ్ళ క్రితం చనిపోయారు. మా వారు స్కూలు టీచరు అయినా అమ్మాయి గూర్చి చెపితే పెద్దగా పట్టించుకోరు. మరీ నేను అడిగితే చదివితే చదివిద్దాం, ఫెయిలయితే పెళ్లి చేద్దాం అంటారు. అమ్మాయి చేష్టల వల్ల నేను చాల ఒత్తిడికి గురవుతున్నాను. పెళ్లయిన తర్వాత ఇలాగే చేస్తే తల్లి పెంపకం బాగాలేదని ఆమె అత్తవారు నన్నేఅంటారు.



డాక్టరుకు చూపిస్తే ఆయన అన్ని పరీక్షలు చేశారు. ఆకలి పెరిగేందుకు నీరసం తగ్గేందుకు మందులు ఇచ్చారు. ఆమె ఏదో మానసిక సమస్యతో బాధపడుతున్నదని. సైకియాట్రిస్టుకు చూపమని సలహాఇచ్చారు. అయితే నా స్నేహితురాలు ఒకామె సైకియాట్రిస్టుకంటే సైకాలజిస్టుకు చూపడం మేలని చెప్పింది. సైకాలజి స్టులు అయితే మాటలతో తగ్గిస్తారని సైకియాట్రిస్టు మత్తు మందులు ఇస్తారని చెప్పింది. కాబట్టి మా అమ్మాయిని ఎవరికి చూపించాలి, ఎలా మార్చాలో తెలియజేయండి. **- ఒక సోదరి, కర్నూలు.**

**జవాబు:** అమ్మా, మీ సమస్య అర్థం అయ్యింది. మీ అమ్మాయి మానసికి రుగ్మతలతో బాధపడుతున్నట్టు భావించాలి. అసహజంగా ప్రవర్తిస్తున్నా, విపరీత ధోరణి ప్రదర్శిస్తున్నా, మానసిక సమస్య ఉన్నట్లు భావించాలి. మీ అమ్మాయిలో మానసిక సమస్య, హార్మోన్ల అసమతుల్యత ఉండే అవకాశాలు ఉన్నాయి. దీని వల్ల చదువులో వెనుకబడు తుడవచ్చు. అయితే ఆ సమస్యనుంచి బయటపడటం తెలియక ఒత్తిడికి గురవుతుండ వచ్చు. అయితే నిపుణుల సమక్షంలో పరీక్షలు చేస్తే తప్ప అసలు సమస్యను గుర్తించడం కష్టం. డాక్టరు తాత్కాలిక చికిత్సగా ఆకలి వేయడానికి నీరసం తగ్గడానికి మందులు ఇచ్చారు. అయితే ఆ సమస్యలకు మూలమైన మానసిక సమస్యలు పరీక్షలు చేస్తే కాని తెలియవు. కాబట్టి ముందు సైకియాట్రిస్టుకు చూపండి ఆయన అన్ని పరీక్షలు చేసి రోగనిర్ధారణ చేసి తగిన మందులు ఇస్తారు. మీ స్నేహితురాలు చెప్పినట్టు సైకియాట్రిస్టులు ఇచ్చేవి మత్తు మాత్రలు లేక నిద్ర మాత్రలు కాదు. రుగ్మతను బట్టి తగిన మందులు ఇస్తారు. అందులో కొన్ని మత్తును కలిగించవచ్చు. అంతమాత్రాన అన్నింటిని మత్తు మందులు అనడం సరికాదు. సహజంగా జలుబు, దగ్గు తగ్గడానికి ఇచ్చే మందులు కూడమత్తును కలిగిస్తాయి. కొంత మంది యువకులు మత్తు మందులకు బానిసలు అయిన వారు ప్రత్యామ్నాయంగా దగ్గు మందులను వాడుతున్నారు. దెబ్బలు తగిలినప్పుడు డాక్టర్లు కుట్లువేయడానికి లోకల్ అనస్థీషియా మందులు వాడుతారు. అలాగే పంటి డాక్టర్లు పంటి చికిత్సలప్పుడు లోకల్ అనస్థీషియా వాడుతారు. అంటే ఆ ప్రాంతంలో మాత్రమే మత్తు కలిగిస్తాయని అర్థం. కాబట్టి మత్తు కలిగించేవి అన్ని హానికరం అన్నడం సరికాదు. ఇక మీ అత్తగారు అబ్జెసివ్ కంపల్సివ్ డిజార్డర్‌తో బాధపడుతున్నారని చికిత్స చేయించడం మంచిది. మీ అత్తగారి గుణాలుకూడ మీ అమ్మాయికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే కొన్ని కనిపిస్తున్నాయి. కొన్ని సమస్యలు జన్యువుల ద్వారా వస్తే కొన్ని అనుకరణ వల్ల అలవాట అవుతాయి. అయితే ఈసమస్యలకు చికిత్స అవసరంసైకియాట్రిస్టు సలహా మేరకు సైకాలజిస్టును కలసి కౌన్సెలింగ్ చేయిస్తే మరింత ప్రయోజనం ఉంటుంది. అయితే మందులకు మాటలు ప్రత్యామ్నాయల కాదని గుర్తించండి. ❑

వ్యథ

# దర్శనం- నిదర్శనం

ఆధ్యాత్మికం

**సాయిబాబాను** దర్శించాలంటే పూర్వజన్మ సుకృతము ఉండాలి. ఆ మాటనే సాయి పలికే వారు భక్తులతో. అందరూ సాయిని షిరిడీ చేరి దర్శించలేరు. భక్తులలో ఉండవలసింది సాయిని దర్శిద్దామనే తపనే. అది హృదయాన్ని, మనసును కలవరపరచేటంత వ్యాకులంగా ఉండాలి. అలా ఉంటేనే గాని భగవత్ సాక్షాత్కారం కలగదని శ్రీ రామకృష్ణ పరమహంస అనేవారు కూడా! శ్రీధర్ నారాయణ్ ఖర్కర్ సాయిబాబా సశరీరులుగా ఉండగా దర్శించలేదు. ఆయన సాయి బాబా మహాసమాధి అనంతరం సాయి భక్తుడయ్యాడు. ఇక ఆయనకు కొదవేమున్నది? సాయిబాబా తనపైన, తన కుటుంబంపైనా చూపిన కరుణకు అంతేలేదని ఆయనే స్వయంగా తెలిపారు. ఆయన రెండవ కుమారుడు గోవింద్. తండ్రి ద్వారా సాయి లీలలను విన్నాడు. దర్శించేందుకు సాయి మహాసమాధి చెందాడాయే. అతడు షిరిడీని సందర్శించాలని, సమాధి మందిరాన్ని చూడాలని, ద్వారకామాయిని వీక్షించాలని ఎంతో తపన పడిపోయేవాడు. అయితే ఒకసారి అతడు తన కుటుంబంతో పరిచయం ఉన్న సాయి భక్తుల కుటుంబంతో షరిడీని దర్శించాడు. అది 1934 శ్రీరామనవమి. అంటే మార్చి 24 గోవిందుడు ద్వారకామాయిని దర్శించాడు. అక్కడే తైలవర్ణంలో ఉన్న సాయి చిత్రాన్ని కూడా దర్శించాడు. తన హృదయంలోనికి చొచ్చుకు పోయేటట్లున్న సాయి చూపులకు పరవశించి



పోయాడు. అమితమైన ఆనందం పొందాడు. కన్నులు మూసుకున్నాడు అప్పుడు వచ్చావా అనే ఆప్యాయమైన పలకరింపు వినిపించింది. కనులు తెరచి చూచాడు. చుట్టూ ఎవరూ లేరు. తానొక్కడే సాయి చిత్రం వల్ల ఉన్నాడు. అది సాయి పలకరింపే సందేహం లేదనుకున్నాడు. సాయిని తైల వర్ణ చిత్రంలో దర్శించాడు. మరు క్షణమే నేను ఉన్నాను అనే నిరద్శనం పొందాడు. ఇది ఒక జీవిత కాలానికి సరిపడే ఆనంద అనుభవం, గోవిందునకు మార్చి 24న కల్గిన అనుభవం మనకు కూడ లభింపచేయమని సాయిని మనారా వేడుకుందాం! నాడు సశరీరులుగా బాబా మన ముందు నడయాడాడు. నేడు చిత్రపటాల, విగ్రహాల రూపాలలో మన ముందు సంచరించుచు మనను ఆశీర్వదిస్తున్నాడు. తెలుకుంటే సత్యమింతే నయా !

- యం.పి.సాయినాథ్

## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

ఇచ్ఛాపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా పెద్దపీట వేసారని నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. మశాఖపురంలో 7.50లక్షల రూపాయల ఉపాధిహామీ ఐసిడిఎస్ నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. లొద్దపుట్టి పంచాయతీ జగన్నాథపురంలో 4.50లక్షల రూపాయలతో జిల్లా పరిషత్, మండల పరిషత్ సంయుక్త నిధులతో నిర్మించిన విశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు. లొద్దపుట్టిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి నర్తు రామారావు, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, చాట్ల తులసీదాస్‌రెడ్డి, పిలక దేవరాజు, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, కారంగి మోహనరావు, రంగాల జాని, కాళ్ల సత్యరాజు యాదవ్, ఉప్పాడ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిలే దీక్షలో బెంతొరియా కులస్తులు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన 22వ రోజు నిరాహారదీక్షలో బెంతొరియా కులస్తులు పాల్గొన్నారు. యువజన కార్యదర్శి అశోక్ బిసాయి, బలరాం జెన్నా, మురళీబిసాయి, దుర్యోధన, మహేష్ జెన్నా, అర్జున్‌సాహు, మజ్జి శివ, శ్రీరాంబిసాయి, అభిమన్యు బిసాయి, ఉప్పాడ ఉమాపతిరెడ్డి, నారాయణ బెహరా, ఉప్పాడ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఆమదాలవలస, అక్టోబర్ 4 ప్రభాతవార్త



పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలో పొన్నాంపేట గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీ, బాలింతలకు ప్రభుత్వం నుంచి పౌష్టికాహారం నిరంతరం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. నిత్యం పౌష్టికాహారం తినడం వలన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉండవని అన్నారు. ప్రభుత్వం నుంచి ప్రతి నెలా బాలింతలు, గర్భిణీలకు ఇంటి వద్దకే ఆహారాన్ని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. కేంద్రాల ద్వారా వచ్చే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లా ఉష, ఎంపీటీసీ కొల్లి యమున, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, తహశీల్దార్ గణపతిరావు, అంగన్వాడీ సూపర్‌వైజర్ వై.లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి పి.రమణమ్మ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పథకం ప్రకారమే చంద్రబాబు అరెస్ట్ : టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కూన

ఆమదాలవలస, అక్టోబర్ 4 ప్రభాతవార్త



పథకం ప్రకారమే చంద్రబాబును అరెస్ట్ చేశారని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. సోమవారం టీడీపీ కార్యాలయం ఎదుట నిర్వహించిన రిలే నిరాహారదీక్షలో నియోజకవర్గ కార్యకర్తలతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు ఉన్న జనాదరణ చూసి వైకాపా నేతలు ఓడిపోతామనే భయంతో చంద్రబాబును అక్రమ అరెస్ట్‌లకు పూనుకున్నారని అన్నారు. రోజురోజుకు ప్రజల్లో టీడీపీ పార్టీకి ఆదరణ పెరుగుతుందన్నారు. చంద్రబాబునాయుడు అప్పటి పరిపాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఈ జగన్‌రెడ్డి పాలనలో చట్టాలను సిఎం చుట్టాలుగా మార్చి వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అక్రమంగా అరెస్ట్ చేయడం రాక్షస పాలనకు నిదర్శనమని అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డిని ఇంటికి పంపించడానికి కార్యకర్తలు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేడాడ రామ్మోహన్‌రావు, పైడి మురళీమోహన్ పాల్గొని సంఘీభావం తెలిపారు. తమ్మినేని గీత, చంద్రశేఖర్, సుజాత, అమర్నాథ్, ఎన్ని శ్రీదేవి, కణితి విజయలక్ష్మి, కూన చిన్నమ్ముడు, సనపల ఢిల్లీశ్వరరావు, నూకరాజు, ఎన్ని శ్రీదేవి, గొండు రవి, సంపదరావు మురళీ, బోయిన సునీత, శిమ్మ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని కలిసిన చిరంజీవినాగ్

### రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించిన విజయసాయిరెడ్డి


ఆమదాలవలస, అక్టోబర్ 4 ప్రభాతవార్త



రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ బుధవారం విజయవాడలో రాజ్యసభ సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులు, గత నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వర్ణించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపట్టిన నవరత్నాల పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ప్రతి ఇంటిలోనూ నవరత్నాల పథకాల ద్వారా పొందిన లబ్ధిని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వివరించామన్నారు. ప్రభుత్వ పాలనపై నియోజకవర్గంలో ప్రతి కుటుంబం సంతోషంతో ఉన్నారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా పలు సమస్యలను నియోజకవర్గ ప్రజానీకం పరిష్కారం పొందినట్లు వివరించారు. సచివాలయాల పరిధిలో పార్టీ క్యాడర్ సమన్వయంతో పార్టీ కార్యకలాపాలను చురుకుగా ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నట్లు వివరించారు. గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేసేందుకు క్షేత్రస్థాయిలో అలుపెరుగని విధంగా నియోజకవర్గంలో ప్రతి ఇంటిని, ప్రతి ఓటరును ఇప్పటి వరకు కలుసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలు, ఆశయాలను పార్టీశ్రేణుల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాల ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ ఇప్పటి వరకూ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని చిరంజీవినాగ్‌కు సూచించారు.

## పెద్దలోగిడిలో జగనన్న ఆరోగ్య సురక్ష

పాతపట్నం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పాతపట్నం మండలం గంగువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పెద్దలోగిడి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## తెదేపా రిలే నిరాహారదీక్ష ముగింపు ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

పాతపట్నం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 23 రోజుల తర్వాత బుధవారం దీక్ష ముగించుకుని ర్యాలీగా బయలుదేరిన తెదేపా, జనసేన నాయకులు నిరసన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. తెదేపా, జనసేన నాయకులకు మరియు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. పాతపట్నం నడి వీధుల్లో సైకో పోవాలి సైకిల్ రావాలి, హలో ఏపీ బైబై వైసీపీ అంటూ నినాదాలతో మార్మోగించారు. మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తిని తెదేపా రాష్ట్ర కార్యదర్శి సాగరను, జనసేన ఇన్‌చార్జ్ గేదెల చైతన్యలను తెదేపా, జనసేన నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## బరువు నిర్వహణకు బాదములు తోడ్పాటు

ఎల్.ఎన్.పేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త

బాదం, ఆహార నాణ్యతను మెరుగుపరుస్తుందని బరువు నిర్వహణలో బాదములు సహాయపడతాయని శాస్త్రీయ ఆధారాలతో రెండు కొత్త అధ్యయనాలు వెల్లడించాయని పలువురు ఆహార రంగ నిపుణులు పేర్కొన్నారు. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న వ్యక్తులు తీసుకునే తక్కువ కేలరీల ఆహారంలో బాదం జోడించడం వల్ల బరువు తగ్గేందుకు కూడా అవకాశం వుందన్నారు. మొదటి అధ్యయనం, ఒబెసిటీలో ప్రచురింపబడింది, ఆల్మండ్ బోర్డ్ ఆఫ్ కాలిఫోర్నియా దీనికి నిధులు సమకూర్చిందన్నారు. 25-65 సంవత్సరాల వయస్సు గల 140 మంది ఆస్ట్రేలియన్లు అధిక బరువు లేదా ఊబకాయం సమస్య గురించి తొమ్మిది నెలల పాటు అధ్యయనం చేశారన్నారు. సౌత్ ఆస్ట్రేలియా వర్సిటీ నుంచి హ్యూమన్ న్యూట్రిషన్ ప్రొఫెసర్ డాక్టర్ అలిసన్ కోట్స్, మార్క్స్ హెల్త్ కేర్ డైటిటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ వివరించారు.

## శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ

సోంపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మండలం మామిడిపల్లి పంచాయతీ పరిధిలో జరిగిన కార్యక్రమంలో సోంపేట ఎంపీపీ నిమ్మన దాసు పాల్గొని సామాజిక భవనం నిర్మాణం, సిసి రోడ్డు నిర్మాణం, స్మశాన వాటికలో మండపం నిర్మాణంనకు శంకుస్థాపన చేసి అనంతరం జగనన్న భూరక్ష శాశ్వత భూమి హక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా భూమి కలిగిన ప్రతి ఒక్కరి భూమిని డిజిటల్ సర్వేతో సర్వే జరిపించి శాశ్వత భూహక్కు పత్రాలు భూమి కలిగిన లబ్ధిదారులకు ఇవ్వడం వలనలబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు, ఎంపీటీసీ సభ్యులు దున్న మాధవరావు, సర్పంచ్ పాతిన శేషగిరిరావు, వైస్ సర్పంచ్ దున్న దుర్యోధన, గోడ తాతారావు, వజ్జ శంకరరావు, మెట్ట అశోక్, దుమ్ము లక్ష్మణరావు, పాతిన నాని, రామారావు, రుద్రయ్య, మోహనరావు, భీమారావు, దుమ్ము శ్రీను,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు, ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోలవరం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష

టెక్కలి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

పోలవరం సచివాలయంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కారయక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణితో కలిసి పాల్గొన్నారు. కృపారాణి మాట్లాడుతూ అందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది నిర్వహించాలన్నారు. గ్రామాల్లోనే సురక్ష క్యాంపులను నిర్వహించి వారికి కావల్సిన వైద్య సహాయాన్ని అందించనున్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్టుగా చెప్పారు. స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రజలకు కావల్సిన వైద్యం అందించడం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి నయమయ్యే వరకు తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పూర్తిస్థాయిలో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హైందవి మోహన్, టెక్కలి ఎంపిపి ప్రతినిధి రాహుల్, ఎంపీడిఓ లక్ష్మిభాయి, ఎంపీటీసీ కూర్మారావు, పలువురు ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తూరులో జోరుగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలు

కొత్తూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరులో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పలువురు ప్రకృతి వ్యవసాయ రైతు ఉత్పత్తులను రెండో వారం అమ్మకాలు జోరుగా జరిగినట్లు స్థానిక విలేకర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో జెడిఎ శ్రీధర్, ఎడిఎ బొడ్డేపల్లి రాజగోపాల్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న రైతులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. సిబ్బంది అందరూ ఈ ఉత్పత్తుల కే ంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పుడిప్పుడే కార్యక్రమాన్ని ప్రారంభించామని మున్ముందు చాలా మంచి ఫలితాలు వస్తాయన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. మొదటి వారం కంటే రెండో వారం కూరగాయల అమ్మకాలు ఆశాజనకంగా జరిగాయని జిల్లా మార్కెటింగ్ ఎన్ఎఫ్ఎ మార్కెటింగ్ ఎంటి అన్నారు. ప్రధానంగా అంగాకర, అరటి, బీర, పొడవు చిక్కుడు వంటి ఉత్పత్తులు వేగంగా కొనుగోలు జరిగాయన్నారు. మూడో వారంలో ఎక్కువ మొత్తంలో కూరగాయాలు అమ్మకాలు చేస్తామని పేర్కొంటూ సిబ్బంది అందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జెడిఎ శ్రీధర్, ఎడిఎ బి.రాజగోపాల్, మార్కెటింగ్ ఎన్ఎఫ్ఎ శివాజీ, మార్కెటింగ్ ఎంటి చిన్నమ్ముడు, ఎంటి ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్‌లు జగన్, చిన్నమ్మి, గోవింద్, ఐసిఆర్‌పిలు ఎస్.వెంకటరావు, రమణమ్మ, శ్రీలత, భూదేవి, ఆనందరావు, శ్రీనివాసరావు, ముఖలింగం తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత ఎరువులు పంపిణీ

మెళియాపుట్టి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండలంలో పరశురాంపురం రైతు భరోసా కేంద్రం పరిధిలో రెండో విడత ఎరువులు పంపిణీ జరిగిందని ఉద్యాన సహాయకులు దుక్క శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ ఆదినాయుడు, సర్పంచ్ ప్రసాదరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సరైన సమయంలో రైతుల వద్దకే ఎరువులు, పురుగుమందులు పంపిణీ చేయడం వల్ల రైతు అభ్యున్నతికి ప్రభుత్వం పాటు పడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష

సారవకోట, అక్టోబర్ 4 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలన్న ఆలోచనతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేశారని పోలాకి మండల జెడ్పీటీసీ సభ్యులు, యువనాయకులు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. సారవకోట మండలం మాళువ సచివాలయ పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ శిబిరంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా చూశారు. పలువురు రోగులతో మాట్లాడారు. వైద్యాధికారులు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్.హనుమంతరావు, ఎంపీడీఓ రాంబాబు, ఈఓపిఆర్‌డి రేణుక, వైద్యాధికారులు భార్గవి, దేవకి, హరిణి, మహేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుమలత, సర్పంచ్‌లు పల్లి శ్రీహరి, బాడాన కృష్ణారావు, కొండాల బాబూరావు, ఇసై షన్ముఖరావు, వైసీపీ నాయకులు నక్క రామరాజు, మామిడి కాంతారావు, బి.కొండయ్య, రంజిత్, సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం ప్రత్యేక కార్యక్రమానికి వినతుల వెల్లువ


రాజాం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అశోక్ మయూరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు వెను వెంటనే పంపిస్తూ సమస్యలను ఎంత కాలంలో పరిష్కరిస్తారని అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎఎన్ఎంలు కొరత ఎక్కువగా ఉందని, వాటిని భర్తీ చేపట్టాలని కోరుతూ జర్నలిస్టులు గుడిబండ సూర్యనారాయణ, నీలకంఠ యాదవ్ జాయింట్ కలెక్టర్‌కు ధరఖాస్తు సమర్పించారు. ముఖ్యంగా హౌసింగ్‌కు సంబంధించి 9, డిఆర్‌డిఎ 9, రెవెన్యూకు సంబంధించి 8, మున్సిపాలిటీకి సంబంధించి 7, మిగతా శాఖలకు సంబంధించి ఒక్కొక్కటి చొప్పున మొత్తం 46 అర్జీలు సమర్పించుకున్నారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, అనధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తలవరం హైస్కూల్ నుంచి 13 మంది రాష్ట్రస్థాయికి ఎంపిక

వీరఘట్టం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



గత నెల 25 నుంచి 29వ తేదీ వరకు శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికలలో మండలంలోని తలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 13 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఉప్పాడ అప్పారావు బుధవారం విలేకర్లకు తెలిపారు. ఎస్.సాయి గణేష్, బి.రాజు, జాడ సంధ్య, పి.సువార్త, బి.శివ, కె.లోకేష్, ఎస్.పావని, పి.గోవింద్, పి.భువన కృతి, ఎ.ఇందుదొరసాయి సుందర్, ఆర్.ఉపేంద్ర, పి.భువనకృతి, సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్‌లకు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ అప్పారావు, వ్యాయామ ఉపాధ్యాయులు మజ్జి రామకృష్ణ, వై.ధనలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ సర్పంచ్ సిస్టు మధుసూదనరావు, ఎస్.ఎంసి చైర్మన్ అల్లు శ్రీనివాసరావు, గ్రామపెద్దలు, యువకులు వీరిని అభినందించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు పులి శ్రీలేఖ ఎంపిక

కోటబొమ్మాళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మండలంలోని నీలంపేట ఉన్నత పాఠశాల 5వ తరగతి విద్యార్థిని పులి శ్రీలేఖ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. విద్యార్థులు ఇటీవల జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీల్లో యోగా అండర్ 14 విభాగంలో చక్కని ప్రతిభ కనబర్చి ఎంపికైంది. విద్యార్థిని ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు లఖినేని హేమనాచార్యులు, పీడీ ఆర్.వాణిశ్రీ, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

# శ్రీకాకుళం వార్త

25 Glorious years



## టేకు ఆకుల కోసం వెళ్లి అనంత లోకాలకు...

### విద్యుత్ షాక్‌తో డిగ్రీ విద్యార్థి మృతి... విషాద ఛాయలో వీరఘట్టం

వీరఘట్టం, అక్టోబర్ 4 ప్రభాతవార



టేకు ఆకుల కోసం వెళ్లి అనంత లోకాలకు వెళ్లిన ఘటన మండల కేంద్రం వీరఘట్టంలో చోటు చేసుకుంది. బుధవారం విద్యుత్ షాకుతో డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఆలుబిల్లి కుమార్‌ను బలి తీసుకుంది. ఈ ఘటనతో మండల కేంద్రం వీరఘట్టంలో విషాదఛాయలు అలముకున్నాయి. వీరఘట్టం సాయినగర్ కాలనీకి చెందిన ఆలుబిల్లి మజ్జీశ్వరరావు, సూరీడమ్మ దంపతుల రెండవ కుమారుడు కుమార్ వారాల సందర్భంగా కోబలి ఇచ్చేందుకు వీలుగా టేకు ఆకుల కోసం ఆర్అండ్‌బి బంగ్లా సమీపంలోని పొలాల్లోకి వెళ్లి టేకు ఆకులు తెంపుతుండగా ఆకస్మాత్తుగా విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్సై ఎం.వి.రమణ సంఘటన స్థలానికి వెళ్లి పూర్తి వివరాలను సేకరించారు. మృతదేహానికి విఆర్‌ఓ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పంచనామాను నిర్వహించి పోస్టుమార్టం కోసం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి మజ్జీశ్వరరావు మంచికి మారుపేరుగా మెలిగి అందరితో సన్నిహితంగా ఉండి ఎంతో ఉత్తముడిగా పేరు గాంచడంతో మృతదేహాన్ని చూసేందుకు మండల కేంద్రంలోని ప్రజలు తండోపతండాలుగా తరలి వెళ్లారు. అయితే నిరుపేద కటుంబానికి చెందిన కుమార్ మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడినట్లయ్యింది. ఈ నిరుపేద కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు 8 మంది విద్యార్థులు ఎంపిక

వంగర, అక్టోబర్ 4 ప్రభాతవార్త



వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 8 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ముద్దాడ రమణమ్మ, పీడీ బి.కవిత తెలిపారు. జిల్లాస్థాయిలో వివిధ పోటీల్లో గెలుపొందిన ఈ ఎనిమిది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. వాలీబాల్, హైజంప్‌లో బొడ్రోతు ప్రవీణ్, అచ్చుత్‌కు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. 100 మీటర్లు విభాగంలో చందు, ట్రిబుల్ జంప్‌లో దేవికావడ అశోక్‌కుమార్, 200 మీటర్ల పరుగు పందెంలో దేవకివాడ కార్తీక్, త్రోబాల్ విభాగంలో చిలక సాగర్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు రమమ్మ, కవిత చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఈ 8 మంది విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బంది ఆ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు వంగర హైస్కూల్ పీడీ బి.కవిత ప్రత్యేక శిక్షణను అందిస్తున్న విషయం విధితమే.

## కక్ష సాధింపుతోనే చంద్రబాబు అరెస్ట్

కోటబొమ్మాళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కక్ష సాధింపుతోనే అక్రమ అరెస్ట్ చేశారని శ్రీశయన సామాజికవర్గానికి చెందిన టీడీపీ నాయకులు మామిడి రాము, లొట్టి రామారావులు అన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో శ్రీశయన సామాజికవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేసి రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముందు చూపుతో ఐటి రంగాన్ని అభివృద్ధి పర్చి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారంతా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ శాంతియుత నిరసనలు చేపడుతున్నారన్నారు. చంద్రబాబునాయుడుకు తెలుగుదేశం పార్టీకి మన సామాజికవర్గం అండగా నిలవాలని వారు కోరారు. వైసీపీ ప్రభుత్వంలో శ్రీశయన సామాజికవర్గానికి ఎలాంటి మేలు జరగలేదన్నారు. నాటి టీడీపీ హయాంలో ఎంతో మేలు జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోళ్ల లవకుమార్, కోళ్ల కామేష్, సుంకరి గణపతిరావు, రాంబాబు, వెంకటరావు, మధుబాబు, అసిరినాయుడు, సంజీవరావు, రామప్పడు, గంగిట్ల అప్పన్న, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, రెడ్డి అప్పన్న, మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, వాన లక్ష్మి, తంగుడు సునీల్, లొట్టి రాహుల, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, దుద్ది దానయ్య, హనుమంతు అప్పలరాజు, గుండ లక్ష్మణరావు, కోరాడ పెదగోవింద, చిన్నగోవింద, నాలుగు మండలాల నుంచి వచ్చిన మహిళా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## కొత్తమ్మతల్లి ఉత్సవాలు విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



ఈ నెల 17, 18, 19 తేదీల్లో మూడు రోజులపాటు జరుగు కొత్తమ్మతల్లి ఉత్సవాలు విజయవంతం చేయాలని అందుకు ప్రతి ఒక్కరి సహకరించాలని వైసీపీ టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. బుధవారం సాయంకాలం పలువురు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. అనంతరం కొత్తమ్మతల్లి ఉత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు బోయిన మాధవి కృష్ణారావు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, టీడీపీ నాయకులు కల్లి నాగయ్యారెడ్డి, కల్లి లక్ష్మణరెడ్డితో పాటు తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, డిఎల్‌పిఓ ఐ.వి.రమణ, విద్యుత్, అగ్నిమాపక పంచాయతీరాజ్, ప్రజారవాణా, వైద్య ఆరోగ్యం, ఈఓ వాకచర్ల రాధాకృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఓ ప్రతిష్టాత్మకం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హిరమండలం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలు ఆరోగ్యం దృష్ట్యా రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఓ ప్రతిష్టాత్మకమని పాత పట్నం నియోజకవర్గ శాసనసభ్యు రాలు రెడ్డి శాంతి అన్నారు. బుధవారం మండలంలోని పింద్రువాడ గ్రామ సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి నయమయ్యే వరకు వైద్యశాఖ తోడుగా ఉండాలని ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవాలని ఉచిత మందులు వైద్యనిపుణులతో వైద్య పరీక్షలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాజకీయ పార్టీలకు అతీతంగా మా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే ధ్యేయంగా సిఎం జగనన్న పని చేస్తున్నారని ఎమ్మెల్యే శాంతి తెలియజేశారు. ఈ సందర్భంగా 188 మందికి వైద్యులు వైద్య పరీక్షలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, మండల జెసిఎస్ కన్వీనర్ అంధవరం వెంకట్ సురేష్, సర్పంచ్ మండ చిన్నమ్మి, దండాసి, గడియా సుధీర్, మీసాల శంకరరావు, మీసాల రామారావు, అల్లు కృష్ణారావు, కరణం శశి రాంబాబు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. అధికారులు తహశీల్దార్ బి.మురళీమోహన్, ఎంపీడీఓ బి.శైలజ, డిటి బి.వెంకటరమణ, వైద్యులు చల్ల మౌనిక, ఫరూక్ హుస్సేన్, జేమ్స్ వైద్యులు పాల్గొన్నారు.

5-10Pg10:Layout 1 1/1/02 5:57 AM Page 1



# నీరజ్‌కు స్వర్ణం

## 80కి చేరిన భారత్ పతకాల సంఖ్య



**హాంగ్జౌ:** ఏసియన్ గేమ్స్ 2023లో భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా గోల్డ్ మెడల్ సాధించాడు. ఇదే ఈవెంట్‌లో కిషోర్ జెనా రజత పతకం నెగ్గాడు. గత ఏషియన్ గేమ్స్‌లో ఇదే ఈవెంట్‌లో స్వర్ణం సాధించిన నీరజ్ ఈసారి జావెలిన్‌ను 88.88 మీటర్లు విసిరి స్వర్ణాన్ని నిలబెట్టుకున్నాడు. ఈ ఈవెంట్‌లో రజతం సాధించిన కిషోర్ 87.54 మీటర్లు జావెలిన్‌ను విసిరి, నీరజ్‌కు గట్టి పోటీ ఇచ్చాడు.

ఈ ప్రదర్శనతో నీరజ్, కిషోర్ ఇద్దరు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. కాగా, జావెలిన్ త్రోలో రెండు పతకాలతో భారత్ పతకాల సంఖ్య 80కి చేరింది. పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో కొనసాగుతుండగా చైనా 312 పతకాలతో అగ్రస్థానంలో దూసుకుపోతుంది. జపాన్ 144 మెడల్స్‌తో రెండో స్థానంలో, రిపబ్లిక్ ఆఫ్ కొరియా 145 పతకాలతో మూడో స్థానంలో ఉన్నాయి.




# నేటి నుంచి ప్రపంచకప్ సమరం

**12 యేళ్ల తర్వాత ఆతిథ్యం ఇస్తున్న ఇండియా**

**నేడు గుజరాత్ నరేంద్రమోడీ స్టేడియంలో తొలిమ్యాచ్**

**మొదటిమ్యాచ్‌లో తలపడనున్న ఇంగ్లాండ్ -న్యూజిలాండ్ జట్లు**

**అక్టోబర్ 8న ఆస్ట్రేలియాతో భారత్ తొలిమ్యాచ్**

**14న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఢీ**

**హైదరాబాద్, అక్టోబరు 4,ప్రభాతవార్త:** ఐసిసి వన్డేప్రపంచ కప్ సమరానికి రంగం సిద్ధమవుతుంది. ఇప్పటికే టీంఇండియా మ్యాచ్‌లకు సంబంధించి షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. భారత్ వేదికగా ఆక్టోబర్ -నవంబర్ నెలలో వరల్డ్‌కప్ జరగనుంది. మెయిన్ మ్యాచ్‌లకు ముందు క్యాలిఫయర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలిమ్యాచ్ గురువారం గుజరాత్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఇంగ్లాండ్ -న్యూజిలాండ్‌ల మధ్య జరగనుంది. అక్టోబర్ 8న చెన్నైలో భారత్ -ఆస్ట్రేలియా మధ్య మొదటి మ్యాచ్ జరగనుంది. 12ఏళ్ల తర్వాత ఇండియా ఆతిథ్యమిస్తున్న ఈమెగా టోర్నిలో కొన్ని వరల్డ్ రికార్డులు బ్రేకయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈటోర్నిలో ఫేవరెట్స్‌లలో ఒకటిగా ఇండియా బరిలోకి దిగుతుంది. అయితే రోహిత్ శర్మ సారథ్యంలోని భారతజట్టు మూడోసారి ప్రపంచ కప్ గెలవడంపై ఆశలు పెట్టుకుంది. నిజానికి గత 10ఏళ్లలో భారత జట్టు ఒక్కో ఐసిసి టోర్నిని కూడా గెలవలేకపోయింది. ఈపరంపరకు స్వస్తి పలకాలని ఇప్పుడుభావిస్తుంది. ఐసిసి వరల్డ్ వన్డే ర్యాంకింగ్‌లో భారత జట్టు ప్రస్తుతం టాప్ ప్లేసులో ఉంది. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేమ్యాచ్‌ల సిరీలో భారత్ 2-1తేడాతో విజయం సాదించింది. కాగా ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో మొత్తం 10జట్లు పాల్గొంటాయి. టాప్2లో నిలిచిన జట్లు ప్రపంచకప్‌కు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. మొత్తం 48 మ్యాచ్‌లు 10వేదికల్లో జరగనున్నాయి. చెన్నై, ఢిల్లీ, అహ్మేదాబాద్, పుణే, ధర్మశాల, లక్నో, ముంబై, కోల్‌కత, బెంగళూరు, హైదరాబాద్‌లలో భారత్ తమ మ్యాచ్‌లు అడనుంది.

**వరల్డ్‌కప్‌లో టీమిండియా షెడ్యూల్ ఇదే ..**

వరల్డ్‌కప్‌లో భారత్ ఆడే మ్యాచ్‌ల విషయానికి వస్తే రోహిత్ సేన అక్టోబర్ 8న చెన్నై వేదికగా అసీస్‌తో తలపడనుంది.ఆ తర్వాత అక్టోబర్ 11న ఆఫ్ఘనిస్తాన్‌తో (న్యూఢిల్లీ) తమ రెండో మ్యాచ్ అడుతుంది. దీని తర్వాత అక్టోబర్ 14న చిరకాల ప్రత్యర్థి పాక్‌ను ఢీకొట్టనుంది. అహ్మేదాబాద్ వేదికగా ఈమ్యాచ్ జరగనుంది. అలాగే అక్టోబర్ 19న పూణేలో బంగ్లాదేశ్‌తో..అక్టోబర్ 22న ధర్మశాలలో న్యూజిలాండ్‌తో..అక్టోబర్ 29న లక్నోలో ఇంగ్లాండ్‌తో ..నవంబర్ 2న ముంబైలో శ్రీలంకతో ..నవంబర్ 5న కోల్‌కతాలో సౌతాఫ్రికాతో ..నవంబర్ 12న బెంగళూరులో నెదర్లాండ్‌తో మ్యాచ్‌లు ఆడుతుంది. లీగ్ దశలో భారత్ ఆడబోయే మ్యాచ్‌లలో 5మ్యాచ్‌లు ఆదివారం జరగనుండగా మిగతావి వివిధ వారాల్లో జరగనున్నాయి.

**వరల్డ్‌కప్‌కు భారత జట్టు..**

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, హార్థిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, మొహమ్మద్ షమీ ,మొహమ్మద్ సిరాజ్.



## భారత్ ఖాతాలో 18వ స్వర్ణం, ఆల్‌టైమ్ రికార్డు

**హాంగ్జౌ:** ఏషియన్ గేమ్స్ 2023 పతకాల వేటలో భారత్ దూసుకుపోతుంది. జావెలిన్ త్రోలో నీరజ్‌చోప్రా స్వర్ణం సాధించిన నిమిషాల వ్యవధిలోనే భారత పురుషుల రిలే టీమ్ 4,400 మీటర్ల రేసులో గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. ఈ రేసును భారత అథ్లెట్లు 3:01:.58 సమయంలో పూర్తి చేశారు. ఈ పతకంతో భారత్ పతకాల సంఖ్య 81కి చేరింది. ఇవాళ ఉదయమే పతకాల సంఖ్య విషయంలో గత రికార్డును అధిగమించిన భారత్, నీరజ్, పురుషుల రిలే టీమ్ స్వర్ణాలతో ఏసియన్ గేమ్స్ ఆల్‌టైమ్ రికార్డును నెలకొల్పింది. ఈ క్రీడల్లో స్వర్ణాల విషయంలో భారత్ గత రికార్డు 16గా ఉండింది. 2018 జకార్తా క్రీడల్లో భారత్అత్యధికంగా 16 పతకాలు సాధించింది. తాజా క్రీడల్లో భారత్ స్వర్ణాల విషయంలో ఆల్‌టైమ్ రికార్డు సాధించింది. ప్రస్తుత క్రీడల్లో భారత్ ఇదే జోరును కొనసాగిస్తే 100కు పైగా పతకాలు సాధించడం ఖాయంగా కనిపిస్తుంది. ఇదిలా ఉంటే, మెన్స్ రిలే టీమ్ స్వర్ణంతో భారత్ పతకాల సంఖ్యను 81కి పెంచుకుని, పతకాల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతుండగా, చైనా 316 పతకాలతో అగ్రస్థానంలో దూసుకుపోతుంది. జపాన్ 147 మెడల్స్‌తో రెండో స్థానంలో, రిపబ్లిక్ ఆఫ్ కొరియా 148 పతకాలతో మూడో స్థానంలో ఉన్నాయి.

# వాణిజ్యం

## డీమార్ట్ నికర లాభం రూ.12,308 కోట్లు

**ముంబై, అక్టోబరు 4:** ప్రముఖ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్, బిలియనీర్ రాధాకిషన్ దమానీ కంపెనీ భారీ లాభాలను నమోదు చేసింది. డీమార్ట్ పేరుతో దుకాణాలను నడుపుతున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ తన రెండవ త్రైమాసిక ఫలితాలతో ఇన్వెస్టర్లను సంతోషంలోకి నెట్టింది. సెప్టెంబరుతో ముగిసిన రెండవ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 18.51 శాతం పెరిగి రూ.12,307.72 కోట్లకు చేరుకుంది. యేడాది క్రితం జులై-సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ ఆదాయం కేవలం రూ.10,384.66 కోట్లుగా ఉంది. పాజిటివ్ ఆదాయాల నేపథ్యంలో ఎన్ఎస్ఇలో 2 శాతం మేర లాభపడి రూ.3,800 రేటు వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తోంది. డీమార్ట్ అధినేత రాధాకిషన్ దమానీ ప్రస్తుతం ప్రపంచంలోని టాప్-100 మంది కుబేరుల్లో ఒకరుగా కొనసాగుతున్నారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం దమానీ విలువ 17.4బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుతం ఆయన 97వ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన నేతృత్వంలోని రిటైల్




దుకాణాల చైన్ దేశవ్యాప్తంగా 336 స్టోర్లను నిర్వహిస్తోంది. ప్రస్తుతం కంపెనీకి మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో తన స్టోర్లను నిర్వహిస్తోంది. ప్రస్తుతం డీమార్ట్ షేర్లకు సిటీ బ్యాంకు సెల్ రేటింగ్ ఇచ్చింది. దీని కోసం టార్గెట్ ధరను రూ.3,060గా నిర్ణయించింది. పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని బ్రోకరేజ్ వెల్లడించింది. ప్రతి చదరపు అడుగులు ఆదాయం నాసిరకం ఉత్పత్తి మిక్స్ ద్వారా ప్రభావితమవుతుందని భావిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుత త్రైమాసికంలో చిన్న పట్టణాల్లో 9 స్టోర్లను తెరిచింది. ఆదాయాల చుట్టూ ఉన్న రిస్క్ కారణంగా ప్రస్తుత వాల్యుయేషన్‌పై జాగ్రత్తగా ఉంటున్నట్లు వెల్లడించింది.


## ఆదిత్య పూరికి డెలాయిట్‌లో కీలక పదవి

**ముంబై, అక్టోబరు 4:** ప్రముఖ బ్యాంకర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మాజీ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఆదిత్య పూరికి ప్రముఖ ప్రొఫెషనల్ సర్వీసెస్ నెట్‌వర్క్ డెలాయిట్ కీలక పదవి ఇచ్చింది. కంపెనీ సీనియర్ సలహాదారుగా నియమించినట్లు ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా అగ్రశ్రేణి బిజినెస్ లీడర్లలో ఒకరిగా పేరుపొందిన ఆదిత్య పూరి 1994లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఇఒగా నియమితులయ్యారు. సంస్థలో 26 సంవత్సరాల పాటు సేవలందించారు. 2020లో పదవీ విరమణ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రొఫెషనల్ సర్వీసెస్ సంస్థ అయిన డెలాయిట్‌లో చేరినందుకు సంతోషిస్తున్నానని ఆదిత్య పూరి పేర్కొన్నారు. విశేష అనుభవం, దూరదృష్టి గల ఆదిత్యపూరి నియామకంపై డెలాయిట్ సౌత్ ఏసియా సిఇఒ రోమల్ శెట్టి సంతోషం వ్యక్తం చేశారు. అంతకుముందు జూన్‌లో భారతి ఎయిర్‌టెల్, సాఫ్ట్ బ్యాంకు ఇండియా మాజీ సిఇఒ మనోజ్ కోహ్లీని సీనియర్ సలహాదారుగా డెలాయిట్ నియమించుకుంది.



## మెటాలో మళ్లీ ఉద్యోగాల కోత!

**వాషింగ్టన్, అక్టోబరు 4:** ఐటి రంగంలో లేఆఫ్స్ పర్వానికి ఇంకా తెరపడే అవకాశాలు కనిపించడం లేదు. ముఖ్యంగా ప్రముఖ సోషల్ మీడియా సంస్థలు వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ మెటాలో మరోసారి ఉద్యోగాల కోత వార్త కలకలం రేపుతోంది. త్వరలోనే మరింత మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు తాజా నివేదికల ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా ఈ విడత తొలగింపుల్లో కంపెనీలోని చిప్ డెవలప్‌మెంట్ టీమ్‌పై ప్రభావం చూపుతుంది. గత నవంబర్ నుంచి 21వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించిన మెటా, ఈ సారి తన మెటావెర్స్ డివిజన్ నుంచి ఎంప్లాయిస్‌పై వేటు వేయనుంది. దీంతో ఆగ్మెంటెడ్, వర్చువల్ రియాలిటీ ఉత్పత్తుల సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రభావితం చేయవచ్చు. ఒక నివేదిక




ప్రకారం, ఫేస్‌బుక్ ఎజైల్ సిలికాన్ టీమ్ లేదా ఫాస్ట్ టీంలో ఉద్యోగులను సాగనంపాలని భావిస్తోంది. కంపెనీ ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా బాధిత ఉద్యోగులకు సమాచారం అందిందనీ, దాదాపు 600 మంది ఉద్యోగుల తొలగింపుల ప్రక్రియ ఉంటుందని భావిస్తున్నారు. అయితే తొలగింపులపై మెటా ఎటువంటి అధికారిక ధృవీకరణ లేదు. కృతియ మేధస్సు పనిపై దృష్టికేంద్రీకరించిన మెటాలోని మరొక చిప్-మేకింగ్ యూనిట్ కష్టాల్లోపడింది. ఆ ప్రయత్నాలకు బాధ్యత వహించిన ఎగ్జిక్యూటివ్ ఇటీవల రాజీనామా చేశారు. కాగా మెటా ప్రస్తుతం క్వెస్ట్ వంటి మిశ్రమ రియాలిటీ హెడ్‌సెట్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ పరికరాలు ఏఐ వర్చువల్ అసిస్టెంట్ ద్వారా విడియోను ప్రసారం చేయగలవు మరియు ధరించిన వారితో కమ్యూనికేట్ చేయగలవని కంపెనీ తెలిపింది. కంపెనీ సాధారణ కళ్లద్దాలను పోలి ఉండే సరళమైన డిజైన్‌తో సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఎఆర్ గ్లాసెస్, స్మార్ట్‌వాచ్‌లపై పనిచేస్తోంది. గ్లోబల్ ఆర్థిక మాంద్య పరిస్థితులు, ఆదాయాల క్షీణత నేపథ్యంలో ఐటి సహా చాలా కంపెనీలు ఖర్చులను తగ్గించుకునే పనిలో పడ్డాయి.

## చక్కెర ధరలు పైపైకి!

**ముంబై, అక్టోబరు 4:** ఈ యేడాది ప్రజలకు నిత్యావసర సరుకులు ఒకదాని తర్వాత మరొకటి షాక్ ఇస్తోంది. ధరలు గరిష్టాలకు చేరుకుంటున్న వేళ కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగి ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే బియ్యం, కూరగాయలు, టమాటా, పప్పు దినుసులు, జీలకర్ర, ఉల్లిపాయలు, వంటనూనెలు అంటూ వంటింటి సామాను ధరలు పైపైకి పోతున్నాయి. ఇప్పుడు పంచదార ధరలు కూడా చేదెక్కుతున్నాయి. ప్రస్తుత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి తగ్గడంతో ధరలు భారీగానే ఉంటాయని అంచనా. ఇదే క్రమంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చక్కెర ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో భారత్ తన చక్కెర ఎగుమతులను పెంచే అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. దేశంలో చక్కెర ధరలను నియంత్రించడానికి ప్రభుత్వానికి మిగిలి ఉన్న ఏకైక సమర్థవంతమైన పరిష్కారం ఎగుమతులను తగ్గించడమేనని ప్రభుత్వానికి మిగిలి ఉన్న ఏకైక సమర్థవంతమైన పరిష్కారం ఎగుమతులను తగ్గించడమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్-జులై మధ్య దేశీయ చక్కెర ధర కిలోకు రూ.36గా ఉండేదని ఇక్రా నివేదిక వెల్లడించింది. ఈ క్రమంలో పెరుగుతున్న డిమాండ్ కారణంగా చక్కెర ధరల్లో పెరుగుదల ఆగస్టు, సెప్టెంబరులో కనిపించింది. రానున్న రోజుల్లో ఇది మరింతగా పెరుగుతుందని ఇక్రా వెల్లడించింది. సెప్టెంబరు 15, 2023 వరకు దేశీయ చక్కెర ఉత్పత్తి దాదాపు 32.76మిలియన్ టన్నులుగా ఉంది. ఇది గత చక్కెర సీజన్ కంటే తక్కువ. మహారాష్ట్ర అసమాన వర్షపాతం కారణంగా చెరకు ఉత్పత్తి తగ్గడం ఉత్పత్తి తగ్గడానికి అసలు కారణం. దీంతో సగటు కిలో చక్కెర ధర రూ.35.6గాఉంది. ఈ క్రమంలో చక్కెర ధరలు వేగంగా పెరగకుండా ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని నిపుణులు చెబుతున్నారు. అందుకే గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ప్రభుత్వం ఎగుమతులను నియంత్రించడం ప్రారంభించింది.



## ఇన్వెస్టర్లను నిరాశపరిచిన లిస్టింగ్

**ముంబై, అక్టోబరు 4:** అప్‌డేటర్ సర్వీసెస్ ఐపిఒ బుధవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇది నిరాశాజనకమైన లిస్టింగ్ నమోదుచేసింది. బిఎస్ఇలో స్టాక్ డిస్కౌంట్ ధర రూ.299.90 వద్ద జాబితా చేయబడింది. అలాగే లిస్టింగ్ తర్వాత చాలా మంది ఇన్వెస్టర్లు షేర్లను విక్రయించేందుకు ఎగబడ్డారు. దీని కారణంగా ఇంట్రాడే ట్రేడింగ్‌సమయంలో స్టాక్ 5శాతం పడిపోయి రూ.285 వద్దకు పడిపోయింది. ఐపిఒ కోసం స్టాక్ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.80 నుంచి రూ.300గా నిర్ణయించిన విషయం విదితమే. తాజా ఐపిఒ ద్వారా అప్‌డేటర్ సర్వీసెస్ మార్కెట్ల నుంచి రూ.640 కోట్లను సమీకరించింది. దీని కోసం 1.33 కోట్ల తాజా ఈక్విటీ షేర్లను సెప్టెంబరు 25-27 మధ్య కాలంలో కంపెనీ విక్రయించింది. ఈ క్రమంలో ఒక్కో లాట్‌లో 50 షేర్లు చొప్పున విక్రయించింది. అంటే ఒక్క లాట్ కొనాలనుకున్న ఇన్వెస్టర్లు కనీసం రూ.15వేల పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. అప్‌డేటర్ సర్వీసెస్ ఐపిఒ చివరి రోజున 2.96 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ విభాగంలో 1.45 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్ కొనుగోలుదారుల విభాగంలో 4.50 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషన్ ఇన్వెస్టర్ల విభాగంలో 0.89రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. అలాగే ఐపిఒ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.288 కోట్లను సమీకరించింది. దేశంలోని ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ మార్కెట్‌లో రెండవ అతిపెద్ద ప్లేయర్‌గా కొనసాగుతోంది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. ఏ దశలోనూ మార్కెట్లకు కొనుగోళ్ల అండ లభించలేదు. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయాలు, బలహీన రూపాయి, అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, కీలక స్టాక్స్‌లో అమ్మకాలు మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. మిడ్, స్మాల్ క్యాప్స్‌లోనూ అమ్మకాలు వెల్లువెత్తడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం సెన్సెక్స్ 65,330.65 వద్ద నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 64,878,77వద్ద కనిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 286.06 పాయింట్లు క్షీణించి 65,226.04 వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 92.65పాయింట్లు క్షీణించి 19,436.10




పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిందుస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, భారతీఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటాస్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, ఎల్అండ్‌టి, సన్‌ఫార్మా, బజాజ్‌ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## కాగ్నిజెంట్ నిర్ణయంతో విప్రో షాక్..

**ముంబై, అక్టోబరు 4:** ప్రస్తుతంవిప్రోలో జరుగుతున్న పరిణామాలు భారత ఐటి రంగంలో చర్చనీయాంశంగా మారింది. అగ్ర నాయక స్థానాలు వరుసగా ఖాళీ కావడం, వారికే ఇతర కంపెనీలు గ్యాలం వేయడంపై డిస్కషన్స్ నడుస్తున్నాయి. రెండు దశాబ్దాలకు పైగా విప్రోను ముందుకు తీసుకెళ్లడంలో అనేక స్థాయిల్లో ఇటీవల రాజీనామా చేసిన సీనియర్ అధికారి జతిన్ దలాల్ పని చేశారు. అయితే సడన్‌గా తాను కంపెనీని వీడాలనుకుంటు న్నట్లు ఆయన చేసిన ప్రకటన బాంబు పేల్చింది. ప్రత్యర్థి టెక్ కంపెనీ కాగ్నిజెంట్‌లో చేరిక అటు




విప్రో యాజమాన్యంతో పాటు తోటి ఉద్యోగులను కూడా షాక్‌కి గురి చేసింది. అలాగే కాగ్నిజెంట్ జతిన్ దలాల్ కోసం యుఎస్‌లో నాన్-వర్కింగ్ వీసాను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న టెక్ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తన కొత్త చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా జతిన్ దలాల్‌ను ప్రకటించడం బ్రేకింగ్ న్యూస్ అయింది. ఇక్కడ అన్నింటి కంటే ముఖ్యంగా గమనించాల్సిన విషం ఆయనకు చెల్లిస్తున్న జీతంగురించి. అవును దలాల్ కొత్త కంపెనీలో తన పాత వేతనం కంటే దాదాపు 5రెట్లు అధిక వేతనాన్ని పొందుతున్నట్లు బయటకు రావడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిపోయింది. కాగ్నిజెంట్‌లో చేరిన జతిన్ దలాల్ వార్షిక మూల వేతనంగా 7,50,000 డాలర్లను పొందుతారు. ఇది విప్రో గతంలో అందించిన జీతం కంటే రెండింతలు ఎక్కువ. అలాగే దలాల్ వార్షిక ప్రాతిపదికన దాదాపు 52,00,000 డాలర్లు సంపాదించడానికి సిద్ధంగా ఉన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.